సంపుటము: XV
నెం. 6

27 ఆగష్టు, 1991
మంగళవారము
(శక సం. 1913,
భాద్ర్ర.-5).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయసూచిక

		పేజీ. నెం.
1.	ప్రశ్నలు – వాగ్రూపసమాధానములు.	571
2.	స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు.	609
3.	సంతాప ప్రతిపాదనలు:	
	(1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి మృతిపట్ల సంతాపము.	611
	(2) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ ఎ. రత్నం మృతిపట్ల సంతాపము.	611
4.	సభాకార్యక్రమము.	
5.	ప్రకటన:	
	శాసనసభ్యుడు శ్రీ ఎం. నరసింహులును ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించుట గురించి.	613
6.	సభాకార్యక్రమము ..	613

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1991.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధానాధికారులు

సభాపతి	:	శ్రీ డి. శ్రీపాదరావు
ఉపసభాపతి	:	శ్రీ ఏ. ధర్మారావు
అధ్యక్షుల పేర్ల పట్టిక	:	శ్రీ కె. ప్రభాకరరావు
	:	శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి
	:	శ్రీ డి. నరసయ్య
	:	శ్రీమతి కె. ప్రతిభా భారతి
	:	శ్రీ కె. ఎర్రన్నాయుడు
	:	శ్రీ డి. చినమల్లయ్య
కార్యదర్శి	:	శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ వి. సత్యనారాయణ శాస్త్రి
	:	శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఏ. పద్మనాభన్
	:	శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి
	:	శ్రీ బి.వి. రామారావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీ జి. రంగారెడ్డి
	:	శ్రీ కె. శౌరిరెడ్డి
	:	శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి
	:	శ్రీ డి. సుబ్రహ్మణ్యం
	:	శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి
	:	శ్రీ బి. శ్రీనివాసులు
	:	శ్రీ టి.ఎస్. రామచంద్రరావు
	:	శ్రీ ఏ. వెంకట్రావు
	:	శ్రీ ఎస్. స్నేలాస్
	:	శ్రీ వై. వెంకటేశ్వరరావు
చీఫ్ రిపోర్టరు	:	శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము. ఆరవ రోజు)

మంగళవారము, 27 ఆగస్టు, 1974.

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది;

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

హైదరాబాద్, సికందరాబాద్ జంటనగరాలలో
అనధికృత జంతు వధశాలలు

51–

*1710–(ఓ)– శ్రీ ఎం· కోదండరెడ్డి (ముషీరాబాద్): · పురపాలక శాఖ మ ంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికందరబాదు జంటనగరాలలో అనేక అనధికృత జంతువధ శాలలున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ముషీరాబాదు నియోజకవర్గంలోని అడిక్మెట్ ప్రాంతంలో ఇటువంటి ఒక జంతు వధశాల నడుస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, అనధికృత జంతువధ శాలలను అరికట్టుటకై తీసుకున్న చర్యలెట్టివి?

పురపాలక శాఖ మంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):–

(అ) లేదండీ, కొన్నికొన్ని ప్రయివేటు స్థలాల్లో స్లాటరు జరుగుతున్న మాట వాస్తవమే·

(ఆ) ముషీరాబాదు నియోజకవర్గములో అది జరుగుచూ ఉన్నది·

(ఇ) అటువంటి చర్యలు ఆపడానికి వీల్లైనంత తగు ప్రయత్నాలు జరుగుతున్నవి·

శ్రీ ఎం· కోదండరెడ్డి:– నిన్ననే మంత్రిగారు స్వయంగా అడిక్మేట్ వెళ్ళినప్పుడు ప్రజలు అక్కడ ఈ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకుని రావడాన్ని గుర్తు చేస్తున్నాను

---

*An asterisk before the name indicates confirmation by the Member.

పరిశీలను లేని స్లాటరు హౌసెస్ ఎక్కడెక్కడైతే ఉన్నాయో – అక్కడ ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు. అనారోగ్యకరమైన పశువులు తెచ్చి కోసి అమ్మడం వలన ఆ చుట్టుప్రక్కల ప్రజలు అనారోగ్యంపాలు అవుతున్నారనే విషయంలో నేను మునిసిపల్ కార్పొరేషనుకు, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. యిటువంటివి జరగకుండా ఎట్టాంటి చర్యలు తీసుకున్నారనే విషయం మంత్రిగారు స్పష్టముగా సభకు తెలియ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

Sri M. Narasimha Reddy:- The unauthorised slaughter house referred to by the Hon'ble Member is with reference to a residential dwelling - backyard of a residential house where occasionally one or two animals may get slaughtered. When complaints were received regarding illegal slaughtering in different localities such as Barakas, Golconda, Adikmet, Bolakpur, Mushirabad, Erragadda and so many other places action was taken under the provision of sub-section 5 of section 548 of the Hyderabad Municipal Act. According to which, a person who indulges in unauthorised slaghtering of animals shall be punishable with imprisonment for a term which may extend upto six months or a fine which may extend upto Rs. 5,000/- or with both. During the last three years when the unauthorised slaughtering has come to the notice of the Corporation immediately, necessary action has been taken and about 700 cases were prosecuted. An amount of Rs. 59,000/- has been realised towards fines. Meat and beef seized has been destroyed to prevent health hazards. There is a separate squad to check the unauthorised slaughtering and the said squad consists of the following:- ఒక శానిటరీ ఇన్స్పెక్టరు, ఒక శానిటరీ జవాను ఒక కామాటీతో కలిపి – ఒక వెహికల్ ఉంటుంది. ఆయా ప్రాంతాలలో వారు తిరుగుతూ ఉంటారు. ఆ స్క్వేడ్‌ను యింకా పెంచాలని నిన్ననే నిర్ణయం తీసుకున్నాము. అనాధరైజ్డ్ స్లాటరు పెరుగుతున్నది – ప్రజల నుంచి ఎన్నో విజ్ఞప్తులు వస్తున్నవి. జరగ కుండా ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. The duty of the squad is to go round the slaughter houses in the Twin Cities..

Mr. Speaker:- What is the action already taken

Sri M. Narasimha Reddy:- Regarding the action already taken I said that 700 prosecutions were launched and an amount of Rs. 59,000/- towards fine was realised and the meat and beef seized has been destroyed.

శ్రీ ఎ· మాధవరెడ్డి (బోన్సర్) :- అనాధర్నెడ్డగా చంపండా, అధర్నెడ్డగా గోవధ చేస్తున్న మాట నిజమేనా? గోవధ నిషేధం చట్టము చేశారు· ఆ చట్టము క్రింద ఎన్ని కేసులు రిజిష్టరు చేశారు· దాని మీద తీసుకున్న చర్యలు ఏమిటి? గోవులను రక్షించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అనాధర్నెడ్డగా గోవధ చేస్తున్న విషయం వాస్తవము· అధర్నెడ్డగా చేయడం లేదు· రాష్ట్రములో 5 స్లాటరు హౌసెస్ ఉన్నాయి· జియాగూడా షీప్ అండ్ గోట్ హౌస్, గొలిగూడా షీప్ అండ్ గోట్ హౌస్, బోయిగూడా షీప్ అండ్ గోట్ హౌస్, రామంతపూర్ షీప్ అండ్ గోట్ హౌస్ మొదల్నైన చోట్ల ఆవులను వధించడం జరుగుతున్నది· ప్రతి రోజూ 500 ఫెద్ద పశువులను అంటే బర్రెలను, దున్నపోతులు, చక్కపడిపోయిన ఎడ్లను, ప్రతి రోజూ నాలుగు వేల మేకలను కోయడము జరుగుతున్నది· అవులను మాత్రము కోయడము జరగడము లేదు····

శ్రీ ఎ· మాధవరెడ్డి:– నిన్న మొన్న ఉప్పల దగ్గర కేసెస్ రిజిష్టరు చేశారు· గోవధ నిషేధం చట్టము క్రింద చేశారు· నా దగ్గర ఆధారాలు ఉన్నాయి·

శ్రీ టి· పురుషోత్తంరావు:– (వరంగల్లు) 700 కేసులు రిజిష్టరు చేసి ప్రాసిక్యూట్ చేసినామని మంత్రిగారు చెప్పారు· ఏ నెలలలో ఎన్నెన్ని కేసులు చేశారు? ప్రివెన్షన్ మెజర్సు విషయంలో మీరు ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– ఏ నెలలో ఎన్నెన్ని జరిగినవి అనే సమాచారం నా దగ్గర లేదు· ఏరియాల పేర్లు చెబుతాను· బార్కాస్‌లో 65, హుల్‌బాగ్‌లో 28, అఫేజ్ బాబా నగరులో 28, కందికల్ గేటు 15 ఈ విధముగా మొత్తం 700 కేసులు ప్రాసిక్యూట్ చేయడం జరిగింది· 44,665 కెజిల బీఫ్ హోండుఓవర్ చేసుకుని డిస్పోయి చేయడం జరిగింది· 5,995 రూపాయలు జుల్మానా విధించడం జరిగింది· ఈ విధముగా డిటెయిల్స్ ఉన్నాయి కాని, మంత్స్నెడ్ డిటెయిల్స్ లేవు·

శ్రీ టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట)·– వరంగల్, కరీంనగరు జిల్లాల నుండి ఆ హైవే మీద లెక్కలేనన్ని ఆవు సంపద వస్తున్నది· వాటిని కోయడానికి, వధించడానికే తప్ప, వేరే కాదనే విషయం మన అందరికీ తెలుసు· కనీసము యిక ముందైనా ఈ విధముగా ఆవులను వధించకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు శలవిస్తారా?

శ్రీ ఎం· నరశింహారెడ్డి – ఇదివరకే చెప్పాను-గోవధ నిషేధం వుంది· గోవధ జరగడం లేదు· ఆవులు రోజూ వచ్చేమాట వాస్తవమే· ప్రయివేటు స్థలాలలో ఎక్కడో కోస్తున్నారు· ఆ దానిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది· ప్రత్యేకంగా కోరేది ఏమంటే, ఎక్కడయినా జరిగినట్లు మీ దృష్టికి వస్తే నాకు తెలియపరిచితే తగు చర్యలు తీసుకొంటాను·

(ఇంటరప్షన్)

శ్రీ ఎం· కోదండరెడ్డి :– అక్కడ శానిటరీ ఇన్స్‌పెక్టర్లు వుంటారని అన్నారు· వాళ్లవల్ల ప్రయోజనం లేదు· వాళ్లు అనాధర్నెజ్డు స్లాటర్ హౌస్ వాళ్లతో కుమ్మక్కయి

వున్నారు. చాలా కాలంగా ఇది జరుగుతున్నది. వాళ్లకు అపరాధ రుసుం వేయడంవల్ల అది ఏ మాత్రం శిక్ష కాదు. ఇకముందు ఆ విధంగా కొనసాగితే వాళ్లకు కలుగజేసే సదుపాయాలు – నీళ్లు గాని, విద్యుచ్ఛక్తిగాని బందు చేస్తామని చెప్పడమో, ఇంకా ఇతరమైన మునిసిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన సదుపాయాలను కలిగించడం వుండదని, ఆవిధంగా పనిష్‌చేయడం జరుగుతుందని చెబితే చాలావరకు గోవధ నిషేధం జరుగుతుంది. అంతేగాని అపరాధ రుసుం వేయడంవల్ల లాభము లేదన్ని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ముషీరాబాద్ నియోజకవర్గము, అడికమెట్ ఏరియాలలో During the last one year the authorities raided unauthorised slaughtering spots in residential dwellings and confiscated not only beef but also on five occasions prosecuted persons involved under Section 548 of the H.M.C. Act. నిన్న నేను ఇన్స్ పెక్షన్‌కు వెళ్లినప్పుడు, అక్కడ గార్బేజీ డంపింగ్ ఎక్కడయితే, వుందో అక్కడ బిల్‌డోజర్ పని చేస్తున్నది. అప్పుడు ఈ విషయాన్ని అక్కడి ప్రజలు నా దృష్టికి తెచ్చారు. మునిసిపల్ ఎంప్లాయి అయిన ఒక చౌకీదారు ఇందులో ఇన్వాల్వయినాడని వాళ్లు నాతో చెప్పారు. దాని మీద చర్య తీసుకొనడానికి కమీషనర్ గారికి నేను చెప్పాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):– మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ఓల్డ్ సిటీ అడిసెన్సిటివ్ ఏరియా. గోహత్యనిషేధం అనేది వుంది. స్లాటర్ హౌసెస్‌లో వాటిని అయితే కోస్తూనే ఉన్నారు. ఏమి చర్యలు తీసుకోలేదు. పాత పట్టంలో పేర్లు చెబుతాను. ఆ పేర్లలో ముఖ్యంగా గోల్కొండ, కులీసింపురా, బహదూర్‌పురా, అసీఫ్‌నగర్, ఆమనానగరు, జనుమా, బార్కాస్ ఈ ప్రాంతాలలో ఆవులను రెగ్యులర్‌గా కోస్తున్నారు. అక్కడి ప్రజలు ఆవులను రక్షించవలెనని కోరుతూవుంటే వాళ్ల విషయంలో ఏమి చర్యలు తీసుకొంటున్నారు? కొన్ని ప్లేసెస్‌లో రెగ్యులర్‌గా కోస్తున్నారు. పది సంవత్సరాల నుండి రెప్రజెంటేషన్ చేస్తున్నాము. ఎందుకు గోవధ బంద్ చేయడం లేదు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– ఇదివరకే తెలిపాను. స్లాటర్ హౌసెస్‌లో మాత్రం ఆవులను కోయడం లేదు. అనాధర్నెజుడుగా స్లాటరు అయితే కావచ్చు అక్కడ. స్క్వాడ్ వుంది. అది పని చేస్తున్నది ఇంతవరకు కొన్ని కేసులను పట్టుకొని రిజిష్టరు చేసాము. We are taking further steps to increase the staff. ఇంకా రెండు మూడు స్క్వాడ్‌లను పెట్టి, పూర్తిగా నిషేధించడానికి ప్రయత్నము చేస్తాను.

ఉద్యోగస్థులకు జీతముల చెల్లింపు విధానంలో మార్పు

52–

*3997– సర్వశ్రీ బి. రాజేశ్వరరావు, సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– ఆర్థికశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఉద్యోగస్థులకు జీతముల చెల్లింపు విధానములో అడిట్ సిబ్బంది విజ్ఞప్తిపై ప్రభుత్వం ప్రతి నెల చివరి రోజు నుండి నెల 1వ తేదీకి మార్చినట్టి విషయం వాస్తవమేనా;

(ఆ) భారత ప్రభుత్వం వారి ఉద్యోగులకు ప్రతినెల చివరి రోజున జీతములను చెల్లించుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఆడిట్ సిబ్బంది ఎదుర్కొంటున్న ప్రత్యేక ఇబ్బంది ఏమి;

(ఈ) నెల చివరిరోజున జీతములను చెల్లించు పాత విధానమును ఆచరణలో పెట్టుటకు ఏదేని ప్రతిపాదన కలదా?

ఆర్థిక శాఖామంత్రి (శ్రీ ఎన్· సంతోష్‌రెడ్డి):–

(అ) అవునండీ·

(ఆ) అవునండీ·

(ఇ) నెలచివరి పనిరోజున చాలా ఎక్కువ లావాదేవీలు వుంటాయి కాబట్టి, నెలచివరి పనిరోజున వేతనాలను పంపిణీచేయాలంటే జిల్లా ట్రెజరీలు ప్రభుత్వ నెలసరి అకౌంట్లను తయారుచేసి, ఈ అకౌంట్లను గడువు తేదీలోగా అకౌంటెంటు జనరలు కార్యాలయానికి సమర్పించడం ఇబ్బందిగా వుంటుందని 1988 డిసెంబరులో జరిగిన జిల్లా ట్రెజరీ అధికారుల సమావేశంలో అభిప్రాయపడడం జరిగింది; అందుచేత, వేతనాలను చెల్లించేరోజున తరువాతి నెల మొదటి పనిరోజుగా నిర్ణయించినట్లయితే అకౌంట్లను అకౌంటెంటు జనరలు కార్యాలయానికి సకాలంలో సమర్పించడానికిగాను ట్రెజరీకి తగినంత సమయం వుటుందని భావించడమైంది·

(ఈ) లేదండీ·

శ్రీ బి· రాజేశ్వరరావు:– ఒక రోజు జీతాల డబ్బు ప్రభుత్వ ఖజానాలో వుంటే బాగుంటుందని అంటే నేనేమీ అనను· కారణం ఏమంటే ప్రభుత్వము మొండి వెఱితో దీని మీద ఒక ఇంది కూడా కదలమని అంటే నేనేమీ చెప్పేది వుండదు· కేంద్ర ప్రభుత్వము లక్షల మంది ఉద్యోగులకు నెల చివరి రోజున జీతాలను ఇస్తున్నది· ఒకప్పుడు రాష్ట్ర ప్రభుత్వము కూడా ఇచ్చింది· కాబట్టి మరల, పున:పరిశీలన చేసి ఉద్యోగులకు నెల చివరి రోజున ఇవ్వడానికి పునరాలోచన చేస్తుందా? కేంద్ర ప్రభుత్వానికి లేని ఇబ్బంది, కష్టం రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకు వచ్చింది?

శ్రీ ఎస· సంతోష్‌రెడ్డి:– ఇపుడే మనవి చేశాను· పున:పరిశీలన చేసే ప్రసక్తే లేదు· ఎందుకంటే····

శ్రీ ఎం·బి· చౌహాన్ (దేవరకొండ):– ఎ, బి· కి మంత్రిగారు ఔనని అన్నారు· సి·కి· సమాధానంగా పని ఇబ్బంది వుందని అన్నారు· గౌరవ సభ్యులు ముందు అడిగినట్లుగా, కేంద్ర ప్రభుత్వము అన్ని రాష్ట్రాలలో వున్న ఉద్యోగులకు పే నెల చివరి రోజున

ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సమాచారం ఎందుకు అందలేదు? అంధ్ర ప్రదేశ్ అవతరణ జరిగిననాడు – మొన్నటిదాకా లాస్ట్ వర్కింగ్ డేలో ఇస్తున్నదాన్ని, ఫస్ట్ వర్కింగ్ డేకు మారేప ముందు రాష్ట్రములో ఇబ్బంది లేదు. మధ్యలో మార్పులు జరిగాయి. అప్పుడులేని ఇబ్బంది ఇప్పుడు ఎందుకు వచ్చింది? రాష్ట్ర ప్రభుత్వము పట్టు విడుపులకు పోకూడదని మనవి చేస్తున్నాను. రేపు 31న హాలిడే, ఫస్ట్ సండే, సెకండ్ న కృష్ణాష్టమి అంటే 3వ తారీఖున ఉద్యోగులకు జీతాలు ఇస్తామంటే, వాళ్ళ ఇండ్ల చుట్టూ మార్వాడి వాడు, పాలవాడు, ఇంటి కిరాయి వాడు తిరిగిపోతూ వుండవలసిందేనా? కనుక పట్టువిడుపులకు పోకుండా, ప్రభుత్వము లాస్ట్ వర్కింగ్ డేన జీతాలు ఇచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– ఎంప్లాయీస్ ఎసోసియేషన్ వారితో అప్పుడున్న ఆర్థిక శాఖామాత్యుల వారు చర్చించిన తరువాత, వారి అమోదం మేరకే ఇది చేయడం జరిగింది. వారు ఆమోదము చేసిన తరువాత పున:పరిశీలించే ప్రశ్న ఉత్పన్నము కాదు.

వాణిజ్య పన్ను తక్కువ మదింపు

53–

*3778– శ్రీ కర్రా సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల):– వాణిజ్య పన్నుల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వాణిజ్యపన్నుల శాఖ యొక్క అసెస్‌మెంట్ ఫైళ్ళు, రీఫండ్ రికార్డ్స్ మరియు ఇతర సంబంధిత పత్రాలపై 1988–89 సం.లో నిర్వహించిన 'టెస్ట్ చెక్'లో రూ. 710.64 లక్షల మేరకు అమ్మకపు పన్నును తక్కువగా మదింపు చసినట్లు వెల్లడయినదా;

(ఆ) అయినచో, అట్టి తక్కువ మదింపుకు కారణాలేమి;

(ఇ) అట్టి తక్కువ మదింపులరికట్టుటకు తీసుకున్న చర్యలేమి; అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య యేమి?

వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీ కె. బాపిరాజు):–

(అ) అవునండీ.

(ఆ) ఆర్నెవర్ల లెక్క కట్టడంలో క్లరికల్, అర్థమెటికల్ తప్పిదాలు మూలంగా వీటిలో కొన్ని కేసులు దొర్లినాయి. ఒక ప్రత్యేకమైన అంశంపై వివిధ అధికారులు వివిధ అభిప్రాయాలు కలిగి ఉండడం ఇందుకు మరో కారణం. పన్నుల చట్టాలలో ఆవిధంగా అన్వయించుకోవడానికి అవకాశముంది.

(సి) అటువంటి లోపాలు తిరిగి జరుగకుండా నివారించడానికి గాను ఎప్పటికప్పుడు సబార్డినేటు అధికారులందరికి అవసరమైనప్పుడు ఆదేశాలు, స్పష్టీకరణల సర్క్యులర్లను జారీచేయడం జరుగుతుంది. ఇంతవరకు ఏవ్యక్తి పైనా చర్య తీసుకోవడం జరగలేదు. ఇటువంటి కేసులలో అధికారి నుండి వివరణను కోరిన విమ్మట జరిగిన లోపాన్ని బట్టి సంబంధిత అధికారులపైన సాధారనంగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. సుబ్బారెడ్డి:– మంత్రిగారు వివరిస్తూ, కోట్లాది రూపాయలు సేల్స్ టాక్స్‌లో ప్రభుత్వానికి నష్టము అవుతున్నప్పుడు, ఈ విషయంలో క్లెరికల్ మిస్టేక్స్, ఎరిథ్‌మెటికల్ మిస్టేక్స్‌వల్ల వచ్చిందని చెప్పడం చాలా విచిత్రంగా వుంది. డిపార్టుమెంటు వారు విల్‌ఫుల్ మిస్టేక్స్ చేయడంవల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయలు నష్టము వస్తున్నది. వారు చేసే తప్పులు కాంపిటిషన్‌లో వున్నాయి. నాన్‌లెవీ ఆఫ్ పెనాల్టీస్ వున్నాయి. అప్లికేషన్ ఆఫ్ ఇన్‌కరెక్ట్ రేట్ ఆఫ్ టాక్స్‌స్ వున్నాయి. తరువాత అండర్ ఎసెస్‌మెంట్స్ వున్నాయి. ఇవన్ని కారణాలుగా కనిపిస్తున్నాయి. ఇవి ఒక రోజులో వచ్చినవి కావు. సంవత్సరాల తరబడి నుండి వస్తున్నాయి. అయినా ఎలాంటి మార్పు రాకుండా వుంది. కనుక కోట్లాది రూపాయలు నష్టం జరుగుతున్నది. కొన్ని విషయాలలో ఈ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అబ్జెక్షన్ కూడా చేశారు. They are over-riding, ఆ విధంగా కోట్లాది రూపాయలు నష్టము వస్తున్నది ప్రభుత్వానికి, కొన్ని కేసులలో Penalities were not levied. ఆ విధంగా కోట్ల రూపాయల నష్టం వస్తోంది. ఇక కొన్ని విషయాలలో రికవరీ వీలుకాదు, ఇండస్ట్రీస్ సిక్ అయిపోయాయి అని ఇలాంటివి, ఇవన్నీ ఉన్నాయి. వాటి విషయములో ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఇంత నష్టం కలుగుతోంది కనుక మంత్రిగారు సత్వరం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. డిపార్ట్‌మెంట్‌ను సెట్‌రైట్ చేయవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:– ఎంతో కాలముగా ఉన్నటువంటి కొద్ది, కాలముగా ఉన్నటువంటి మంత్రిని అడిగారు. అయన అన్నట్లుగా అర్థమెటికల్ ఎండ్ క్లరికల్ మిస్టేక్స్ ఉన్నటువంటివి. ఇవి విచిత్రమని చెప్పుకుంటున్నారు. దానికి కూడా అప్పుడు రూల్స్ పొజిషన్‌తో కూడా ఇటువంటి అర్థమెటికల్, క్లరికల్ మిస్టేక్స్ జరగవచ్చునని ఊహించి రూల్ పొజిషనల్‌లో కూడా – Rule 50 of A.P.I.T. Rules of 1957: I will read out. 'Any assessing appellate or revising authority may at any time within four years from the date of any order passed by him rectify any clerical or arithmetical mistake aparent from record provided that no such rectification which is affected enhancing the assessment or any penalty or fee shall be made unless the assessing appellate or revising authority has given notice to the dealer of his intention to do so and has allowed him a reasonable opportunity of being heard....

(Interruptions)

ఇది రూల్. మీరు వాటిని వినే ఓపిక లేకపోతే మీ లాంగ్వేజిలో చెపుతాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Do you want it should be postponed?

Sri K. Bapi Raju:- No, no. Where is the question of postponment? Why there is hurry? వారికి షార్ట్ ఆన్సర్ కావాలంటే అదీ చెప్పగలను ఇప్పుడు Assessment is a quasi-judicial function. ఈ ఫంక్షన్ ద్వారా – ఫర్ ఇనిస్టెన్స్ – మన జిల్లా కోర్టులో శిక్ష వేశారు అనుకోండి, హైకోర్టుకి వెళ్లాక శిక్ష తీసేసారు అనుకోండి. సిమిలర్‌లీ వీరి మీద ఏక్షన్ తీసుకొనే అవకాశం లేదు. ఎందుకంటే పేరలల్‌గా జుడీషియల్ ఎగ్జిక్యూటివ్ మధ్య జరిగినట్లుగా జరుగుతోంది. కాబట్టి ఎన్నడూ కూడా ఇటువంటి ఏక్షన్ ఎక్కడా తీసుకున్నట్లుగా లేదు. ఒక్కటే, మాలఫైడ్ మీద చేసే అవకాశం ఉంది One man has taken action for which I am sorry to tell. మూడు సంవత్సరాలు వెనుక జరిగినప్పటికి ఇప్పటి దాకా చర్య తీసుకోకపోవడం It is a fault. అధికారులను అడుగుతున్నాను ప్రాపర్ ఏక్షన్ – అంతవరకు మటుకు నేను హామీ ఇస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- ఈ వాణిజ్య వ్యాపారాలు అనేటటువంటివి అనేక మిల్స్‌కి, రైస్ మిల్లర్స్, ఇతరులు జీరో మార్జిన్ బిజినెస్ చాలా చేస్తున్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలో రు. 10, 15 కోట్లు మనకు రాకుండా, గవర్నమెంట్‌కు రాకుండా దుబారా జరుగుతోంది దానిని అరికట్టాలంటే ఇప్పుడు మీకు క్వశ్చన్ వేసిన దానిలో డిటెయిల్స్‌కి 'ఎస్' అన్నారు. రిఫండ్ రికార్డ్స్ టెస్ట్ చెక్ చేసినందువల్ల రు. 710 లక్షలు బయటకు వచ్చినాయి. అట్లాగే ప్రతి సంవత్సరం చెకప్ చేస్తున్నారు. నామకా చెకప్ చేసి 6–ఎ క్రింద కేసులు బుక్ చేయడం, వారు వారితో కుమ్మక్కయి ఎవో కొన్ని కేసులు బుక్ చేయాలని చేస్తున్నారు కాని కరక్ట్‌గా చెకప్ చేసి సరయినటువంటి చర్య తీసుకుంటే ఇతర పన్నులు వేయకుండా మనము ఈ పన్నుల ద్వారా చేయగలిగేది చాలా ఉంది. దాని కొరకు ఈ టెస్ట్ చెక్‌లు అధికంగా చేసి ఎంక్వయిరీలు ఎక్కువ చేసి డబ్బు రాబట్టడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందా?

శ్రీ కె బాపిరాజు – ఆయన సలహా చాలా చక్కగా ఉంది. మేము చేసే ప్రతి కార్యక్రమానికి ఆయన సహకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నకిరేకల్) – ఇది చాలా ప్రాముఖ్యం కలిగిన సమస్య. మన రాష్ట్ర ఖజానాకు కొన్ని వందల కోట్ల రూపాయలు అదనముగా రాబట్టుకోడానికి సంబంధించిన సమస్య. తెలుగు దేశం ప్రభుత్వం అధికారములో ఉన్నప్పుడు మిత్రులు విద్యాధర రావుగారి నాయకత్వాన ఒక కమిటీని వేయడం జరిగింది. అందులో కేవలం అనకాపల్లి

సమస్యే కాకుండా కమర్షియల్ టాక్సెస్ ఎగవేస్తున్న పద్ధతి, అందులో లోపాలు ఏమిటి. ఎలా అరికట్టాలి, ఏ విధంగా రాష్ట్ర ఆదాయం పెంచాలనే వాటి మీద ఒక హౌస్ కమిటీ వేయడం జరిగింది· అయితే పని పూర్తికాకుండానే ఆ ప్రభుత్వం, ఆ కమిటీ రెండూ కూడా పడిపోయాయి· ఇప్పటికైనా అలాంటిది మీరు ఏదైనా ఒక కమిటీని ఏర్పాటు చేస్తారా?

శ్రీ కె· బాపిరాజు:– హౌస్ కమిటీ అవసరం లేదు కాని అపోజిషన్ లీడర్స్. ఇంటరెస్ట్ ఉన్న శాసన సభ్యులు ఎవరైనా ఉంటే వారితో మీటింగు పెడతాను·

శ్రీ ఎం· ఓంకార్:– మీటుంగు కాదు· దానిని సమగ్రంగా పరిశీలించి ఏ ఏ లోపాలు ఉన్నాయి, ఎలా తక్కువ అంచనాలు వేయబడుతున్నాయి: అధికారులకు ఉన్న అధికారాలు ఏమిటి, స్టాఫ్‌ని పెంచాలా, ఏమి చేయాలని. ఇంకా అనేక విషయాలు ఉన్నాయి·

శ్రీ కె· బాపిరాజు:– అందుకే ఓంకార్‌గారికి చెపుతున్నాను· కమిటీ అంటే ఐదారుగురు ఉంటారు· ఇంకా వాలా మంది ఇంటరెస్ట్ ఉన్నవాడు ఉండవచ్చు· కాబట్టి ఎక్కువ మంది అంటున్నాను·

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):– ఇది టిస్ట్ చెక్· అసలు ఆడిట్ జరిగితే ఎంత ఉంటుందో అన్నది అర్థం చేసుకోవాలి మనము· టిస్ట్ చెక్‌లో రు· 7 కోట్లు వస్తే, మంత్రిగారు షీల్డ్ చేస్తున్నారనే పెద్ద మాట అనలేను కాని అటువంటి అవకాశాలు ఉన్నాయి డిఫరెంట్ ఇంటర్‌ప్రిటేషన్స్ చేసే అవకాశాలు ఉన్నాయి· అందుకని ఏమిటంటే పొరపాటు జరిగిందని అంగీకరిస్తున్నారు· ఈ డిఫరెంట్ ఇంటర్‌ప్రిటేషన్స్‌కి అవకాశం లేకుండా చట్టములో ఏమైనా సవరణ తీసుకువస్తారా? అధికారులు ఎవరయితే బాధ్యులో వారిమీద చర్య తీసుకోడానికి వీలులేదన్నారు· చర్యలు తీసుకోడానికి వీలులేదంటే భవిష్యత్తులో లెసెన్స్ అయిపోతుంది· చట్టములో సవరణ తీసుకువచ్చయినా సరే, క్వాజి జుడీషియల్ అయినా సరే శిక్షించడానికి అవకాశాలు ఉన్నాయి· అటువంటి సవరణ కూడా తీసుకువస్తారా?

శ్రీ కె· బాపిరాజు:– అందుకే తమకు చెప్పాను· మాలఫైడ్ అయితే పనిష్‌మింట్‌కు అవకాశం ఉంది· అదీ కాకుండా చట్టములో సవరణ చేయడానికి ఎప్పుడూ కూడా I Welcome it.

పాలిటెక్నిక్‌లకు ప్రపంచ బ్యాంకు సహాయం

54–

*4901– శ్రీ యం· ఓంకార్:– సాంకేతిక విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రానున్న 5 సంవత్సరాలలో దేశంలోని 250 పాలిటెక్నిక్‌ల ఆధునికీకరణకు రూ· 850 కోట్లను యిమ్మటకు ప్రపంచ బ్యాంకు అంగీకరించిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ కార్యక్రమం క్రింద రాష్ట్రములో ఎన్ని పాలిటెక్నిక్‌లు లబ్ధి పొందగల అవకాశమున్నది; అందులకు అనుకొన్న సహాయమెంత;

(ఇ) సదరు పథకం క్రింద అభివృద్ధి చేయదలచిన అంశము లేవి?

సాంకేతిక విద్యాశాఖమంత్రి (శ్రీ జి. గురునాథరావు):–

(ఆ) అవునండీ. మన రాష్ట్రంతో సహా ఎనిమిది రాష్ట్రాలలో 1991–92 నుండి 8 ఏళ్ల కాలంలో సెకండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ప్రాజక్టు కోసం రూ 825 221 కోట్ల మొత్తాన్ని అందచయడానికి ప్రపంచబ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది.

(ఆ) రూ. 79.56 కోట్ల పెట్టుబడి వ్యయంతో మన రాష్ట్రంలోని 56 పాలిటెక్నిక్ కళాశాలలకు ప్రయోజనం చేకూరుతుంది

(ఇ) ఈ పథకం క్రింద ఈ క్రింది రంగాలను అభివృద్ధి పరచడం జరుగుతుంది అవి ఏవంటే.

(I) సీట్లను పెంచడం

(II) నాణ్యతను మెరుగు పరచడం

(III) సామర్థ్యాన్ని పెంపొందించడం.

శ్రీ ఎమ్. ఓంకార్:– ఎనిమిది సంవత్సరాలలో సుమారుగా రు. 80 కోట్లు పెడుతున్నారు. ఇందులో కొత్త పాలిటెక్నిక్ కాలేజీలు నిర్మించడానికి అవకాశం కూడా ఉంది. రెండవది ఏదయితే కెపాసిటీ ఎక్సటెన్షన్, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్, ఎఫిషియన్సీ ఇంప్రూవ్‌మెంట్ అన్నారో వాటి గురించి ఏదైనా ఒక సమగ్రమైన ప్రణాళిక 8 సంవత్సరాలకు సంబంధించిన ప్రణాళిక ఏమైనా తమారు చేశారా? ఇది, రు. 79.56 కోట్లు ఏ సంవత్సరానికి ఎంత ఖర్చు, ఏమైనా ఆ వివరాలు వర్కవుట్ చేశారా, అవి సభా సమక్షములో ఉంచుతారా?

00 శ్రీ జి గురునాథరావు:– అధ్యక్షా, ఎగ్జిస్టింగు పాలిటెక్నిక్స్‌లో 56 మెరుగు పరచడం దీనిలో ప్రధానమైన ఉద్దేశ్యం. 1991–92 ప్లాను ప్రకారంగా, 8 సంవత్సరాల కాలంలో బిల్డింగ్స్‌కు రు. 28 కోట్లు, ఎక్విప్‌మెంటుకు రు 31 కోట్లు, సాలరీస్‌కు 11 కోట్లు, బుక్స్‌కు ఒక కోటి, వెహికిల్స్‌కు రు. 33 లక్షలు, ట్రెయినింగు ఫెలోషిప్‌కు 8 లక్షలు కేటాయించడం జరిగింది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– మంత్రివర్యులు, 56 పాలిటెక్నిక్స్ అని వరల్డ్ బ్యాంకు సహాయం గురించి చెప్పారు. 56 ఎంపిక ఎందుకు చేశారు? మొత్తం రాష్ట్రంలో

250 ఉన్నాయి· మీరు ఏ నిబంధనల ప్రకారం 56 పాలిటెక్నిక్ కాలేజీలను ఇస్తున్నారు? రెండవది – అసలు, యీ పాలిటెక్నిక్ కాలేజీలలో 56లో ఎన్ని గ్రాంటు ఇన్ ఎయిడ్ కాలేజీలు ఉన్నాయి? ఎన్ని గవర్నమెంటు కాలేజీలు ఉన్నాయి?

శ్రీ జి· గుర్నాధరావు:– అధ్యక్షా, 56లో కూడా ప్రభుత్వ పాలిటెక్నిక్స్ ఉన్నాయి· ప్రభుత్వ పాలిటెక్నిక్స్‌లో ఉన్న ఫెసిలిటీస్‌ను మెరుగుపరచడానికి బిల్డింగ్సు లేని వాటికి బిల్డింగ్సు, హాస్టల్స్ లేని వాటికి హాస్టల్స్ ఎకామడేషన్ ఇందులో ప్రధానమైన ఉద్దేశ్యం·

శ్రీ జి· అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– గత ప్రభుత్వం రెండు డిస్ట్రిక్టులకు ఒక మహిళా పాలిటెక్నిక్ అనేది తీసుకోవడం జరిగింది· వెనుకబడిన జిల్లాలు, శ్రీకాకుళం, విజయనగరంలో ఒక వుమెన్ పాలిటెక్నిక్ శాంక్షన్ అయింది· బ్యాకువార్డ్ ఏరియాలో చాలా వుమన్ ఉన్నారు కాబట్టి, ఈ పాలిటెక్నిక్‌కు ఇదివరకు జీవో ఇచ్చారు; దాన్ని ఇంప్లిమెంటు చేస్తున్నారా లేదా? మీరు కూడా వెనుకబడిన జిల్లా – విశాఖపట్నం నుంచి వచ్చారు· ఇంప్లిమెంటు చేస్తారా?

శ్రీ జి· గుర్నాధరావు:– రెండు పాలిటెక్నిక్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రికమండ్ చేసి, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ బోర్డుకు పంపించడం జరిగింది· అక్కడెనుంచి వచ్చిన వెంటనే ప్రారంభించడం జరగుతుంది·

శ్రీ ఎం· ఓంకార్:– వారు, 1991–92 సంవత్సరాలకు బిల్డింగ్సు, ఎక్విప్‌మెంటు, ఫర్నిచరుకు ఇంత అని చెప్పారు· నాకు, ఒక ప్రశ్నకు సమాధానం రాలేదు· 8 సంవత్సరాల కాలంలో ఏ కాలేజీకి మీరు ఎంత దేనికోసం ఖర్చు చేస్తున్నారు? ఆ ప్రణాళిక సిద్ధంచేశారా? చేసి ఉంటె హౌసులో పెడతారా?

శ్రీ జి· గుర్నాధరావు:– ఇంకా తయారు కాలేదు· తయారైన వెంటనే పెడతాము·

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):– Question No. 3091 relates to the atrocities.

Mr. Speaker:– It is postponed at the request of the Minister. It will be posted to day after tomorrow.

అజంజాహీ మిల్స్ ఆధునికీకరణ

55–

*3110– సర్వశ్రీ టి· పురుషోత్తమరావు, సి· దాస్, కె· శాయిరెడ్డి, సివెచ్· విద్యా సాగర్ రావు, బి· బాల్‌రెడ్డి:– జౌళి మరియు చేనేత శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అజంజాహీ మిల్స్‌ను ఆధునికీకరించడానికి, హైదరాబాదులో ఒక కొత్త నూలు మిల్లును స్థాపించడానికి, ఎన్·టి·సి· అజమాయిషీ క్రింద వున్న రాష్ట్రంలోని నాలుగు

నూలు మిల్లులను ఆధునికీకరించడానికి రాష్ట్ర ప్రభుత్వము, జాతీయ జౌళి సంస్థ ఒక అవగాహనా పత్రాన్ని రానుకున్నవా:

(ఆ) అయినచో, దానిని అమలు పరచడానికై యింత వరకు తీసుకున్న చర్య ఏమి?

చేనేత శాఖ మంత్రి (శ్రీ డి ప్రసాదరావు).–

(ఆ) అవునండీ.

(ఆ) కొత్త ఢిల్లీలోని జాతీయ జౌళి సంస్థ ఛైర్మనుకు ముసాయిదా అవగాహన పత్రాన్ని అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో మిల్లుల పునరుద్ధరణకు సంబంధించి జాతీయ జౌళి సంస్థ తుది ప్రతిపాదనలు యింకా అందవలసివుంది.

శ్రీ టి పురుషోత్తమరావు:– తమరు దయచేసి ఈ ప్రశ్నను కొంచెం సావధానంగా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. అధ్యక్షా, ఎన్‌టిసి, రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఒక అవగాహన ఏర్పడిందా? అవగాహన వస్తే ఎప్పుడు వచ్చింది? ఆ అవగాహనకు సంబంధించిన, పూర్వం ముఖ్యమంత్రిగారు యీ సభలో స్టేట్‌మెంట్ చేశారు? అవగాహన రెండు పక్షాల మధ్య వచ్చిన తరువాత మీరు ప్రత్యేకంగా ఎన్‌టిసి అధ్యక్షునికి పంపించి రెండు పక్షాల సంతకాలు చేశారు. అది ఇద్దరికి అర్థమయినట్లు, మీరు ప్రత్యేకంగా మాట్లాడి పంపించడం ఏమిటి? ఆ అంశాలు ఏమిటో వివరంగా చెప్పుతారా? ఆ అవగాహనకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌టిసి తీసుకున్న చర్యలు ఏమిటి? ఇంకా చేయవలసింది ఏమిటో దయచేసి తెలుపుతారా?

శ్రీ డి. ప్రసాదరావు:– అధ్యక్షా, ది. 13.4.90న ముఖ్యమంత్రిగారు ఎన్‌టిసి ఛైర్మన్‌తో మాట్లాడడం జరిగింది. దాని మేరకు, ప్రథమంగా జరిగిన ఒప్పందం ఏమిటంటె, దీంట్లో 4 విషయాలు మీద ది. 16.4.90న ఆమోదించడం జరిగింది. వరంగల్లులోని మిల్లు మిగులు భూమిని మరియు నూలు మిల్లులకు మార్చే పథకం. అసలు సదరు నూలు మిల్లులు మిగులు భూమిని, అమ్మటకు న్యాయపరమైన అనుకూలతకు లోబడి ప్రభుత్వం జాతీయ వస్త్ర కార్పొరేషన్‌కు అనుమతించడం జరిగింది. సదరు మిగులు భూమిని భూపరిమితి చట్టం నుంచి, మాస్టర్ ప్లానునుంచి ఇతర నిబంధనలకు లోబడి ఇది అనుమతించడం జరిగింది. ఇది ఒక అంశం వారు ప్రాథమిక ఒప్పందంలో పెట్టారు. ఇది కేబినెట్‌లో నిర్ణయించబడింది రాష్ట్రంలోని ఎన్‌టిసి మిల్లులను విద్యుత్ కోత నుంచి 5 సంవత్సరాలకు మినహాయించాలని వారు కోరారు. ప్రాథమికంగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకుని, విద్యుత్‌బోర్డుకు పంపించాము. జాతీయ వస్త్ర కార్పొరేషన్ వారు నూలు మిల్లులు మూడు సంవత్సరాలకు కలిపి అమ్మకం పన్ను మినహాయింపు ఇవ్వాలని అడిగారు. అదిమన క్యాబినెట్‌లో అంగీకరించడం జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని ఏదైనా ప్రభుత్వ పరంగాగాని, కార్పొరేషన్‌పరంగా గాని, ఫెడరేషన్‌గాని, లేదా ఏవైనా ఇతర సంస్థల ద్వారా మిల్లు వస్త్రాలను కొనుగోలు చేయడానికి ప్రతిపాదించడం జరిగింది. నిర్ణయం అప్పటి క్యాబినెట్‌లో చేయడం జరిగింది. దీనికి సంబంధించి ఒక సమావేశంలో

వారు వివరాలు కోరినప్పుడు, జాతీయ వస్త్ర కార్పొరేషన్ ఛైర్మన్‌గారు సమాచారం ఇచ్చారు· సమావేశం ది· 18·7·90న ఏర్పాటు చేయడం జరిగింది

(ఇంటరప్షన్)

ది· 18·7·90న ఎన్‌టిసి బోర్డు జరిగింది· దాంట్లో వారు యీ మిల్లుల ఆధునికీకరణకు సంబంధించి రిపోర్టు తయారు చేయాలని ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ దగ్గర మొట్టమొదట ఆమోదం పొందిన తరువాత మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం జవ్వందం రావడానికి నిర్ణయం చేశారు· దాని మేరక తుది ఫలితాలు వచ్చిన తరువాత మిగతా చర్య తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

Sri P. Ashoka Gajapathi Raju:- Whenever there is a lengthy answer, it is a convention to lay it on the Table of the House.

(Interruptions)

శ్రీ సిపెచ్· విద్యాసాగర్‌రావు:– అధ్యక్ష, ఈ మిల్లులను ఆధునికీకరణ చేయడానికి 9
ఎంత డబ్బు ఖర్చు అవుతుందో మంత్రిగారు చెప్పాలి· 'కొండ నాలికకు మందు వేస్తే ఉన్న ఈ
నాలిక ఊడిపోయినట్టు'గా మీరు ఈ మిల్లులయొక్క భూములను అమ్మాలని మాస్తున్నారు· దీనవల్ల ఎంత డబ్బు వస్తుందని అనుకొంటున్నారు? భూములను అమ్మేందుకు మీకు ఎవరు పరిశీషన్ ఇచ్చారు? అర్బన్ సీలింగ్‌గాని, సంబంధిత ఇతర డిపార్ట్‌మెంట్ల పరిశీషన్‌గాని తీసుకొన్నారా? భూముల అమ్మకంవల్ల ఎంత డబ్బు వస్తుందనుకొంటున్నారు? ఇవన్నీ ఎన్ని రోజులలో పూర్తి అవుతాయి?

శ్రీ డి· ప్రసాదరావు:– అధ్యక్ష, భూపరిమితి చట్టం, మాస్టర్ ప్లాన్, ఇతర నిబంధనలకు లోబడే మనం పరిశీషన్ ఇవ్వడం జరిగింది· భూములను అమ్మడంవల్ల ఎంత డబ్బు వస్తుందో ఇప్పుడే తెలియజేయడం సాధ్యంకాదు· అట్లాగే 100 కోట్లతో ఈ ప్రతిపాదన మొట్టమొదట ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చింది· తుదిగా ఎస్టిమేట్స్ తయారుచేస్తేనేగాని ఎంత మొత్తం వారు పెట్టదలచుకొన్నారన్నది సభకు తెలియజేయవచ్చునని మనవిచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– (శ్రీ సిపెచ్· విద్యాసాగర్‌రావుతో) రిప్లయ్ ఇస్తానన్నారుకదా·

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– మీరు మా రెసిక్యూకు రావాలి· కొత్తఢిల్లీలోని జాతీయ జౌళి సంస్థ ఛైర్మనుకు ముసాయిదా అవగాహన పత్రాన్ని అందజేయడం జరిగింది, అంధ్రప్రదేశ్‌లో మిల్లుల పునరుద్ధరణకు సంబంధించి జాతీయ జౌళి సంస్థ తుది ప్రతిపాదనలు ఇంకా అందవలసివుంది అని సమాధానమిచ్చారు· రాష్ట్ర ప్రభుత్వం అంచనాల ప్రకారం నాలుగు మిల్లుల ఆధునికీకరణకు ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? నయాపైసా, అవుతుందో, రెండు నయాపైసలు ఖర్చవుతుందో – ఒక అవగాహన వుండాలి కదా?

భారీపరిశ్రమల శాఖా మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- కొలీగ్ విద్యాసగర రావుగారి పర్మిషన్‌తో నేను చెపుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎవరి ఇష్టం వచ్చినట్టు వారు జవాబు చెపితే ఎట్లా?

Sri P. Ramachandra Reddy:- I am only supplementing. I request you to hear me. He is my colleague. Machine belongs to me and cloth belongs to you. Why are you objecting....

Sri Ch. Vidyasagar Rao:- Let there be a separate answer about machine and cloth. (laughter).

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- బట్టలు తయారుచేసే డి.బి.ఆర్. మిల్స్‌గాని, అజంజాహీ మిల్స్‌గాని, గుల్బర్గాలోని మోజంజాహీ మిల్స్‌గాని చాలా పురాతనమైనవి. ఇప్పుడు టెక్నాలజీ చాలా అడ్వాన్స్ అయింది. తమకు తెలుసు, బొంబాయిలో ఓల్డ్ మిల్స్ క్లోజ్‌చేసి, కొత్తవి ఏర్పాటుచేసే సందర్భంలో అక్కడినుంచి పార్లమెంట్ మెంబర్‌గారు కూడా ఎన్నికయ్యారు.

(అంతరాయము)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ భూముల అమ్మకంవల్ల ఎంత డబ్బు వస్తుందను కొంటున్నారు? ఆధునీకరణకు ఎంత డబ్బు ఖర్చు అవుతుంది? ఎన్ని రోజులలో పూర్తి అవుతుంది? ఈ మూడు సింపుల్ క్వశ్చన్స్.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- నేను చెప్పే ప్రయత్నం చేస్తుంటే మీరు వినకపోతే ఎట్లా? మిషనరీ విలువ భూమి విలువకంటే తక్కువ ఉంటుంది. డి.బి.ఆర్. మిల్స్‌గురించి సభలో 10 సార్లు వర్ణించడం జరిగింది. చివరకు మిగిలేది భూమేనని, ఆ భూమి ధరతో ఫ్యాక్టరీని నడపవచ్చుననేవరకు మనం వచ్చాం. దాని ఎగ్జాంపుల్ ఇచ్చి నేను ఏమంటున్నాను భూమి విలువ ఎక్కువ వుంటుంది కాబట్టి కొత్త మిషన్స్ పెట్టడం మంచిది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- 'కొండ నాలికకు మందువేస్తే ఉన్న నాలిక పోయింది, భూమి పోయింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- డి.బి.ఆర్. మిల్స్‌లో మూడు వేల మంది పనిచేసేవారు, ఇప్పుడు మూడువందల మంది కూడా లేరు. భూములను అమ్ముకొని కార్మికులను రోడ్డుమీద వేస్తున్నారు. వారి రక్తాన్ని ధారపోసి 30 సంవత్సరాలుగా ఉద్యోగాలుచేస్తే వారిని రోడ్డున పడేసి చిత్రహింసలుచేస్తున్నారు. అజంజాహీ మిల్స్‌లోకూడా అదే పరిస్థితి తెస్తున్నారు. ఉద్యోగులను రోడ్డుమీద పడవేయకుండా వారిని ఆదుకొంటామని ప్రభుత్వం వాగ్దానం చేస్తున్నాక ఆధునికీకరణ చేయడానికి మాకు అభ్యంతరంలేదు, కాని కార్మికులను ఉద్యోగాల లోంచి తీసివేయడం జరగదని హామీ ఇవ్వాలి.

శ్రీ డి· ప్రసాదరావు:– ఈ ఒప్పందంలో అట్లాంటి అవకాశం ఇవ్వడంలేదు·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– తీసివేస్తున్నారు· సర్‌సిల్క్ మూతపడిపోయింది, మిల్స్ అన్నీ మూతపడిపోతున్నాయి, వాటి ఆస్థులన్నీ అమ్ముకొంటున్నారు ఆధునీకరణపేరుతో

శ్రీ డి· ప్రసాదరావు:– అది సపరేట్ క్వశ్చన్·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– సపరేట్ క్వశ్చన్ ఎందుకు అవుతుంది?

శ్రీ డి· ప్రసాదరావు:– విషయం తరువాత తెలియజేస్తాను·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– కార్మికులను రోడ్డుమీద పడవేయకుండా హామీ ఇవ్వండి·

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారితో):– పరిశీలన చేయండి·

శ్రీ డి· ప్రసాదరావు:– తప్పకుండా పరిశీలన చేస్తాను·

శ్రీ బి· బాల్‌రెడ్డి:– పరిశీలన ఏమిటి?

శ్రీ టి· పురుషోత్తమరావు:– అధ్యక్షా, ఇందులో నాలుగు అంశాలు ఉన్నాయి· 13·4·90న అప్పటి ముఖ్యమంత్రిగారి ఇంటిలో ఎన్·టి·సి· మరియు బ్రేడ్ యూనియన్ నాయకుల మధ్య ఒక సమావేశం జరిగింది· తరువాత 17·4·90న సభలో ఒక స్టేట్‌మెంట్ చేశారు· 20·4·90న ప్రభుత్వ ప్రతినిధుల మరియు ఎన్·టి·సి· మధ్యన కుదిరిన అవగాహన పత్రంమీద సంతకంచేశారు· ఇప్పటివరకు ఒక్క అంశంమ్మీకుడా చర్య తీసుకోలేదు· అందుకు కారణం ఏమిటి? వీరు కొత్తగా వచ్చిన మంత్రి, వీరు సమాధానం చెప్పడం కష్టం· ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయించి ముఖ్య మంత్రిగారు వచ్చిన తరువాత సమాధానం చెప్పించండి·

మిస్టర్ స్పీకర్:– నో పోస్ట్‌పోన్‌మెంట్·

శ్రీ టి· పురుషోత్తమ్మరావు:– ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్, మీరు అవగాహన చేసుకోకపోతే – ఐయామ్ సారీ·

మిస్టర్ స్పీకర్:– హీ విల్ ప్లేస్ ఆన్ ది టేబుల్·

శ్రీ డి· ప్రసాదరావు:– అధ్యక్షా, మొన్న జరిగిన ఒప్పందం ప్రాథమికమ్మైంది· ఇంకా ఎన్·టి·సి·తో తుది ఒప్పందం జరగవలసివుంది· 18·7·91న జరిగిన బోర్డ్ సమావేశంలో వారు నిర్ణయం తీసుకొన్నారు· ఈ మిల్స్‌ను ఆధునికరించడానికి కావలసిన ఎస్టిమేట్స్‌ను తయారుచేసుకొని, ఆర్థిక సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొన్న తరువాత రాష్ట్ర ప్రభుత్వంతో తుది ఒప్పందంచేసుకొనడానికి వారు నిర్ణయిస్తారు కనక, వారి తుది ఒప్పందంచేసేసరికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలన్నీ అమలుచేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను·

శ్రీ సిపెచ్ విద్యాసాగరరావు:– మీరు మా రెస్క్యూకు రావాలి.

Mr. Speaker:– If you want he will place on the Table of the House.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– ఏది ప్లేస్ చేయమంటారు? ఇదీ చాలా సీరియస్ మేటర్. How can you allow the Minister to answer like this?

మిస్టర్ స్పీకర్:– వారు చెప్పిన దానిలో మీ ప్రశ్నకు సమాధానం వచ్చింది. మీరు నన్ను ఇబ్బందిపెడుతున్నారు. మీ ప్రశ్నలకు సమాధానం పంపించమని నేను చెప్పాను. ఇంతకన్నా ఎక్కువ జవాబు లేదు.

శ్రీ సిపెచ్. విద్యాసాగరరావు:– మాకు జవాబు రాలేదు. ఇది బడ్జెట్ సెషన్. రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌మీద దీనివల్ల ఎంత భారం పడబోతున్నదో మనం ఆలోచించాలి. జవాబు చెప్పడానికి కూడా కనికరించకపోతే మేము ఎక్కడికిపోవాలి. మిల్లు ఆధునీకరణకు ఎంత డబ్బు కావాలి? ప్రస్తుతం వున్న భూముల అమ్మకం ఎంత డబ్బు వస్తుందని అనుకొంటున్నారని అడిగాం. సమాధానం ఇదా?

మిస్టర్ స్పీకర్:– వారు చెపుతుంటే ఆపారు కదా?

Sri Ch. Vidyasagar Rao:– It amounts to insulting opposition.

Mr. Speaker:– Q.No. *3091(56) is postponed.

చిత్తూరు జిల్లాలో నామప్రతిపాదనపై సాగునీటి పనులు

57–

*3174–(పెచ్)– శ్రీమతి బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి), జి. ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు), ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం), ఎన్. రామ కృష్ణారెడ్డి (పుంగనూరు), ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ), వై. రామకృష్ణుడు (తుని), ఏ. మాధవరెడ్డి, కె. రమాకాంత్ (బోధన్):– చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1989, నవంబరు నుండి 1990, సెప్టెంబరు వరకు చిత్తూరు జిల్లా సాగునీటి శాఖ నామప్రతిపాదనపై పనులను యిచ్చిన విషయం వాస్తవమేనా; అయినచో ఆ పనుల మొత్తం విలువ ఎంత;

(ఆ) ఇంజనీర్లు పనులను విడగొట్టిన విషయం కూడా వాస్తవమేనా; అయినచో, సదరు జిల్లాలో మొత్తం ఎంత విలువగల పనులను ఆ విధంగా చేయడం జరిగింది;

(ఇ) చిత్తూరు జడ్.పి.సి., చిత్తూరు కలెక్టరు ఈ అవకతవకలపై ఆదేశించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఈ) అయినచో, ఇంజనీర్లపై తీసుకున్న చర్య ఏమిటి?

చిన్నతరహా నీటి పారుదల శాఖ మంత్రి (శ్రీ సి. రామచంద్రారెడ్డి):–

(అ) అవునండీ. ఈ పనులలో రూ. 42.17 లక్షల మొత్తం లేగ్ ఉన్నది.

(ఆ) కాదండీ.

(ఇ) అవునండీ. నామినేషను పై ఇచ్చిన పనులను సమీక్షించడానికి చిత్తూరు జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. పరిపాలనా విభాగపు ఇంజనీరు – ఇన్–చీఫ్ నంద్యాల సర్కిలులోని తెలుగుగంగ ప్రాజక్టు సూపరింటెండింగు ఇంజనీరును విచారణాధికారిగా నియమించారు.

(ఈ) విచారణ ఇంకా కొనసాగుతున్నది.

శ్రీ డి. ముద్దుకృష్ణమ నాయుడు:– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో రు. 42 9.20 లక్షల మొత్తం చేరి ఉందన్నారు. నామినేషన్ ఇచ్చినట్లు ఒప్పుకున్నారు. విచారణ కమిటీ వేసినట్లు ఒప్పుకున్నారు. కమిటీ వేసి కూడా చాలా రోజులయింది. కమిటీ రిపోర్టు రాలేదు. ఎస్.ఇ.వచ్చి, ఒక్క రోజులో అన్ని పనులు తిరిగి చూశారు. నామమాత్రంగా ఎంక్వయిరీ చేశారు. ఈ విధంగా నామినేషన్ ఇచ్చిన పనులకు రు 1.50 కోట్లు దిబ్బు ఇచ్చారు. ఒక్క తిరుపతి డివిజన్‌లోనే రు. 3 కోట్లు బకాయిలున్నాయి. పనులు చేయకుండా పరిస్థితి ఉంది. ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉండే మంత్రులకు బంధువులు, శాసన సభ్యుల బంధువులు తీసుకున్నట్లుగా జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలలో, జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాలలో చర్చకు వచ్చింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి (పీలేరు):– మంత్రులు, శాసన సభ్యుల బంధువులు ఉన్నారని అంటున్నారు ముఖ్యమంత్రిగారి బంధువులు లేరా?

శ్రీ డి. ముద్దుకృష్ణమ నాయుడు:– 'గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్లు' ఎందుకు అనడం? కోట్లు తిన్నారు. దీని మీద హౌస్ కమిటీ వెయ్యాలి. రు. 4 కోట్ల వరకూ మిస్‌ఎప్రాప్రియేషన్ జరిగింది. అదే విధంగా ప్రస్తుతం ఉన్న శాసన సభ్యుల, మంత్రుల బంధువులకు సంబంధం ఉంది. దీని మీద హౌస్ కమిటీ వెయ్యాలి. క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేయించాలి. రూలింగ్ పార్టీకి సంబంధం ఉంది కనుక హౌస్ కమిటీ వేయాలి. రిపోర్టు ఏమి వచ్చిందో చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రశ్న వేయాలి. 'ఉన్నారా?' అని అడగాలి కాని ప్రశ్న వెయ్యకుండా ఉన్నారు అని మీరు చెబితే ఎట్లా?

శ్రీ జి ముద్దుకృష్ణమ నాయుడు.– శాసన సభ్యుల యొక్క బంధువులు ఉన్నారా, క్యాబినెట్‌లో ఉండే వారి బంధువులు ఉన్నారా, సూటి ప్రశ్న.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇదేమిటి? నవంబరు, 1989 నుంచి సెప్టెంబరు 1990 వరకు నామినేషన్ మీద ఇచ్చిన పనుల వివరాలు అడిగారు. చెబుతాను ఇరిగేషన్ డివిజన్, తిరుపతికి సంబంధించి 144 పనులు. జి.ఒ.ఎం.ఎస్.నెం. 187 క్రింద ఇచ్చారు ఇ-ఇ. గారికి ఉన్న అధికార పరిధిలోనే నామినేషన్ ఇచ్చారు. దాని విలువ 18 లక్షల 62 రూపాయలు. ఇరిగేషన్ డివిజన్, మదనపల్లిలో 162 పనులు మాత్రమే ఇచ్చారు. అది కూడా జి.వో.ఎం.ఎస్.నెం. 187 పరిధిలో మాత్రమే ఇచ్చారు. దాని విలువ 23 లక్షల 42 రూపాయలు; మైనర్ ఇరిగేషన్, శ్రీకాళహస్తికి రెండు పనులు మాత్రమే ఇచ్చారు. దీని విలువ రు. 13 వేలు మాత్రమే. గౌరవ సభ్యులు ముద్దుకృష్ణమనాయుడుగారు రు. 3 కోట్లు అన్నారు. రు. 3 కోట్లు కాదు. మొత్తం పనులు విలువ రు. 42 లక్షల 17 వేలు మాత్రమే. 308 పనులు, దీని విలువ రు. 42 లక్షలు మాత్రమే అని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:– రు. 3 కోట్లు నామినేషన్ ఇచ్చిన వారికి చెల్లించాలి. వాస్తవమేనా?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– పని చేసిన వారికి ఈ పీరియడ్‌లో ఎటువంటి బకాయిలూ లేవు. నవంబరు 1989 నుంచి సెప్టెంబరు 1990 వరకూ లేవు. మిగతా పనులను క్యాన్సిల్ చెయ్యడం జరిగింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– నామినేషన్ మీద పనులు ఇచ్చినట్లుగా మంత్రిగారు ఒప్పుకున్నారు. రు. 42 లక్షలు అన్నారు. కానీ కాదు. ఇంకా ఎక్కువ మొత్తంలో జరిగింది ఇప్పుడే కాదు. జిల్లా ప్లానింగ్ బోర్డు మంత్రిగా శ్రీ సమరసింహా రెడ్డి ఉన్నప్పుడే చెప్పాము. ఆ రోజున జిల్లా ప్లానింగ్ బోర్డు సమావేశంలో గలాటా అయింది. ఎంక్వయిరీ చేస్తామన్నారు. మేము పట్టుబడితే ఎంక్వయిరీ వేశారు. ఎస్.ఇ. ఒక రోజు వచ్చి, నామమాత్రంగా ఇన్ని పనులనూ మూశారు. ఒక్క రోజులో ఇన్ని పనులు మూశారంటే ఇ నుంచి వత్తిడులు ఉన్నాయి కనుకనే ఇన్స్‌పెక్ట్ చెయ్యలేదు. బోగస్ బిల్స్ వేశారు.

మిస్టర్ స్పీకర్ – కాశ్చన్ చెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అన్నీ కూడా బినామీ పనులే. బోగస్ పనులే. బిల్స్ తీసుకుని డబ్బులు డ్రా చేసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ చెయ్యాలని చాలాసార్లు చెప్పాము.

ఇప్పటికయినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎ·సి·బి· లేదా జ్యుడిషియల్ ఎంక్వయిరీ లేదా హౌస్ కమిటీతో వేయండి· చర్య తీసుకోవాలి· ఇది జరిగి సుమారు సంవత్సరం అయినా ఇప్పటికీ ఏ చర్య తీసుకోలేదు· ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– జిల్లా ప్రజాపరిషత్ వారు 23·11·90న కమిటీ వేశారు· రెండు సబ్ కమిటీలు వేశాము· గౌరవ సభ్యులు శ్రీ బి· గోపాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేశాము· వారి రిపోర్టు ఇప్పటి వరకూ రాలేదు·

(ఇంటరప్షన్స్)

తెలుగుగంగ ఎస్·ఇ లక్ష్మయ్య గారిని విచారణాధికారిగా వేశాము· వారి రిపోర్టులో స్పష్టంగా డిసిప్లినరీ లాప్సెస్ ఉన్నాయి, డీటెయిల్డ్ ఎంక్వయిరీ చెయ్యాలి అని ప్రభుత్వానికి వ్రాశారు· ఇంజనీర్-ఇన్-ఛీఫ్‌కు వ్రాశారు 21·2·91న వారు తమ ఉత్తరంలో ఉత్తర్వు వేసి, డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేయవలసిన అవసరం ఉందని వ్రాశారు

శ్రీ ఎం· రఘుమా రెడ్డి:– అధ్యక్షా, ఇ·ఎస్·ని· 23·3·91న డిసిప్లినరీ ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి, సవివరంగా ఎంక్వయిరీ చేయాలని చెప్పినట్లు చెప్పారు· అంటే శాసన సభలో క్వశ్చన్ వచ్చిన తరువాత ఇది జరిగింది·

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న వెయ్యండి·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– ఇప్పటికి దాదాపుగా 9 నెలలు అయింది, కమిటీ వేసి·

మిస్టర్ స్పీకర్:– రిపోర్టు రావడానికి 9 నెలలు ఎందుకు పట్టింది అని అడగాలి·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– ఇందులో కొంత గోల్‌మాల్ జరిగింది· ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి అని ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లు చెప్పారు· ఎంక్వయిరీ ఇంజనీర్-ఇన్-ఛీఫ్‌తో కాదు· వారిపై అధికార పార్టీ వారి పెత్తందారులు వస్తాయి కనుక హౌస్ కమిటీ వేసి, ఎంత డబ్బు అనేది వాస్తవంగా బయటకు రప్పించాలి· హౌస్ కమిటీ వేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి·

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ ఎస్·ఇ గారిని ఎవరినయితే అపాయింట్ చేసారో, వారు వారియొక్క రిపోర్టు 4–3–1991న ఇవ్వడం జరిగింది· జనరల్ బాడీ జిల్లా పరిషత్తు వేసిన దానిలో విచారణ జరిపి ఎటువంటి రిపోర్టు ఇవ్వడం జరగలేదు· మా ఇంజనీర్ను చిత్తశుద్ధితో ఎంక్వయిరీ చేయమన్నప్పుడు ఎంక్వయిరీ చేసే డిసిప్లినరీ లాప్సెస్ మాత్రం ఉన్నాయని చెప్పడం జరిగింది· దాని మీద కూడా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధితోటే విచారణ చేయడానికి···

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– చిత్తశుద్ధి అన్న మాటే లేదు·····

శ్రీ సి. రామచంద్రారెడ్డి.– మీరు చెబుతున్న దాని మీద విచారణ చేయించాము. రు. 3 కోట్లు కాదండీ, రు. 42.17 లక్షలు. పూర్వం కూడా ఏమి జరిగిందో అది కూడా నా దగ్గర రిపోర్టు ఉంది. ఇప్పుడు ప్రభుత్వం కూడా వేరే ఇంజనీర్స్‌తో డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం రఘుమారెడ్డి – మేము హౌసు కమిటీ వేయమని డిమాండు చేస్తున్నాము. మంత్రిగారు ఆ విషయం గురించి సమాధానం చెప్పడం లేదు. దానికి ఏం సమాధానం చెబుతారో – లెట్ హిమ్ గో ఆన్ రికార్డ్.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, జిల్లా ప్రజా పరిషత్తు విచారణ కమిటీకి తెలుగు దేశం వారే ఆదేశాలు ఇచ్చారు. విచారణ కమిటీ వేశారు. ఆ విచారణ కమిటీ రిపోర్టు వస్తే దాని మీద చర్య తీసుకుంటాము. అంతే కానీ హౌసు కమిటీ అవసరం లేదు. ఇంకొక ఇంజనీర్‌తో డీటెయిల్డ్ ఎంక్వయిరీ చేయించేదానికి సిద్ధంగా ఉన్నామని మాత్రం నేను చెప్పాను.

(అంతరాయం)

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, చిత్తూరు జిల్లాలో జరిగిన మైనరీ ఇరిగేషన్ కుంభ కోణంలో మదనపల్లిలో రు. 162 లక్షలూ, తిరుపతిలో రు. 144 లక్షలూ, కాళహస్తిలో రు. 42 లక్షలూ మొత్తం కలిపి రు. 3 కోట్లకు పైగా అవుతోంది. అయితే వారు చెప్పినదేమంటే టెండర్లు పిలిచి కొన్ని ఇచ్చాము, టెండర్లు లేకుండా నామినేషన్ మీద కొన్ని ఇచ్చామన్నారు. కానీ టెక్నికల్‌గా మొత్తం నామినేషన్ మీద ఇచ్చి తరువాత అగ్రిమెంట్లు సృష్టించుకుని చేసారు. మొత్తం నామినేషన్ పైనే ఇచ్చారు. వాళ్లకు కావలసిన కంట్రాక్టర్లకు పనులు చేయకనే, ఏ చెరువు అయితే తెగిపోయిందో, ఆ చెరువు మీద మట్టి వేయకుండానే బిల్లులు తీసుకుని ఆఫ్ఫర్ థాట్ – టోటల్‌గా మింగేసిన డబ్బు రు. 3 కోట్లు కాకుండా ఇంకా ఇప్పుడు పే చేయవలసి ఉంది. మినిస్టరు గారు చెప్పలేదు. దగ్గర దగ్గర రు. 1.9 కోట్లు పే చేయవలసి ఉంటుంది. అంతా టోటల్‌గా రు. 5 కోట్లు మిస్ అప్రాప్రియేషన్ జరిగింది. మేము పోయాము, చూసాము. జిల్లా పరిషత్తు సబ్ కమిటీలో వెళ్లడం, తిరగడం చెరువులు చూడడం జరిగింది. అటు తెలుగుదేశం, ఇటు కాంగ్రెసు అని కాకుండా అక్కడి ప్రజలు, ఆరుబయట చావిళ్లలో కూర్చుని డిస్కస్ చేస్తుంటారు. అంతా భోంచేసారు. ఈ శాసన సభ్యులు కావచ్చు ఓడిపోయిన శాసన సభ్యులు కావచ్చు....

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అంటే ఇదా? మేకు టైం ఇచ్చి తప్పు చేసినట్లుగా ఉంది.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– జరిగింది అంతా నామినేషన్ మీద ఇచ్చారు. మొత్తం రు. 3 కోట్లు నామినేషన్ మీద ఇచ్చి తరువాత అగ్రిమెంటు చేసారు. టెండర్లు పిలవలేదు. సక్రమంగా జరగలేదు.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నేను సభకు రు· 42 లక్షల····

శ్రీ కె· విద్యాధరరావు·– సబ్ కమిటీ రిపోర్టు ఇవ్వలేదని మంత్రివర్యులు చెప్పారు· కనుక సభ్యులు చెప్పడానికి అవకాశం ఇవ్వాలి·

శ్రీ బి· గోపాలకృష్ణారెడ్డి:– అధ్యక్షా, జిల్లా ప్రజా పరిషత్తు కమిటీ అధ్యక్షుడిగా నేను వెళ్లి ఎంక్వయిరీ చేస్తే అక్కడి అధికారులు తాళాలు వేసుకుని రికార్డులు చూపలేదు· అటువంటి అన్యాయం జరిగింది· వాళ్లు భయపడ్డారు· కనుక హౌసు కమిటీ వేయవలసిన అవసరం ఉంది· అక్కడి రైతులు దీని గురించి డిస్కస్ చేస్తున్నారు· వారు అప్పుడున్న మంత్రులకు ఇచ్చాము, అప్పుడున్న శాసన సభ్యులకు ఇచ్చాము అని వాళ్లు క్లియర్‌గా చెబుతున్నారు· కనుక దీని మీద హౌసు కమిటీ వేయవలసిన అవసరం ఉంది·

Mr. Speaker:– You are again giving a speech then. He wanted to demand for a House Committee. That is all they wanted.

(అంతరాయం)

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నేను విన్నాను· నేను ఆన్సర్ చెబుతాను రు· 42 లక్షల మీద మాత్రమే నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది· 308 వర్క్స్ మాత్రం నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది· జీ·ఓ·ఎం·ఎస్·నెం· 187లో ఏ అధికారాలయితే ఉన్నాయో దాని ప్రకారం 31·7·1989లో ఇస్యూ చేసిన జీ·ఓ· ప్రకారం మాత్రమే నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది·

శ్రీ ఏ· మాధవరెడ్డి:– ఒక్క విషయం అధ్యక్షా, దీని మీద జిల్లా పరిషత్తు సబ్ కమిటీ వేసారు· వేసిన దానిలో వాళ్లు వెళితే అక్కడి అధికారులు రికార్డులు ఇవ్వని మాట వాస్తవం అవునా, కాదా? ఇవ్వని సందర్భంలో వాళ్లు ఎంక్వయిరీ ఎట్లా కంప్లీట్ చేస్తారు? మరి మీరు కూడా అప్పుడు ఇక్కడే కూర్చున్నప్పుడు ప్రభుత్వం మీద కానీ, మంత్రుల మీద కానీ ఏ ప్రభుత్వానికి సంబంధించిన శాసన సభ్యుల మీద కానీ ఆరోపణలు వచ్చినప్పుడు హౌసు కమిటీ వేయడం కానీ, ఏ·సి·బి· ఎంక్వయిరీ చేయడం కానీ మామూలుగా జరిగేది· ఇప్పుడు ఈ మంత్రులకూ, శాసన సభ్యులకూ చిత్త శుద్ధి ఉంటే ఇది ఏ·సి·బి·కి ఎందుకు ఇవ్వరు? లేకపోతే హౌసు కమిటీ వేయండి· మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి· మేము ఏమీ తప్పు చేయలేదని చెప్పుకోండి· తప్పు చేయకపోతే ఏదో సమాధానాలు చెబుతూ తప్పించుకోవడం ఎందుకు? ఎందుకు భయపడుతున్నారు? అంటే తప్పులు చేసారు కాబట్టి భయపడుతున్నారు· తప్పు చేయకపోతే హౌసు కమిటీ వేయండి· ఏ·సి·బి·కి ఇవ్వండి· మేము హ్యాపీ చేస్తాము· చేయకపోతే మమ్మల్ని అడగండి·

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నేను ఇంతకుముందే మనవి చేసాను· కాంపిటెంట్ ఎథెక్నివ్ ఇంజనీర్‌ను విచారణ చేయడానికి నియమించడానికి సిద్ధంగా ఉన్నాను·

(Some Members were on their legs)

Mr. Speaker:- Every demand cannot be accepted as you say. You know the formality also. Even though your name is not there, I am giving you time but now, you please take your seat.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది. ఒక ఎస్.ఇ తో ఎంక్వయిరీ అన్నారు. రెండు విషయాలు చెప్పారు. ఒకటి జిల్లా పరిషత్తు సబ్ కమిటీ వేయడం. గోపాలకృష్ణ రెడ్డి అధ్యక్షతన ఒక కమిటీ వేసాము. ప్రభుత్వపరంగా ఒక ఎస్.ఇ. చేత ఎంక్వయిరీ చేయించాము అన్నారు. ఎస్.ఇ. ఎంక్వయిరీలో కూడా 4.3.91న రిపోర్టు సబ్మిట్ చేయడం జరిగింది. తీవ్రమయిన అభ్యంతరాలు చెప్పడం జరిగింది. He requires a detailed enquiry. There is a clear prima facie case of misuse of authority.....అని చెప్పి వారే సమాధానం చెప్పారు. 4.3.91న ఇ.ఎస్.సి.కి సబ్మిట్ చేస్తే 23.8.91న ఎంక్వయిరీ కావాలని చెప్పి ఇ.ఎస్.సి. గారు చెప్పారని కూడా వారు చెప్పారు. 23వ తేదీ అంటే ఎప్పుడూ ఈ ప్రశ్న వేసిన అనంతరం శాసన సభలో చర్చ వస్తుందని ఇ.ఎస్.సి. గారు చెప్పారు. గోపాలకృష్ణ రెడ్డిగారు మాకు రికార్డును ఇవ్వలేదని ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారు చూపించలేదని అవకతవకలున్నాయని చెప్పి తాళాలు వేసుకుని వెళ్ళారనీ స్పష్టంగా వారు చెబుతున్నారు. ఒక ప్రక్క మంత్రిగారు అంగీకరించారు లోపం జరిగిందని. రు. 42 లక్షలు మీరు అన్నది కాదు, మేము అన్న రు. 5 కోట్లూ కాదు – ప్రజలకోసానికి, లోకానికి తెలియజేయాలి కాబట్టి మీకు చిత్తశుద్ధి ఉంటే వారు రు. 2, 3 కోట్లూ, రు. 42 లక్షలో మీ అంతట మీరు ఒప్పుకున్నారు అది పత్రికలలో బయటకు పోయింది. అవకతవకలు జరిగాయని – అయితే ఏ మేరకు జరిగాయో – ఆ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న వెంగారెడ్డిగారు ఉన్నారు. వారికి కూడా చెడ్డ పేరు వస్తుంది. చెడ్డ పేరు రాకుండా ఉండడానికి దయచేసి వెంటనే హౌసు కమిటీ వేయడానికి అంగీకరించాలని కోరుతున్నాను. లేదంటారా దీనికి మీరు ఏ విధంగా చెప్పిన మాట కాదని చెప్పి రుజువు చేసుకోగలుగుతారు? 24.3.91న రిపోర్టు ఇ.ఎస్.సి.కి పంపితే 7 నెలల తరువాత ఏ విధంగా నిర్ణయిస్తారు? అవకతవకలున్నాయని మీ అంతట మీరు అంగీకరించారు. ఒక ప్రక్క ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు రికార్డులు చూపించలేదని గౌరవసభ్యులు చెబుతున్నారు. ఈ రెండూ జరిగితే ప్రజలు ఏమనుకోవాలి? లంచగొండి తనంలో మీ చేతులు కూరుకు పోయాయని ప్రజలు అనుమాన పడతారు. కనుక దయచేసి వెంటనే హౌసు కమిటీకి అంగీకరించమని డిమాండు చేస్తున్నాను.

Mr. Speaker:- Again I am saying that you are speaking like that. No. No. please. విద్యాధరరావుగారూ, అందరు లేచి చేసేది ఏమీ లేదు. హౌసు కమిటీ వేస్తారా, లేదా అని అడిగితే అడిగిన దానికి సమాధానం వచ్చిన దానిమీద నో యాక్షన్ మీకు వుంటుంది. అలాగాకుండా దీని మీద నలుగురు లేచి, 10 మంది లేచి నో, నో అనే అలవాటు మరచిపొమ్మని చెబుతున్నాను. విద్యాధరరావుగారు నోర్ముకోండి. When I am saying, you are going on speaking like that. Please maintain decorum.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నేను సిరీయస్ ఎలిగేషన్ అనలేదు· ప్రొసీజరల్ లాప్సెస్ వున్నాయని చెప్పడం మాత్రం జరిగింది· వారు నేను చెప్పిన దానిని సీరియస్ ఎలిగేషన అని చెప్పడం సబబు కాదేమో అని వారు పెద్దలు కాబట్టి నేను కోరుతున్నాను· రెండవది ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే విచారణ జరపాలని, హౌస్ కమిటీకి అంగీకరించాలని అన్నారు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– ప్రొసీజరల్ లాప్సెస్ ఏమిటో చెప్పాలి· He is hiding. Sir, let him tell the procedural lapses. You have also to come to our rescue.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– నేను ఇంతకు ముందే చెప్పాను· సీనియర్ ఎఫెక్టివ్ కాంపిటెంట్ ఇంజనీర్‌తో విచారణ జరిపిస్తానని చెప్పాను·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు ఇలా వాడావిడి చేస్తే ఎలాగండి· విద్యాధరరావుగారు తమరికి ట్రెయినింగ్ యివ్వవలసి వస్తుంది· I cannot come to your rescue. You please resume your seat.

శ్రీ కె· విద్యాధరరావు:– దయచేసి తమరు మా రెస్క్యూ రావాలి· ఇవాళ ఈ హౌస్ మందాగా జరగాలి· ఎలాంటి అంతరాయం లేకుండా మంత్రివర్యులు కప్పిపుచ్చుకోడానికి ప్రయత్నం చేస్తే వచ్చే రియాక్షన్స్ అధ్యక్షా, సీరియస్ ఎలిగేషన్ కాదు ప్రొసీజరల్ లాప్సెస్ అని మంత్రిగారు చెప్పారు· ఆ లాప్సెస్ ఎలా జరిగాయి? Sir, he is hiding this. Why? వారు ఏమీ దాచుకోవడం లేదని చెప్పారు· మరి ఇక్కడ లాప్సెస్ చెప్పక పోవడం దాచుకోవడం కాదా?

Mr. Speaker:– Again if I give a chance to you I have to give to a few others also.

Sri K. Vidyadhara Rao:– May I be assured by the Chair, that you will make the Minister to come out with the procedural lapses Sir?

Mr. Speaker:– I will give you chance after giving chance to other Members.

Sri K. Vidyadhara Rao:– O.K. Sir, when I am having that assurance.

శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):- అధ్యక్షా, 1983 సంవత్సరం నుంచీ 1989వ సంవత్సరం వరకు యియర్ వైజ్ నామినేషన్స్ మీద ఏమేమి వర్క్స్ ఇచ్చారు? ఎంత వాల్యూ ఇచ్చారు? అందులో స్పిటప్ చేసి ఇచ్చినారా? స్పిటప్ చేసి వుంటే ఎంత వాల్యూ చేశారు? దానికి సంబంధించిన అధికారులు, ఇంజనీర్లు అధికార పరిధిలోనే ఇచ్చారా? పరిధిని అతిక్రమించి వుంటే వారి మీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అవిడ పాత సంగతి మాట్లాడుతున్నారు. విచారణ చేయదలచుకుంటే మేమూ రడీగా ఉన్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఎందుకు మీకు హడావుడి. ఆమెకు క్వెట్ లేదా?

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, వారు మాట్లాడుతున్నప్పుడు మేము ఊరుకున్నాము.

(అంతరాయం)

శ్రీ శివరామరాజు (అత్తిలి):- ఏమి మాట్లాడుతారు. కూర్చోండి. ఇప్పుడు ఎంక్వయిరీ చేయమని అంటే భయపడుతున్నారు. దమ్ములు లేవా. దమ్ములు వుంటే విచారణకు ఒప్పుకోవాలి. 1983 నుంచీ ఎంక్వయిరీ చేయండి. అందుకు మేము రడీగా వున్నాము.

శ్రీమతి జి. అరుణ:- అధ్యక్షా, వాళ్లు మాట్లాడుతున్నప్పుడు మేము వూరుకున్నాము. రిపోర్టు వుంటే టేబుల్ మీద పెట్టించండి.

(Interruptions)

(Some Members were on their legs - shouting "we are prepared for enquiry")

Mr. Speaker:- Please resume your seats. When there is no need for your assistance you go on speaking. I am on my legs. All of you please resume your seats.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మొత్తం కోట్లకు కోట్లు భోంచేసారు.

(Some Members were on their legs shouting)

Mr. Speaker (on his legs):- Is this the way? When I said I am giving you chance each, you are not listening. I requested the Hon'ble Minister to answer the question.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- 1983వ సంవత్సరం నుంచీ హౌస్ కమిటీని వేయండి.

శ్రీ సి· రామచంద్రారెడ్డి·– ఇప్పుడు మేడం చెప్పిన 1983వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు అనే ప్రశ్నకు ఈ ప్రశ్నకు సంబంధం లేదు నా [illegible] సమాచారం లేదని కాదు· సమాచారం వున్నది· కానీ ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు మేడమ్ అడిగిన ప్రశ్నకు సబ్మిక్షన్ టు కండిషన్ పెడితే సమాధానం వస్తుందని చెబుతున్నాను 11·9·89 నుండి 1990 వరకు జరిగిన విషయం మీద సి·ఇ గారితోటి విచారణ జరిపిస్తామని మనవిచేస్తున్నాను·

శ్రీ జగదీష్ (గుత్తి):– 1983 నుంచి 1989 వరకు ఏమేమి నామినేషన్స్పైన ఇచ్చినారు? అవి రూల్స్కు విరుద్ధంగా ఇచ్చినారా, లేదా? టెక్నికల్గా స్క్రుటిని చేయకుండానే వర్క్ స్క్రుటిని చేసి ఇచ్చినారా, లేదా? ఎంక్వయిరీ వేస్తాము· ఎంక్వయిరీ వేస్తామని అంటున్నారు· ఎంత మొత్తం విలువ గల నామినేషన్స్ ఇచ్చారు? ఎవరవరి బంధువులు వున్నారు? మాజీ మంత్రులకు ఇందులో భాగం వున్నదా? మాజీ శాసన సభ్యులకు వున్నదా? అదంతా వివరంగా పేర్లతో సహా అందజేయాలని కోరుతున్నాను· టెండర్లకి గురించి అవినీతి చక్రవర్తులు ఈ సభలో మాట్లాడడానికి పర్మిషన్ ఇచ్చారా?

(అంతరాయం)

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– 1983 నుంచి 1989 వరకు అని అడుగుతున్న ప్రశ్న వేస్తే జవాబు ఇస్తానని చెప్పాను· కావాలనుకుంటే టేబుల్ మీద పెడతాను· ఇప్పుడు ప్రస్తుతం నా దగ్గర లేదు·

Mr. Speaker:– You ask your leader not to me. If he wants I will give you. Mr. Vidyadhara Rao, if I give him or permit him instead of allowing you. Mr. Sivarama Raju, when you don't regard to your own leader, then what can I do? ... you can also speak.

శ్రీ బి· వెంకటేశ్వరరావు·– హౌస్ కమిటీసి వేయాలి·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ముందుగా గౌరవ సభ్యురాలు అరుణ వేసిన ప్రశ్నకు "ఇప్పుడు ఈ ప్రశ్న ఉత్పన్నం అవదు· 1983 నుంచి 1989 వరకు ఏమేమి నామినేషన్స్ ఇచ్చినారనేది వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతానని" మంత్రిగారు చాలా సోర్ఫ్వేర్గా ముందుకు వచ్చి అన్నారు· సమాచారం సర్క్యులేట్ చేసేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదు· 1983వ సంవత్సరం నుంచి 1989వ సంవత్సరం వరకు తెలుగుదేశ ప్రభుత్వ కాలంలో జరిగినది టేబుల్ మీద పెట్టినా మాకు అభ్యంతరం లేదు· కానీ వ్యాపారంలో లాస్సెస్ జరిగినాయని అన్నారు కాబట్టి ఏమి లాస్సెస్ జరిగాయని అడిగితే సమాధానం చెప్పడానికి వెనుకాడుతున్నారు· మరి మంత్రిగారి ఉద్దేశ్యం ఏమిటి? ఈ ప్రశ్నకు సంబంధించి ఎటువంటి వ్యాపారంలో లాస్సెస్ జరిగాయో అనుబంధ ప్రశ్నలు అడుగుతుంటే ఎందుకు వెనుకాడుతున్నారు? వారి ఉద్దేశ్యం ఏమిటి?

Is it his intention to safeguard the concerned legislators and Ministers? 1983-89లో జరిగిన దానికి సమాధానాలు చెబుతున్నారు. ఈ క్వశ్చన్‌కు సంబంధించి ప్రొసీజరల్ లాప్సెస్ ఏమిటి? మీ సభ్యులు అడుగుతున్నారు. మేము కూడా అడుగుతున్నాము. Is the Government prepared for a judicial inquiry? Whatever he wants we are accepting and we are prepared. Let it be handed over the ACB. Is he prepared?

Mr. Speaker:- (To the Minister) Are you prepared for judicial inquiry or not? You tell that. It is sufficient.

శ్రీ కె. విద్యాధరరావు:- అదికాదు అధ్యక్షా, 1983-89లో జరిగినదానికి వివరణ యిస్తామన్న మంత్రిగారు 1989-90లో జరిగిన అవకతవకలకు ఈ ప్రశ్నకు సంబంధించి ల్యాప్సెస్ చెప్పరేమి? నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ల్యాప్సెస్ చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- వారు అడిగినదానికి వద్దు. మీరు అడుగుతారా? The matter is very serious. I have already asked.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు 1983-89లో సంబంధించి వారు అన్యథా భావించారు. నా తరఫున నేను సొంతగా అన్నది ఏమీ లేదు. గౌరవసభ్యులు అడిగితే నేను హౌస్‌లో సబ్‌మిట్ చేస్తాను మొత్తం 10,300 వర్క్స్‌కు 40 లక్షలు మాత్రం ఇన్‌వాల్వ్ వున్నది స్కామ్ చేయడం జరగలేదు. స్కామ్ చేసిమాత్రం యివ్వలేదు. [illegible] 187 ప్రకారం మాత్రమే నామినేషన్ యివ్వడం జరిగింది. దీనిమీద విచారణ కావాలంటే నేను సి.ఇ. గారితో విచారణ జరిపించడానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రొసీజరల్ ల్యాప్సెస్ చెబుతున్నారు కానీ మేము అడిగింది చెప్పడం లేదు. ఇంతవరకు ఆయన సమాధానం చెప్పారు. You cannot escape. He is intentionally avoiding answers to my questions. What are the procedural lapses?

Mr. Speaker:- Have you got anything to say about the procedural lapses?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:- ప్రొసీజరల్ ల్యాప్సెస్ ఉంటే మనవి చేస్తాను. ఏమీ లేదు. గ్రేవ్ ఆఫెన్సెస్ ఏమీ జరగలేదు. 187 నంబరు జీవో ప్రకారం చేయడం జరిగింది. ప్రొసీజరల్ ల్యాప్సెస్‌కు విరుద్ధంగా గ్రేవ్ ఆఫెన్సెస్ జరగలేదని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ల్యాప్స్ ఏమిటో చెప్పమనండి. మినిస్టర్ చెబుతున్నారు.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– చెబుతాను·

శ్రీ పి· నాగేశ్వరరావు:– హౌస్ సజావుగా నడవడానికి సలహా యిస్తాను· బాలాసీత నుండీ ఈ ప్రశ్న, సమాధానాలు జరుగుతున్నాయి· 40 నిముషాల పైన అయింది విషయం తేలలేదు· I do understand the difficulty.

మిస్టర్ స్పీకర్:– అది మన సోదరులకు కూడా ఉండాలి·

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఒక సొల్యూషన్ చెబుతాను· వారు అడిగే ప్రశ్నకు మంత్రి గారు చెప్పే సమాధానానికి ఒకదానికొకటి పొంతనలేకుండా ఉన్నది· 40 లక్షలు అని ఒకసారి అంటున్నారు· 4 కోట్ల రూపాయలు అంటున్నారు· తెలుగుదేశం పార్టీ వాళ్ళు అధ్యక్షతన కమిటీవేశారు కాబట్టి అక్కడ రికార్డ్స్ యివ్వలేదు· ఎస్·యి నాకు ప్రైమాఫేసీ కేసు ఉందని అంటున్నారు· విచారణ పెట్టేటట్లుగా కనిపించడం లేదు· దీనికి వేపి అవుట్ కనిపించడం లేదు కాబట్టి, ఇందులో ఏమీ తప్పు లేదు· హౌస్ కమిటీకి యాక్సెప్ట్ చేస్తే పోరబాటు వుంటే బయటపడుతుంది· ఈ విషయంలో ఎందుకు సిగ్గు పడాలి? ఎందుకు హౌస్ కమిటీ వెయ్యకూడదు? If there is nothing, they will come out with flying colours. Why should they not be prepared for a House Committee? I appeal through you to accept for a House Committee.

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇంతకుముందు హౌస్ కమిటీలు చాలా వేశారు· వాని అనుభవం నాకు వుంది కాబట్టి చీఫ్ టెక్నికల్ ఆఫీసర్‌తో విచారణ జరిపిస్తాను· నేను సిద్ధంగా వున్నాను· హౌస్ కమిటీ వేసేంత సబ్జక్టు కాదు· నేను కావాలంటే సి·ఇ· గారితో ఎంక్వయిరీ చేయిస్తాను·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– రఘుమారెడ్డిగారూ, ఇంత సీనియర్ మెంబర్ అయివుండి ఈ విధంగా చేస్తున్నారు? వేగిర పడకండి· జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తామన్నారు·

(మంత్రిగారిని ఉద్దేశించి)

మీరు ఏమన్నారో మరొకసారి చెప్పండి·

శ్రీ సి· రామచంద్రారెడ్డి:– చీఫ్ టెక్నికల్ ఆఫీసర్‌తో విచారణ జరిపించుతాను·

Mr. Speaker:– They are ready to send it to ACB after the prima facie case is established.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను తమద్వారా మంత్రిగారికి, ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే, ఇది చాలా సీరియస్ కేసు అని ఇక్కడ వున్నవాళ్లు చెబుతున్నారు·

ఎంక్వయిరీ గురించి ఛాలెండిలు ప్రతి ఛాలెండిలు చేసుకుంటున్నారు. 1983 నుంచి చేద్దామని వీళ్లు (ప్రతిపక్షాలు) అంటున్నారు. దానికైనా ఆయన అంగీకరిస్తారా? కనీసం ఎ.సి.బి.కి ఒప్పుకోండి. ప్రభుత్వం వారు ఈ విషయంలో ఏమీ జరగలేదు అనుకుంటే ఎ.సి.బికి అప్పగించడంలో అభ్యంతరం ఏమిటి? ఎ.సి.బి.కి ఒప్పుకోండి.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ అయిన తరువాత సీరియస్‌గా వుంటే తప్పనిసరిగా ఎ.సి.బికి అప్పగిస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఎ.సి.బికి ఒప్పుకున్నారా?

మిస్టర్ స్పీకర్:– డిపార్ట్‌మెంట్ ఎంక్వయిరీ అయిన తరువాత ల్యాప్సెస్ ఉంటే ఎ.సి.బికి అప్పజెపుతానన్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఇది ఎక్కడ పద్ధతండీ. మీరు సీనియర్ మంత్రిగా వున్నారు. ఆలోచించండి. మీరు హౌస్ కమిటీకి ఒప్పుకోవడం లేదు. ఎ.సి.బికి ఒప్పుకోమంటే ఒప్పుకోవడం లేదు. ఇటువంటి పరిస్థితి వుంటే మీ నిజాయితీమీద జనం అనుమానపడవలసి ఉంటుంది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– ప్రైమా ఫేసీ ఎస్టాబ్లిష్ అయిన తరువాత సి.బి.గారు చేసిన తరువాత, ఎ.సి.బికి పంపించడానికి సిద్ధంగా వున్నాము.

శ్రీ ఎ. మోహన్‌రెడ్డి (మదనపల్లి):– ఇటువంటి ఎంక్వయిరీలు బి.డి.పి వారి టైమ్‌లో ఎన్ని చేశారని అడుగుతున్నాను. మీ టైమ్‌లో ఏమేమీ జరిగాయో అవి కూడా ఎంక్వయిరీ చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్ష, ఈ హౌస్ చాలా డిస్ట్రబ్డ్‌గా వుంది. ఫ్రీ ఇనస్ట్రక్షన్స్ ఫాలో కావడం లేదు. ఇది మంది పద్ధతి కాదు. హౌస్ అర్డర్‌లో లేదు. సభ్యులందరూ ఈ విషయం ఆలోచించాలని తమద్వారా మనవి చేస్తున్నాను.

(Sri M. Raghuma Reddy rose)

Mr. Speaker:– I have not given you time.

శ్రీ సిపాచ్. విద్యాసాగరరావు:– ఇంత సేపు చర్చ జరిగిన తరువాత మంత్రిగారు ఎ.సి.బికి ఒప్పుకున్నారు. కాంప్రమైజ్‌కు రావాలి కదా? దయచేసి మీరు డైరెక్షన్ యివ్వండి.

శ్రీ సి. నర్సిరెడ్డి:– అధ్యక్ష, ఇప్పుడు మంత్రిగారు ఒప్పుకున్నారు. ఒకసారి డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ చేయించి అందులో ఏమన్నా వుంటే ఎ.సి.బికి అప్పజెప్పడంలో

ప్రభుత్వానికి వచ్చిన యిబ్బంది ఏమిటి? దీనిని అప్పజెప్పడంలో కూడా ముందుకు రావడం లేదంటే ఇందులో ప్రభుత్వ హస్తం ఉందని అనుమానించవలసి వస్తుంది. ఇంత జరిగిన తరువాత.....

మిస్టర్ స్పీకర్:– ఇందులో ఎవరి హస్తం లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎ.సి.బికి అప్పజెపితే వారికి ఉన్న అభ్యంతరం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:– మీకు కూడా సమాధానం చెప్పిస్తాను. మీరు చెప్పడం నేను పిన్నాను. నేను చెప్పింది మీరు వినాలి. కూర్చోండి.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, సహజంగా యిటువంటి ఆరోపణలు 10.00 వచ్చినప్పుడు మనకు ఒక డిపార్ట్‌మెంటు వుంది – విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డిపార్ట్‌మెంటు అని – దాని పరిధిలోకి యివి అన్ని వస్తాయి. డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ గాకుండా ఆ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు డిపార్ట్‌మెంటుకు అప్పజెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– డిపార్ట్‌మెంటు ఛీఫ్ టెక్నికల్ ఎగ్జామినర్ ఎంక్వయిరీ చేసిన తరువాత ఏమైనా ల్యాప్స్ వుంటే, ప్రొసీజరల్‌గా ల్యాప్స్ వున్నా గాని ఎ.సి.బికి అప్పజెబుతాను లేకపోతే జె.కె. రెడ్డి గారు చెప్పిన విజిలెన్స్ సెల్‌కు అప్పజెబుతాను అని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇప్పుడు ఎ.సి.బికి అప్పజెప్పడానికి వున్న అభ్యంతరం ఏమిటి? ఏమీ అడ్డం వస్తున్నది? ఇది చెప్పమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:– టెక్నికల్ రిపోర్ట్ వచ్చింది, ల్యాప్సెస్ వున్నవి అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రికార్డ్స్ అన్ని సీజ్ చేయాలి, రికార్డ్స్ అన్ని టాంపర్ చేస్తున్నారు అక్కడ.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎ.సి.బికి అప్పజెప్పడములో అభ్యంతరం ఏముంది?

శ్రీ సి. రామచంద్రారెడ్డి:– అభ్యంతరం ఏమీ లేదని నర్సిరెడ్డి గారికి చెబుతున్నాను. మేము ఏమంటున్నామంటే – డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ అయిన తరువాత, అందులో ఏమైనా ప్రిమాఫెసి కేసు వుంటే తప్పకుండా ఎ.సి.బి.కి అప్పజెబుతాను. డిటెల్డ్ ఎంక్వయిరీ కావాలని వారు రికమండు చేశారు.

మిస్టర్ స్పీకర్:– రామచంద్రారెడ్డి గారు, మీకు ఎ.సి.బి. కి అప్పజెప్పడములో అభ్యంతరం లేదన్నప్పుడు Let it go to the ACB. I direct from this Chair to entrust it to ACB right from 1983.

శ్రీ ఎ. మాధవరెడ్డి .– 1946 నుండి వేయండి.

Mr. Speaker :- Don't talk. What is this ? There should not be any discussion after my ruling.

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు :– 1983 నుండి యిప్పటి వరకు – యాజ్ ఆన్ టుడే –

మిస్టర్ స్పీకర్:– అప్పటి నుండి యిప్పటి వరకు అంటే. If you follow the language, right from 1983 it continues. Everybody knows. Shall I explain the language also to you?

చిన్న తరహా పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ ఆర్. చెంగారెడ్డి) :– అధ్యక్షా, విద్యాధరరావు గారు నా పేరు ఎత్తారు. నేను చెప్పవలసిన అవసరం వుంది.

మిస్టర్ స్పీకర్ :– ఎప్పుడు ఎత్తారు?

శ్రీ ఆర్. చెంగారెడ్డి :– ఎత్తారు – నాకేదో చెడ్డ పేరు వుందని, ఆ చెడ్డ పేరు పోవాలంటే ఎదో ఒక ఎంక్వయిరీ వేయాలి అన్నారు. నాకేమి అభ్యంతరం లేదు. మీరు ఏ ఎంక్వయిరీ వేసినా నాకు అభ్యంతరం లేదు.

Mr. Speaker :- It will be deleted.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :– నాకు మంచి పేరు, చెడ్డపేరు వుండేది మొన్ననే పార్లమెంటు ఎలక్షన్సులో చిత్తూరు జిల్లాలో అన్ని నియోజకవార్గాలలో చూపించాను – ప్రత్యేకంగా తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గములో – గాబరా పడి ఇప్పుడు ఎదో అంటున్నారు. నాకేమి అభ్యంతరం లేదు. ఏ ఎంక్వయిరీ అయినా వేసుకోమనండి – ఐ యామ్ రెడీ. 1983 నుండి వేయమనండి, ధైర్యం వుంటే చిత్తశుద్ది వుంటే I am ready.

(Sri K. Vidyadhara Rao tried to speak)

Mr. Speaker :- No, I am not going into all these things. Please take your seats.

(ఇంటరప్షన్స్)

Sri R. Chenga Reddy :- I am challenging . I am ready.

(TDP Members on their legs)

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- Please all of you take your seats.

శ్రీ కె· విద్యాధరరావు:– సార్ పాయింట్ ఆఫ్ సబ్మిషన్· గౌరవ మంత్రిగారు చిత్తుచిత్తు వుంటే 1983 నుండి ఎంక్వయిరీ వేయమని అడగమనండి అన్నారు· వారికి అంత ధైర్యం సాహసం వుంటే 1983 హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను· It is a challenge.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :- You have no right at all to talk after the ruling. I have already given my ruling. నేను చెప్పాను, ఎ·సి·బి·కి యిచ్చారు·

(Repeated Interruptions)

Now, I may have to adjourn the House.

(Sri A. Madhava Reddy tried to speak)

Mr. Madhava Reddy, please take your seat. You have no business.

Sri K. Vidyadhara Rao :- Minister has challenged and we accept the challenge.

(Sri R. Chenga Reddy interrupted to speak)

Mr. Speaker :- Are you the Minister concerned?

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు :- మినిస్టరు గారు ఛాలెంజ్ చేశారు·

Mr. Speaker :- The matter is over. మీరు నలుగురు వున్నారు· హౌస్‌ను నడవనీయరు····

శ్రీ కె· విద్యాధరరావు :- వారు ఛాలెంజ్ చేస్తున్నారు, మేము చెబుతున్నాము····

మిస్టర్ స్పీకర్ :- అన్నీ డిలీట్ చేస్తున్నాను·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు :- ధైర్యం వుంటే హౌస్ కమిటీని వేయమనండి·

(ఇంటరప్షన్స్)

వారు ఛాలెంజె చేశారు అధ్యక్షా

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :- అధ్యక్షా, మమ్మలను యిక్కడ వుండమంటారా, పోమ్మంటారా?

Mr. Speaker :- Please co-operate. Now, the Minister for Cooperation.

(The Minister for Cooperation rose to speak)

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఆయన ఎంతో ప్రొవర్బ్ సంపాదించాడు, దాని మీద కూడ ఎంక్వయిరీ వేయమనండి....

Mr. Speaker:- Again you provoke like anything.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్.- *** నేను అప్పుడే చెప్పాను ఎ.సి.బి. ఎంక్వయిరీ వేయమని 1983 నుండి.. It has become a *** and you cannot control them. If they talk on the ruling also and if they challenges.

Sri K. Vidyadhara Rao:- I take strong objection to the ruling given by the Hon. Chair.

మిస్టర్ స్పీకర్:- వారు ఇచ్చిన ఛాలెంజి మీద మీరు ఛాలెంజి చేసుకుంటూ పోతే ఏమటి యిది.... I request you. Let him say. ట్రెం పాడు చేసుకోవడం తప్ప ఇంకొకటి కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇంకొక ప్రశ్న తీసుకోండి.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీరందరూ కూర్చోండి

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈ ఇస్యూ మీద అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత హౌసు కమిటీని ఏర్పాటు చేయాలని లేకపోతే ఎ.సి.బి.కి అప్పగించి ఎంక్వయిరీ చేయించాలని నేను కోరాను. అధ్యక్షా, తమరు అంగీకరిస్తే సమస్య సమసిపోయింది. సమస్య సమసిపోయాక 1983 నుంచి ఎంక్వయిరీ చేయండని మంత్రిగారు సవాలు విసిరారు. మేము దానికి సిద్ధంగా

***Expunged as ordered by the Chair.

ఉన్నాము. అందుకని మంత్రిగారికి ధైర్యం ఉంటే పబ్లిక్‌ప్రపంచంగా చూసి ఇవ్వడానికి అంగీకరించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఆర్. వెంగారెడ్డి:– అధ్యక్షా....

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, మీరు మంత్రిగారిని పులప్ చెయ్యండి

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చన్ – మిస్టర్ ఫర్ కోఆపరేషన్

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అధ్యక్షా, మీ ఛాంబరులోకి నేను పోయినప్పుడు మిన్నాను. తమరు అధ్యక్షస్థానంలో ఉండి ఒక రిమార్క్ పాస్ చేసారు, అది బాగోలేదు. తమరు దానిని ఎక్స్‌పంజ్ చేయండి

Mr. Speaker:– I will look into it.

Sri D.K. Samarasimha Reddy:– You said that this is a *** It should not come in the Press.

మిస్టర్ స్పీకర్:– నేను రికార్డ్స్ తెప్పించి చూసి చేస్తాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, చాలా బాధ్యతగల సభ్యులం ఇక్కడ ఉన్నాము.

(ఇంటరప్షన్స్)

నేను అపోజిషను వారిని అనడం లేదు, నా చూపు మీ పక్కన ఉండే కనుక మిమ్ములను అంటున్నారని అనుకోకండి, మిమ్ములను అనడం లేదు, అందరినీ అంటున్నాను ఇన్‌క్లూడింగు మైసెల్ఫ్. I am concerned with the procedure of the House. దయచేసి హౌసును నడవనీయండి. ఈ రోజున హౌసుతో [illegible] బాధ్యులం.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మేము కాదు. We are not responsible.

EMBEZZLEMENT OF FUNDS IN PRIMARY AGRICULTURAL CO-OPERATIVE SOCIETY, PALAKONDA

58–

*1696–(J)–Q.– Smt. P.J. Amruta Kumari (Palakonda):– Will the Minister for Co-operation be pleased to state:

(a) whether the officials have received any complaint that Sri Velagavaara Simhachalam Naidu, Secretary of the

***Expunged as ordered by the Chair.

Primary Agricultural Co-operative Society, Palakonda has embezzled nearly rupees 3 lakhs in the names of Society Members and with Benami Signatures;

(b) whether it is a fact that said embezzlement of rupees 3 lakhs was found after the enquiry of the Srikakulam Divisional Co-operative Officer, Srikakulam in March, 1989; and

(c) if so, the action taken against the Secretary so far?

Sri V. Rambhupal Chowdary (Minister for Co-operation):-

(a) Yes, Sir.

(b) The Divisional Co-operative Officer, Srikakulam conducted staturoty enquiry Under Section-51 of the Andhra Pradesh Co-operative Societies Act, and submitted enquiry report dt. 25.9.89. As per the Enquiry report Sri V. Simhachalam and Sri S.L.N. Patrudu, Secretaries of the Society misappropriated amount of Rs. 2,02,376.55 and Rs. 10,000/- respectively.

(c) Surcharge notice Under Section-60 of the Andhra Pradesh Co-operative Societies Act, was issued to both the Secretaries for recovery of the misappropriated amount on 30.7.90 and they have submitted their explanations. In the mean while on the direction of Government orders in W.P.M.P. No. 12412/90, dt. 29.8.90 filed by Sri V. Simhachalam further action under Section 60 of the Andhra Pradesh Co-operative Act against him was stopped.

However the properties of Sri V. Simhachalam i.e., 0.68 acres of land and 2 houses (One thatched and terraced building) and one vacant site was conditionally attached Under Section-73 of the Andhra Pradesh Co-operative Societies Act, on 6.7.89 and 12.7.1989.

The Collector (Co-operation) Srikakulam in his Proceedings Rc.No. 874/89-C, dt, 30.4.90 accorded sanction of prosecution against Sri V. Simhachalam and Sri S.L.N. Patrudu, Ex-Secretaries of Palakonda Primary Agricultural Co-operative Societies for the misappropriation of Rs. 2,02,376.55 and Rs. 10,000/- committed by them respectively. A complaint was also filed against both the Secretaries with the Station House Officer, Palakonda on 30.7.90 and that all the connected records with the misappropriation were handed over on 17.8.90. The Criminal case is under investigation.

శ్రీమతి పి.కె. అమృతకుమారి:- అధ్యక్షా, పాలకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి అయిన శ్రీ వలగవార సింహాచలం నాయుడు సంఘం సభ్యుల పేర్లతో, బినామీ సంతకాలతో సుమారు 3 లక్షల రూపాయలు అపహరించినట్లు ప్రభుత్వం దృష్టికి ఎప్పుడు వచ్చింది? దానిపైన చర్య తీసుకొనుటకు ఇంత జాప్యం జరగడానికి కారణం ఏమిటి? రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎన్ని జరిగాయి? భవిష్యత్తులో ఇటువంటివి జరుగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటున్నది?

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి:– అధ్యక్షా, మొట్టమొదటగా ఇక్కడ మీటింగ్ పోస్ట్ పోన్ అయిన విషయం ప్రభుత్వం దృష్టికి 2.2.1989న వచ్చింది. వచ్చిన వెంటనే [illegible] పిటిషనరీ ఎంక్వయిరీకి ఆర్డరు వేయడం జరిగింది. రిపోర్టు వచ్చాక [illegible] శ్రీకాకుళం డివిజనలు సహకార సంఘం అధికారి, ఆంధ్ర ప్రదేశ్ సహకార సంఘాల చట్టంలోని 51వ విభాగం క్రింద చట్టపరమైన విచారణను నిర్వహించుటకు 4.3.89న ఎంక్వయిరీ ఆర్డరు చేయడం జరిగింది.

Mr. Speaker:– Now, Question 4583. Before that, if I said *** I did not intend it. That is deleted. It should not be published in the Press.

దినసరి వేతనములపై పనిచేయుచున్న డాక్టర్ల ఉద్యోగములు క్రమబద్ధము చేయుట

59–

*4683– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సిహెచ్. విరన్నరెడ్డి (నర్సాపూర్), ముహమ్మద్ రజబ్ అలీ (సుజాతనగర్), డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి), ఏ [illegible] (మునుగోడు), జి. యాదగిరిరెడ్డి (ధామన్నపేట్), ఎం టి [illegible] (పేపకొండ) – వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపుదురా.

(అ) రాష్ట్రంలో గత అయిదు (5) సంవత్సరముల నుండి దినసరివేతనముల పద్ధతిపై ఎంతమంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, మెడికల్ ఆఫీసర్లు పనిచేయుచున్నారు;

(ఆ) వారి ఉద్యోగములను క్రమబద్ధం చేయుటకు తీసికొన్న చర్యలేవి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య):–

(అ) దినసరి వేతన – హోమియోపతి డాక్టర్లను 1.12.1988 నుండి నియమించడం జరిగింది.

ప్రస్తుతం వివిధ శాఖాధిపతుల క్రింద 820 మంది దినసరి వేతన డాక్టర్లు పనిచేస్తున్నారు. వారి వివరాలు ఈ క్రింది ఏవిధంగా ఉన్నాయి

1. ఆరోగ్య శాఖ డైరెక్టరు	———	230
2. ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్తు కమీషనరు	———	19
3. వైద్య విద్యా శాఖ డైరెక్టరు	———	35
4. భారతీయ వైద్యం, హోమియోపతి శాఖ డైరెక్టరు	———	536
	మొత్తం	820

*** Expunged as ordered by the chair.

(ఆ) 1989లో రెగ్యులరు ఛానల్ ద్వారా ఆరోగ్య శాఖ డైరెక్టరు క్రింద 118 మంది దినసరి వేతన డాక్టర్లను నియామకం చేసుకొనడం జరిగింది. ఇద్దరు దినసరి వేతన హోమియోపతి డాక్టర్లను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను ద్వారా ఎంపిక చేయడం జరిగింది

రెగ్యులరు ఛానల్ ద్వారా నియామకానికి దరఖాస్తులు చేసుకొనడానికి దినసరి వేతన డాక్టర్లకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. అల్లోపతి సివిలు అసిస్టెంటు సర్జన్లను/మహిళా అసిస్టెంటు సర్జన్ల నియామకానికి 2.8.1991న ఒక ప్రకటనను జారీచేయడమయింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, నాకు చాలా అగౌరవంగా ఉంది. దినసరి వేతన డాక్టరు అంటే రోజు కూలీ డాక్టరు అన్న మాట. వారికి ఇచ్చేది 50 రూపాయలు. అంతకన్నా ఎక్కువ తాపీ మేస్త్రీకి ఉంది. 1986 నుంచి ఇది కొనసాగుతున్నదని అంటున్నారు. 1 ఉద్యోగ నిబంధనలకు అనుగుణంగా వీరిని రెగ్యులర్ డాక్టరు చేయడానికి ఏమి అభ్యంతరం ఉంది. వారిని క్రమబద్ధం చేయడానికి అనేక సందర్భాలలో సక్సెసీవ్ మినిస్టరు ఈ హౌసులో వాగ్దానం ఇచ్చిన మాట వాస్తవం అవునా కాదా? నాన్ స్కీము క్రింద బడ్జెటు కేటాయించిన మాట వాస్తవము కాదా? అట్లాగే అనేక ఆస్పత్రులలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్న మాట వాస్తవం కాదా? వారికి డిలేయింగు టాక్టిక్స్ ఉపయోగించడం ద్వారా గతప్రభుత్వాలు గానీ, ఈ ప్రభుత్వము గాని చేయడం జరుగుతుంది. కాబట్టి అట్లా కాకుండా భవిష్యత్తులో వారి వయో పరిమితి మించి పోయే ప్రమాదం ఉంది., ఉద్యోగం దొరకని పరిస్థితి వస్తుంది కాబట్టి వెంటనే రెగ్యులరైజ్ చేస్తారా?

శ్రీ కె. రోశయ్య:– మొట్టమొదటి ప్రశ్నకు – వీరిని రెగ్యులరైజ్ చేసే విషయంలో రిక్రూట్ చేయడం కోసము ప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నది. దానికి ఇబ్బందికరమైన విషయాలుగానీ, అవరోధంగానీ రాలేదు. మొట్టమొదట ఏ నిబంధనలు లేకుండా అత్యవసరం ప్రాతిపదిక మీద పోస్టీజరు కాకుండా రిక్రూట్ చేయడం జరిగింది. 820 కాక 118 ప్లస్ 2 కలిపి 120తో మొత్తం 940 మంది అవుతారు. 120 మందిని రిక్రూట్ చేయడమన్నది జరిగింది. 820 మందిని ఎట్లా చేయాలనేది ఆలోచించాలి. 2.8.91 తేదీన జారీ చేసిన ప్రకటనల ప్రకారం వీరు అందరూ రిక్రూట్‌మెంట్‌కు అర్హత కలిగి ఉంటారు. ఏజ్ విషయంలో రిలాక్సేషను చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. బడ్జెట్‌లో ఒక కోటి ఆరు లక్షల నలభై రెండు వేల రూపాయలు బడ్జెట్ నుంచి మీట్ అవ్వడానికి ప్రయత్నం జరుగుతున్నది. నేను అనుకుంటున్నాను – ప్రభుత్వానికి సాధ్యమైనంతవరకు ఎక్కడా యిబ్బంది ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– మంత్రిగారు వారిని రిక్రూట్ చేస్తామని చెప్పారు. ఒక కోటి పిల్లర రూపాయలు బడ్జెట్ నుంచి మీట్ అవుతామని చెప్పారు. కాని దీనికి టైము లిమిట్ పెట్టండి ఎన్ని నెలలులోపుగా వారిని రెగ్యులరైజ్ చేస్తారో మంత్రిగారు తెలియచేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె· రోశయ్య:– రిక్రూట్‌మెంట్ చేయడం కోసము ప్రకటన జారీ చేయడం జరిగింది· ప్రకటన జారీ చేసిన తరువాత – సర్వీసులో ఉన్న డాక్టర్లు విషయంలో ప్రతి సంవత్సరము రెండు మార్కులు చొప్పున 10 మార్కులు మించకుండా ఎవార్డు చేయాలని ప్రభుత్వము ఆలోచన చేసినది· ఈ లోగా నిరుద్యోగులైన డాక్టర్లు ఒకరిప్రజెంటేషను యిచ్చారు· మేము కూడా నిరుద్యోగులుగా ఉన్నాము కాబట్టి మాకు కూడా ప్రతి సంవత్సరము ఒక మార్కు కలపాలని ఆ విధముగా 5 మార్కులు కలపాలని రిప్రజెంట్ చేయడం జరిగింది· సర్వీసులో ఉన్న డాక్టర్లు వారికి ఒక మార్కు కలిపే విషయం మీరు ఆలోచన చేస్తే మేము కూడా సర్వీసులోకి రాక ముందు మేము కూడా నిరుద్యోగులమే కాబట్టి మాకు కూడా మార్కులు కలపాలని రిప్రజెంట్ చేసినారు· అయిదు మార్కులు కలపాలనే విషయంలో ప్రభుత్వము ఆలోచన చేస్తున్నది· వార్తని కొనసాగించడంలో ప్రభుత్వము కూడా న్యాయదృష్టిలో ఆలోచిస్తున్నది· ఈ సమస్యను పరిష్కారము కలగ చేయడానికి ఏదో విధంగా సర్దుబాటు చేసి – సామరస్యమైన పద్ధతిలో చేయవలసిన అవసం ఉందనిమనవి చేస్తున్నాను·

పంచాయతీ రోడ్లకు నిర్వహణ గ్రాంట్లు

60–

*4996– సర్వశ్రీ ఎన్· రాఘవరెడ్డి (నక్రికల్), కె· బొజ్జ (భద్రాచలం), పి· రామయ్య (సిడుమోలు), బి· వెంకటేశ్వరరావు (మధిర):– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియపరచగలరా:

(అ) పంచాయతీరాజ్ రోడ్లకు నిర్వహణ నిమిత్తం ఇచ్చే గ్రాంటు ఆర్· అండ్ బి· రోడ్లు సమానముగా ఉన్నదా; లేనిచో, అందుకు కారణాలేమి;

(ఆ) ఎన్·ఆర్·ఇ·పి·, ఆర్·ఎల్·ఇ·జి·పి·, నిధులను నిలిపి వేయుటవల్ల రోడ్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయిన విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఇ) అయినచో, సదరు పనులను పూర్తి చేయటానికి తీసుకున్న చర్యలేమి?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ జలగం ప్రసాదరావు):–

(అ) నిర్వహణ గ్రాంట్లు (రోడ్ల వర్గీకరణను పరిగణనలోకి తీసుకుని) జారీ చేయడానికి రోడ్లు, భవనాల శాఖ రోడ్లకు పంచాయతీరాజ్ శాఖ రోడ్లకు రెండింటికి ఒకే విధంగా వుంటాయి· ప్రణాళికేతరం క్రింద బడ్జెటులో తగినంత కేటాయింపు లేనందున ఈ ప్రమాణాల ప్రకారం లెక్కించిన పూర్తి గ్రాంటు జారీ చేయని విషయం ప్రభుత్వానికి తెలుసు· గత సంవత్సరాలలో కంటె 1990–91, 1991–92లో గ్రాంటును పెంచడ మయింది· గ్రాంటును రూ· 19·50 నుండి 25·66 కోట్లకు పెంచడమయింది·

(ఆ) ఎన్·ఆర్·ఇ·పి·/ఆర్·ఎల్·ఇ·జి·పి· క్రింద మంజూరు చేసిన రోడ్ల పనులు పూర్తి చేయకుండా వదిలి వేయలేదు· జిల్లా ప్రజా పరిషత్తులకు విడుదల చేసిన జవహర్ రోజ్‌గార్ యోజన 20 శాతం అంశం క్రిందవాటిని కొత్త కార్యక్రమంలోకి చేర్చడమయింది·

(ఇ) 20 శాతం జవహర్ రోజ్‌గార్‌యోజన నిధుల క్రింద మిగిలిపోయిన అన్ని పనులను పూర్తి చేయటానికి చర్యతీసుకోవటం జరుగుతున్నది.

శ్రీ యస్. రాఘవరెడ్డి – యిది చాలా ఇంపార్టెంట్ క్వశ్చను ఈ ప్రశ్న అందరి సభ్యులకు కావలసినటువంటిదే. అందరికి సప్లిమెంటరీలు అడగడానికి అవకాశం యివ్వండి

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– ఒక్కటే సప్లిమెంటరీ – బి.ఎ.సి.లో ఒక డెసిషను తీసుకున్నాము 10 గంటల తరువాత ఒక్కటే సప్లిమెంటరీ అని.....

శ్రీ డి. శివరామరాజు:– మా జిల్లాల వైపు వచ్చి పర్యటించండి.ఈ రోడ్లు ఏవిధముగా ఉన్నాయో తమరికి అర్థము అవుతుంది.

మిస్టర్ స్పీకర్.– సిద్ధాంతము తెలియకుండా మాట్లాడితే ఎట్లాగు? సప్లిమెంటరీలు లేవని వారే నిర్ణయించారు బి ఎ.సి.లో.....

శ్రీ పి నాగేశ్వరరావు:– యిది చాలా ఇంపార్టెంటే క్వశ్చను. ఈ ప్రశ్నను వాయిదా వేయండి

Mr. Speaker:– Do you want postponment? You ask that.

శ్రీ కె. విద్యాధరరావు:– 9.30 తరువాత ఒక్కటే సప్లిమెంటరీ అని బి.ఎ.సి.లో అంగీకరించాము....

మిస్టర్ స్పీకర్.– అంగీకరించారు కదా....

శ్రీ పి. నాగేశ్వరరావు – రాష్ట్రములో ఉన్నటువంటి ప్రాముఖ్యతను బట్టి – రోడ్ల పరిస్థితిని బట్టి – పైగా ఈ రోడ్లకు నిధులు లేవు కూడాను. ఈ ప్రశ్న పోస్ట్‌పోను చేయండి

శ్రీ జలగం ప్రసాదరావు:– సభ్యులకు ఏమి సమాచారం కావాలో అడగమనండి. నా దగ్గర సమాచారం అంతా ఉందండి.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చను పోస్ట్‌పోను చేయమంటున్నారు....

శ్రీ జలగం ప్రసాదరావు:– టేబుల్ మీద మొత్తం సమాచారం పెట్టించమంటే పెట్టిస్తాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి:– యిది చాలా ఇంపార్టెంట్ క్వశ్చను. అందరికి అవకాశం యివ్వండి.

Mr. Speaker:- As there cannot be any supplementary the question is postponed?

Sri Jalagam Prasad Rao:- May be postponed.

Sri P. Nageswara Rao:- Is the question postponed or not?

Mr. Speaker:- Agreed for postponment.

స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు

తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుని ఎన్నిక

5441-ఎఫ్- శ్రీ ఎన్. గణపతిరావు (నగరం).- పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) తూర్పు గోదావరి జిల్లా జిల్లా ప్రజాపరిషత్తు ఛెయిర్మను, ప్రస్తుతం పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైనందున, ఆ పదవి ఖాళీగా వున్న విషయం వాస్తవమేనా? అయితే ప్రస్తుతరి ఛెయిర్మనుగా ఎవరు వున్నారు?

(ఆ) వైస్-ఛెయిర్మనును ఛెయిర్మనుగా కొనసాగిస్తున్న దుష్ట్యా, షెడ్యూలు కులాల వారి రిజర్వేషను రద్దయిన విషయం కూడ నిజమేనా?

(ఇ) చట్ట ప్రకారం రిజర్వేషనును కాపాడటం కోసం త్వరలో ఎన్నికలను నిర్వహించే ప్రతిపాదన ఏదైన వున్నదా?

శ్రీ జలగం ప్రసాదరావు:-

(అ) అవునండీ. వైస్-ఛెయిర్మను ప్రస్తుతం ఛెయిర్మనుగా వున్నారు.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. గణపతిరావు - తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎస్ సీ రిజర్వేషన్ ప్రకారం ఎస్.సి కి ఇవ్వబడింది అయితే ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో ఆ ఛైర్మన్‌గా వున్న వ్యక్తి ఎన్నిక అవడంతో ఆ సీటు ఖాళీ అయింది. ఖాళీలో వైస్-ఛైర్మన్ ప్రస్తుతం ఛైర్మన్‌గా వున్నారు. సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు ప్రకారం ఆ ఖాళీ ఏ పార్టీకి చెందిన వారయినా ఎస్ సి కె రావలసి వుంది. త్వరలో ఎన్నికలు జరిపించి ఆ ఖాళీని ఎస్ సి ల చేత భర్తీ చేయిస్తారా?

శ్రీ జలగం ప్రసాదరావు.– జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా వున్నవారు పార్లమెంటుకు ఎన్నిక అవడంతో ప్రస్తుతమున్న ఉపాధ్యక్షులు అధ్యక్షులుగా వున్నారు. ఇది సుప్రీం కోర్టు రిజర్వు చసిన మాట వాస్తవమే. ఇపుడు ఎన్నికలు పెట్టడం కోసం, ప్రభుత్వము ఓటర్ల ఎన్యుమరేషన్ జరుపుతున్నది. ప్రస్తుతం వైస్–ఛైర్మనే, ఛైర్మన్‌గా వున్నారు. ఇక్కడ రిజరేషన్ వర్తిస్తుంది.

శ్రీ ఎన్. గణపతిరావు:– మన యాక్ట్‌ని అమెండ్ చేయాలి. లేకపోతే రిజర్వేషన్ పోతుంది. ఏమండలాధ్యక్షుడినో, ఏ పార్టీ వారిన్నైనా అధ్యక్షుడిగా ఎందుకు ఎన్నుకో కూడదు? అందుకు అమెండ్‌మెంట్ ఎందుకు తేకూడదు?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఒక జి.ఒ. ద్వారా ఆర్డర్సు పాస్ చేశారు. కాబట్టి ఇపుడు ఆ అవకాశము లేదు.

శ్రీ ఎన్. గణపతిరావు:– అవకాశము లేదనీ కాదు. అవకాశాన్ని కలుగజేయాలని కోరుతున్నాను. యాక్ట్‌ని రివైజ్ చేస్తే, ఏ పార్టీకి చెందిన వారిన్నైనా ఎస్.సి. వారిని ఇంచార్జి అధ్యక్షులుగా ఎందుకు చేయకూడదు. యాక్ట్‌ని ఎందుకు అమలు చేయకూడదు

శ్రీ జలగం ప్రసాదరావు:– మీరు చెప్పిన దాన్ని తప్పకుండా ఆలోచన చేస్తాము. మీరిచ్చిన సలహాను ఆలోచిస్తాము.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం):– ఇది గ్లేరింగ్ డిఫెక్ట్. యాక్ట్‌లో ఎలా వున్నా, ఇది గ్లేరింగ్ డిఫెక్ట్. ఎస్.సి.లకే ఈ రిజర్వేషన్ సుప్రీం కోర్టు చేసిన ఈ రిజర్వేషన్‌ని ఖాళీ వచ్చినప్పుడు ఎస్.సి.కే ఇవ్వాలి. ఇప్పుడయినా మీ దృష్టికి వచ్చింది కాబట్టి, ఒక డెడ్‌లైన్ పెట్టుకొని డిస్మెడ్ చేయండి; ఎన్నిక జరిపేటందుకు. ఇపుడున్న మండలాధ్యక్షుణ్ణి ఎన్నుకొనే ప్రయత్నము చేస్తారా. What steps, the Government is going to take in this issue? సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం రిజర్వేషన్‌లోనే ఫిలప్ చేయాలి. ఎప్పుడు చేస్తారు? చేస్తాము, చూస్తాము అంటే చాలదు. You must take immediate steps.

శ్రీ జలగం ప్రసాదరావు.– అధ్యక్షులుగా వున్నవారు పార్లమెంటుకు ఎన్నికయ్యారు. యాక్ట్ ప్రకారం వైస్–ఛైర్మన్ ఛైర్మన్‌గా వున్నారు. అమెండ్‌మెంట్‌కు సంబంధించి, ఎప్పుడు చేసేది డేట్ చెప్పలేదు కాని తొందరలో నిర్ణయం తీసుకొంటాము.

శ్రీ కె. ప్రభాకరరావు:– ఎండాప్ సెషన్‌లో తీసుకుంటారా?

శ్రీ జలగం ప్రసాదరావు:– ఎండాఫ్ సెషన్ కాదు. తప్పకుండా ఒక నిర్ణయం మాత్రం తీసుకుంటాము.

Shri K. Prabhakara Rao:- You must keep some dead-line. What is the dead-line? గత 20 సంవత్సరాల నుండి పెండింగ్ లో చూస్తున్నాను చూస్తాము అని వదిలేస్తాము ఏ డెడ్ లైన్ అని లేదు, you are not fixing some time limit. You should not say, 'any' is the limit'. Give a specific date.

శ్రీ జలగం ప్రసాదరావు:- తప్పకుండా ఆలోచన చేస్తాము.

శ్రీ కొమ్మారెడ్డి రామచంద్రారావు (డాక్టర్లేరు).- అసెంబ్లీ పార్లమెంబర్ నియోజక వర్గానికి ఎన్నికయిన తరువాత, ఎస్.సి. రిజర్వేషన్ లోకి అయిన తరువాత, గంగాధర్ ఛైర్మన్‌గా వున్నారు వైస్-ఛైర్మన్ని ఛైర్మన్‌గా కొనసాగించడానికి ఎస్.సి. వారి రిజర్వేషన్ రద్దయిందా అంటే అయిందని అన్నారు. ఇపుడు తర్వు గోదావరి జిల్లాలో ఎస్.సి.కి రిజర్వేషన్ కల్పించారు. ఎన్నికలకు ఇంకా 7 నెలలు కాలం వుండి ఇక్కడ మాగిజన రిజర్వేషన్ స్థానం వారికి ఇవ్వలేదు. తమరు ఇప్పుడు చెప్పింది చట్టబద్ధంగా వుంది. ఎస్.సి. రిజర్వేషన్ రద్దు కాలేదని అన్నారు. ఇతర జిల్లాలను కూడా పిలిచి, చేయుటకు యాక్షన్ అమెండ్ చేసి, ఎన్నికలు జరిపిస్తారా?

శ్రీ జలగం ప్రసాదరావు:- ఓటర్ల ఎన్‌రోల్‌మెంట్ జరుగుతున్నట్లు. అంతవరకు ఎన్నికలు జరిపే అవకాశము లేదు.

సంతాప ప్రతిపాదనలు

(1) ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి మృతిపట్ల సంతాపము

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డిగారి మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డిగారు 1978లో విశాఖపట్టణం నియోజక వర్గం నుండి తొలిసారిగా శాసన సభకు ఎన్నికయ్యారు. వీరు కొంత కాలం విశాఖ నగరపాలక మేయర్‌గా వున్నారు. వీరు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఈ సంవత్సరం ఆగస్టు 23వ తేదీన మరణించారు. వీరి వయస్సు 62 సంవత్సరాలు.

(గౌ. సభ్యులందరూ నిలబడి రెండు నిముషాలు మౌనము పాటించారు)

(2) ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. రత్నం మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. రత్నంగారి మరణం పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది".

శ్రీ ఎ. రత్నంగారు 1955 మరియు 1978 సంవత్సరాలలో పలమనేరు రిజర్వుడు అసెంబ్లీ నియోజక వర్గం నుండి రెండు సార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనారు. వీరు గత జూన్ మాసంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రినందు గుండె నొప్పితో మరణించారు. వీరి వయస్సు 65 సంవత్సరాలు

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాం.

(గౌ. సభ్యులందరూ నిలబడి రెండు నిముషాలు మౌనము వాటించ్చారు)

సభా కార్యక్రమము

40 శ్రీ సి నర్శిరెడ్డి (మక్తల్):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్- తమ దృష్టికి తీసుకు రావలసిన అవసరం ఉంది. ఈ సభలో సీట్స్ కేటాయించడం అనేది తమ బాధ్యత. మరియితే సాంప్రదాయం ప్రకారం సీనియర్ మంత్రులు ఎరవయితే ఉంటారో వారికి ముందు సీట్స్ కేటాయించవలసిన అవసరం ఉంది. గతములో ఎప్పుడూ కూడా ఆ విధంగా సీనియర్ మంత్రులు ముందు వరుసలో ఉండే వారు.

మిస్టర్ స్పీకర్:- అల్ఫబెటికల్ ఆర్డర్‌లో తీసుకున్నాము.

శ్రీ సి. నర్శిరెడ్డి:- అల్ఫబెటికల్ ఆర్డర్‌లో ఉన్నా కూడా ఫార్మల్ స్పీకర్స్ ఉన్నారు. ఎక్స్ స్పీకరిక కూడా తప్పకుండా ముందు రోలో సీట్స్ కేటాయించారి. దానిలో అల్ఫబెటికల్ ఆర్డర్ ఉండదు. అల్ఫబెటికల్ ఆర్డర్ అయినా ప్రయారిటీ ఆఫ్ ఆర్డర్, అది కావలసినప్పుడు మీరు పాటించవచ్చును, వారి గౌరవాన్ని కాపాడాలి, సీనియారిటీని తప్పకుండా కాపాడాలి. ఈ వాసులో గతములో ఎవరుమారినా కూడా సీనియర్ మంత్రులు అంతా ముందు [illegible] రామసుబ్బారెడ్డిగారు, రోశయ్యగారు, రామచంద్రారెడ్డిగారూ, [illegible]రెడ్డిగారు, వీరంతా కూడా సెకండ్, థర్డ్ రోలో కూర్చున్నారు. అది మంచి పద్ధతి కాదు. మనము సాంప్రదాయాలు పాడుతున్నాము. ఈ సాంప్రదాయాలను పాటించాలి. మన ఫార్మల్ స్పీకర్స్ పీడతల రంగారెడ్డిగారు, బి.వి. సుబ్బారెడ్డిగారు, ఇంకా వారంతా – పీడతల రంగారెడ్డిగారు ఇండిపెండెంట్ సభ్యుడు అయినా వారికి ముందు రోలో కేటాయించారు. మరి ఇప్పుడు సీనియర్ మంత్రులకు, మాజీ స్పీకర్‌కు, అందరిని కూడా వెనక వరుసలో కూర్చోపెట్టడం న్యాయం కాదు. మీరు దానిని పరిశీలించాలని కోరుతున్నాను.

రోడ్లు, భవనాలు శాఖా మంత్రి (శ్రీ జె.సి. దివాకరరెడ్డి):- కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు – నాకు అర్థం కాదు.

శ్రీ సి. నర్శిరెడ్డి:- అధ్యక్షా గౌరవనీయులు దివాకరరెడ్డిగారు....

మిస్టర్ స్పీకర్:- అవి జరుగుతూనే ఉంటాయి. మనము ఎవరిని ఆపలేము. మీకు అడిగిన దానికి....

శ్రీ సిపెచ్· వితల్‌రెడ్డి – కెటాయించవలసిన బాధ్యత మీకు ఉంది దివాకరరెడ్డిగారికి లేదు మీరు చెప్పే అవసరం లేదా?

మిస్టర్ స్పీకర్.– అల్ఫబెటికల్ ఆర్డర్ నిర్వహించిన తరువాత, ఇప్పుడు నోటీసులు వచ్చింది·

There is an announcement.

(Interruptions)

శ్రీ ఎన్· గణపతిరావు:– అధ్యక్షా, జిల్లా పరిషత్తు

మిస్టర్ స్పీకర్:– ఆ క్వశ్చన్ ఇప్పుడు రాదు· అయిపోయింది మీరు మాట్లాడే అవకాశం దాని మీద ఉండదు· మీరు నా చాంబర్‌కి రండి పిలిపించి మాట్లాడతాను

శ్రీ సిపెచ్· విద్యాసాగరరావు:– దివాకరరెడ్డిగారు కండకు లేని చురక కత్తి పీటకు ఎందుకు అన్నారు· Perhaps, with some feeling, Hon. Minister Sri Rosaiah is staging a walk out.

(Sri K. Rosaiah was seen leaving the House)

అధ్యక్షా, ఇప్పుడు మంత్రులకు బాధ కలిగి మాట్లాడుతూ ఉంటేనే రోశయ్యగారు వాకౌట్ చేశారు· మరి మంత్రులు ఒకటి రెండు రోజులు గడిచిన తరువాత బాధపడి వాకౌట్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి మీరు·

మిస్టర్ స్పీకర్.– వాకౌట్ కాదు అది·

ప్రకటన: శాసనసభ్యుడు శ్రీ ఎం· నరసింహాలును ఉస్మానియా హాస్పిటల్‌కు తరలింపుట గురించి

Mr. Speaker:- I am to announce to the House that on the advice of the Medical Officer, Sri M. Narasimhulu, M.L.A., has been shifted to Osmania General Hospital for treatment at 2.00 a.m. on 27.8.1991. A case in Crime No. 459/91 under Section 309 of I.P.C. was registered in Saifabad Police Station.

సభా కార్యక్రమము

శ్రీ పి నాగేశ్వరరావు:– జీరో అవర్ కదా, అధ్యక్షా

మిస్టర్ స్పీకర్·– ఇప్పుడు జీరో అవర్‌లో రెండు నిముషాలు అయితే ఏం నిముషాలు పడుతుంది· మొత్తం చేయలేము· 10 నిముషాలలో మొత్తం పూర్తి చేస్తామంటే 6–7 మందికి పార్టీకి ఒక్కరు అడగవచ్చు

శ్రీ జి ముద్దుకృష్ణమనాయుడు – ఈ సమస్య హోమ్ మంత్రిగారికి, డెయిరీ డెవలప్‌మెంట్ మినిస్టర్‌గారికి సంబంధించినది కాని ఇది చాలా ముఖ్యం. నిన్న చిత్తూరు డెయిరీతో అక్కడ ఒక ఎంప్లాయిని సస్పెండ్ చేస్తే ఆ ఎంప్లాయిని రీయినిస్టేట్‌మెంట్ చేయమని ఎంప్లాయి తరపున ఎంప్లాయీస్ పోయి అడగడం జరిగింది. దాని తరువాత కొంత ఘర్షణ జరిగింది. ఈ రెండు వర్గాల మధ్య జరుగుతూ ఉంటే మేనేజ్‌మెంట్ వారు కూడా వారి మధ్య ఘర్షణ నివారించాలనీ, ఆ ఫ్యాక్టరీని నడిపించాలని – దాదాపు నిన్న సాయంకాలం ఏడున్నర గంటలకు జరిగింది. నిన్న అంతా అక్కడ దాదాపు ఒక లక్ష లీటర్ల పాలు మొత్తం హాండిల్ చేయకుండా చెడిపోవడం జరిగింది. ఈ రోజు ఫ్యాక్టరీ నడవడం లేదు. అక్కడ జనరల్ మేనేజర్‌కి ఎంప్లాయికి మధ్య జరిగిన తగాదాలో ఎంప్లాయిని జనరల్ మేనేజర్ మేన్‌హాండిల్ చేశారనే దాని మీద ఒక వర్గం వారు జనరల్ మేనేజర్‌కి సపోర్టు చేయడం ఈ జనరల్ మేనేజర్ దగ్గరకు, ఎంప్లాయీస్ దగ్గరకు పోయి అక్కడ ఉండే డైరక్టర్స్ రాజీ చేద్దామని, ఫ్యాక్టరీ నిలిచిపోతే రైతులు దెబ్బ తింటారు. పాలు చెడిపోతాయనే ఉద్దేశముతో 4 డైరక్టర్స్ మాధవరెడ్డి, జగన్నాధరెడ్డి, కృష్ణ, కేవరత్నం నాయుడు పోతే వారి బట్టలు విప్పి కొట్టి హాస్పిటలైజ్ చేశారు. అక్కడ పరిస్థితి సీరియస్‌గా ఉండి రైతులకు, ఎంప్లాయీస్‌కి మధ్య తగాదా జరిగే దానికి టెన్షన్‌గా ఉంది – నిన్న జరగ లేదు. ఈరోజు జరగలేదు. రోజుకి రెండున్నర లక్షల లీటర్స్ పాలు సేకరిస్తారు. హైదరాబాదుకి ఒక లక్ష లీటర్స్ పాలు వస్తాయి ఇదే విధంగా జరిగితే హైదరాబాదుకి పాల సరఫరా నిలిచిపోతుంది అక్కడ రెండున్నర లక్షల లీటర్స్ అంటే రోజుకి పన్నెండున్నర లక్షల రూపాయల నష్టం జరుగుతుంది. అక్కడి ఈరోజు పూర్తిగా నిలిచిపోయింది. అటు ఎంప్లాయీస్‌లో ఒకవర్గం అదేవిధంగా రైతులు అంతా మొబిలైజ్ అవుతున్నారు. వారికి వీరికి తగాదాలు జరుగుతూపోతే టెన్షన్ అయి అక్కడ హత్యలు జరిగేదానికి అవకాశం ఉంది. హోమ్ మంత్రిగారు, అదేవిధంగా డెయిరీ డెవలప్‌మెంట్ మంత్రిగారు ఈ హౌస్ ఈరోజు ఎడ్‌జరన్ అయ్యేలోపల ఒక నివేదిక తెప్పించుకొని, అక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ఆ ఫ్యాక్టరీ నడిచేలా చేయాలి దీనికి అక్కడి జనరల్ మేనేజర్ కారణం కాబట్టి ఇమ్మీడియేట్‌గా ఆయనను ట్రాన్స్‌ఫర్‌చేసి ఆ ఫ్యాక్టరీ సవ్యముగా నడిచేలా మాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఇది ప్రజాసమస్య, రైతుల సమస్య. అక్కడ టెన్షన్ పెరుగుతూఉంది రైతులు మొబిలైజ్ అవుతున్నారు అక్కడ ఏమి జరిగేది పరిస్థితి తెలియదు. మాకు ఇప్పుడు ఫోన్ వచ్చింది ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాము. దయచేసి హోమ్ మినిస్టర్‌గారు, డెయిరీ డెవలప్ మినిస్టర్‌గారు, ఏదైనా ఒక స్టేట్‌మెంట్ చేసి, ఇప్పుడు సమాచారం లేకపోతే ఈరోజు హౌస్ ఎడ్‌జరన్ అయ్యే లోపుగా దీనిని నివారించే దానికి చెపితే మంచిది రేపు హైదరాబాదుకు అక్కడి నుంచి పాల సరఫరా ఉండదు దీనికి సాల్వ్ చేయమని, మేనేజ్‌మెంట్ వారిని కొట్టిన వారిని, అనుచితముగా కొట్టిన వారి మీద, వారిని బట్టలు విప్పి కొట్టారు. వారు హాస్పిటలైజ్ అయ్యారు. అక్కడి జనరల్ మేనేజర్‌ను సస్పెండ్ చేసి, లేక ట్రాన్స్‌ఫర్ చేసి అక్కడి టెన్షన్ తగ్గించే దానికి తీసుకునే చర్యలు తెలియజేస్తే మంచిది

హోంశాఖా మంత్రి (డాక్టర్ ఎమ్ వి. మైసూరారెడ్డి):– వారు చెప్పేది ఏది నాకు అర్థం కావడం లేదు. పోలీసుల పాత్ర ఏమీ చెప్పలేదు. డెయిరీ డెవలప్‌మెంట్ ఫ్యాక్టరిలో

రెండు యూనియన్స్ మధ్య తగాదా అంటున్నారు· పోలీసులను పెట్టి పంచాయితీ చేయమనా ఆయన అడిగేది·

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:– పోలీసులు టెన్షన్ లేకుండా చూడాలి· ప్రిపెంటివ్ మెజర్స్ తీసుకోవాలి·

మిస్టర్ స్పీకర్:– ఆయన నోట్ చేసుకొన్నారు, చర్య తీసుకొంటారు· 10·50 ఉ·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– డెయిరీ డెవలప్‌మెంట్ విషయం సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పాలి· నాకు సంబంధించినంతవరకు టెన్షన్‌ను డిస్ట్యూబ్ చేయడానికి చర్య తీసుకొంటాము, వి విల్ టేక్ నోట్ ఆఫ్ ఇట్ అన్నాను· అంతకంటే ఏం కావాలి?

(అంతరాయం)

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– డెయిరీ డెవలప్‌మెంట్ మంత్రిగారిని చెప్పమనండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– అది కూడా నోట్ చేసుకొన్నాను· సంబంధిత మంత్రిగారితో చెప్పి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాం·

శ్రీ డి· చినమల్లయ్య:– అధ్యక్షా, తమకు అన్యాయం జరిగిందని దాదాపు 185 రోజులుగా రిలే హంగర్ స్ట్రయిక్ చేస్తున్న క్వాలిఫైడ్ టీచర్స్ దాదాపు 6 వేల మంది నిన్నటి రోజున ప్రదర్శనచేస్తూ శాసన సభ ప్రాంగణానికి కొద్ది దూరంవరకు వస్తే వారిని చిత్ర హింసలపాలు చేశారు, విపరీతంగా దెబ్బలు కొట్టారు· కరీంనగర్‌కు చెందిన ఎ· నరేంద్ర అనే టీచర్‌ను కడుపులో పొడిస్తే ఆయన అసువత్రిప్తాలయ్యాడు· గత 185 రోజులనుంచి హంగర్ స్ట్రయిక్ చేస్తూ కనీసం నిన్నటి రోజుననైనా న్యాయం జరగుతుందని అనుకొంటే న్యాయం జరగకపోగా ఇలాంటి కఠినమైన చర్యకు పాల్పడ్డారు· వారిపై కేసులు పెట్టకుండా ఇప్పటికైనా వారికి న్యాయం చేయాలని హోం మినిస్టరుగారిని కోరుతున్నాను· దాదాపు వెయ్యి మంది మహిళలను కడా అరెస్టుచేసి, మహిళలపై వారు ప్రవర్తించిన తీరు కూడా కఠినాతికఠినంగా ఉంది· వచ్చినవారిని ఏదో సముజాయించి కూర్చోబెట్టాలి కాని అలాకాక కడుపులో లాఠీలతో పొడవడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– మీకు కావలసింది ఎడ్యుకేషన్ మినిస్టరుగారు చెప్పాలి·

శ్రీ డి· చినమల్లయ్య:– ఈ చర్యను ఖండిస్తున్నాం, వారికి ఉద్యోగావకాశాలు కల్పించి వారు దాదాపు 185 రోజులుగా చేస్తున్న సమ్మెను విరమింపజేయాలని కోరుతున్నాను·

ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖ మంత్రి (శ్రీ పి·వి· రంగారావు):– ఈ సమస్య ఇప్పుడే మా దృష్టికి వచ్చింది· దీనిని పరిశీలించి వివరాలు సభముందు పెడతాను·

(అంతరాయం)

శ్రీ ఎ మాధవరెడ్డి :- రెండు రోజులుగా మంత్రిగారు నిర్ణయిస్తున్నారా ఏమిటి?

శ్రీ పి.వి రంగారావు :- క్వాలిఫైడ్ టీచర్స్ విజ్ఞాపన పత్రాన్ని అందజేయడానికి ఈవేళ వొద్దున వచ్చారు. వాళ్ళకి మీకు ఎంత ప్రేమ ఉందో, మాకూ అంత అభిమానం ఉంది. పూర్తి వివరాలు కనుక్కొన్న తరువాత, వారి రిప్రజెంటేటివ్స్‌తో మాట్లాడిన తరువాత, మా అధికారులతో సంప్రదించి పూర్తి వివరాలతో ఈ సభ ముందుకువస్తాను.

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి) :- మీ ప్రిన్సిపల్ సెక్రెటరీతో సంప్రదించి కొంత కాలంలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం ఒకటి. ఇక రెండవ విషయం ఏమిటంటే మీకు రిప్రజెంటేషన్ ఇవ్వడానికివస్తే వొల్లేనువార్లు ధైర్యస్థం జరిపారట.

శ్రీ పి.వి. రంగారావు :- మా ఇంటికిగాని, సెక్రెటేరియట్‌కుగాని ఎలాంటి రిప్రజెంటేషన్ రాలేదు, పేపర్లో ఈవేళ మూశాము.

Mr. Spearker :- You please discuss the matter and see the problem is solved.

Sri P.V. Ranga Rao ;- We will come back to the House with full information.

మిస్టర్ స్పీకర్ :- (హోం మంత్రిగారిని ఉద్దేశించి) క్వాలిఫైడ్ టీచర్స్ రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వస్తే వారిపై లాఠీ ఛార్జ్ జరిగిందట.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి :- ఇందులో రెండు సబ్జక్ట్స్ ఇన్‌వాల్వ్ అయిఉన్నాయి. ఇద్దరు మంత్రులు చెప్పవలసిన సమాధానం నన్నే చెప్పమంటే ఎట్లా? డెయిరీ విషయం కూడా ఇద్దరు మంత్రులకు సంబంధించి అయితే నన్నే అడిగారు.

మిస్టర్ స్పీకర్ :- ఇక్కడికి రిప్రజెంటేషన్ ఇవ్వడానికి వస్తే లాఠీఛార్జ్ జరిగిందట. భవిష్యత్తులో అలా జరగకుండా చూడండి

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, నా విన్నపం కూడా వినండి. ఏ.పి. క్వాలిఫైడ్ అన్ ఎంప్లాయ్‌డ్ టీచర్స్ ఎసోసియేషన్‌వారు ప్రోసెషన్ తీసేందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. గాంధీభవన్ నుంచి తెలుగుతల్లి విగ్రహంవరకు వయా బి.ఆర్. అంబేద్కర్ పర్మిషన్ ఇచ్చారు పర్మిషన్ ఇచ్చిన తరువాత పెట్రోల్ బంక్‌వరకు అంటే పోలీసులు ఏరియావరకు రాకుండా ప్రివెంట్‌చేశారు ప్రివెంట్‌చేసిన తరువాత. Police ple allowed them to give a representation and they sent a delegation also.

(Interruptions)

డెలిగేషన్ వచ్చిన తరువాత వారు గొప్పలకోసం ఇంకా ఎక్కువ మందిని కలిపి ఇంకా వారికి ట్రాఫిక్‌ను స్తంభింపజేయడం ఎందుకని ఆలోచించి మొత్తం మీద ఇరవై మందిని మాత్రమే పిలిచారు కూడా ఆ దారివెంట వెళ్తారు వారు ఎక్కడ ఆగుతారో అక్కడ ఉండి వారికి స్వాగతం పలికి కూడా ఎయిర్ పోర్టు దాకా అయిదు ఇంజన్లు వాళ్ళ ఎస్కార్ట్ కోసం పెట్టడమే కాకుండా ఎముల బండిలో డెలిగేషన్ వెళ్ళడానికి పెట్టడం కూడా జరిగింది అంటే ఎంత ఖర్చు అవుతుందో ఆలోచించండి

(అంతరాయము)

శ్రీ సివాజీ విద్యాసాగర్‌రావు – లాంచార్ జీపులో వచ్చింది మహిళలను కూడా కొట్టారు వాగు పాస్టిటర్‌లో అడ్డుగా అయారు ఎలా అవుతుంది పోలీసులకు జవాబు 'టీరో' వుండడానికి వీలులేదు, పంజాబులు సాంబల్ మొదలగా జవాబు ఇవ్వాలి కాని ఇదేమి జవాబు లారీఛార్జ్ చేశారు, వేలాది మందిని కొట్టారు, వీడియోలో ఈ వార్త ఫోటోలతో సహా వచ్చింది పోలీసులు లారీఛార్జ్ చేస్తున్నట్లుగా, ఎవరినీ ఫిజికల్‌గా కిష్ చేస్తున్నట్లుగా ఫోటోలు కూడా ప్రచురించారు

Sri P. Nageswara Rao:- We will prove it. We will send it to you.

(He passed on a paper to the Hon'ble Speaker.)

Sri N. Chandrababu Naidu:- He is misleading the House.

శ్రీ సివాజీ విద్యాసాగర్‌రావు.– హోం మినిస్టరుగారు ఇప్పుడు అలాంటి పేపరు చూస్తున్నారు. పేపరు ఇప్పుడే చూస్తున్నట్లుగా హోం మినిస్టరుగారు కనిపిస్తున్నారు

శ్రీ ఎ. మాధవరెడ్డి – అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్:– మాధవరెడ్డిగారూ, మీరు కూడా హోం మినిస్టరుగా వెళ్ళారు, బేక్ యువర్ సీట్.

Mr. Speaker:- I am declaring again that if you want that all the party people to discuss this matter, I am not going to give a chance again.

శ్రీ పి. నాగేశ్వరరావు – కరీంనగర్ జిల్లాకు సంబంధించిన వారు హాస్పిటల్‌లో జాయిన్ చేశారు లారీఛార్జ్ జరగలేదని చెప్పుతున్నారు మంత్రిగారు

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు చెప్పేది వినండి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- కరీంనగర్ జిల్లాకు సంబంధించిన వారే లాఠీ ఛార్జిలో గాయపడి హాస్పిటల్‌లో జాయిన్ చేశామని చెప్పారండి. పేపర్‌లో వచ్చింది; ఫోటోలు వచ్చాయి. దయచేసి, మంత్రిగారు చూసి చెప్పాలి. లాఠీ ఛార్జి ఎమీ జరగలేదని అంటే, హాస్పిటల్‌లో పేషంట్‌ను చూసి అయినా చెప్పండి, డైవర్షన్ చేయకూడదు కదా?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ఫోటోలు కావాలంటే నేను కూడా చూపిస్తాను - నా దగ్గర కూడా ఉన్నాయి. మీ దగ్గరికి పంపిస్తాను చూడండి. ఏది వాస్తవమో చూడండి?

శ్రీ పి. నాగేశ్వరరావు:- హాస్పిటల్‌లో లేరా?... ముగ్గురి కమిటీతో పంపండి? మీ ద్వారా ఎవరినైనా సరే ఒక ముగ్గురి సభ్యులను హాస్పిటల్‌కు పంపండి? కాంగ్రెసు వారిని ఇద్దరిని, అపోజిషన్ వారిని ఒకరిని వేయండి, హాస్పిటల్‌కు పంపండి? కరెక్టు కాదా వెరిఫై చేయమనండి? మాకు ఏమీ అభ్యంతరం లేదు. హోం మినిష్టరుగారి ఆధ్వర్యంలో హాస్పిటల్ వెళ్ళి నిజం చెప్పండి?

శ్రీ డి. చిన్న మల్లయ్య:- నేనూ, మాధవరెడ్డిగారు వెళ్ళాము. దెబ్బలు తగిలాయి చపించారు, పగిలిపోయాయి.

Mr. Speaker:- Definitely he will take cognisance of the matter when you said. విజిట్ చేయాల్సిన అవసరం ఉన్నది. ఏమి జరిగిందని తెలుసుకుంటారు. మీర ఏదో ఫోటోలు అన్నారు; వారు కూడా నా దగ్గర ఉన్నాయి అధ్యక్షా, అన్నారు. అది కాదు సబ్జెక్టు.... జీరో అవర్‌లో ఇమ్మీడియేట్‌గా జవాబురాదు. In zero **hour there cannot be a question. He will take** necessary action.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, నాకు వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్ ప్రకారం అటువంటిది ఏమీ లేదు, ఏదైనా ఉంటే పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్:- పరిశీలించి నెసెసరీ ఏక్షన్ తీసుకోండి....

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, డి.ఆర్.డి.ఎ., ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఇచ్చే రుణాలు అర్హులైనటువంటి పేదలకు దక్కకుండా పోతున్నాయి. అనర్హులైనవారికి దక్కుతున్నాయి. ఛీనిలో రాజకీయ పెత్తందారి కింద డబ్బు వసూలు చేసుకుని ఆ విధంగా సెలెక్టు చేస్తున్నారు. దీనికి నేను స్పెసిఫిక్ ఇన్‌సిడెంటు మీ ముందు పెడుతున్నాను. కాస్త తమరు దృక్యం చేసుకుంటే తప్ప న్యాయం జరగదు. కృష్ణా జిల్లా, అగిరిపల్లి మండలంలో, వట్టిగూడపాడు, ఈదర గ్రామాలు ఉన్నాయి. అక్కడ 500 రూపాయలు ఇస్తే మీకు లోన్ ఇప్పిస్తామని చెప్పి కొంతమంది దగ్గర వసూలు చేయడం జరిగింది. అర్హులైన పేదలకు ఈ పరిస్థితిలో రావడంలేదని అధికారులతో చెప్పితే ఏమీ ఫలితం లేకుండా పోయింది. వారు హైకోర్టుకు 28.2.91న పోయారు. 4.3.91న హైకోర్టు డైరెక్షన్ పాసుచేసింది.

గవర్నమెంటు నిబంధనల ప్రకారం గ్రామ సభలను జరిపి సెలెక్టు అయిన వారికి [illegible] ఉంటుందని చెప్పారు. అలా హైకోర్టు డైరెక్షన్ వచ్చింది. ఆ గ్రామసభలు 23 [illegible] వరకు జరిగాయి. తరువాత ఒక 117 అప్లికేషన్స్ వచ్చాయి. వాటిని సెలెక్టు చేయటం మొత్తం 300 పిల్లర వచ్చాయి. ఒక ఊరిలో వంద, ఇంకో ఊరిలో వంద వచ్చాయి మళ్లీ కమిటీ కూర్చుని – ఒక మండలాధ్యక్షులు, ఎండివో, గ్రామసర్పంచ్ కూర్చుని మినిట్స్‌లో రాసుకుని, మళ్లీ కూర్చుని బెనిఫిషరీస్‌ను సెలెక్టు చేసుకోవాలని తీర్మానం వాళ్ని ఉన్నది! ఇది వాస్తవంగా ఉంటే, అక్కడ ఏ రాజకీయ ఒత్తిడి పని చేసిందోగాని, అక్కడ ఉండె కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు మేనేజరు 28-3-91న 38 మందికి, [illegible] గ్రామంలో 79 మందిని ఆయన సెలెక్టుచేసి వారికి రుణాలు ఇస్తున్నారని పంపించారు బ్యాంకువారు. హైకోర్టు డైరెక్షన్ ఏమి అయిపోయిందని అడుగుతున్నాను. దానికి అధికారులు లొంగుతారా లేదా అని, అమలు జరుపుతారా లేదాయని అడుగుతున్నాను. అందుకు సంబంధించిన పత్రాలను తమకుపంపుతాను (పత్రాలను సభాపతికి పంపడం జరిగింది). తమరువెంటనే ఆ మేనేజరు చేసిన సెలెక్షన్‌ను స్టాల్ చేయాలని, ఆపాలని, తరువాత, సంబంధిత అధికారులను విచారించి, తగువిధంగా శిక్షించాలని కోరుతున్నాను. ఇది ఎక్కడి న్యాయమండి? కలెక్టరుకు చెప్పినా లాభం లేకుండా పోతే హైకోర్టుకు చెప్పకుండా ఎలా ఉండాలి? హైకోర్టు ఆర్డర్ అమలు జరగకుంటె ఎట్లా?....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– హైకోర్టు రూలింగు ఉన్న తరువాత ఫాలో చేసినటువంటి ఆఫీసర్‌ను శిక్షించాలి. దీనికి ఆన్సర్ చేయించాలని కోరుతున్నాను. మంత్రులు ఎ ముఖ్యమైన వ్యవహారం ఉన్నా, కోఆపరేటివ్ మంత్రి లేడు, ఆపరేటివ్ మంత్రి లేడు, ఏ మంత్రి లేడు. దయచేసి హైకోర్టు డైరెక్షన్‌ను కూడా ఉల్లంఘించడం చాలా తప్పయిన తప్పిదము. ఈ సభయొక్క, సభ్యుల యొక్క గౌరవాన్ని కాపాడవలసిన అధ్యక్షులుగా మీరు ఆ మంత్రిని పిలిపించి ఆన్సర్ చేయించండి? ఏమి వర్యతీసుకొంటారో చెప్పండి?

మిస్టర్ స్పీకర్.– నేను ఏక్షన్ తీసుకుంటాను. I will take severe action. I will direct the Government also to take severe action.

(Interruptions)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– హైకోర్టు డైరెక్షన్ ఉన్నప్పటికి కూడా దాన్ని వయొలేట్ చేసి, ఇష్టం వచ్చినట్లుగా సెలెక్టు చేసిన ఆఫీసర్స్‌పైన వర్యతీసుకోండి [illegible] సగ్నంగా కనిపిస్తున్నది. కనీసం అఫీసర్‌పైన ఏక్షన్‌తీసుకునే దిక్కు లేదా.....

మిస్టర్ స్పీకర్:– సీరియస్ యాక్షన్ తీసుకోవాలని గవర్నమెంటుకు నేను డైరెక్ట్ చేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– ఈలోగా లోన్స్ అపమనండి

మిస్టర్ స్పీకర్:– ఈ నోట్ అరగంట సమయం తీసుకుని తప్పకుండా యిస్తే, మంత్రిగారికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాను.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, అమీన అనే మైనర్ బాలికను 65 సంవత్సరాల అరబ్ వ్యక్తుడు వివాహం చేసుకున్నాడు. దీనిని గురించి సీరియస్‌గా ఆలోచించాలి. అదృష్టవశాత్తు వాళ్ళు ప్లేన్‌లో వెడుతుండగా, ఆ మైనర్ బాలిక ఏడుస్తుంటే, ఎయిర్ హోస్టెస్ చూసి, తెలుసుకుని, ఆమె హృదయం కరిగి, కంప్లయింట్ చెయ్యడం వల్ల ఇది వెలుగులోకి వచ్చింది. ఇటువంటి వివాహాలు హైదరాబాదులో వందలాది జరుగుతున్నాయి. అక్రమంగా, అన్యాయంగా, దారుణంగా జరుగుతున్నాయి. కానీ మైనర్ బాలికలను సంరక్షించే పరిస్థితి లేదు. ఇటువంటి వాటిపై అటంకపరచడానికి శారదా యాక్ట్ ఉంది. క్రిమినల్ చట్టాలున్నాయి. ఇవేవీ స్పందించలేదు. అంతర్జాతీయంగా కెనడా ప్రజలు స్పందించి ఆమెను దత్తత చేసుకోవడానికి సిద్ధమయినారు. మన భారతదేశం వారు ఆమెను ఢిల్లీలోని నారీనికేతన్‌లో ఉంచారు. న్యూయార్క్‌లో కూడా ప్రజలు ఆమె పేరున నిధులు ఓపెన్ చేశారు. భారతదేశమే కాదు, ప్రపంచ దేశాలే స్పందించినా, మన రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు, మన హోం శాఖ మంత్రిగారు స్పందించ లేదు. వారి హృదయాలు పాషాణం. ఆ పాషాణ హృదయాలు స్పందించలేదు. నిఖా ఎట్లా జరిగింది, మారేజ్ సర్టిఫికేట్ ఎవరిచ్చారు, ఎవరిని అరెస్టు చేశారు అనే విషయాలేమీ చెప్పలేదు. ఎయిర్ హోస్టెస్ కూడా ఎంతో బాధపడింది. ఎందుకు తాను క్లోస్ అవుట్ చేశాననీ, ఎందుకు ఈ పాపాత్ములకు అప్పగించాననీ ఆమె బాధపడుతోంది. ఆమె కూడా దత్తత వేసుకోడానికి సిద్ధంగా ఉండి. అయినప్పటికీ, మన ఇంటి ఆడపడుచు, హైదరాబాదు నివాసిని అయినప్పటికి ఇంతవరకూ మన ప్రభుత్వం వర్య తీసుకోలేదు. నారీనికేతన్ నుంచి ఆమెను తెచ్చి, చట్టబద్ధమైన రక్షణ కలుగచేయాలనే ఆలోచన రాలేదు, ఇది సిగ్గుచేటు. ఇప్పటికే మంత్రిగారి నుంచి ప్రభుత్వం తరఫున స్టేట్‌మంట్ రావలసి ఉంది. రాలేదు. ఇటువంటివి చాలా జరుగుతున్నాయి. మొజంజాహీ మార్కెట్‌లో, బార్కస్‌లో, ఎన్నో హొటల్స్‌లో జరుగుతున్నాయి. వందలాది మంది మైనర్ బాలికలు బలవుతున్నారు. ఫ్లెష్ ట్రేడ్ జరుగుతోంది. ఇది ముస్లింల పర్సనల్ విషయం కాదు. ఎవరి పర్సనల్ విషయమూ కాదు. చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. వెంటనే ఢిల్లీలోని నారీనికేతన్‌లో గల ఆమెను తెచ్చి, రక్షణ చర్యలు తీసుకోవాలి. రాజకీయ నాయకులూ, మేధావులూ చట్టరీత్యా ఆటువంటివి ప్రివెంట్ చెయ్యడానికి లేదనే భావన వ్యక్తం చేసినట్లుగా పత్రికలలో వచ్చింది. కాబట్టి వెంటనే మనం శాసన సభ ద్వారా ఒక చట్టం తెచ్చి, ఇటువంటివి పునరావృతం కాకుండా చేయాలి. ప్రభుత్వం గుండెలు పాషాణం అయితే అయినాయి కానీ మీ గుండె కూడా ద్రవించలేదు. కాబట్టి 304ను రిజెక్ట్ చేశారు. ఈ సమస్యను చర్చించడానికి దయచేసి 304 నోటీసును వెంటనే అడ్మిట్ చేయాలి.

మిస్టర్ స్పీకర్:– జీరో అవర్‌లో ఎలవ్ చేశాను కనుక నా గుండె పాషాణం కాదు.

శ్రీ సివాచ్. విద్యాసాగరరావు:– జీరో అవర్‌లోని అంశాలకు మంత్రులు హీరోలుగా సమాధానాలు చెప్పాలి కానీ జీరోలుగా మారిపోతే ఎట్లా? సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:– సమాధానం ఇప్పటికప్పుడు చెప్పడానికి వీలు కాదు. ఒకవేళ మిమ్మల్ని అడిగినా కూడా సాధ్యం కాదు. మీరు కూడా చెప్పలేరు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రభుత్వం ఎట్లా విఫలం అయిందీ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. సమాధానం ఇప్పుడు.

మిస్టర్ స్పీకర్:- మీరు ఏమడుగుతారో ఎట్లా తెలుస్తుంది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం చేస్తే, మన మంత్రులకు తెలియదా? మంత్రిగారు చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి. కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా, నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. ఒక్క మాట చెబుతాను.

Sri T. Penchalaiah (Kodur):- What is their answer. The Minister has to answer us. What is the Government's answer.

Mr. Speaker: He has got the capacity.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మీ పార్టీకి ఆల్రెడీ అవకాశం వచ్చింది. ఇంతకంటే రాదు. మహిళలైనా సరే ఒక్క అవకాశం తప్పరాదు. నో,నో, కూర్చోండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- మహిళలకు అవకాశం ఇవ్వండి.

Mr Speaker:- How can I call you when the Leader of the Opposition is on his legs? (Indicating to Mrs. Prathibha Bharati). You please resume yout seat. I am not going to give you a chance.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- ఈ కేసుకి సంబంధించి మాకు ఎటువంటి పత్రాలూ హ్యాండోవర్ చెయ్యలేదు. ఈ కేసును ఢిల్లీ సిటీ పోలీసు వారు ఇన్వెస్టిగేట్ చేస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇదేం సమాచారం? నేరం జరిగింది హైదరాబాదులో. The offence has occured here. బాలిక హైదరాబాదు నివాసిని. ఆమెను తీసుకు రావడానికి ఏం చర్యలు తీసుకుంటున్నాను? పెళ్లి చేసిన వారిని, బ్రోకర్లని ఏ విధంగా శిక్షిస్తున్నారు?

డా ఎం.వి. మైసూరారెడ్డి:- మాకు కేసు హ్యాండోవర్ చెయ్యలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- వారు చెయ్యడమేమిటి? ఈ రాష్ట్ర పోలీసులు నిద్రపోతున్నారా? నేరం ఇక్కడ జరిగింది. Let them register a case. Sir, you need not bother if there is no direction from Delhi. Nothing prevents you from taking us an investigation of the case. The offence has occurred here. You can proceed with the case, not only to arrest the culprit - at the same time, you have to secure the girl from there.

Mr. Speaker:- How can they proceed?

Sri Ch. Vidyasagar Rao:- Sir, you can proceed with the case, not only to arrest the culprit but - at the same time, you have to secure the girl from there.

డా. ఎం.వి. మైసూరారెడ్డి - మా వద్దకు కంప్లెయింట్ రాలేదు. హైదరాబాదు సిటీ పోలీసుకు కంప్లెయింట్ రాలేదు ఈ కేసు ఢిల్లీ పోలీసు వారు చూస్తున్నారు. ఇంకా వివరాలు కావాలంటే సభకు రేపు ఇస్తాను

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈ కేసు విషయం తెలుసుకుని ఏమి జరుగుతోందో రేపు చెప్పండి. You cannot get much more than that. I cannot help it.

శ్రీ ఎం. రఘుమారెడ్డి - అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

(మంత్రిగారితో) దీని సమాచారం వచ్చింది జీరో అవర్‌లో చెప్పారు. అవసరమయితే సమాచారం తెప్పించుకుని, ఏం జరుగుతున్నదో తెలుసుకుని, సీరయస్‌నెస్ ఉంటే సీరియస్‌గా తీసుకొని చర్య తీసుకోవాలి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి - రేపు సమగ్రంగా సమాచారం తెలుసుకుని సభకు తెలియజేస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- రూల్ 304 క్రింద ఇచ్చిన నోటీసును అడ్మిట్ చెయ్యండి. ఇంటర్నేషనల్ ఇష్యూ ఇది

శ్రీ ఎం. రఘుమారెడ్డి.- మంత్రిగారు బాధ్యతారహితంగా....

మిస్టర్ స్పీకర్:- సమగ్రంగా సమాచారాన్ని తెలుసుకుని డెఫినిట్ యాక్షన్ తీసుకుంటారు. రేపు సభకు సమగ్రమైన సమాచారం వచ్చిన తరువాత 304 నోటీసు గురించి మాస్తాను.

(ఇంటరప్షన్స్)

నేను ఆల్‌రెడీ చెప్పాను. 304 నోటీస్ అడ్మిషన్ విషయం రేపు చూద్దాము. మంత్రిగారు డెఫినిట్ యాక్షన్ తీసుకుంటామన్నారు. రేపు సమాచారం చెబుతామన్నారు. కూర్చోండి

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Mr. Speaker Sir, I want to bring to your kind notice about a very important problem. Sir, most probably, in the near future, we, M.L.As., will not be able to sit in this building. Sir, please listen to me, as it is a very important problem.

I have read in a news item in Englisn Daily that the Additional District Magistrate of Medak has ordered for auction of the Joint Collector's building in Sangareddy, for non-payment of Rs. 1,90,000/- to a person whose land was acquired; and another party went to Court and a particular order from the Court, directing the authorities to auction the Singoor Project office building and the residential quarters of the Government. Sir, if such things take place - then I think, all the Government buildings in Andhra Pradesh will also be auctioned. The Government is bankrupt - they do not have any funds and I do not understand as to how the Government is going on acquiring properties, when they do not have the money to make payments. Sir, for Example,.....

(Interruptions from Treasury Benches)

Sir, for example, a property wherein the D.M.R.L. building is located, which was acquired in the year 1984 and till now payment has not been made. This D.M.R.L. property is in Santoshnagar i.e., the land was acquired in the year 1984 and till to date, no payment has been made. There are hundreds of properties having been acquired by the Government and the payments have not been made. And in such occasions, the Court has given orders for auctioning the Joint Collector's buildings and the Singoor Project's office with officers' and residential quarters. If such auction takes place, it will become a precedence and that all the buildings in Andhra Pradesh will be auctioned and the payments will be made to the contractors, various agencies and to other people Sir. I hope this is a serious matter and for this question of mine, only the Hon'ble Chief Minister can give reply or the Finance Minister can give reply or the Revenue Minister can give reply but the most unfortunate thing is - that none of the three Ministers are present in this House.

Mr. Speaker:- You don't know that everybody is here. It is a Zero Hour.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, it is very serious matter. Because it is a zero hour, do you want to make it a zero Sir.

Mr. Speaker:- Yes, everything is serious.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have taken note of it and I will examine it Sir.

Minister for Revenue (Dr. D.L. Ravindra Reddy):- Sir, I have taken note of it and I will examine them.

Mr. Speaker:- Yes, he will take definitely.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, మనం ఈ అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లమ్ సాల్వ్ చేయాలని ఎప్పుడూ అంటూనే ఉంటాము కానీ వేకెన్సీస్ ఉన్నప్పటికి కూడా క్వాలిఫైడ్ పర్సన్స్ ఉన్నప్పటికి కూడా వాటిని భర్తీ చేయకుండా అనెంప్లాయ్‌మెంట్ పెరగడానికి అవకాశం కల్పిస్తున్నాము. హైదరాబాదు రీజియన్ మెడికల్ డిపార్ట్‌మెంటులో దాదాపు 300 ఖాళీలు నాన్ మెడికల్ అసిస్టెంట్లు ఉన్నాయి. మూడు సంవత్సరాల నుంచీ ఖాళీగా ఉన్నాయి. దానికి డబ్బు సెంట్రల్ గవర్నమెంటు వారు ఇస్తున్నారు. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన ఆ డబ్బును కూడా వాడుకుని 300 మంది ఉపాధి కోల్పోయే దానికి పాటుపడడం విచారకరమయిన విషయం. అది కూడా సమర్థవంతమయిన రోశయ్యగారు ఉన్నప్పటికీ కూడా ఈ ఖాళీలు అట్లాగే ఉన్నాయి. అంటే వారు దీనిని గురించి ఆలోచించలేదా, లేక కావాలని వేకెన్సీస్ అట్లాగే ఉంచారా? కాకపోతే వారి యొక్క అసమర్థతను వ్యక్తపరుస్తున్నారో అర్థం కావడం లేదు. దీనిని గురించి వారేమయినా చెబుతారా అని తమరి ద్వారా ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- కన్సరన్డ్ మినిస్టరుగారు లేరు.

శ్రీ సి. నర్సిరెడ్డి:- చాలా ముఖ్యమయిన విషయం. దీనికి ఎవరయినా రిప్లయి చెప్పాలి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- ఎవరయినా సీనియర్ మంత్రులు నోట్ చేసుకోవచ్చు కదా?

Mr. Speaker:- I have already said not to discuss any matters also and always you have been telling something - I have not asked you.

శ్రీ సి. నర్సిరెడ్డి:- నా విషయంలో కూడా రఘుమారెడ్డిగారు కల్పించుకుంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– మీరు తప్ప ప్రపంచంలో సభ్యులే లేరు అనుకుంటే ఎట్లా రఘుమారెడ్డిగారూ?

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఎవరయినా నోట్ చేసుకున్నారా? చెప్పండి వారినయినా పోయి కలిసి అడుగుతాము.

మిస్టర్ స్పీకర్:– సమరసింహారెడ్డిగారూ ...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను వారి ప్రక్క సీట్లో కూర్చున్నాను. నేను నోట్ చేసుకున్నాను. వారికి నేను తెలియజేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:– ఇది సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించిన విషయం. మంత్రిగారు ఇక్కడ ఉన్నారు. వరంగల్‌జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో రెండు ఎస్.సి ఆశ్రమ్ స్కూల్సు హరిజనుల కోసం ఏర్పాటు చేసినవి ఉన్నాయి. ఒకటి నా నియోజకవర్గంలో కొత్తగూడెంలో ములుగు నియోజకవర్గం ములపాకలో ఉన్నాయి. ఇవి సెంట్రల్ గవర్నమెంటు ఫండ్స్‌తో జరుగుతున్నాయి. అయితే వారికి డబ్బు అందడం లేదు. తిండికి కూడా డబ్బు లేదు. బిల్డింగ్సు కూలిపోయే పరిస్థితి ఉంది. తిండికి అప్పులు చేసి నడుపుతున్నారు. బియ్యం, సరుకులూ, కూరలూ అప్పు చేసి కొంటుంటే వారు మళ్ళీ గొడవ చేస్తుంటే ఇజ్జత్ పోతున్నది. లోకల్ ఆఫీసర్స్ ఏదో కాస్త అడ్జస్టు చేస్తున్నారు. అటుదిటూ, ఇటుదటూ మారుస్తున్నారు. చాలా క్లిష్ట పరిస్థితులున్నాయి. రెండు ఆశ్రమ్ స్కూల్స్ హరిజనుల కోసం కట్టినవి. దయతో వారికి తగినన్ని నిధులు ఏర్పాటు చేస్తారా? బిల్డింగ్సు కూడా పడిపోయే స్థితిలో ఉన్నాయి కాబట్టి కావలసిన మరమ్మత్తులు చేస్తారా? డెయిలీ మెయిన్‌టెనెన్సు కోసం బియ్యం ఇతర ఖర్చుల నిమిత్తం డబ్బులు పంపించగలరా?

సాంఘిక సంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మీదేవి):– నేను నోట్ చేసుకున్నాను. తెలుసుకుని తగు చర్య తీసుకుంటాను.

శ్రీ జె.కె. రెడ్డి:– అధ్యక్షా, ఇది మునిసిపల్ శాఖామాత్యుల దృష్టికి తీసుకు రావడం జరుగుతోంది. నెల్లూరు మునిసిపాలిటీ ఛైర్మన్‌గారి పైనా, అధికారుల పైనా అవినీతి ఆరోపణలతో విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటుకు విచారణ నిమిత్తం ఇచ్చారు. మరలా ఇంకోసారి గవర్నమెంటుకు ఇస్తే మునిసిపల్ డైరక్టరు ద్వారా ఈ రెండూ విచారణలు జరుగుతున్నాయి. గత సంవత్సరంగా విచారణ జరుగుతున్నప్పటికీ ఇంతవరకూ ఫలితం తెలియలేదు. మార్చినాటికి కాలపరిమితి అయిపోతుంది. కాలపరిమితి అయ్యేవరకూ విచారణ కొనసాగిస్తారా? లేక ఈలోపే తప్పు చేసిన వారిని శిక్షిస్తారా? చెర్మన్ గానీ, అధికారులు కానీ ఎవరయినా కానివ్వండి, వారిపై ఏమి చర్య తీసుకుంటారు? ఇంకో విషయం అధ్యక్షా, సిన్న క్వాలిఫైడ్ టీచర్ల విషయం ప్రస్తావన చేసినప్పుడు మీరే ఆన్సర్ ఇచ్చారు. వారిని పిలిపిస్తానూ, ఆ డెలిగేషన్‌తో మాట్లాడి పరిష్కారం చేస్తానూ అన్నారు కానీ జరిగిందేమిటో వారిపై లాఠీ ఛార్జీ జరిగింది.

మిస్టర్ స్పీకర్:– అది అయిపోయింది. వచ్చేసింది. ఆ ఇస్యూ ఆల్‌రెడీ వచ్చేసింది.

శ్రీ జె.కె. రెడ్డి:– నేను రెయిజ్ చేసినప్పుడు మీ ద్వారా, మీరే చెప్పారు. హామీ ఇచ్చారు. పరిష్కారం చేస్తాను అన్నారు. ఇప్పుడు మంత్రిగారు మా నోటీసుకు రాలేదని చెబుతున్నారు. మూడు రోజులకు ఒక మంత్రి మారుతుంటే వారి అధికారులకు తెలుస్తుంది కదా? 6 మాసాలుగా సమ్మె చేస్తున్నారు. ఎన్నోసార్లు ఈ అసెంబ్లీలోనే ప్రస్తావన వచ్చింది. దయచేసి మంత్రిగారు సమాధానం ఇవ్వాలి. త్వరలో పరిష్కారం అయ్యేలా తమరు కూడా శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీమతి జె. గీతారెడ్డి (గజ్వేల్):– అధ్యక్షా, నేను మాట్లాడదామనుకున్న విషయం విద్యాసాగరరావుగారు ఆల్‌రెడీ మాట్లాడారు కాబట్టి దాని మీద 304 నోటీసు అడ్మిట్ చేయడానికి అనుమతించమని కోరుతున్నాను. అమీనా కేసు.

Mr. Speaker:– Let me look into that as to whether it would be considered under Notice 304 or not. It is my issue. You represent the matter in my chamber and i will look into that but now you have lost a chance of Zero Hour mentioning.

శ్రీ పి. శివారెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:– మీకు రాదు కదా జీరో అవర్‌లో – I will call them in my chamber please. But as you desired I cannot direct. I cannot go much more than that. I can advise them .....

శ్రీ కె. విద్యాధరరావు:– లోకల్ పోలీసయితే మాకు కాన్ఫిడెన్సు లేదు. ఏ.పి. స్పెషల్ పోలీసుతో ఇప్పించండి. దేరీజ్ ఏ ప్రిసిడెంట్.

మిస్టర్ స్పీకర్:– నేను ఇదీ అని చెప్పలేను కానీ – ఫలానా కానిస్టేబుల్ అన్న పేరుతో చెప్పలేము కానీ ..... సెక్యూరిటీ ఇవ్వమని చెప్పాము.

శ్రీ కె. విద్యాధరరావు:– మీరు ఏ.పి. స్పెషల్ పోలీసుతో ఇప్పించండి. చెప్పారు కానీ ఇంతవరకూ ఇవ్వలేదు. మాకు కాన్ఫిడెన్సు ఉండాలి. మాకు రక్షణ కోసం వచ్చే వారి మీద.

మిస్టర్ స్పీకర్:– నేను వారిని పిలిచి మాట్లాడతాను, అని చెప్పాను. ఛాంబర్‌లోకి వస్తే నేను మాట్లాడతాను. ఎవరిదగ్గరయినా పిటిషన్స్ ఉంటే ఇవ్వండి. నో డిస్కషన్.

శ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్):– అదిలాబాదు జిల్లాలో బెల్లంపల్లి ప్రభుత్వ [illegible] పాఠశాల, పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలలో

స్టేన్లు సెక్షన్ మంజూరు కొరకు దాదాపు 1000 మంది విద్యార్థులు హాజరయి, ధర్నా చేసారు. గత ప్రభుత్వంలోనే పాలిటెక్నిక్ కళాశాల మంజూరయింది. గత ప్రభుత్వం మంజూరు చేసిన దానిని పార్శింభించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నా 1000 మంది విద్యార్థులు యువజన యోచనా కార్యాచరణ సమితి నాయకత్వంలో ట్యాంక్‌బండ్ మీద ధర్నా చేసారు. వారు ఇచ్చిన రిప్రజెంటేషన్‌ను మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి అంజేయమని కోరుతున్నాను.

(పేపర్లు సభాపతికి అందచేయడమయినది)

శ్రీ కె. ఎర్రన్నాయుడు:– అధ్యక్షా, గత వారం రోజులనుంచి కాలింగ్ అటెన్షన్స్ 11.30
పోస్టింగ్ అవుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని వంశధార, నాగావళి నదుల వరదలు చాలా తీవ్రంగా వచ్చాయి. ఇది అత్యవసరమైన విషయం. దయచేసి ఈ రోజు దానిని చర్చకు తీసుకోవాలి. 304ను వాయిదా వేసి కాలింగ్ అటెన్షన్‌ను తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఫ్లడ్ ఇష్యూ కాబట్టి దీనిని తమరు దయతో అడ్మిట్ చేసినందుకు చాలా సంతోషం. కాబట్టి ఇప్పుడు దీనిని...

మిస్టర్ స్పీకర్:– రేపు తీసుకుందాము.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

(1) అబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగింపుట గూర్చి.

శ్రీ బి. బాలిరెడ్డి:– అధ్యక్షా, మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో అబ్కారీ శాఖ నుంచి వచ్చే ఆదాయం రెండవ స్థానంలో వున్నది. సుమారు 800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే డిపార్ట్‌మెంట్‌లోని 2,500 మంది ఉద్యోగులను తీయాలని ఈ ప్రభుత్వం ఎందుకు తప్పు తోవ పడుతున్నదో మనకు అర్థం కావడం లేదు. 1970వ సంవత్సరంలో ఈ అబ్కారీ శాఖను స్థాపించడం జరిగింది. కేవలం సారా డిపోలను నడపడానికే ఆ రోజులలో ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్లను, సబ్–ఇన్‌స్పెక్టర్లను, గుమస్తాలను, హెల్పర్స్‌ను, డ్రైవర్స్‌ను, క్లీనర్‌లను మాత్రమే అప్పాయింట్ చేసింది. 1970వ సంవత్సరం నుంచి 1985వ సంవత్సరం వరకు అప్పాయింట్ చేసిన వారు కొంత మంది మాత్రమే వున్నారు. ఆ 2,500 మందిని తీయవలసిన అవసరం ఏమి వచ్చింది? ఆ డిపార్ట్‌మెంట్ ఆదాయంలో ఈ 2,500 మంది జీత భత్యాల క్రింద కేవలం మూడు శాతం మాత్రమే ఖర్చు చేయడం జరుగుతూ వున్నది.–ఈ రెండు దశాబ్దాలలో ఆదాయం ఎలా పెంచుకుంటూ పోతూ వున్నది, ఖర్చులు ఏ రకంగా వున్నాయనే విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. 1970–71 వరకు సిబ్బంది సంఖ్య 5,531. ఆదాయం 38 కోట్ల 88 లక్షల రూపాయలు. అయితే ఖర్చు కేవలం 29 శాతం. 1980–81లో సిబ్బంది సంఖ్య 6,592. ఆదాయం 1 వంద 53 కోట్ల రూపాయలు. జీతభత్యాల ఖర్చు 5 శాతం మాత్రమే. 1990–91లో సిబ్బంది సంఖ్య 9,500. ఆదాయం 7 వేందల 30 కోట్ల రూపాయలు.

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) అబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగింపుట గూర్చి.

జీత భత్యాల ఖర్చు 3 శాతం మాత్రమే. అంటే 730 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పుడు 3 శాతం ఖర్చు పెడుతున్నారు. ఇంకా వేరే డిపార్ట్‌మెంట్‌లలో అయితే జీత భత్యాల క్రింద 25 శాతం ఖర్చు పెట్టినా కూడా ఇంత సంపద వచ్చే పరిస్థితులు లేవు. కావే ఒకటి మాత్రం గుర్తించాలి. మనం ఈ సిబ్బందితోటి ఏ రకంగా పని చేయించుకుంటున్నామనేది తెలియాలి. ఆ రోజులలో వున్న సారా దుకాణాలు, క్లబ్బు దుకాణాలకన్నా ఈ రోజు సారా దుకాణాలు, కల్లు దుకాణాలు పెరిగాయి. 1970వ సంవత్సరం నుంచి 8,669 సారా దుకాణాలు, 12,019 కల్లు దుకాణాలు వున్నాయి. దేశీయ మద్యం దుకాణాలు 235 వున్నాయి. 1980వ సంవత్సరంలో 14,274 సారా దుకాణాలు, 11,914 కల్లు దుకాణాలు వున్నాయి. దేశీయ మద్యం దుకాణాలు 4,566 వున్నాయి. 1990వ సంవత్సరం నుంచి 16,436 సారా దుకాణాలు, 13,483 కల్లు దుకాణాలు, 6,503 దేశీయ మద్యం దుకాణాలు వున్నాయి. ఇంత పెద్ద ఆదాయం వస్తున్న శాఖ అయినప్పటికి తక్కువ సిబ్బంది వున్నది. సారా అమ్ముకునే బీద ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యం సబ్సిడీ క్రింద ఇస్తున్నాము. 800 కోట్ల రూపాయల ఆదాయం లేకపోతే రెండు రూపాయలకు కిలో బియ్యం దొరకవు. ఓట్లు కూడా రావు. ఎన్నికల మ్యానిఫెస్టోలో జాతీయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఒక సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. కేంద్రంలోను, రాష్ట్రంలోను కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో వున్నది. నిరుద్యోగ సమస్యను తగ్గిస్తామనే వాళ్ళు ఇవాళ 2,500 మందిని ఉద్యోగము నుండి ఎందుకు తీయవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? ఈ కక్కుర్తి ఏమిటి? కాబట్టి ఈ అబ్కారీ శాఖకు సంబంధించిన ఏ ఒక్క ఉద్యోగస్తుడిని తీయకుండా ఇంకా ఎక్కువ సిబ్బందిని పెంచాలి. దేశం మొత్తంలో 10 కోట్ల మంది నిరుద్యోగులు తున్నారు. అనాడు యువకుడిగా రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు దేశంలో 4 కోట్ల మంది మాత్రమే నిరుద్యోగులు వున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయే ఇప్పటికి 8 కోట్ల మంది నిరుద్యోగులు వున్నారు. వి.పి.సింగ్, చంద్రశేఖర్‌గారు అధికారంలో వున్నప్పుడు అది 2 కోట్లకు పెరిగింది. అంటే ఇవాళ 10 కోట్ల మంది నిరుద్యోగంతో మలమల మాడుతున్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి ఒక కోటిమందికి ఉద్యోగాలు యిస్తామని వాగ్దానంచేసింది. ఆ ఎన్నికల వాగ్దానం మేరకు ఈ ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లోని ఖాళీలను భర్తీ చేయడానికి ప్రయత్నం చేయాలి కానీ ఈ విధంగా 2,500 మందిని ఉద్యోగం నుంచి తీయడానికి ప్రయత్నం చేయవద్దు. అబ్కారీ శాఖ నుండి 800 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నందున, దానిని సక్రమంగా ఉపయోగించుకొని, ఈ అబ్కారీ శాఖ ఉద్యోగులను తీయకుండా ప్రభుత్వం మీమే ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిపాన్: విద్యాసాగరరావు:– అధ్యక్షా, మొట్టమొదట జి.ఒ.ఆర్.టి.నెం.934, తేదీ 2.7.91 మరియు జి.ఒ.ఆర్.టి.నెం.935, తేదీ 2.7.91 ద్వారా దాదాపు 708 పోస్టులు, 604 పోస్టులు మొత్తం 1312 పోస్టులు అవసరం లేదని చెప్పారు. కారణం ఏమిటి? షెడ్యూల్డ్ ఏరియాలో అమ్ముతున్న వారు తెలుగుదేశ ప్రభుత్వం హయంలో

అప్పాయింట్ అయిన వారని, సర్వీస్ స్టాఫ్ అని చెబుతూ జి.ఓ. ఇచ్చినారు. మరల శాసన సభ ప్రారంభం కాబోతున్న దరిమిలా ఇంకో జి.ఓ. తీసుకువచ్చారు. జి.ఓ.నెం.1208, 11 40 తేదీ 17.8.91, జి.ఓ.ఆర్.టి.నెం.1209, తేదీ 17.8.91, అలాగే 1213, తేదీ ఉ. 17.8.91, 1214 తేదీ 17.8.1991 మాత్రమే కంప్లీట్ చేశారు ఈ డేట్స్‌లో అన్ని కూడా. The temporary posts in various categories created in the Excise Department and the further continuation of which expired in February, 1991 have been ordered to be continued further upto 29.2.1992. అంటే వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసం వరకు ఈ పోస్టులు కంటిన్యూ అవుతాయని జి.వో యిచ్చారు ఈ రిట్రెంచ్‌మెంట్, కత్తివేటు వందలాది ఎంప్లాయీస్ మీద పడుతుంది. ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, ఎస్.ఆర్.ఎస్.పి. వంటివాటిలో కూర్చోబెట్టి వారికి జీతాలు యిస్తున్నారు. వచ్చే ఆదాయంలో ఎక్స్‌పెండిచర్ 3 పర్సంట్ మాత్రమే ఉంది. ఎన్నో కుటుంబాలు ఈ జి.వో. వలన యిబ్బందుల పాలయ్యే పరిస్థితి ఉంది. అసలే మంత్రులకు, ముఖ్యమంత్రిగారికి అసమ్మతి భయం పట్టుకుంది. తిండి, నిద్ర కూడా సరిగా లేకుండా బాధపడుతున్నారు. వందలాది మంది ఎంప్లాయిస్ బాధ గమనించండి. అదే విధంగా ఎక్సయిజ్ సబ్ ఇనస్పెక్టర్స్, అసిస్టెంట్ ఎక్సయిజ్ సూపరింటెండెంట్‌లకు డి.పి.సి. అయింది. అయిన తరువాత వాళ్ళ ప్రమోషన్ గురించి ఒక జి.ఓ యిస్యూ చేశారు. 27.2.90 న ఇది జరిగింది. 31.8.91 లోపల వారికి ప్రమోషన్ యివ్వకపోతే టైమ్ బ్యాప్స్ అయిన కారణంగా వారికి ప్రమోషన్ అవకాశ ఉండదు. ఈ జి.వోను కాన్సిలేట్ చేయకుండా ఎంప్లాయీస్‌ను రీఇన్‌స్టేట్ చేస్తానని ఎస్యూరెన్స్ ప్రభుత్వం నుండి రావాలి. అదే విధంగా ఎక్సయిజ్ సూపరింటెండ్లకు ఎవరికయితే డి.పి.సి. అయిపోయిందో వారికి 31.8.91 లోపల ప్రమోషన్లు యివ్వాలని కోరుతున్నాను.

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ సిపెచ్. విరల్‌రెడ్డి:– అధ్యక్షా, 1981 సంవత్సరంలో ఇస్యూచేసిన 3,4, జి వో లలో ఉన్న ప్రకారం 2500 మంది ఉద్యోగాలు కోల్పోతారు. వాళ్లను రిక్రూట్ చేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వ గ్రూప్ మామూలా వచ్చింది. కాబట్టి ప్రతిగ్రామంలో సారాయి మాములా లేదు కాబట్టి గ్రూప్ మామూలా ఉన్నది కాబట్టి సిబ్బందిని తీసివేస్తామనే తప్పుడు విధానం మొదలుపెట్టారు. దీని ప్రకారం వారిని తొలగించడానికి మొన్ననే టైమ్ అయిపోయింది. గౌరవసభ్యులు చెప్పినట్లు శాసనసభ జరుగుతున్నది కాబట్టి ఇందులో డిస్కషన్‌కు రాగలదు అనే భయంతో రెవిన్యూ డిపార్ట్‌మెంట్ జి.వో ద్వారా వారిని ఒక సంవత్సరం పొడిగించారు. అసలు ఈ విధానం మభ్యపెట్టడమే అవుతుంది. తీసివేసే ప్రమాదం ఉంది. ఈ విషయం మీద స్పష్టమయిన వాగ్దానం చేయవలసిన అవసరం ఉంది. యధావిధిగా కొనసాగిస్తాము అనే స్పష్టమయిన హామీ ముఖ్యమంత్రిగారు యిస్తే బాగుంటుంది. దురదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు లేరు వారికి ఆ శాఖను అప్పగించారు

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) ఆబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగించుట గూర్చి.

వారు యిచ్చే స్టేట్‌మెంట్ నమ్మదగినదో, కాదో నాకు తెలియదు. ఇవే కాకుండా ఇంకా 14 వందల ఖాళీలు ఈ శాఖలో వున్నాయి. వాటి గురించి మీ సమాధానం ఏమిటి? వాటిని కూడా నింపితే మన ఆదాయం ఇంకా పెరిగే అవకాశం ఉంది నేను మీదృష్టికి తెస్తున్నాను. వాళ్లను అపాయింట్ చేస్తే ఇంకా 500 కోట్ల రూపాయలు అదనంగా మనకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఏవిధంగా అంటే వేరే రాష్ట్రాల నుండి అసలు విస్కీ తెప్పించుకుంటున్నారు అసలు బ్రాండీ తెప్పిస్తున్నారు రమ్‌కూడా యితర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నారు చెకప్ చేసేవారు లేరు. క్లోరో హైడ్రేట్ కలిపి గ్రామాలలో లక్షలాది ఆరోగ్యం దెబ్బతీస్తున్నారు. ఈప్రభుత్వం వ్యాపారధోరణిలోకి వెళ్లిపోతున్నది వేలాది, లక్షలాది మందికి క్లోరో హైడ్రోలు కలిపి తాగిస్తే వారి ఆరోగ్యపరిస్థితి క్షీణించి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు కాబట్టి చెకప్ చేసేదానికి 14 వందలమందిని కూడా వెంటనే అపాయింట్ చేయవలసిన అవసరం ఉంది జి ఓ ఎం ఎస్.నెం.140 యిస్యూ చేశారు ఎక్సయిజ్ సూపర్నెంటు పోస్టులు 21 ప్రస్తుతం ఉన్నాయి. వాళ్లకు ఈ సంవత్సరం 31 8-1991 నాటికి వారి డి పి సి ప్యానల్ ల్యాప్స్ అవుతున్నందున ఆ సమయాన్ని ఇంకా పొడగించాలి. మనకు ఆదాయం బాగా వున్న శాఖలో ఇటువంటి జాప్యం జరుగుతుంది. అదేకాకుండా ఈ 25 వందల మందిని తీసివేస్తే ప్రభుత్వాదాయంలో 730 కోట్ల రూపాయలు నష్టం వస్తుంది ఈ ఉద్యోగులమీద వచ్చే ఆదాయంలో 3 శాతం మాత్రమే ఖర్చుపెడుతున్నాము. అది ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను. మంత్రిగారు నిస్సహాయస్థితిలో వున్నారు. ఇది వారి శాఖ కాదు. ఇప్పుడువున్న కమీషనర్‌గారు ఎంతోమంది నిరుద్యోగులను ఎక్సయిజ్‌లోకి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడువున్నవారిని తొలగించకుండా స్పష్టమయిన వాగ్దానం చేయాలని మీద్వారా మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

శ్రీ ఎన్ రామవరెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎక్సయిజ్ శాఖలో ఇంత పెద్దఎత్తున రిట్రెంచ్‌మెంట్ ఎందుకు చేస్తుందో అర్థం కావడంలేదు ఎట్లాగూ ఈ గ్రామంవారే వేలం తీసి, తాలుకాలలో, జిల్లాలలో కంట్రాక్టర్లకు అప్పగిస్తాము కనుక మనకు స్టాఫ్ ఎందుకు, వాళ్లే పెట్టుకుంటారు అని ప్రభుత్వం భావిస్తున్నదా? ఇప్పటికే ఇల్లిసిట్ లిక్కర్ అమ్ముతున్నారు. ఎంతోమంది పెద్ద పెద్ద కంట్రాక్టర్లు తాము స్వయంగా మిషన్ పెట్టి ప్యాకట్లు అచ్చుకొట్టిస్తూ నీరు కలుపుతున్నారు దీనిని ప్రభుత్వం గమనించి పట్టుకోవాల్సిన అవసరం ఉంది ప్రజల ఆరోగ్యం పాడైపోతుంది అంతేకాకుండా ఈ కల్లు నిషేధిస్తూ, సారా కంట్రాక్టర్లకు మొత్తం రాష్ట్రాన్ని అప్పగించి, ఉద్యోగస్తులను తీసివేస్తే, ప్రభుత్వానికి వచ్చినంత వరకూ వస్తుంది అనే పరిస్థితిలో ఉంది ఇప్పుడు-ఈ కంట్రాక్టర్లు చేస్తున్న విధానం ఎట్లా వుందంటే, ఒక గ్రామం పాడతాడు. కొన్ని కోజుల తరువాత రేవేలం వేయించి ఇంకొకరి పేరుమీద తీసుకొని భాగాలు పెట్టడం జరుగుతోంది కోట్ల రూపాయలు రావలసి వుండగా, రాబట్టకుండా వదిలిపెడుతున్నది ప్రభుత్వము ఎందుకంటే తనవారు గనుక యీ పద్ధతులు అన్ని చలామణి చేస్తున్నారు ఎంతో డబ్బు గాంట్లవలో వుంది ఇంతవరకు ఎంత బాకీ వుందో చెప్పాలి అని మంత్రిగారిని అడుగుతున్నాను

ఒకవైపు బకాయిలు రావలసి వుంటే మరొకవైపు యిల్లిసిట్ లిక్కర్‌ను ఆపవలసి వుంటే, తప్పుడు పద్ధతిలో మిషన్స్ పెట్టి తయారు చేసే పొట్లాలను ఆపవలసి వుంటే అవి అన్నీ చేయడానికి ఇంకా స్టాఫ్ అవసరం వుంటే – అదనంగా స్టాఫ్ కావలసిందే, యింకా ఎక్కువ చేస్తాము అని యిదివరలో శాసన సభలో ప్రభుత్వం యిచ్చినటువంటి హామీలు వున్నవి – స్టాఫ్‌ను ఎక్కువ చేసి కట్టుదిట్టంగా అమలు జరుపుతామనేది పోయి, యిప్పుడు యీ ప్రభుత్వం వచ్చి మాగంటి సుబ్బరామిరెడ్డి మహాత్మ్యమో, మరెవరి మహాత్మ్యమో అర్థం కాలేదు, కాని అందరిని ఎత్తివేసి, వారికి స్వాతంత్ర్యం యిచ్చేటటువంటి వైపు దారి తీస్తున్నది. ఇది ఎందుకు జరుగుతుందో అర్థం చేసుకోవడం కష్టంగా వుంది. అందుకని ప్రభుత్వం యొక్క పాలసీని ఒక విధంగా అపార్థం చేసుకునే అవకాశం రాష్ట్రములోని ప్రజలకు కలుగుతుందని మనవి చేస్తున్నాను. వెంటనే యీ రిట్రెంచ్‌మెంటును మానుకొని ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేసి కట్టుదిట్టమైన విధానాన్ని అమలు చేసి ప్రజల ఆరోగ్యం చెడిపోకుండా చూడాలని మనవి చేస్తూ సంవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మొదటినుండి కూడ యీ ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఒకటి. వారు ఎన్నికల ప్రణాళికలో ఏమి చెప్పారు – నిరుద్యోగులైన యువకులకు వుద్యోగాలు కల్పిస్తామన్నారు, ప్రభుత్వములో వున్న ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. ఈ రోజు చేస్తున్నది ఏమిటి ఎక్సయిజు డిపార్టుమెంటులో, 2,500 మందిని తొలగించడం అంటే యీ ప్రభుత్వానికి నిజంగా నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి వుందా అనేది ఆలోచించండి. వాస్తవంగా యీ రోజు ఎక్సయిజులో 3 పర్సంటు ఎక్స్‌పెండిచర్ వుంది. ఈనాడు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నా రెవిన్యూ, ఎక్సయిజు నుండే మేజర్ ఎమౌంటు వస్తుంది. అటువంటప్పుడు రావలసిన బకాయిలను ఎగ్గొట్టే వారి నుండి వసూలు చేయడానికి సిబ్బంది ఎంతో పని చేయవలసిన అవసరం వుంది. ఆ సిబ్బందిని పెంచి డిపార్టుమెంటును స్ట్రెంథెన్ చేయవలసిన బాధ్యతను ప్రభుత్వం మరిచిపోయి 2500 మందిని నిరుద్యోగులుగా తయారు చేయడం ఎంతవరకు సమంజసమని యీ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అంతేగాకుండా, గతములో తెలుగు దేశము ప్రభుత్వంలో గ్రామాలవారీగా ఆక్షన్ పెట్టాము. ఈ ప్రభుత్వం రాగానే పెద్ద పెద్ద కాంట్రాక్టర్సుతో కుమ్మక్కయి మండల స్థాయికి వచ్చేసింది. 15 మండలాలకు వేలం పాటలు పెట్టారు. కాంగ్రెస్‌లోనే పెద్ద పెద్ద కాంట్రాక్టర్సు వున్నారు కాబట్టి వారితో కుమ్మక్కయి యీ సంవత్సరం జిల్లాలవారీగా కూడ ఆక్షన్ చేయాలనే దురుద్దేశముతో యీ ప్రభుత్వం వుంది. జిల్లాలవారీగా, రాష్ట్రంవారీగా చేసివున్న ఉద్యోగులందరిని వూడబెరికి ఆ కాంట్రాక్టర్సుకు అప్పజెప్పాలనే దురుద్దేశముతో యీ రోజు ప్రభుత్వం యిలాంటి చర్య తీసుకుంటున్నదని తెలియజేస్తున్నాను. వారు కాంట్రాక్టర్సుతో చాలా లాలూచీ పడ్డారు. ఎందుకంటే మూడు రోజుల ఎక్స్‌టెన్షన్ యివ్వడములోగాని మరొక దానిలోగాని అది అర్థం అవుతుంది. మాగంట సుబ్బరామిరెడ్డి లాంటి పెద్ద పెద్ద వారందరితో కూడ యీ ప్రభుత్వానికి సంబంధాలు వున్నవి. కాబట్టి దురుద్దేశముతో యీ చర్య తీసుకోవడం జరుగుతున్నది. అది మంచిది కాదు. వీరందరిని

 రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) ఆబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగింపుట గూర్చి.

నిరుద్యోగులు చేసినట్లు అవుతుంది. ఒక సంవత్సరము కొరకు రిట్రెంచ్‌మెంట్‌ను ఆపివేస్తామని చెప్పడం సమంజసము కాదు. ఆ 2500 మందిని పర్మనెంటు చేస్తాము, వీరిని తీసివేయము అని యిప్పుడు ఎస్యూరెన్స్ యివ్వవలసిన బాధ్యత వుంది. మోతే ఎక్సయిజు డిపార్ట్‌మెంట్‌లో సుమారు 14, 15 వందల ఖాళీలు ఉన్నవి. వాటిని వెంటనే భర్తీ చేయవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద వుంది. అదే విధంగా కాంట్రాక్టర్ల నుండి మిగతా వారి నుండి రావలసిన ఎన్నో బకాయాలను రాబట్టుకోవలసి ఉంది. అవి అన్ని వసూలు చేయవలసిన అవసరముంది. ఇక అసిస్టెంటు ఎక్సయిజు సూపరింటెండెంట్సు విషయానికి వస్తే, డి.పి.సి. కూర్చుండి ప్యానల్ ఎప్రూవ్ చేసింది, అది యీ నెలాఖరు వరకు ల్యాప్స్ అయిపోయే పరిస్థితి వుంది. వారికి వెంటనే ప్రమోషను యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఖాళీలు వున్నప్పటికీ ప్రమోషను యివ్వకపోవడం చాలా విచారించవలసిన విషయం. ఈ ప్రభుత్వం కేవలం కక్ష సాధింపు ధోరణితో పోతున్నది. వారికి మంచి వుద్దేశము లేదు. బడా బడా కాంట్రాక్టర్సుకు యీ రాష్ట్రాన్ని అప్పు చెప్పాలి, అమ్మివేయాలనే వుద్దేశముతో ఇలాంటి చర్యలకు పూనుకోవడం ఏ మాత్రము సమంజసము కాదని మనవి చేస్తున్నాను. ఆ 2500 మందిని పర్మనెంటు చేస్తామని హామీ యివ్వవలసిన అవసరముంది. 1400 ఖాళీలను వెంటనే భర్తీ చేస్తామని కూడ యీ సమావేశములో హామీ యివ్వవలసిన అవసరముంది. అలాగే అసిస్టెంట్లు ఎక్సయిజ్ సూపరింటెండెంట్సు ప్రమోషను యివ్వవలసిన అవసరముందని యీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారి తరపున రవాణా శాఖ మంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):- అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు చెప్పిన దానిలోనే జవాబు కూడ వుంది. విద్యాసాగరరావుగారు చెప్పారు - ఆబ్కారిలోని వివిధ శాఖలలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పదవుల కాలపరిమితిని 17.8.91 తేదీ గల రెవిన్యూ శాఖ 1214 జి.ఒ. ప్రకారము 29.2.92 వరకు కొనసాగింపవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది. అందుచేత రిట్రెంచ్‌మెంటు లేదని సవినయముగా మనవి చేస్తున్నాను. అయితే ప్రతిపక్ష సభ్యులు అనేక సూచనలు చేశారు. 3 పర్సెంటు స్టాఫ్ మీద ఖర్చు అవుతున్నది; యీ డిపార్ట్‌మెంటుకు అదనపు సిబ్బంది వుండాలని అందరు చెప్పడం జరిగింది. ఇవి అన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి తగు నిర్ణయం చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వెకన్సీస్ ఫిలప్ చేయమని పర్టిక్యులర్‌గా అందరు అడుగుతున్నారు.

శ్రీ పి. సాంబశివరాజు - అధ్యక్షా, రిట్రెంచ్‌మెంటు తీసిన తరువాత వెకన్సీస్ ఫిలప్ చేస్తారు గాని రిట్రెంచ్‌మెంటు ఒకవైపు చేస్తూ ఫిలప్ చేయరుగదా. వారి సెంటిమెంట్సు అన్ని ముఖ్యమంత్రిగారికి తలియపరిచి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

శ్రీ సివాచ్. వితల్‌రెడ్డి:– 2500 వుద్యోగాల గురించి చెప్పాలి, 1400 వెకన్సీస్ గురించి ఏమీ చెప్పడం లేదు. 21 అసిస్టెంటు సూపరింటెండెంటు పోస్టులు ఖాళీగా వున్నవి. వాటి గురించి ఏమీ చెప్పడం లేదు. కనీసం పరిశీలన చేస్తాము, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత యీ వెకన్సీస్‌ను భర్తీ చేయడానికి ప్రయత్నం చేస్తామని కూడ చెప్పడం లేదు. కనీసం మీకు అధికారం కూడ యివ్వలేదా ముఖ్యమంత్రిగారు – ముఖ్యమ్మైనటువంటి శాఖ ఆయన చేతిలో పెట్టుకొని, వాగ్దానం చేయడానికి కూడ మీకు అధికారం యివ్వలేదన్న మాట.

శ్రీ పి. సాంబశివరాజు:– వారు చెప్పిన దానిలో కాంట్రవర్సీ వుంది. ఒకవ్వైపు రిట్రెంచ్‌మెంటు చేయకూడదని చెబుతున్నారు మరోవ్వైపు కొత్త వారిని వేసుకోవాలని చెబుతున్నారు – రిట్రెంచ్‌మెంటు చేయడం మాన వేసిన తరువాత – ఒకవ్వైపు రిట్రెంచ్‌మెంటు చేస్తూ మరొక వ్వైపు కొత్తవారితో ఎలా ఫిలప్ చేస్తాము? అది కామన్‌సెన్స్. ముఖ్యమంత్రి గారికి వారి సెంటిమెంట్సు అన్ని తెలపడం జరుగుతుంది.

శ్రీ సివాచ్. వితల్‌రెడ్డి:– కనీసం పరిశీలన చేస్తామనే సానుభూతి కూడ లేదు.

శ్రీ పి. సాంబశివరాజు:– వారు రిట్రెంచ్‌మెంటు చేయకూడదని చెప్పారు, అది ఫస్టు పాయింటు. రెండవది, రిక్రూట్‌మెంటు చేయుమని చెప్పారు. రిట్రెంచ్‌మెంటు తేలిన తరువాత గదా రిక్రూట్‌మెంటు చేయడం – వో యిటీజ్ ఫాజిబుల్, ఒక ప్రక్క తీసివేసి యింకొక ప్రక్క రిక్రూట్ చేయడం – వీరిని కన్సిడర్ చేసిన తరువాత, దెన్ వి విల్ గో ఫర్ ఫర్నర్ రిక్రూట్‌మెంట్. రెండు స్కేమల్వ్‌నియస్‌గా ఎట్లా పెడుతాయి?

శ్రీ సివాచ్ వితల్‌రెడ్డి:– 2500 మంది పోస్టులు యథాతథంగా వున్నవి. రిట్రెంచ్‌మెంటు చేయడం లేదు. సంతోషం. తరువాత ఏమి జరుగుతుందో చూద్దాము. 1400 వివిధ రకాల వెకన్సీస్ వున్నవి. 21 అసిస్టెంటు సూపరింటెండెంటు పోస్టు జి.ఒ. ప్రకారము ఖాళీగా వున్నవి. వాటి గురించి చెప్పండి. ఆ 2500 పోస్టులకు వీటితో ముడి పెట్టడానికి ప్రయత్నం చేయకండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్ష, మంత్రిగారి నుండి సర్వేన సమాధానం రాలేదు. 2500 మందిని 92 వరకు కంటిన్యూ చేస్తామన్నారు. వారిని పర్మనెంటు చేస్తాము, 92 తరువాత తీసివేయము అని హామీ యివ్వాలి. అంతేగాకుండా 1400 పోస్టులు ఖాళీగా వున్నవి. మీరు ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేశారు, ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగ యువకులకు ఉద్యోగం కల్పిస్తామని. ఓడలో వున్నంతసేపు ఒడ మల్లయ్య, ఓడ దిగిన తరువాత బోడ మల్లయ్య అన్నట్లు వుంది యీనాడు ప్రభుత్వ పరిస్థితి. ఆ రోజు చెప్పిన విధంగా ఖాళీలను భర్తీ చేయకపోతే ఎట్లా? ముఖ్యమంత్రిగారి క్వశ్చన్, వారు చెప్పవమ్మ గదా. 21 అసిస్టెంటు సూపరింటెండెంట్సు పోస్టులు ఖాళీగా వున్నవి, వాటిని ఫిలప్ చేయాలి. కల్లో కల్లు వుంది. ఇవాళ ఎంతో మంది ప్రైవేటు మిషన్సు ద్వారా సారా ప్యాకెట్లను

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (1) ఆబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగించుట గూర్చి.

కల్లో కల్లు వుంది, ఇవాళ ఎంతో మంది పెన్షనేటు మిషన్ను ద్వారా సారా ప్యాకెట్లను తయారు చేస్తున్నారు. వాటిని చూచే గతి లేదు, స్టాఫ్ లేదు. ఎక్సయిజు డిపార్ట్మెంటులో వున్న స్టాఫ్ సరిపోవడం లేదు. ఆ పరిస్థితి ఉన్నప్పుడు మీ ప్రభుత్వం వారిని రిక్రూట్ చేయడానికి, వారిని పర్మనెంటు చేయడానికి ఇబ్బంది ఏమిటి? ప్రమోషన్ను ఇవ్వడానికి కాని మిగిలినవి చేయడానికి కాని ఇబ్బంది ఏమిటి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, రిక్రూట్మెంటు కావాలని అంటే రిటెంచ్మెంటు లేకుండా రిక్రూట్మెంటు ఎలాగని మంత్రిగారు అంటున్నారు. ఒకసారి రిటెంచ్మెంటు లేదని అంటున్నారు. మళ్లీ రిటెంచ్మెంటు అయితేనే కదా రిక్రూట్మెంటు అంటున్నారు.

శ్రీ పి. సాంబశివరాజు:– టెంపరరీగా పోస్టులు పొడిగించారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– టెంపరరీగా చేసినా కూడా – రిటెంచ్ చేయబోతున్నామని మీ అభిప్రాయమా?

శ్రీ పి. సాంబశివరాజు:– అది తేలిన తరువాత రిక్రూట్మెంటు చేయాలని నేను అంటున్నాను. ఆ పాయింటు తేలాలి. ఫర్దర్ కంటిన్యుయేషను అయిన తరువాత అది మాడాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, 1992లో తేలేది మీరు ఏదో తేల్చండి అని మేము అంటున్నాము. అది 304 క్రింద నోటీసు ఇచ్చాము మేము మీరు జవాబు ఏమి చెప్పకుండా తప్పించుకోవడం ఏమిటి? మీరు ఏదైతే జి.ఓ. ఇచ్చారో దాని ప్రకారం 1992 వరకు వీరి జీవితాలను మీరు నిలబెట్టారు. 1992 వరకు వీరు ఉంటారా, పోతారా అని వందలాది కుటుంబాలవారు బాధపడుతున్నారు. ఆ బాధ పడడానికి వీలులేదని 304 క్రింద నోటీసు ఇచ్చాము. ఈ జి.ఓ.లను రద్దుచేసి పర్మనెంటుగా వీరిని మా డిపార్ట్మెంటులో ఎంప్లాయీస్గా చేసుకుంటామని మీరు సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది. మంత్రులకు మంత్రి పదవి పోతుందని అంటేనే-అసమ్మతి ఉన్న మీకు అసలు నిద్ర పట్టడం లేదు. మీరు నిద్ర లేకుండా చిక్కిపోతున్నారు. ముఖ్యమంత్రి, మిగిలిన మంత్రులు. మీరు తింటున్నారు కాని నిద్ర పోవడం లేదు. అటువంటప్పుడు ఈ ఎంప్లాయీస్మీద వారి భార్యపిల్లలు ఆధారపడి ఉన్నారు. వారి జీవితాలు వీరి మీద ఆధారపడి ఉన్నాయి. వారి జీవితాల మీద మీరు చెలగాటం ఆడుతున్నారు. అసెంబ్లీ జరుగుతున్నది కనుక మీరు జి.ఓ.లు చేసారు. ఈ జి.ఓలకు సంబంధం లేకుండా ఈ ఎంప్లాయీస్ నందరినీ 2500 మంది ఎంప్లాయీస్ను పర్మనెంటుగా మా డిపార్ట్మెంటులో మేము ఎంప్లాయీస్గా చేస్తామనేటటువంటి హామీ ఒకటి ఇవ్వండి. అసిస్మెంటు ఎక్సయిజు సూపరింటెండెంట్లకు మీరు ఆగస్టు 31వ తేది లోపల ప్రమోషను ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి ఏమి ఇస్తారో హామీ ఇవ్వండి.

శ్రీ పి· సాంబశివరాజు:– అధ్యక్షా, 1992 ఫిబ్రవరి వరకు వారు కంటిన్యూ అవుతారు· ప్రతిపక్ష నాయకులు చెప్పిన విషయాలన్నీ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళతాను· రిక్యూట్‌మెంటు గురించి, చెప్పారు· ఆగష్టు 31కి ప్రమోషన్లు ఏమో ఇవ్వాలని చెప్పారు· అది రేపు ఉదయం చీఫ్ మినిస్టరుగారితో మాట్లాడి వారికి మనవి చేస్తాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– 1992 వరకు అఫిరెడీ వారి లెఫ్ను మీరు పొడిగించారు· మీరు ఆ జి·ఓ ఇచ్చారు· అది మీకూ తెలుసు, మాకూ తెలుసు· మాకు ఫర్దర్ ఎస్యూరెన్సు కావాలి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– 1992లో ఎక్స్‌టెండెడ్ పిరియడు అయివోయే చివరలో కాకుండా ఎర్లీగా వారిని రెగ్యులర్ చేసే విషయం, పర్మనెంటు చేసే విషయం డిస్కైడ్ చేయండని అంటున్నారు·

శ్రీ పి· సాంబశివరాజు:– తప్పకుండా డిస్కైడ్ చేస్తాము·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎర్లీగా డిస్కైడ్ చేస్తామని అన్నారు కదా·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇప్పుడు ఎర్లీగా రెగ్యులరైజు చేస్తామని అన్నారా? దానికి జవాబు చెప్పాలి· ఇప్పుడు ముఖ్యమంత్రిగారిని అడుగుదాము అంటే వారు ఢిల్లీలో ఉన్నారు· ఈవేళ ఈ ప్రశ్న వస్తుందని వారికి తెలుసు· డిపార్టుమెంటులో వారు ఎడిటేట్ చేస్తున్నారు· మీరు ఒకసారి ఎక్సయిజు డిపార్టుమెంటుకు పోతే తెలుస్తుంది· అక్కడ మొత్తం ఎక్సయిజు కమీషనరుకు వ్యతిరేకంగా పోస్టర్లు ఉన్నాయి·

(ఇంటర్‌ప్షన్లు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అది క్యాబినెట్‌లో డిస్కైడ్ చేయవలసిన విషయం కనుక అది చీఫ్ మినిస్టరుగారి దృష్టికి తీసుకొని వెళతామని అంటున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, 304 మీరు ఎడ్మిట్ చేసారు· దానిమీద చర్చ జరిగిన తరువాత దానికి సమాధానం ఏమీ లేకపోతే ఎలాగ? వారు ఏదో సమాధానం ఇవ్వాలి కదా· ఉన్న సమాధానమే వారు చెబుతున్నారు· 1992 వరకు ఉందని వారికే తెలుసు, మాకూ తెలుసు, ఎంప్లాయీస్‌కు తెలుసు – అందరికీ తెలుసు· ఆ తరువాత వారి ఫ్యూచర్ ఏమిటి అనే మిమ్మల్లను మేము అడుగుతున్నాము·

శ్రీ పి· సాంబశివరాజు:– తమరు రిట్రెంచిమెంటు గురించి ప్రశ్న వేసారు· దానిని గురించి చెప్పాము· ఫర్దర్‌గా తమ సెంటిమెంట్సు అన్నీ ఎక్స్‌ప్రెస్ చేసారు· ముఖ్యమంత్రిగారు

రేపు ఉదయం వస్తారు. వారు వచ్చిన తరువాత ఇవన్నీ వారితో మాట్లాడి తమకు మనవి చేయడం జరుగుతుందని చెప్పాను. అంతకన్నా ఇంకా ఎక్కువ ఏమీ చెబుతాను అంతకన్నా చెప్పవలసింది ఏమీ లేదు. No more to add.

వాణిజ్య పన్నుల శాఖామంత్రి (శ్రీ కె. బాపిరాజు):– అధ్యక్షా, ఒక క్లారిఫికేషను తమద్వారా శ్రీ మాధవరెడ్డిగారిని అడగాలని ఉంది మీ శిత్తశుద్ధికి హృదయపూర్వక ధన్యవాదాలు. మీ ప్రయత్నం మీరు చేస్తూ ఉండాలి, సహకారం చేస్తూనే ఉండాలి. శ్రీ మాధవరెడ్డిగారు బాలా ఆందోళన చెందుతూ ఉంటే ఒక క్లారిఫికేషను అడగాలని ఉంది. మీరు మా వాగ్ధానాల గురించి అడగవలసిన అవసరం లేదు. మీరు మీ 7 సంవత్సరాల కాలంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? మీరు ఇచ్చిన మాట దేవుడి కెరుక. 50 వేల మందిని తీసివేసారు. నీవు కూడా మాట్లాడితే దేశం ఏమి అవుతుందయ్యా?

(ఇంటర్వ్యూన్ను)

శ్రీ ఎ మాధవరెడ్డి:– అధ్యక్షా, వారు నా గురించి చెప్పారు, నేను వారికి సమాధానం చెప్పాలి.

శ్రీ కె. బాపిరాజు:– ఆ ఎంప్లాయీస్‌కు సహాయం చేయమనే నా కోరిక. అందులో డివియేషను లేదు. శ్రీ మాధవరెడ్డిగారు అంటూ ఉంటే నాకు నవ్వు వస్తున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మాధవరెడ్డిగారు ఇప్పుడు అడిగే పొజిషనులో ఉన్నారు కనుక అడుగుతున్నాడు, మీరు చెప్పవలసిన పొజిషనులో ఉన్నారు కనుక చెప్పాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, వారు నా పేరు తీసారు కనుక నేను సమాధానం చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ముఖ్యమంత్రిగారికి మిమ్ములను ప్రశ్న అడిగే హక్కు లేదు, జవాబు చెప్పవలసిన బాధ్యత మీకు లేదు. అది రిలవెంటు కాదు, అది జోక్ మాత్రమే.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ...

Mr. Deputy Speaker:– That is not relevant. That is only joke. According to the procedure Ministers are not expected to put questions to Members and Members are not expected to give replies to the Ministers.

శ్రీ ఏ. మాధవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు – శ్రీ బాపిరాజుగారు మాట్లాడుతూ గత 7 సంవత్సరాలు ఏమీ చేసారని అంటున్నారు. ఇప్పుడు వారి ప్రభుత్వం ఉంది. గత 7 సంవత్సరాలలో ఎన్ని వేకెన్సీలు వచ్చాయి, ఎన్ని ఫిలప్ చేసారో వారికి తెలుసు. కాని మీరు ఏ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారండి. మేము నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాము, ఖాళీలన్నీ భర్తీ చేస్తాము, కొత్త పోస్టులు క్రియేట్ చేస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చారు. దేశ స్థాయిలో సంవత్సరానికి కోటి, రాష్ట్ర స్థాయిలో లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం మా గురించి మాట్లాడడానికి *** ఉండాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– *** ఉండాలనే పదం ఎక్స్‌పంజ్ చేస్తున్నాను. అనవసరంగా పరుషమైన మాటలు వాడకూడదు, డిగ్నిఫైడ్ లాంగ్వేజి వాడాలి.

శ్రీ సివెచ్. వితల్‌రెడ్డి:– అధ్యక్షా, ఇది పక్కదారి పడుతున్నది. మాకు ఒక హామీ కావాలి. 2500 మంది ఉద్యోగులను వచ్చేసంవత్సరం వరకు పొడిగించామని చెప్పారు. తరువాత వారిని రెగ్యులరైజు చేస్తారో లేదో చూద్దాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– యూడీ ఎల్డీ యూడ్ పానిబుల్ వారిని రెగ్యులరైజు చేసే విషయం డిస్కస్ చేస్తామని అన్నారు.

శ్రీ సివెచ్. వితల్‌రెడ్డి:– అధ్యక్షా, జి.ఓ.ఎమ్.ఎస్.నెం.140, డేటెడ్ 20.2.90లో ఉంది. 21 అసిస్టెంటు సూపరింటెండెంటుపోస్టులు ఉన్నాయి. అది టైము చాటిపోతున్నది. 31.8.1990 వ తేదీకి ఆ జి.ఓ. అచరణలోకి వస్తుంది. దానిని పొడిగించడానికి మంత్రిగారు చర్యలు తీసుకుంటారా? ఆ వెకెన్సీలు ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? ప్రయత్నం చేస్తాము, చూస్తాము, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వారి దృష్టికి తీసుకొని వస్తాము అని హామీ ఇవ్వని మంత్రిగారు సమాధానం చెబితే ఎట్లాగ ఉంటుందండి, హామీ ఇవ్వండి.

శ్రీ పి. సాంబశివరాజు:– అధ్యక్షా, నేను ఇందాకనే మనవి చేశాను. ముఖ్యమంత్రి 12– గారు రాగానే ప్రతిపక్ష నాయకులు చెప్పిన సెంటిమెంట్స్ వారికి చెప్పి సవివరంగా చర్యలు మ. తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సివెచ్. విద్యాసాగరరావు:– ఇట్లాంటి అన్సరు చెబితే ఎట్లా? మేము తప్పక చేస్తామనే జవాబు చెబితే బాగుంటుంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాములో విలేజ్ ఫ్లేడ్ ఏర్పాటుచేసినప్పుడు ఆ ప్రభుత్వము రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. ఎక్సైజుశాఖ

***Expunged as ordered by the Chair.

 రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (1) ఆబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగింపుట – గూర్చి.

కమీషనరు ఒక వివరణ యిచ్చినారు. విలేజెవ్మెంట్ ఉన్నప్పుడు ఆ స్టాఫ్‌ను తీసుకోవడం జరిగింది. యిప్పుడు విలేజ్‌వ్మెంట్ ఉండదు కాబట్టి యింత స్టాఫ్ అనవసరము అనే పద్ధతిలో అనవసరమనే అభిప్రాయంతో ఉన్నారు. ఎసెంబ్లీ సమావేశాలు వచ్చాయని 1992 వరకు పొడిగించుతూ జీ.ఓ. ఇస్యూ చేశారు. ఆ ఎంప్లాయీస్‌కు టెన్షను పెంచడం మంచిది కాదు. వారిని పర్మనెంట్ చేస్తామని హామీ యివ్వండి. అటువంటి హామీ మంత్రిగారు యిచ్చేరు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ వ్యూస్ కన్సిడరు చేసి డెసిషను తీసుకుంటామని మంత్రిగారు చెబుతున్నారు. You have expressed your views. The Minister has assured that the Government will certainly take a decision.

Sri Ch. Vidyasagar Rao:– Whether he is going to take a favourable decision?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ సజెషన్స్ దృష్టిలో పెట్టుకుని డెసిషను తీసుకుంటారు.

Sri Ch. Vidyasagar Rao:– Sir, the sword of retrenchment is hanging over the employees. మంత్రిగారు ఉదార స్వభావులు. దొరవతీపుకుని ఎస్యూరెన్స్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– పర్మనెంట్ సొల్యూషను ఆలోచిస్తారు.

శ్రీ సివిచ్. విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు ఈ సమస్య ఆలోచించకపోవడం వల్ల వందలాది కుటుంబాలు మానసిక క్షోభకు గురి అవుతున్నాయి. శాసనసభను తప్పు దోవకు పట్టిస్తున్నారు. మంత్రిగారి యొక్క సమాధానము, ప్రభుత్వము యొక్క నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మా భారతీయ జనతా పార్టీ సభ్యులము వాకౌట్ చేస్తున్నాము.

(భారతీయ జనతా పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేసిరి)

Mr. Deputy Speaker:– If the House agrees, we can go to the Budget discussion by postponing the matters under Rule 304, to tomorrow.

శ్రీ ఇబ్రహీం–బిన్–అబ్దుల్లా మస్కతి.– అధ్యక్షా, రేపు తీసుకుంటే ఎట్లాగండి. యిది చాలా ఇంపార్టెంట్. జంటనగరాలకు సంబంధించిన సమస్య యిది. ఓల్డ్ సిటీలో

Mr. Deputy Speaker:- Yes. I agree to take up it now itself.

(2) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో త్రాగునీటి కాలుష్యం గురించి

శ్రీ యం· కోదండరెడ్డి:– అధ్యక్షా, (ఉపసభాపతికి హొల్యూషను వాటరుతో నింపిన సీసాను చూపించుతూ) యిది చాలా ఇంపార్టెంటు ఇస్యూ దీని మీద ఈ రోజు చర్చ జరగాలి· హోస్టవోను చేయకండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎగ్రీ అవుతున్నాను· మాట్లాడండి కోదండరెడ్డిగారూ ··

శ్రీ యం· కోదండరెడ్డి:– అధ్యక్షా, ఈ హొల్యూషను వాటరు సమస్య జంట నగరాలలోనే కాదు, సిటీ పరిసర గ్రామాలలోనే త్రాగే నీరు కలుషితమైన నీరు నల్లాల ద్వారా వస్తున్నాయి· దానికి మీరు సాక్ష్యముగా చూపించదలచుకుని హరినగరులో కుళాయిలోవచ్చిన నీరును – సీసాలో పట్టినటువంటి నీరును మీకు పంపుతున్నాను· దానితో పాటుగా హెల్త్ అండ్ మెడికల్ డిపార్టుమెంటు లేబరేటరీ టెస్ట్ చేసి యిచ్చినటువంటి సర్టిఫికేట్‌ను కూడా మీకు పంపుతున్నాను· (వీటిని ఉపసభాపతికి అందచేశారు) జంట నగరాలలో దాదాపు 50 సంవత్సరాల క్రితము వేసినటువంటి పైపు లైన్లు ద్వారా ఈ రోజుకు వాటరు సప్లయి చేయడం జరుగుతున్నది· ఆ పైపు లైనులు చిల్లులు పడి సూయేజ్ లైనులో కలవడం వలన మంచినీరు కలుషితమై ఆ వాటరు నల్లాల ద్వారా రావడం జరుగుతున్నది· అన్ని ప్రాంతాలలోను ఈ విధముగానే జరుగుతున్నది· జంటనగరాలలోను, పరిసర గ్రామాలలోను యిదే పరిస్థితి ఉంది· యిదే నీరు త్రాగడం జరుగుతున్నది· దురదృష్టవశాత్తూ తెలిసో తెలియక ఈ నీరు త్రాగడం వలన అనారోగ్యానికి గురి అయి ఎంతోమంది గవర్నమెంటు ఆస్పత్రులలోను, ప్రయివేటు ఆస్పత్రులలోను చేరి ట్రీట్‌మెంట్ తీసుకోవడం జరుగుతున్నది· గతములో ఎన్నో సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడం జరిగింది· ఎన్నో సమావేశాలలో మాట్లాడడం జరిగింది· కాని ఎన్ని మార్లు చెప్పినా పెద్దగా పట్టించుకోలేదు· విధిలేని పరిస్థితులలో సభ దృష్టికి తీసుకుని రావడానికి 304 నోటీసు ద్వారా ప్రస్తావన చేయడం జరుగుతున్నది· జంటనగరాలలో సుమారు 40 లక్షల మంది ఈ కలుషితమైన వాటరు త్రాగుతున్నారు· రీమోడల్ చేస్తామని చెబుతున్నారు· త్రాగే నీటి పైపు లైను, సూయేజ్ లైను రీమోడల్ చేయడానికి విదేశాల నుంచి డబ్బు తెప్పించుతామని చెబుతున్నారు· రెండు సంవత్సరాల నుంచి యివే మాటలు చెబుతున్నారు· ఒక అడుగు ముందుకువోలేదు· తెల్లకాగితాలు నల్లగా చేయడమే తప్ప చేతలతో చేసి చూపించుదామనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను· కలుషిత నీరు విషయం గురించి డిపార్టుమెంటు దృష్టికి తీసుకుని వచ్చినప్పుడు రిపేర్లు చేస్తామని చెప్పడం గాని యింతవరకు ఖచ్చితమైన రిపేర్లు చేయడం లేదు· ప్రభుత్వము ఒక విశిష్టమైన కార్యక్రమము తీసుకుని ఇన్ని రోజులలో పూర్తి చేస్తామనే మాట ఈ సభాముఖంగా

చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారు ఈ హౌస్‌లో హామీ యివ్వాలని కోరుతున్నాను. లేకపోతే నేను చెప్పే మాటలు ప్రజలు ఎంతకాలం వింటారు? అధ్యక్షా, తమరికి కూడా తెలుసు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంటు వారు యిచ్చినటువంటి సర్టిఫికేట్ కూడా మీకు పంపినాను. మల్కాజ్‌గిరి టిల్లింగ్‌లో డ్రైనేజ్ కనెక్షను, వాటరు కనెక్షన్లు డిపార్ట్‌మెంటుల అనుమతి లేకుండా తీసుకున్నారు. దాని వలన చాలా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి జంటనగర వాసులకు, పరిసర గ్రామాల వారికి కలుషితమైన నీరు కాకుండా పరిశుద్ధమైన నీరు అందచేస్తామని, వెంటనే చర్యలు చేపడుతున్నామని మంత్రిగారు ఈ సభాముఖంగా హామీ యివ్వాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ (యాకుత్‌పురా) :– జనాబ్ స్పీకర్ సాహబ్ – యహ్ జో పానీ కా మసలా హై షహర్ హైదరాబాద్ ఔర్ సికందరాబాద్ కా. సబ్ మేం జ్యాదా ఔర్ బర్బాద్ హోగయా నయీ సిటీ కే తాల్లుక్ సే అభీ మిస్టర్ కోటంరాజు రెడ్డి సాహబ్ నే కహా హై. హర్ జగహ్ పర్ యహీ హాలత్ హై. ట్యాంకర్స్ కే జరియే మౌసం గర్మా మేం పానీ సప్లై కియా జాతా థా అబ్ వో ట్యాంకర్స్ భీ బంద్ కర్ దియే గయే. సబ్ సే పహలే హమారే పాస్ కీ జో పాయిప్ లైన్స్ హైం వో తఖ్‌రీబన్ ఏక్ సౌ సాల్ పురానీ హై. వో పాయిప్ లైన్స్ గల్ కర్ బాల్‌కుల్ ఖరాబ్ హోగయీ హై. ఇసీ లైన్స్ కే బాజూ సీవరేజ్ లైన్స్ భీ హై. ఇస్ కా పానీ నల్ కే పాయిప్ లైన్స్ మేం మిల్ జారహా హై. ఇస్‌లియే పూరీ జగహ్ పొల్యూషన్ హోరహా హై. పూరే షహర్ కీ ఖూబ్‌సూరతీ యహీ హోగయీ హై. ఇస్ అసెంబ్లీ కే అందర్ పురానే షహర్ కీ తరక్కీ కే లియే బాత్ చీత్ హోరహీ థీ. ఇస్‌వక్త్ ఎం.డీ. భీ మౌజూద్ థే. నిజాం కే జమానే కీ దో ఇంచ్ తీన్ ఇంచ్ కీ పాయిప్ లైన్స్ గల్లీయోం మేం పానీ సప్లై కరనే కే లియే డాలీ గయీ థీ. ఇస్ షహర్ కీ ఆబాదీ 7 లాఖ్, 8 లాఖ్ థీ అబ్ షహర్ హైదరాబాద్ కీ ఆబాదీ 40 లాఖ్ హోగయీ హై. జిస్ కీ వజహ్ సే యహ్ జో 2 ఇంచ్ ఔర్ 3 ఇంచ్ కీ పాయిప్ లైన్ జో 100 సాల్ పురానీ హై వో బస్ నహీం హోరహీ హై. ఔర్ బాల్‌కుల్ గల్ కర్ ఖరాబ్ హోగయీ హై. ఇస్‌వక్త్ చీఫ్ మినిస్టర్ ఔర్ ఎం.డీ. సాహబ్ నే వాదా కియా థా కి హర్ ఎం.ఎల్.ఏ. కే హల్‌కే మేం 20, 20 బోర్‌వెల్ డాలే జాయేంగే ఔర్ యహ్ జో 2 ఇంచ్ ఔర్ 3 ఇంచ్ కీ పాయిప్ లైన్స్ హై ఇస్‌కో బదల్ దియా జాయేగా. ఇస్ లైన్స్ కో బదల్ కర్ 4 ఇంచ్, 6 ఇంచ్ ఔర్ 10 ఇంచ్ కీ పాయిప్ లైన్స్ డాలీ జాయేగీ. లేకిన్ ఆజ్ తక్ పాయిప్ లైన్స్ కో నహీం బదలా గయా. పానీ కే ప్రెషర్ కీ హాలత్ వహీ పురానీ హై. ఆప్ కహ్‌తే హైం కి పానీ హాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ మేం పానీ కాఫీ మిక్దార్ మేం హై. యహ్ తాలాబ్ భర్ జానే కీ వజహ్ సే మూసీ నదీ మేం జ్యాదా పానీ కో ఛోడా జారహా హై యహ్ సహీ హై కి పానీ ఛోడ్‌నే కీ వజహ్ సే లోగ్ బహ్ కర్ మర్ జారహే హైం. లేకిన్ షహర్ హైదరాబాద్ కే అవామ్ కో పీనే కా పానీ నహీం మిల్ రహా హై. ఔర్ ఎం.ఎల్.ఏ. సాహబ్ నే కహా థా కి

దోమలలో లైసిన్ బెచ్చాయి వస్తే 5 లక్ష రూపాయలు ఖర్చు అవుతాయి. ఇది కుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కి వాస్తవానికి ఎటువంటి సంబంధం లేదు. సీవరేజ్ బోర్డ్ కి ఎక్కువ వడ్డీ కి అప్పు ఇచ్చే ఏజెన్సీ ప్రపంచ బ్యాంకు. ప్రపంచ బ్యాంకు నుంచి అప్పు తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాని ఆ అప్పు తీసుకోవడానికి ముందు ఒక షరతు ఉంది. ఆ షరతు ప్రకారం ఈ ప్రాజెక్టు ఖర్చులో 25 శాతం ప్రభుత్వం భరించాలి. ఈ 25 శాతం ఖర్చు ప్రభుత్వం భరించ

یہاں پینے کے پانی کیلئے ۲ روپئے بھی خرچ کرنے کیلئے تیار نہیں ہے۔ اسٹیٹ گورنمنٹ نلگونڈا کا پانی مدراس کو دینے کیلئے کروڑہا روپئے خرچ کررہی ہے۔ کیا ریاستی حکومت حیدرآباد کیلئے پینے کے پانی پر کوئی بھی پیسہ خرچ کرنے کیلئے تیار نہیں ہے شہر حیدرآباد جو آندھرا پردیش کا کیپٹل سٹی ہے۔ یہاں پر سارے ہندوستان سے لوگ شہر حیدرآباد کو آتے ہیں۔ پنڈت جواہر لال نہرو نے کہا تھا کہ ہندوستان کا دل شہر حیدرآباد ہے۔ یہ الفاظ خود پنڈت نہرو نے کہے تھے جس کے نام پر کانگریس حکومت کررہی ہے۔ اب یہ دل جلکر راکھ ہوجارہا ہے۔ میری حکومت سے گذارش ہے کہ اولڈ سٹی میں جو نظام کے زمانے کی پائپ لائین ہے اسکو فوری بدل دینا چاہیئے۔

శ్రీ ఎం ఓంకార్:– అధ్యక్షా, మంచినీటి కాలుష్యాన్ని గురించి గౌరవ సభ్యులు చాలా వివరంగా చెప్పారు. అసలు దీనికి ప్రధానమైన కారణం, 60 సంవత్సరాల క్రిందట ఏర్పడిన పైపులైను. అప్పుడు జనాభా 5 లక్షలు మాత్రమేవుండింది. ఇపుడు హైదరాబాదు పరిసర ప్రాంతాలలోని జనాభాను కలుపుకుంటే సుమారుగా 40 లక్షల వరకు పెరిగింది. మొత్తం పైపు లైను రిమోడల్ చేయాలని తలపెట్టి టాటా కన్‌సల్టింగ్ ఇంజినీర్స్‌తో ప్రభుత్వము పరిశీలన చేసింది. 293 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని ఆ ఇంజినీర్లు అంచనా వేశారు. కానీ ఆ అంచనా ప్రకారం 292 కోట్లో లేదా 300 కోట్లో రూపాయలు ఎక్కడనుండి తీసుకొని రావాలి? ఎప్పుడు తీసుకొని రావాలి, ఎపుడు ఈ పథకాన్ని పూర్తి చేయాలన్నది ఈ ప్రభుత్వానికి లేదు. పైగా అప్పుడప్పుడు అక్కడక్కడ 5 ప్రదేశాలలో తక్షణమే కాలుష్య నివారణ కోసము 67 కోట్ల ఖర్చతోటి ఒక పథకాన్ని వేసి, పంపించారు. అయితే ఆ పథకాన్ని 1997 నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఇంకా 5 సంవత్సరాలు పీస్ వర్క్, పాచప్ తప్ప మొత్తం స్కీము లేదు. ఈ ప్రకారంచేస్తే, రానున్న 50 సంవత్సరాలు లేక 100 సంవత్సరాలకు ఈ హైదరాబాదు నగరం మంచినీటి సమస్య, పారిశుధ్య సమస్య పరిష్కారం అవుతుందా అని సందేహం కలుగుతోంది. ఇలాంటి పరిస్థితులలో ఏదో అక్కడక్కడ సీవరేజ్ ఏర్పాటు చేయడం కాని, మందులు వాడడం కాలుష్య నివారణ కొరకు అనడం, తాత్కాలిక చర్యలు తీసుకోవడం జరుగుతున్నాయే కాని దాని వల్ల పరిష్కారం కాదు పైగా ఎన్ని కేసులు నమోదు అయినాయి, ఏమిటి అనేది ముఖ్యంగా చూడకూడదు. కాగితం లెక్క ప్రకారం రోజుకు మూడు కేసులు చొప్పున 1990 జూలై నుంచి 91 మే వరకు 942 కేసులు వచ్చాయి అంటున్నారు. మీకు వచ్చిన దానిలో వెయ్యికి ఒక కేసు. ప్రతి ఇంటికీ అదే, ప్రతిరోజూ అదే. ఎవరు వస్తారు, ఎవరు రిపోర్టు చేస్తారు? కాబట్టి, నా రిక్వెస్టు ఏమిటంటే ఈ 293 కోట్ల రూపాయలతో సమగ్ర పథకాన్ని ఏర్పాటు చేయదలచుకొన్నారో దానికి కావలసిన డబ్బుతో కనీసం 5 సంవత్సరాలు అయినా దీనిని పూర్తి చేయడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవాలి, అంతే తప్ప ఇంకొక మార్గం లేదు, జనాభాను కాపాడలేము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ జంటనగరాలలో కాలుష్యపు నీరు త్రాగడం అనేది ప్రజలకు ఒక అదృష్టమనుకొంటాను, దురదృష్టం కాదు. ఎందుచేతనంటే మరి మంచినీళ్లు దొరకవని మాకు తేలిపోయింది. గత ప్రభుత్వములో కూడా మంచి నీళ్లు తాపుతామని, కృష్ణానీరు తెస్తామని అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చింది. ఈ ప్రభుత్వం కూడా మొదలు పెడతాము అన్నది కాని ఇంతవరకు ఏమీ అనడం లేదు. అంటే మంచినీళ్లు అనేవి దొరకవు. అపరిశుభ్రమైన నీళ్లు అంటే కలుసితమైన నీళ్లు త్రాగి బ్రతకండి బాబూ అని చెపుతున్నారు. ప్రభుత్వానికి ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉండాలి. ఈ అతిసార వ్యాధి వల్ల 1000 మందికి పైగా చనిపోయారు నీటిలో. ఇక్కడ ఉన్నటువంటి హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ వారికి తెలీయదా? నీటిలో, రోజుకి మూడు చొప్పున కంప్లయింట్స్ వస్తున్నాయని చెపుతున్నారు కాని రోజుకి ఒక వ్యక్తి చనిపోతున్నాడు. నా నియోజకవర్గములో రెండు మూడు నెలల్లో చనిపోయిన వారి వివరాలు మేనేజింగ్ డైరక్టర్, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌కి చెప్పడం జరిగింది, మాపించడం జరిగింది. అంటే ప్రతి ఇంటిలో కూడా కాలుష్యమైన నీళ్లు మనకు అగుపిస్తున్నాయి. ఎట్లా అంటే హైదరాబాదు మెట్రో వాటర్‌వర్క్స్ రెండు పనులు చేపట్టింది. ఇంతవరకు కేవలం వారికి వాటర్ వర్క్స్ పని మాత్రమే ఉండేవి. ఇప్పుడు డ్రెయినేజ్ సిస్టమ్ కూడా వారు తీసుకున్నారు. అంటే డ్రెయినేజ్, వాటర్ తీసుకొని మంచిగా స్వచ్ఛమైన నీరు సరఫరా చేస్తారు, డ్రెయినేజ్ ఓవర్ ఫ్లో తగ్గిస్తారని అనుకున్నాము కాని వారు డ్రెయినేజ్, వాటర్ వర్క్స్ లైన్స్ కలిపి నీళ్లు తాపుతున్నారు. దీనిని నివారించడానికి ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. మరి అక్కడ ఉన్నటువంటి మెట్రో వాటర్ వర్క్స్ వారు డబ్బు లేదని చెప్పుకుంటున్నారు. కేవలం ప్రపంచ బ్యాంకు ఇచ్చే డబ్బు, దానితోనే మేము చేస్తాము అంటున్నారు. 1921లో డ్రెయినేజ్ స్కీమ్ ప్రారంభం అయితే 1931లో డ్రెయినేజ్ సిస్టమ్ అనేది సుమారు 5 లక్షల మందికి తయారు అయింది అయితే ఈవేళ 35, 40 లక్షల మంది జనాభా ఉన్నారు. దీనికి డూప్లికేట్ లైన్స్ వేయాలి. దీనికి సరిపోయేటటువంటి వాటర్ పైప్ లైన్స్ వేయాలి. ఒకప్పుడు వేసినటువంటి ఐ ఇంచెస్ వాటర్ పైప్ లైన్స్‌కి ఈవేళ ఎయిట్ ఇంచెస్ వేయవలసిన అవసరం వచ్చింది. రీమోడలింగ్ జరగడం లేదు. హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ మేము పట్టిన కుందేలికి మూడే కాళ్లు అంటున్నారు. మేము చెపుతున్నాము – ఈ డ్రెయినేజ్ వర్క్ సెపరేట్ చేయండి, వాటర్ వర్క్స్ సెపరేట్ చేయండని, దానికి ఉన్న సూపర్‌వైజర్‌తో సెపరేట్ పని తీసుకోండి, దీనికి ఉన్న సూపర్ వైజర్‌తో సెపరేట్ పని తీసుకోండని. రెండింటిని ఒకే దగ్గర కలిపేవరకు ఆ లెవెల్స్ ఇచ్చే పద్ధతి ఆ సూపర్‌వైజర్‌కి తెలియదు. అసలు డ్రెయినేజ్ సిస్టమ్ అనేది లెవెల్లో పోవాలి. వాటర్‌ది లెవెల్‌లో లేకపోయినా నీళ్లు పోతాయి. అయితే దీనిని సక్రమంగా చేయడం లేదు. క్రింద మీద వేస్తున్నారు కాబట్టి డిపార్ట్‌మెంట్ అవకతవకలకు గురవుతోంది. దానిని సరిదిద్దమని మేము ఎంత చెప్పినా చెవిన పడడం లేదు. ముఖ్యంగా చెవినపడినా అది నమ్మే పరిస్థితి లేదు. మేము ఇచ్చిన సలహాలు వారు నమ్మాలి. నిజముగా ఈవేళ మనము హైదరాబాదు గురించి గట్టిగా గర్వించదగిన విషయం. ఎందుకంటే అయిదు లక్షల మందికి ఏర్పయితే ప్లానింగ్ చేశారో అది ఈ వేళ 25, 30 లక్షల జనాభాకు పనికి వస్తోంది

అంటే అనాడు చేసిన పనికి, నైపుణ్యానికి ఆ ఇంజనీర్స్‌కి మనము ఎంతయినా రుణపడి ఉన్నాము. కాని ఈవేళ ఉన్న ఇంజనీర్స్ ఎట్లా అయిపోయారు అంటే మురికి నీరు తాపుతున్నారు, మంచినీరు తాపడం లేదు. అటువంటి ఇంజనీర్స్ పైన ఎవరి చెకప్ ఉంది? వారు ఏ మాత్రం టెక్నిషియన్స్‌గా పని చేయడం లేదు. అవకతవకలు జరుగుతున్నాయి. నిజముగా ఇక్కడ ఉన్నటువంటి హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ ఖర్చు పెట్టే డబ్బు ఎట్లా ఉంది అంటే బూడిదలో పోసిన పన్నీరు అయిపోతోంది. ఖర్చు పెడుతున్నారంటే ప్రజలకు అందుబాటులో లేనటువంటి డబ్బు అది. బూడిదలో పోసిన పన్నీరుగా ఖర్చు పెడుతున్నారు. హడ్కో స్కీము రు. 67 కోట్ల్ది తీసుకువస్తున్నాము అంటున్నారు. అంటే 1970 నుంచి రు. 75 కోట్లు తీసుకు వస్తామని, ప్రపంచ బ్యాంకుది ఈవేళ 1991 వచ్చేవరకు సుమారు రు. 293 కోట్లు ఖర్చువుతుంది. దీనికి ఎవరు కారకులు అని అడుగుతున్నాను. నాలుగింతలు ఈ బడ్జెటు పెరిగిన దానికి కూడా – అనాడు ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ రకంగా పెరుగుతూ ఉంటే, మరి ఏ బ్యాంకు, ప్రపంచ బ్యాంకే కాదు ఆకాశములో ఉన్న బ్యాంకు కూడా రుణాలు ఇయ్యదు. అంటే ప్రజలను చావమంటారా? అసలు ప్రజలను బ్రతకనివ్వమని అంటారా? ప్రజలకు అసలు మంచినీళ్లు ఇవ్వరా? ప్రజలకు మంచినీళ్లు ఇవ్వాలని మేము కోరుతూ ఉంటే, పదుపాయాలు సక్రమంగా చేసుకోండని చెపుతూ ఉంటే ఈ మెయిన్‌టినెన్స్ అనేది సక్రమంగా జరగడం లేదు. కనీసం మెయిన్‌టినెన్స్ చేయమంటున్నాము. ఈ వీధులలో పొయ్లేటటువంటిది, ఈ డ్రెయినేజ్ వీధులలో నదుల్లాగా ప్రవహిస్తోంది. ఎక్కడో తెలుగుగంగ ఉంది. కాని ఈవేళ వీదుల్లో తెలుగు గంగ ప్రవహిస్తోంది. మమ్ముకలను ప్రజలు అడుగుతున్నారు – అయ్యా, ఎమ్.ఎల్.ఏ. గారు ప్రతి ఆరు నెలలకు వస్తున్నావు, ఓట్లు అడుగుతున్నావు అని. ఈ ఆరు నెలల్లో పని చేస్తాము అంటే అది ఆరేండ్లు అయిపోతోంది, ఒక్క పని చేసిన పాపాన పోలేదు, ఒక్క పని జరగడం లేదు. ఆరు నెలలు పట్టేది ఆరేళ్లు అయిపోతోంది. పనులు చేయలేక పోతున్నాము. మేము ఈ ఆరేళ్లల్లో నాలుగు సార్లు ఓట్ల కోసం పోయాము, మీకు తెలుసు ఎంత కష్టపడుతున్నామో! మేము ఈ విషయాలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ప్రతి మున్సిపల్ మినిష్టర్‌గారు మేము డబ్బు ఇస్తాము అంటారు. ఎవరికి డబ్బు ఇస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. మొన్న 24వ తారీఖున ముఖ్యమంత్రిగారి దగ్గర మీటింగు అయింది. రు. 25 లక్షలు ఇస్తున్నాము అన్నారు. కార్పొరేషన్‌కి ఇస్తున్నారా, హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌కి ఇస్తున్నారా, ఓల్డ్ సిటీ డెవలప్‌మెంట్‌కి ఇస్తున్నారా అన్నది వివరంగా చెప్పే పరిస్థితి లేదు. అంటే కేవలం థీటుంగు పెట్టడం, ఇస్తాము అని చెప్పి పనులు చేయకపోవడం, ఇది తప్పించుకొనే దానికి ప్రయత్నం. అసెంబ్లీలో మేము ఏడ్చినా మాట్లాడితే గొడవ పెడతారు ఎమ్.ఎల్.ఏలు అని సిటీ ఎమ్.ఎల్.ఏలను కూర్చో పెట్టాలి, బుజ్జగించాలి అని ఏదో పిల్లికి బొక్కాను అనేటటువంటి పద్ధతి కాదు. మాకు ఒక చెక్ పవర్ లేదు, మాకు ఒక్క పైసా ఇచ్చే అవసరం లేదు. మేము ప్రజలకు పని చేయమని చెపుతున్నాము. ఎమ్.ఎల్.ఏ.లను బుజ్జగించే పద్ధతి వద్దు. మేము చూపించినటువంటి ఓవర్‌షోలను కూడా సరిచేయలేనటువంటి ప్రభుత్వ అధికారులు మరి ఎందుకు అధ్యక్షా? అంటే ఓల్డ్ సిటీలోని వాళ్లు మనుష్యులు కారా? మనుష్యులా, పశువులా, ఎలా బ్రతకాలి?

ఈ మురికి కొంపలు మురికి కొంపలుగానే ఉండి పోవాలా? కలుషితమైనటువంటి నీరు త్రాగి చనిపోయినటువంటి వారి లెక్క మీకు తెలుసా? మీరు మూడు హాస్పిటల్స్ విషయం చెప్పారు – గోల్కొండ హాస్పిటల్, ఫీవర్ హాస్పిటల్, సిలోఫర్ హాస్పిటల్. ఆ రికార్డు తీసి చూడండి, రోజుకి ఎంతమంది చనిపోతున్నారు. చనిపోయినటువంటి వారి రికార్డు లేదా మీ దగ్గర? అంటే ఈ కరంగా మీరు చెప్పే లెక్కలకు ఏమైనా పొంతన ఉందా? లేకపోతే ఇంజీనర్స్ సక్రమంగా పని చేస్తున్నారా? చేయనటువంటి వారి మీద ఏమైనా చర్య తీసుకోదలచుకొన్నారా? మేము ఇచ్చేటటువంటి సలహాలు – మేజర్ వర్క్స్ కాదు, కనీసం మెయిన్‌టెనెన్స్ వర్క్ కూడా చేయడం లేదు. ఓవర్ ఫ్లో అయిన క్లీనింగ్ చేయడం లేదు. లేకపోతే పైప్‌లైన్, ఎట్లా అంటే సి.ఐ. పైప్ ఉంది, తుప్పుపట్టి పోయింది. ఆ తుప్పు పట్టినటువంటి వాటర్ పైప్ లైన్ ఉంటే డ్రెయినేజ్ నీరు పోతూ ఉంటే దానిని రీప్లేస్‌మెంట్ చేయమంటున్నాము, దానిని చేయడం లేదు. అంటే ఆరు నెలలు అయినా పట్టించుకోవడం లేదు. బోర్ వెల్ ఉన్నది. ఆ బోర్ వెల్ మురికి కంపులో ఉంటుంది. ఆ బోర్ వెల్ సక్రమంగా పనిచేసేటట్లు అక్కడ సేగ్రగేట్ కాకుండా దానికి మంచిగా డ్రెయినేజ్ కనక్షన్స్ ఇచ్చేస్తే, స్లమ్స్‌లో పబ్లిక్ స్టాండ్ పోస్ట్ ఉంటుంది, నల్లా ఉంటుంది. మట్టి ముట్టి మురికి కంపు ఉంటుంది. ఆ మురికి కంపులోనే నీళ్లు పట్టాలి. అంటే ఈరకంగా కలుషితం అవుతోంది. ఈ కలుషితం కాకుండా ఏ రకంగా చర్య తీసుకోగలుగుతారని నేను అడుగుతున్నాను. కాబట్టి వెంబడే చర్య తీసుకొని బోర్ వెల్స్, పబ్లిక్ స్టాండ్-పోస్ట్‌ల విషయములో పైప్స్ రీమోడలింగ్ కావలసిన పనులు ఉన్నాయి. అవి త్వరగా పూర్తి చేయాలని, అందులో ఎమర్జన్సీ పని చేయడం లేదు. మేము చెప్పినా ఆరు నెలల వరకు కంప్లయింట్ పట్టించుకోరు. వ్యర్థంగా ఖర్చు అయిపోతున్నది. ఎన్నో కోట్లు ఖర్చు పెట్టినా హైదరాబాదును దక్కించుకోలేము. మీకు తెలుసు 21 సెప్టెంబరు 1970లో పట్టణము కొట్టుకుపోయింది. మళ్లా 1991 సంవత్సరం – 20 సంవత్సరాలు అయితే అరిష్టం వస్తుంది అంటారు. మరి హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు కలుషితం కాకుండా మంచినీరు అందిస్తుందన్న నమ్మకం నాకు లేదు. సక్రమంగా పని చేయాలని కోరుతున్నాను. కనీసం బడ్జెట్ కావాలి. మరి ప్రపంచ బ్యాంకు కాదు, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తోందని నేను అడుగుతున్నాను. కనీసం హైదరాబాదు నీటిని రక్షించుకోడానికి హైదరాబాదు మెట్రో వాటర్ వర్క్స్‌కి రు. 10 కోట్లు రిలీజ్ చేయమనండి. లేకపోతే కార్పొరేషన్‌కి రు. 50 కోట్లు రిలీజ్ చేయమనండి. ఒక్క రూపాయి ఇవ్వరు. ప్రజలు ఎక్కడికి పోవాలి? ప్రజలపైన పన్నులు మోపుతున్నారు. ఒక దిక్కు సీవరేజ్ బోర్డు ఛార్జెస్, సర్‌ఛార్జెస్ తీసుకుంటారు. మున్సిపల్ కార్పొరేషన్ వారు తీసుకుంటారు. అంటే ఒకే వ్యక్తి దగ్గర ఇద్దరిద్దరు పన్నులు తీసుకోవలసిన పని ఏమిటి? ఈ రకంగా జరుగుతూఉంటే అపఢానికి కూడా ప్రయత్నం చేయడం లేదు. మరి ప్రజల ఇబ్బందులు పట్టించుకుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు ఇచ్చి పని చేయించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. మమ్ములను ఛావనివ్వకుండా మంచినీళ్లు తాపాలని మీ ద్వారా మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: (2) హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో త్రాగునీటి కాలుష్యం గురించి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీకు యమూనా నీళ్లు దక్కుతాయనుకొన్నాం. దురదృష్టవశాత్తూ మీకు ఆ అదృష్టంలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ల):– అధ్యక్షా, 60 సంవత్సరాల క్రితం హైదరాబాదులో నాలుగు లక్షల జనాభాకోసం మంచినీటి సరఫరా కార్యక్రమం రూపకల్పన జరిగింది ఈనాడు హైదరాబాదులో జనసంఖ్య 30 లక్షలకు పెరిగినప్పటికీ మంచినీటి సరఫరాకై ఆధునిక పద్ధతులను రూపొందించనందువల్ల మంచినీరు విపరీతంగా మురికినీటితో కలుషితమై పేద ప్రజలు రోగాలపాలు అవుతున్నారు. కనీసం రోజుకు 150 నుంచి 200 మంది ఫీవర్ హాస్పిటల్‌లో, గోల్కొండ హాస్పిటల్‌లో, నిలోఫర్ హాస్పిటల్‌లో రోగులుగా చేరే పరిస్థితి ఉంది. మంచినీటి సరఫరా పథకాలకోసం ప్రపంచ బ్యాంకు 67 కోట్ల రూపాయలు ఇస్తే ఆ డబ్బును 1991 సంవత్సరంవరకు ఖర్చుపెట్టడం జరుగుతుందని ప్రభుత్వం చెప్పడమేకాకుండా టాటా కన్సల్టేటివ్ కమిటీ అనే సాంకేతిక కమిటీని నియమించడం ఒరిగింది. వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తోపాటు రాష్ట్రప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలలో ఒక వంద కోట్ల రూపాయలను మంజూరుచేసి ఆధునిక పద్ధతులలో వాటర్ సప్లయి స్కీమ్స్‌కు రూపకల్పన చేస్తే ఈ సమస్య పరిష్కారమవుతుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మంత్రిగారికి తెలుసు, హైదరాబాద్ నగరంలోని కొన్ని ప్రాంతాలు రంగారెడ్డి జిల్లా క్రింద ఉన్నాయి. హిమాయత్‌సాగర్, గండిపేట, మంజీరానుంచి హైదరాబాదు నగరాన్ని అనుకొని వున్న రంగారెడ్డి జిల్లాలోని 9 మునిసిపాలిటీల ప్రాంతాలకు మంచినీరు సరఫరా అవుతుంది. ఈరోజు హైదరాబాదు నగరంలో డ్రైనేజ్ పైప్‌లైన్స్ పగిలిపోవడంవల్ల మురుగునీరు మంచినీటితో కలిసిపోయి మంచినీరు కలుషితమవుతుంటే రంగారెడ్డి జిల్లాలో పరిశ్రమలనుంచి వెలువడుతున్న కాలుష్యంవల్ల నీరు కలుషితమవుతుండడంతో దాదాపు 9 లక్షల జనాభా కలుషితమైన నీటిని త్రాగవలసివస్తోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మలక్‌పేట్ నియోజకవర్గంగాని, మేడ్చల్ నియోజకవర్గంగాని, చేవెళ్ల నియోజకవర్గం – ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో వున్న ప్రాంతాలలో దాదాపు 9 లక్షల మంది ప్రజలు మంచినీటి కాలుష్యంవల్ల బాధపడుతున్నారు. అక్కడి నీరు డికాషన్ మాదిరిగా వుంటోంది మీకు ఇందాక గౌరవ సభ్యులు అందజేసిన సీసాలో వున్న మాదిరిగా, డికాషన్ మాదిరిగా మంచినీరు వుంటోంది. అందువల్ల ఈ కాలుష్యాన్ని అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే ఒక కార్యక్రమాన్ని రూపొందించి తగిన చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలవల్ల నీరు కాలుష్యమవుతున్న ప్రాంతాలలో పరిశ్రమల యజమానులు తప్పనిసరిగా ఎఫ్లుయింట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను ఏర్పాటుచేసేటట్లు చర్య తీసుకొని సక్రమంగా మంచినీరు సరఫరా చేయవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ మెట్రోపాలిటిన్ వాటర్ వర్క్స్ అండ్- సివరేజ్ బోర్డ్ గురించి, మునిసిపల్ కార్పొరేషన్‌గురించి ఇందాకా బద్దం బాల్‌రెడ్డిగారు చెప్పారు. వాటి మధ్యన అవగాహనలేదు. ఒక ఉదాహరణ చెపుతాను. ఓవర్‌సీస్ డెవలప్‌మెంట్‌వారు నగరంలో మంచినీటి సరఫరా కార్యక్రమంకోసం 18 కోట్ల రూపాయలు ఇస్తే మునిసిపల్ కార్పొరేషన్‌లోని అధికారులు మొత్తం డబ్బును తీసివేయడం జరిగింది. ఇలా భారతదేశం వంటి పేద దేశం విదేశాలనుంచి ఋణాన్ని తెచ్చుకొంటే అధికారులు ఆ డబ్బును తీసివేశారంటే ఇంతకన్నా సిగ్గుచేటు ఏమివుంటుంది? గత శాసన సభ సమావేశాలలో ఆ అవినీతి అధికారులపై ఏమి చర్య

తేసుకొన్నారని అడిగాను. కాని ఇప్పటివరకూ ఒక్క అధికారిని కూడా సస్పెండ్‌చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం డబ్బు ఇచ్చినా, ప్రపంచ బ్యాంకు 67 కోట్ల రూపాయలు ఇచ్చినా కార్పొరేషన్‌లోనూ, వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్‌లోనూ ఉన్న అవినీతి అధికారులు ప్రజలకోసం నయాపైసాకూడా ఖర్చుపెట్టని పరిస్థితి వుందని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఫలితంగా రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు నగరంలోనే ప్రజలు కలుషితమైన నీటిని త్రాగవలసివస్తోంది. ప్రభుత్వం నైతిక బాధ్యతగా ప్రజలకు మంచినీరు సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా గత ప్రభుత్వం ఘమారు 300 కోట్ల రూపాయల ఖర్చుతో అక్కంపల్లి ప్రాజెక్టునుంచి నగరానికి నీళ్లు తెచ్చే కార్యక్రమానికి రూపకల్పన చేసింది. కాని ఇప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ కార్యక్రమాన్ని రూపొందించ లేదు, బడ్జెట్‌లో ఒక్క నయాపైసా కేటాయించలేదు. అలాంటప్పుడు హైదరాబాదు నగరంలో మంచినీటి సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తారో మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

పురపాలక శాఖ మంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):–

హైదరాబాదునగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలికి మంచినీటి కాలుష్యం గురించి కొన్ని ఫిర్యాదులు అందుతున్నాయి. జంటనగరాలలోని శాసనసభ్యులతో 24.8.91 తేదీన ముఖ్యమంత్రిగారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ విషయం గురించి చర్చించడం జరిగింది. ఇలాంటి ముఖ్యమైన విషయాలను సమీక్షించి, సమస్యల పరిష్కారానికి నా అధ్యక్షతన ప్రతి నెలా నగరంలోని శాసనసభ్యుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారు అభిప్రాయపడ్డారు.

1990 జూలై నుండి 1991 మే వరకు నగరంలో 942 మంచినీటి కాలుష్య కేసులు వచ్చాయి, అంటే సగటున రోజుకు 5 చొప్పున వచ్చాయి. వీటిని పరిశీలించి సమస్యలను పరిష్కరించడమైంది. డ్రెయినేజులు/మురుగు పారుదల లైనులపై పైప్‌లేటు పైపు కనెక్షన్లను తీసుకువెళ్లడం, పిట్ ట్యాపుల నిర్వహణ, వాత పైప్‌లేటు కనెక్షన్లలో రంధ్రాలు పడటం, కొన్ని సమయాలలో సరఫరా లేని వేళల్లో నీటి సరఫరా లైన్లలోకి మురుగు పారుదల నీరు ప్రవేశించడంమూలంగానే మంచినీరు కలుషితమవుతున్నట్లు పరిశీలనలో కనుగొనడం జరిగింది. ప్రజల నుండిగాని, శాఖీయ సిబ్బంది నుండి గాని, నీటి కాలుష్య ఫిర్యాదులు అందగానే వెంటనే పరిష్కార పనులను చేపట్టడం జరుగుతున్నది. నీటి కాలుష్యం జరిగిన ప్రదేశాలకు పైపు లైన్ల ద్వారా నీటి సరఫరా వెంటనే ఆపివేసి, నీటి ట్యాంకర్ల ద్వారా ఈప్రదేశాలకు నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

మంచినీరు స్వచ్ఛంగా ఉండేటట్లు చూడటానికి పంపిణీ వ్యవస్థలో 0.2 పి.పి ఎం క్లోరిన్ ఉండేటట్లు మండలి నిర్వహిస్తున్నది. కాలుష్యం జరగటానికి అవకాశం ఉండే అన్ని ప్రదేశాలలో ప్రతి రోజు నీటిలో ఉన్న క్లోరినును తనిఖీ చేయడమవుతున్నది. నీటి నాణ్యత

కోసం ప్రతి రోజు దాదాపు 300 నుండి 350 వరకు మచ్చలను పరీక్షించడమవుతున్నది. వ్యాధి నిరోధక ఔషధ సంస్థ, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను వారు కూడా నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి, నీరు స్వచ్ఛంగా లేని మచ్చలకు సంబంధించి కాలుష్యానికి గల కారణాలను తగు విధంగా పరిశీలించి నివారణ చర్యలను తీసుకోవడమవుతున్నది. నీటి నాణ్యతను నిర్ధారించడానికై పరిష్కార పనులు పూర్తి అయిన తర్వాత మచ్చలను మరల సేకరించి, తీసుకున్న చర్యకు సంబంధించిన ఫలితాలను వ్యాధి నిరోధక ఔషధ సంస్థకు, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుకు తెలియజేయడమవుతున్నది. పై చర్యలకు తోడు, 3 ఆసుపత్రుల నుండి అంటే ఫీవరు ఆసుపత్రి, నిలోఫరు ఆసుపత్రి, గోల్కొండ ఆసుపత్రి నుండి ప్రతిరోజు గ్యాస్ట్రో ఎంటరైటీస్, కలరా కేసుల వివరాలను పొందడమవుతున్నది. ఇందువల్ల వ్యాధి సోకిన సంఘటనలను సమీక్షించి, అవసరమైన నివారణ చర్యలను తీసుకోవడానికి వీలవుతుంది. నీటి నాణ్యతను నిర్వహించటానికై కార్యాచరణ ప్రణాళికను రూపొందించడానికిగాను వ్యాధి నిరోధక ఔషధ సంస్థ, హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను, మండల అధికారులతో కూడా క్రమబద్ధంగా సమీక్షా సమావేశాలను నిర్వహించడమవుతున్నది.

పైన వివరించిన విధంగా, మురుగునీరు పొంగి పారడం నీటి కాలుష్యానికి అతిముఖ్య కారణం. ఈ సందర్భంగా జంటనగరాల మురుగు విధానం సుమారు 60 సంవత్సరాల పురాతనమైనదనే విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఆనాడు 4.68 లక్షల జనాభా కోసం డిజైను చేయబడిన ఈవిధానం ఇప్పుడు 25 లక్షల జనాభాకు ఉపయోగ పడుతున్నది. ఫలితంగా, తరచుగా పూడుకుపోవడం, పొంగి ప్రవహించడం సంభవిస్తున్నాయి. పొంగి ప్రవహించడాన్ని తగ్గించడానికి, మురుగు పారుదల గొట్టాలను శుభ్రపరచడానికి, హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలి 2 నెలల క్రితం 3 ఎయిర్‌టెక్ సూయర్ క్లీనింగ్ యంత్రాలను సేకరించింది. నగరానికి సమగ్ర మురుగు పారుదల విధానాన్ని సూచించడానికిగాను మండలి టాటా కన్సల్టింగ్ ఇంజనీర్స్‌ను నియమించింది. హైదరాబాదు మునిసిపలీ కార్పొరేషనులోని పూర్తి ప్రాంతానికి వర్తించ డానికి రూ. 293 మొత్తం అవసరమవుతుంది. దీనిలో సుమారు రూ. 67 కోట్ల మొత్తాన్ని ప్రపంచ బ్యాంకు సహాయంతో హైదరాబాదు నీటి సరఫరా, పారిశుద్ధ్య ప్రాజెక్టు క్రింద కేటాయించడం జరిగింది. ఈ రూ. 67 కోట్ల ప్రాజెక్టు 1997 నాటికి పూర్తి కాగలదు. అయినప్పటికి, తరచుగా పూడుకుపోయి, పొంగి ప్రవహిస్తున్న 58 ప్రాంతాలలో రిలీఫ్ సూయర్స్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 4 కోట్ల ఖర్చు కాగల పనులను మంజూరు కోసం 1991 ఫిబ్రవరిలో వాడ్కకు సమర్పించడమయింది.

జంట నగరాల ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని సరఫరా చేయడానికి హైదరాబాదు మహానగర నీటి సరఫరా, మురుగుపారుదల మండలి ఎంతటి చర్యలకైనా వెనుకంజవేయ బోదని సభ్యులకు నేను హామీ ఇస్తున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యులకు స్టేట్‌మెంట్ కాపీలను సర్క్యూలేట్ చేయించాను కాబట్టి స్టేట్‌మెంట్‌ను చదివి టైం వృధా చేయదలచుకోలేదు. ఇప్పుడు గౌరవ సభ్యులు వెలిబుచ్చిన ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. అంతా సవ్యంగా జరుగుతున్నదని నేను చెప్పడంలేదు. కొన్ని చోట్ల మురుగునీటి పైప్‌లైన్స్, మంచినీటి పైప్‌లైన్స్ లీకుకావడంవల్ల నీటి కాలుష్యం జరుగుతున్నది. ఈ పైప్‌లైన్స్ చాలా కాలంగా వుండడంవల్ల రంధ్రాలుపడి ఇబ్బంది కలుగుతున్నది. ఈ విషయమ్మై మొన్ననే ముఖ్యమంత్రిగారితో సమావేశం జరిగి సుదీర్ఘంగా చర్చ జరిగింది. ప్రతి నెలా ఒక రోజు నగరానికి చెందిన శాసనసభ్యులతో రెవ్యూ మీటింగ్ ఏర్పాటుచేసి, ఇలాంటి సమస్యలన్నింటినీ పరిష్కారంచేయడానికి నా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారు. తప్పనిసరిగా రెవ్యూ మీటింగ్స్ జరుగుతాయి. డిపార్ట్‌మెంట్ వారి దృష్టికి వచ్చిన ప్రాంతాలలో పైప్‌లైన్స్ బాగుచేయడం జరిగింది. 1990–91లో 111 చోట్ల 28.51 లక్షల రూ.లు ఖర్చుపెట్టి బాగుచేయడం జరిగింది. నేను చెప్పేది పర్మినెంట్ రిపేర్స్ విషయం కాదు. ఏ ప్రాంతాలలోనైతే కాలుష్యం వుందో అక్కడ మాత్రం పైప్‌లైన్స్ మార్చడం జరిగింది. Other pollution places are identified. They will be taken up in a phased manner. ఇప్పుడు బాక్టీరియాలాజికల్ స్టడీస్ చేస్తున్నారు. 1991 జనవరి 22లో టోటల్ సేంపుల్స్ స్టడీచేస్తే 216 హోల్‌సం, 5 మాత్రం అన్‌హోల్‌సం ఉన్నాయి. అదేవిధంగా 1991 ఫిబ్రవరిలో 130 సేంపుల్స్‌లో 127 హోల్‌సం, 3 మాత్రం అన్‌హోల్‌సమ్ అని తేలింది. అలాగే 1991 మార్చ్‌లో 180 సేంపుల్స్‌లో 173 హోల్‌సం, 7 అన్‌హోల్‌సం అని తేలింది. ఏప్రిల్ 1991లో మొత్తం 163లో 152 హోల్‌సం, 11 అన్‌హోల్‌సంగా తేలింది. ఈవిధంగా ప్రతి నెలా బాక్టీరియాలాజికల్ స్టడీస్ గాని, క్లోరినేషన్‌లో ఫాల్ట్‌గాని, ఇంకేమైనా ఫాల్ట్స్‌గాని వున్నాయేమో తెలుసుకొనేందుకు స్టడీస్ సక్రమంగానే జరుగుతున్నాయి. ఏ ప్రాంతాలలోనైతే ఇలా అన్‌హోల్‌సం వాటర్ సప్లయిచేయబడడం జరిగిందో అక్కడ వాటర్ సప్లయీని తక్షణం ఆపుచేసి ట్యాంకర్స్‌ద్వారా నీటి సరఫరా చేయడం జరగుతోందని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):– లేదు, నగరంలో మొత్తం 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి, నియోజకవర్గంవారీగా చెప్పండి.

శ్రీ యం. నరసింహారెడ్డి:– చెపుతాను. During summer 103 tankers were deployed. During non-summer of 1991 water through 26 tankers were being supplied. ఎక్కడైతే కలుషితమైన వాటర్ వస్తుండిందో, ఎక్కడైతే ప్రెషర్ సరిగాలేదో అలాంటి చోట్ల 26 టాంకర్స్‌ద్వారా నీళ్ళు సప్లయి చేయడం జరిగుతుండింది. This year about 20 tankers are supplying water. ఇప్పటికికూడా 20 టాంకర్స్‌ద్వారా నీరు సరఫరా చేయడం జరుగుతోంది. ఇకపోతే వరల్డ్ బ్యాంక్ స్కీమ్ క్రింద ఫేజ్ – 4 వాటర్ సప్లయీ స్కీం విషయం చెపుతాను.

శ్రీ ఇబ్రాహీం బిన్ అబ్దుల్లా మస్కతీ :– మేరే ఇలాకే కే అందర్ ఏక్ భీ పానీ కా టేంక్ నహీ హై జైసే యాకూత్‌పురా, చంచల్‌గూడ వగైరా కే లోగ్ పానీ కే లియే తరస్ రహే హైం. ఉన్ లోగోం కో పానీ నహీం మిల్ రహా హై.

శ్రీ ఎం. నరసింహారెడ్డి :– మీరు మాట్లాడే వీలు ఇవ్వండి. మీరు మాట్లాడండి.

వరల్డ్ బ్యాంకు స్కీమ్ కింద 30 టి ఎం.సి ల నీటిని ఇవ్వడానికి థర్డ్ ఫేజ్ కంప్లీట్ చేయాల్సివుంది and for 4th Phase, allotted Rs. 83 crores and the work will be completed by 1994 as 4th Phase. Remodelling of water supply system Rs. 75 crores - this work would be started by 1993 and would be completed by 1997. Remodelling for sewerage system. Rs. 67 crores were allocated - work will be started now only and it will be completed by 1997. అయితే, మన ఆర్థిక వనరులను వీలైనంతవరకు రీమోడలింగ్ టాటా కన్‌సల్టింగు వారితో ఎస్టిమేట్స్ తీసుకున్నామో దాని ప్రకారంగా దాన్ని రిమోడల్ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఎక్కడ అయితే డ్రైనేజీవాటర్ డ్రింకింగు వాటర్ మిక్స్ అయినవోట అక్కడ ప్రస్తుతం పైప్‌లైండ్ చేసి కలుషితం కాకుండా చేస్తున్నాము. సీవరేజ్ స్కీమ్స్ ఏవి అయితే తీసుకుంటున్నామో... Rs. 75 crores worth of works will be taken up in three phases. Rs. 24.30 crores with the L.I.C loans of Rs. 7.20 crores work to be taken up - about which so far Rs. 14 crores were spent. This is exclusive of Rs. 67 crores from the World Bank Assistance. We are trying to do it in a very phased manner because we do not have money. ఎంత అంటే అంత ఖర్చుచేసే పరిస్థితిలో లేము కనుక కలుషిత నీరు ప్రజలకు త్రాగించకుండా యీ ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నదని మాత్రం ఇస్తున్నాను. ఇప్పుడు అయితే, సీవరేజ్ క్లీనింగ్ కొరకు 'ఏర్‌టెక్' మిషన్స్‌ను, మూడింటిని తెప్పించారు. వోక్ అయిన చోట మాన్యుయల్‌గా క్లీన్ చేయడం జరగడంలేదని, వీటిని తెప్పించడం జరిగింది. దానితో పొల్యూషన్‌కు అవకాశం లేకుండా, ఇవి ఈ మధ్యనే వచ్చాయి కాబట్టి, అవి ఏ డివిజన్‌లో ఉంటాయో స్పెసిఫిక్‌గా డేస్‌ను తెలియచేడం జరుగుతుంది. ఇప్పుడిప్పుడే పని ప్రారంభం అయింది కనుక మీకు దీని రిజల్ట్స్ కూడా ముందు ముందు తెలుస్తాయి. ఏది ఏమైనాగాని, కలుషితం కాకుండా జరుగుతుంది. సరూర్‌నగర్‌లో కూడా సీవరేజ్ పొల్యూషన్‌గాని, బావులలో నీరు కూడా, వారు మన గౌరవనీయులు కోదండరెడ్డిగారు చెప్పినట్లుగా ప్రత్యేకంగా వాటర్‌లెవ్స్ వేయడం జరిగిందని చెప్పుతున్నాను. ఇంకా కొన్ని కాలనీలలో వేయడం జరిగింది. వాటి కోసం ఎస్టిమేట్‌ను తయారు చేశారు. ఏది ఏమైనాగాని, మురుగునీరుగాని, పొల్యూటెడ్ వాటర్‌గాని ప్రజలకు రాకుండా అన్ని విధాలా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దీని విషయంలో ఎలాంటి అశ్రద్ధ ఉండదని తెలియచేస్తున్నాను. ప్రతి నెలా మీటింగ్సు పెడుతు అందులో కూడా చక్కగా రెవ్యూ చేసుకుని, ఏమైనా సవరణలు చేసుకుంటూ మాత్రం ఇవ్వు సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కోదండారెడ్డి:– రిమోడలింగు గురించి చాలా సంవత్సరాలనుంచి వింటున్నాము. ప్రజలకు నమ్మకం పోయింది; మాకు కూడా నమ్మకం పోయింది. ఎక్కడ అయితే, పొల్యూషన్ వాటర్ ఉందని ఎవరైనా సాధారణ ప్రజలు కంప్లెయింటు ఇస్తే దానిని ఏ సిస్టమ్ ద్వారా అనగా టెలిఫోన్ ద్వారా తీసుకుంటారా? ఏదైనా ప్రత్యేకమైన దరఖాస్తు ఇస్తే తీసుకుంటారా? ఎలా తీసుకుంటారు? హరినగర్‌లో నల్లాలు వచ్చినవి, దాని విషయంలో నేను దాదాపు 3 నెలల నుంచి చెప్పుతున్నాను. బోలక్‌పూర్, సూర్యానగర్, చిక్కడపల్లి ప్రాంతాలలో ఎప్పటికప్పుడు డ్రైనేజి సిండుకొని వస్తూనే ఉన్నాయి. దీనికి ప్రత్యేకమైన డబ్బు కేటాయించి ఎక్కడైనా కంప్లెయింటు వస్తే పైపును మార్చడానికి ఆదేశాలు ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– మొంగి ప్రవహిస్తున్న 58 ప్రాంతాలను గుర్తించారు. దీని గురించి రు. 4 కోట్ల హడ్కో స్కీమ్ నుంచి ప్రయత్నం చేశారు. హైదరాబాదు మెట్రో పాలిటన్ వర్కుస్ గురించి ఇస్తున్నారా లేదా? ఈ డబ్బు ఫిబ్రవరి, 1990–91లో పంపించారు. రు. 4 కోట్లు వచ్చింది. ఎప్పుడు చేయగలుగుతారు?

Sri Mohd. Virasat Rasool Khan:- Mr. Speaker Sir, there are some areas in old city and entire cities which are known as unserved areas. Unserved areas means, there are no water pipe lines - there are no borewells or PSPS. In those unserved areas, the Water Works Department use to send water through tankers. And I do not understand, where is the question of summer or non-summer in the unserved areas? Till the time you lay the pipe lines, you have to supply water through tankers only but in summer water is supplied through tankers in the month of April and May and after that the Water Supply through tankers was stopped. Sir, when I talked to the M.D., the said "Due to on-set of monsoon we have stopped tankers" and Sir, I do not understand the mearing of that "Due to on-set of monsoon, we have stopped tankers". What is this reply Sir? Suppose, even if it rains also - now does it help the people of that locality.

Mr. Speaker:- You have made your point very clear....

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, one more submission. The Managing Director of the Water Sewerage Board should be practically a qualified person. I do not understand how you have posted an I.A.S., Officer in that post. There should be a technically qualified person and who should be made the M.D., Sir, I am not against the M.D., but the reason is, wherever a technically qualified person is posted, the Government is removing them and posting with I.A.S., Officers in their places.

Then Sir, I have seen children, after drinking a glass of water they have collapsed. They have died due to gastro-enteritis - due to malaria - due to typhoid. Who is responsible for all this Sir? It seems the Government gave secret instructions to Fever Hospital and other Hospitals not to write the correct report as to what is the reason for the deaths. The people are dying - children are dying due to gastro-enteritis. I have seen beore me - with my own eyes I have seen a small gilr - and many children die after drinking a glass of water. Who is responsible for all this Sir? Atlest through you, you please ask the concerned Minister that in case of such deaths, the Government should give some ex-gratia and some payment should be made to the children and to the families of the people who died.

Sir, another thing - all the concerned Junior Engineers, Assistant Engineers and Executive Engineers should also be punished. Sir, through you I want to ask them as to how many times the present M.D., or the present Chief Engineer have gone to old city. During the last 19 months not a single time, the M.D., has visited. Only once, that too, after my repeated requests, he has come to old city. Previously, he had never visited the Old City. And the M.D., of Water Works Department has got money to purchase cars; for air-conditioning office rooms; and for air-conditioning other officers' room but he does not have money for even sanctioning a grant of Rs. 5000/-. The whole dirty water - dirty stagnated water is remaining on the roads and in the lanes; and people are unable to cross and not able to walk in the lanes and walk on the roads. There is nobody to listen and whenver we go to the M.D., he has got only one answer i.e., "No funds" - "No funds" - that is all. He cannot give any other answer expecting this. You please instruct the Government to release the funds to the Water Works Department.

10 శ్రీ పి. ఇంద్రారెడ్డి:– అధ్యక్షా, హైదరాబాదు సిటీలో మురికి కాలువల కాలుష్యం నిర్మూలించడానికి ప్రపంచ బ్యాంకు నుంచి ఆర్థిక సహాం అన్నారు. మంచిదే. రంగారెడ్డి జిల్లాలో పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని నివారించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలి. కోట్లాది రూపాయల విలువగల ఉత్పత్తులు పారిశ్రామికవేత్తలు వేసి, సంపాదిస్తున్నారు. కాలుష్యం మాత్రం పెరిగిపోయింది. మేడ్చెల్, చేవెళ్ల, గౌరవ సభ్యులు శ్రీ సుధీర్‌కుమార్ నియోజకవర్గం అయిన మలక్‌పేట్‌లో సిరీస్ కంపెనీ వల్ల కాలుష్యం పెరిగిపోయి, ప్రజలు నివసించలేని పరిస్థితి వచ్చింది. రంగారెడ్డి జిల్లాలో కాలుష్య నివారణకు ఏమి చర్యలు తీసుకుంటారు చెప్పమనండి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– అధ్యక్షా, రసూల్‌ఖాన్‌గారు చెప్పారు. ఎం.డి.గా టెక్నికల్ క్వాలిఫికేషన్‌గల వ్యక్తిని పెట్టినట్లయితే బాగుంటుందన్నారు. ఇప్పుడున్న వారు ఐ.ఎ.ఎస్. మాత్రమే కాక జీయాలజీలో డాక్టరేట్. గ్రౌండ్ వాటర్ శాఖలో డాక్టరేట్ తీసుకున్నారు. చాలా అనుభవం ఉంది. వారి అనుభవంతో ఇప్పుడు డిపార్ట్‌మెంట్‌లో

సక్రమంగా సేవ చేసే వారికి అవకాశం ఉంది. అది వేరే విషయం. గౌరవ సభ్యులు బాల్‌రెడ్డిగారు మాట్లాడారు. రు. 4 కోట్ల గురించి చెప్పారు. హడ్కోకు ప్రపోజల్స్ సబ్మిట్ చేశాము. నెల, రెండు నెలలలోగా పని పూర్తి అవుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఫిబ్రవరిలో సబ్మిట్ అయింది. జూన్, జూలైలలో రావాలి.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– పర్‌స్యూ చేస్తున్నాము.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– మెయిన్‌టెనెన్స్ కోసం ఒక్క రూపాయి లేదు.

ఎం. నరసింహారెడ్డి:– శాసన సభ్యులతో సమావేశం జరిపాము. డ్రయినేజీ, సివరేజ్, వాటర్ సప్లయి విషయంగా రు. 5 లక్షలు కేటాయించి, వారి వారి నియోజక వర్గాలలో ఖర్చు చెయ్యడం జరుగుతుంది. ఆయా సభ్యులు వారి వారి నియోజకవర్గాలలో ప్రాముఖ్యత గల ప్రాంతాల లిస్టు ఇవ్వమనండి. రోడ్లకు సంబంధించి కానీ ఇతర పనులకు గానీ రు. 15 లక్షల వరకూ మునిసిపల్ కమీషనర్ ద్వారా ఖర్చు చేసి, పనులు చేయబడతాయి. ప్రపోజల్స్ ఇవ్వండి. వాటిని తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఇక్కడే భేదాభిప్రాయం ఉంది. సిటీ ఎం.ఎల్.ఎ.లకు రు. 20 లక్షల చొప్పున ఇస్తామంటున్నారు. అందులో రు. 5 లక్షలు మంచినీటి కోసం. రు. 5 లక్షలే ఖర్చు చెయ్యాలని ఎందుకు చెబుతారు? ముందు మురికి నీరు తొలగించి, మంచి నీరు పొందాలి. ఆ కార్యక్రమం తరువాత రోడ్లు, మిగతావి చూసుకోవచ్చు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– రు. 5 లక్షలే కాదు. ఇంకా ఎక్కువ కూడా ఖర్చు చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాము. అతిత్వరలో చెయ్యడానికి, వారి దృష్టిలో ప్రాముఖ్యత గల ప్రాంతాల పేర్లు ఇవ్వమనండి. చెప్పకపోయినా పనులు తప్పకుండా జరుగుతాయి. మెయిన్‌టెనెన్స్ పనులు బోర్డ్ ఫండ్స్‌తో జరుగుతాయి. హడ్కో డబ్బు రీమోడలింగ్ కోసం ఉంటుంది. వాటర్ ట్యాంకర్స్ గురించి అడిగారు. ఎక్కడయితే పొల్యూటెడ్ వాటర్ వస్తుందో, అది త్రాగడం వల్ల ప్రాణానికే హాని కనుక అక్కడ ఆ నీటి సప్లయి పూర్తిగా ఆపేసి, ట్యాంకర్స్ ద్వారా సప్లయి చెయ్యడం జరుగుతుంది. ప్రెషర్ లేని చోట, ప్రెప్రేల్నెన్స్ లేని చోట ట్యాంకర్స్ ద్వారా నీటిసరఫరా జరుగుతుంది. ప్రస్తుతానికి 20 ట్యాంకర్స్ మాత్రమే నీటి సరఫరాకు ఉన్నాయి. నీటి సప్లయి సరిగ్గా లేని చోట పీటి ద్వారా సప్లయి జరుగుతుంది. డిపార్ట్‌మెంట్ వారికి అన్ని విధాలుగా ఆర్డర్స్ ఇష్యూ చేశాము. టెలిఫోన్ ద్వారా కానీ లెటర్ ద్వారా కానీ ఎం.డి. గారికో, సంబంధిత అధికారులకో వారి ఇబ్బందులు తెలియజేస్తే, వెంటనే వాటిని పరిష్కరిస్తారు. పొల్యూషన్ గురించి కానీ, వాటర్ సప్లయి గురించి కానీ ఏదయినా సరే ఒకవేళ జరగకపోతే నా దృష్టికి తెస్తే, చర్య తీసుకుంటాను. మెయిన్‌టెనెన్స్ విషయంలో చేయవలసిన పనులు తప్పకుండా తగు జాగ్రత్త వహించి, ప్రయత్నం చేస్తాము. రీమోడలింగ్ స్కీము వరల్డ్ బ్యాంక్ ఎయిడ్‌తో జరగాలి. ఇందులో

ఫస్ట్ ఫేజ్ మేము ప్రారంభిస్తున్నాము. ఎయిర్‌టాక్ కంప్రెసర్స్, సీవరేజ్ లైన్స్ క్లీనింగ్ కోసం తెచ్చినవి ఆపరేషన్‌లో ఉన్నాయి. వీటితో చాలా వరకూ ఇబ్బంది లేకుండా ఉంది. Sir, let us wait for sometime and let us see what we can do. I have come and taken charge recently. I am taking all the interest for the twin cities. I will take the interest and I assure to the august House that I will do my maximum best for the drinking water and for supplying pure and whole-some drinking water to the people. Wherever there is any fault - let us rectify it within ourselves and see that whenever un-whole-some water is coming we should just stop it. Because it should not become a haphazard for the public life.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– మీరు ఎన్ని ప్రాంతాలకు వెళ్ళినా ఎన్ని సమస్యలు ఉన్నాయో మీకు తెలుసు. ఈ సమస్యలన్నీ పరిష్కరించడానికి మీరు ఎన్ని చర్యలు తీసుకుంటారో మీ ఇష్టం. మీరు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ సమస్యలు పరిష్కారం కావు. ఎందుకంటే ఈ సమస్యలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– మీరు ఎన్ని ప్రాంతాలకు వెళ్ళినా ఎన్ని సమస్యలు ఉన్నాయో మీకు తెలుసు. ఈ సమస్యలన్నీ పరిష్కరించడానికి మీరు ఎన్ని చర్యలు తీసుకుంటారో మీ ఇష్టం. మీరు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ సమస్యలు పరిష్కారం కావు. ఎందుకంటే ఈ సమస్యలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:– మీరు ఎన్ని ప్రాంతాలకు వెళ్ళినా ఎన్ని సమస్యలు ఉన్నాయో మీకు తెలుసు. ఈ సమస్యలన్నీ పరిష్కరించడానికి మీరు ఎన్ని చర్యలు తీసుకుంటారో మీ ఇష్టం. మీరు ఎన్ని చర్యలు తీసుకున్నా ఈ సమస్యలు పరిష్కారం కావు. ఎందుకంటే ఈ సమస్యలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజలు కూడా సహకరించాలి. ప్రజలు సహకరించకపోతే ఈ సమస్యలు పరిష్కారం కావు.

ప్రకటన

Mr. Deputy Speaker:- All the Papers included in the agenda are deemed to have been laid.

సభాసమక్షములో వుంచిన పత్రములు॥

Re: Amendments to A.P. Co-operative Societies Rules:

Copy in each of the amendments made to certain Rules issued in the following G.Os. as required under sub-section (2) of Section 130 of the A.P. Co-operative Societies Act, 1964.

Sl. No.	G.O.No. and Date	Date of Publication in the Gazette.
1.	G.O.Ms.No.103, F & A (Coop-IV) Dept., dt. 14.2.1990	8.3.1990
2.	G.O.Ms.No.351, F & A (Coop-IV) Dept., dt. 23.4.1991	23.4.1991
3.	G.O.Ms.No.352, F & A (Coop-IV) Dept., dt. 23.4.1991	24.4.1991
4.	G.O.Ms.No.387, F & A (Coop-IV) Dept., dt. 13.5.1991.	14.5.1991
5.	G.O.Ms.No.418, F & A (Coop-IV) Dept., dt. 4.6.1991.	5.6.1991
6.	G.O.Ms.No.530, F & A (Coop-IV) Dept., dt. 18.7.1991.	19.7.1991
7.	G.O.Ms.No.531, F & A (Coop-IV) Dept., dt. 18.7.1991.	19.7.1991

అంచనాల సమితి రిపోర్టు సమర్పణ॥

Sri D.S. Redya Naik:- Sir, "I beg to present the First Report of the Committee on Estimates (1990-91) on Municipal Administration".

Mr. Deputy Speaker:- Report presented.

1991-92 సం॥నకు బడ్జెటుపై సాధారణ చర్చ॥

Third day of General Discussion on Budget for 1991-92

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- అధ్యక్షా,....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడు గారూ మీరు క్లోజ్ చేసినట్లు స్పీకర్‌గారు చెప్పారు॥

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- లేదు సర్ కంప్లీట్ చయలేదు॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్ విథిన్ 10 మినిట్స్॥

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- ఈరోజు రాష్ట్రంలో మాస్టే కరప్షన్ విపరీతంగా పెరిగిపోయింది॥ అంతే కాకుండా ప్రభుత్వ అస్థులకు కానీ, అదే విధంగా ప్రభుత్వ....

శ్రీ కె బాపిరాజు:- అయ్యా మనమా కరప్షన్ గురించి మాట్లాడేది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్॥- ఇంటరప్ట్ చేయకండి॥ త్వరగా నడుపుదాము॥

శ్రీ కె బాపిరాజు:- మనం ఇద్దరమా కరప్షన్ గురించి మాట్లాడేది?

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- అయ్యా బాపిరాజూ, ఇందులో భాగం ఉందని నీవూ ఒప్పుకుంటే నాకు ఏమీ అబ్జెక్షన్ లేదు॥ అదే అయ్యా, ఎందుకు తొందరపడతావు? దేశం కోడ్లె కూస్తోంది॥ ఛీ కొడుతున్నారు॥ ఇంకా మీరేమి మాట్లాడతారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో ఇంటరప్షన్స్ ప్లీజ్

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- వరల్డ్ బ్యాంక్ టెండర్స్‌లో ఇదే హౌసులో అందరమూ కూడా చర్చించాము॥ ఆరోజు ముఖ్యమంత్రిగారు అందరు అపోజిషన్ లీడర్సుతో మాట్లాడుతూ - అందరమూ ఒప్పుకుంటే వరల్డ్ బ్యాంక్ టెండర్స్ క్యాన్సిల్ చేస్తామని ఆరోజు చెప్పారు॥ అంతే కాకుండా....

(శ్రీ కె॥సి॥ దివాకరరెడ్డి, శ్రీ ఎన్॥ రఘువీరారెడ్డి, శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు మాట్లాడడానికి అవకాశం ఇవ్వవద్దని అభ్యంతరం తెలియజేసారు)॥

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- స్పీకర్ గారు వారికి కన్‌క్లూడ్ చేయడానికి కొంత టైం ఇచ్చారు॥ మీరు ఇంటరప్ట్ చేస్తే ఇంకా ఎక్కువ టైం పడుతుంది॥ యు హావ్ టు సేవ్ ది టైం

శ్రీ సిహెచ్॥ విద్యాసాగరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దివాకరరెడ్డిగారూ మీ స్థానంలోకి వచ్చి మాట్లాడండి

Sri Mohd. Amanulla Khan:- One small clarification.

(Repeated Interruptions)

Mr. Deputy Speaker:- Please all of you sit down. Let us maintain order in the House.

శ్రీ సివాచ్॥ విద్యాసాగరరావు:- పాయింటాఫ్ ఆర్డర్ సర్॥ సర్ సభ్యులు ఏ సీటులోనయినా కూర్చోవచ్చు॥ కానీ మాట్లాడేటప్పుడు మాత్రం తమ సీటులో నుంచి మాత్రమే మాట్లాడాలని స్పష్టంగా రూల్సులో ఉంది॥ దివాకరరెడ్డిగారు డ్రెస్ ఛేంజ్ చేసుకున్నారు॥ పైజమా, కుర్తా వదిలివేసి, ప్యాంట్ షర్ట్ టక్ చేసారు॥ డ్రెస్ ఛేంజ్ చేసారు కాబట్టి సీటు కూడా ఛేంజ్ చేస్తానంటే ఎట్లా సర్?

(సభలో నవ్వులు)

శ్రీ డి॥సి॥ దివాకరరెడ్డి:- అధ్యక్షా, నేను ఒక్కటే మనవి చేస్తున్నాను॥ గతంలో కూడా తమరు కూడా సభ్యులుగా ఉన్నారు॥ ఎప్పుడూ కూడా ఇనీషియేట్ చేసేవారికి వనవర్ ట్మెం ఇచ్చే వారు॥ మిగతా ప్రతిపక్షాల వారికి 10, 15 నిముషాలు ఆ విధంగా ఇచ్చారు॥ ఇప్పుడు మాకు తెలియడం లేదు॥ ఈ సభలో మాత్రం ఇప్పుడున్న ప్రతిపక్షానికి మాత్రం అవర్స్ టుగెదర్ ఇవ్వడం అన్నది మిగతా వాళ్లకు ఏ రకంగా న్యాయం జరుగుతుందో దయచేసి ఆలోచన చేయండి॥ వారికి ఒక గంట ఇవ్వండి॥ మిగతా సభ్యులకు కూడా ఇవ్వండి॥ అంతేగానీ మాట్లాడిందే మాట్లాడి, ఇటుదిప్పి, అటుదిప్పి మాట్లాడితే లాభం ఏమి ఉంది?

(అంతరాయం)

మిష్మర్ డెప్యూటీ స్పీకర్:-ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్॥ గతంలో ఎంత ట్మెం ఇచ్చారన్నటు వంటిది కాదు॥ ఇప్పుడు ఇవ్వబోయేది కొద్ది నిముషాలు మాత్రమే ఎందుచేతనంటే స్పీకర్ గారు అనుమతించారు॥ నేను కూడా అనుమతించాను॥ దానికి మరలా తగాదా పడడం అంటే ట్మెం ఎక్కువ అవుతుంది॥ దానిని ఇంటరప్ట్ చేయకుండా, దానిని డిస్కౌంట్ చేయడం అంటే హౌస్ ట్మెం వేస్ట్ అవుతుంది॥ అయన సరిగా 10 నిమిషాలలో క్లోజ్ చేస్తారు

శ్రీ ఎన్॥ రఘువీరారెడ్డి (మడకసిర):- మాట్లాడిందే మాట్లాడి సుత్తికొడుతున్నారు సర్॥

శ్రీ ఎన్॥ చంద్రబాబునాయుడు:- వారు ఏమి చేసారో దేశానికి తెలుసు॥ ఏమి చేస్తారో కూడా చూస్తారు మీరు॥ ఇప్పుడు ఈ వరల్డ్ బ్యాంక్ బిడర్స్‌లో ముఖ్యమంత్రిగారు కాన్సిల్ చేస్తామని ఒప్పుకున్నారు ఎందుకంటే వరల్డ్ బ్యాంక్ టీమ్ ఇక్కడకు వచ్చినప్పుడు స్పష్టంగా చెప్పారు॥ ఇది మాకేమీ సంబంధం లేదు - రాష్ట్ర ప్రభుత్వం కావాలంటే కాన్సిల్ చేసుకోవచ్చని చెప్పినతరువాత కూడా 70 శాతం ఎక్సెస్ యాక్సెప్ట్ చేసారంటే దీని వల్ల రు॥ 110 కోట్లు రాష్ట్రానికి నష్టం వచ్చింది॥ ఆ విధంగా ఈ డెసిషన్ తీసుకోవడం జరిగింది॥ అంతేకాకుండా ఈరోజు వరల్డ్ బ్యాంక్ నుంచి రు॥ 672 కోట్లు వస్తే ఈ సంవత్సరం రు॥ 140 కోట్లు వర్క్స్ మీద ఖర్చు పెట్టడం జరిగింది॥ ఇరిగేషన్‌కు ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలలో రు॥ 50 కోట్లు ఖర్చు పెట్టారు॥ ఇందులో

చాలా వరకూ మస్‌అప్రిపియేషన్ జరిగింది. పేపర్లలో కూడా వచ్చింది. అదే విధంగా సింగరేణి కాలరీస్‌లో ఓపెన్ కాస్ట్ మైనింగ్‌లో సుమారు రు. 60 కోట్లు ఎక్కువ ఇవ్వడమే కాకుండా సింగిల్ టెండర్ యాక్సెప్ట్ చేసారు. ఆ విధానంలో ప్లానింగ్ కమీషన్ అప్రూయిజల్ సెల్ అబ్జెక్ట్ చెప్పడం కూడా జరిగింది. చాలా సీరియస్‌గా అబ్జక్షన్ చెప్పారు. అబ్జెక్ట్ చేసిన తరువాత కూడా ఈ గవర్నమెంటు ఇచ్చిందే అంటే ఎంత ప్రేమ ఉందో దీనిని కూడా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఆ కాపీ కూడా నా దగ్గర ఉంది. ఇందులో క్లియర్‌గా ప్లానింగ్ కమీషన్ అప్రూయిజల్ సెల్ 27.4.91లో అబ్జెక్ట్ చేస్తే అప్పటికే సింగరేణీ కాలరీస్ బోర్డు చెల్లించింది. ఇందులో క్లియర్‌గా చెప్పారు. జర్మనీ టెక్నాలిజీకి ఒక టన్నుకు రు. 71 లు నష్టం వస్తుంది – అదే ఇండియన్ టెక్నాలిజీకి ఒక టన్నుకు రు. 40లు ప్రాఫిట్ వస్తుందని చెప్పడం జరిగింది... అంతే కాకుండా ఇందులో రు. 200 కోట్లు విదేశీమారకం కూడా ఫారిన్ ఎక్సేంజీ ఇన్‌వాల్వ్ అయిందని క్లియర్‌గా చెప్పారు. అయినప్పటికీ కూడా ఏ విధంగా డెసిషన్ తీసుకుందని తమరి ద్వారా అడుగుతున్నాను. దీనిలో సుమారు రు. 100 కోట్లు నష్టం వస్తుందని తెలిసి కూడా డెసిషన్ తీసుకున్నారు. అంతే కాకుండా ఎక్సయిజు డ్యూటీ రు. 45 నుంచీ రు. 75 లకు పెంచారు. అప్పుడు అందరి డీలర్స్‌కూ చెప్పడం వారు హెవీ స్టాక్స్ పెట్టుకోవడం జరిగింది. ఆ విధంగా ఎక్సయిజు డ్యూటీ కన్సెషన్. డీలర్సుకు పోయింది. ఎవరయితే డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నారో వాళ్లకు పోయింది. ఇంతకు ముందు డబల్ టాక్సేషన్ వస్తుంటే సుప్రీంకోర్టు ఆర్డర్సు ప్రకారం సింగిల్ టాక్సేషన్ కోసం – మామూలుగా ఎప్పుడయినా మీరు ఆలోచన చేయండి – టాక్సేషన్ ఎప్పుడయినా మామూలుగా కలక్ట్ చేస్తారు. డిస్ట్రిబ్యూటర్స్ దగ్గర నుంచీ హోల్‌సేలర్స్‌కూ, అక్కడ నుంచీ రీటెయిలర్స్‌కూ అక్కడనుంచీ కన్స్యూమర్‌కూ ఆ విధంగా పాసాన్ చేస్తారు. ఆ విధంగా డబ్బులు కలక్ట్ చేసుకున్నారు. ఈ రోజు రు. 30, 40 కోట్లు దీనిలో దుర్వినియోగం అయ్యాయి. దీనిని కంట్రాక్టర్లకు ఇచ్చారు. దీనిని డిస్ట్రిబ్యూటర్లకు ఇచ్చారు. ఈ ప్రభుత్వ జి.ఓ. వల్ల ప్రభుత్వ ధనం రు. 30 కోట్లు నష్టం వచ్చింది. ఈరోజు మరలా ప్రభుత్వానికి తెలిసివచ్చింది కాబోలు రు. 70లు కాదు – ఎక్కువగా సెకండ్స్ వస్తున్నాయీ, అన్నీ బ్లాకులో వస్తున్నాయీ, పక్క జిల్లాల నుంచే, పక్క రాష్ట్రాల నుంచీ వస్తున్నాయీ, స్మగుల్డ్ గూడ్స్ వస్తున్నాయీ అన్న ఉద్దేశ్యంతో రు. 70 నుంచీ 55 లకు చేస్తామూ అంటున్నారు. దీనిని బట్టి అర్థం అవుతోంది ఈ ప్రభుత్వం ఆ డిస్ట్రిబ్యూటర్స్‌తో కొల్యూడయి ఈ డెసిషన్ తీసుకున్నారని, తమకు మనవి చేస్తున్నాను.

అదే విధంగా సేల్స్‌టాక్స్ ఎక్జంప్షన్ ఆలోచిస్తే ప్యాకేజీ మెటీరియల్ పెన్నా, కార్డ్స్ పెన్నా సుమారు రు. 120 కోట్లు నష్టం వచ్చే విధంగా రెట్రాస్‌పెక్టివ్ అఫెక్ట్ ఇచ్చారు. ప్రపంచంలో ఎక్కడా కనీవినీ ఎరుగని విధంగా ఇచ్చారు. ఎక్కడయినా పర్‌స్పెక్టివ్ ఇస్తారు కానీ 1983 నుంచీ రెట్రాస్పెక్టివ్‌గా ఇచ్చారంటే ప్రతి సంవత్సరం రు. 30, 40 కోట్లు నష్టం వస్తుంది. దీని వల్ల ప్రభుత్వానికి రు. 120 కోట్లు నష్టం వచ్చింది.

అంతేకాకుండా ఎక్సయిజు – సారీ అయి అంగళ్లు ఎలక్షన్సులో ఉంటే ఇంతకు ముందు ఏ సందర్భంలోనూ మాఫీ చేయని విధంగా మూడు రోజులు రెంటల్స్ మాఫీ

ఇచ్చింది॥ దీని వల్ల ప్రభుత్వానికి రు॥ 3 కోట్ల నష్టం వచ్చింది॥ గ్రౌండ్‌నట్ ఆయిల్ అదర్ ఆయిల్స్ మీద మొత్తం సేల్స్ టాక్స్ ఎక్జంప్షన్ ఇచ్చారు॥ దీని వల్ల రు॥ 5.5 కోట్ల నష్టం వచ్చింది॥

అంతే కాకుండా ఫ్లోర్ మిల్స్‌కు సేల్స్ టాక్స్ ఎక్జంప్షన్ ఇచ్చారు॥ సుమారు 5 సంవత్సరాలకు ఈ టి॥ఓ॥ ఇంప్లిమెంటవుతుంది॥ దీని వల్ల రు॥ 25 కోట్ల ప్రభుత్వానికి నష్టమవుతుంది॥ అంతే కాకుండా ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో చేసిన పనుల క్లెయిమ్స్ రు॥ 10 కోట్లు॥ దానివల్ల ప్రభుత్వం రు॥ 10 కోట్ల నష్టపోయింది॥ అదే విధంగా సమ్మర్ నోరేజీ గుంతకల్‌లో ఉంటే 40 శాతం ఎక్సెస్‌తో వాళ్ల ఎం॥ఎల్॥ఏ॥లకు ఇవ్వాలని ఇచ్చారు॥ టెలిగ్రామ్స్ ఇచ్చాము॥ లెటర్స్ పంపించాము॥ అయినా కూడా ఖాతరు చేయకుండా కన్ఫరమ్ చేసారు॥ దీనివల్ల ప్రభుత్వానికి రు॥ 2 కోట్ల నష్టం వచ్చిందని మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను॥ అంతే కాకుండా ఏ॥పి॥ఎస్॥ఇ॥బి॥లో రు॥ 100 కోట్ల బకాయిలు రెమిట్ చేయడం కోసం బేరసారాలు జరుగుతున్నాయి॥ అలా చేస్తే రు॥ 100 కోట్ల నష్టమవుతుంది॥ బెర్నెట్స్ 4 ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారు॥ దానివల్ల ఈ రు॥ 100 కోట్ల పోతోంది॥ మహబూబ్ మాన్యన్ పోయిన సారి కూడా ఈ అసెంబ్లీలో పోరాడాము॥ ఎన్నోసార్లు ఈ సభకు చెప్పడం జరిగింది॥ అన్యాయం జరుగుతోంది॥ అవకతవకలు జరుగుతున్నాయనీ రు॥ 100 కోట్ల పిలువచేసే ఈ మహబూబ్ మాన్యన్ ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చారు॥ ఎవరయితే వ్యాపారస్థులు కారో వారు కట్టడం జరిగింది॥ ఇందులో ఎం॥ఎల్॥ఏ॥లు చాలా మంది ఉన్నారు॥ మాజీ ముఖ్యమంత్రి ఎంధువులున్నారు॥ రు॥ 100 కోట్ల నష్టం వచ్చే విధంగా ఈ ప్రభుత్వం డెసిషన్ తీసుకుందని చెప్పి మీద్వారా సభకు తెలియజేస్తున్నాను॥ అదే విధంగా సిజాంపాపర్స్ డీరో అవర్‌లో మెనషన్ చేసాము॥ ఆ రోజు రామచంద్రారెడ్డిగారు కలక్టరుకు చెప్పాము మొత్తం యాక్షన్ తీసుకుంటామని చెప్పి హామీ ఇచ్చారు॥ కానీ ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు॥ ఇప్పుడుకూడా నగరంలో మొత్తం సిజాం పాపర్స్‌ను అమ్మివేస్తున్నారు॥ రు॥ 250 కోట్లకు పైగా విలువైన ఆస్తులు అమ్మారని తెలియజేస్తున్నాను॥ ఈ ప్రభుత్వానికి సంబంధం లేకుండా॥ పోతే, వారికి ముడుపులు ముట్టకపోతే ఎందుకు పెండింగ్‌లో పెట్టవలసి వచ్చింది? ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? అదే విధంగా ఈ రోజు కర్షక పరిషత్‌ను రద్దు చేశారు॥ జూబ్లీ హిల్స్‌లో వున్న 650 ఎకరాల మంచి భూమిని కర్షక పరిషత్‌కు ఫ్రీవెడ్ చేయడం జరిగింది॥ అంతేగాకుండా ఈ ల్యాండ్‌లో అన్ని డిపార్ట్‌మెంట్‌లు కట్టాలని, హౌసింగ్ కాలనీ పెట్టాలని, సపరేట్ టౌన్‌షిప్‌ని అక్కడ డెవలప్ చేయాలని మేము ప్రయత్నం చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ భూమిని డిస్నీ ల్యాండ్ కింద ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు॥ ఆ మేరకు ఇండియా ఇంటర్‌నేషనల్ ట్రేడ్ అనే మాగ్జిన్‌లో అడ్వర్‌టైజ్ చేయడం జరిగింది॥ అదీ గాకుండా ఈ రోజు అర్బన్ సీలింగ్ యాక్ట్ కింద ఎన్ని ఎగ్జంప్షన్స్ ఇచ్చారో వాళ్లకే తెలుసు॥ బంజారాహిల్స్‌లో వన్ ప్లస్ సెవన్ ఫ్లోర్స్‌కు మునిసిపల్ ఎగ్జంప్షన్ ఒక వ్యక్తికే యివ్వడం జరిగింది॥ ఆ సందర్భంగానే మాధవరావుగారిని మ్యానేజ్‌మెంట్ చేసారని తెలియజేస్తున్నాను॥ అంతేగాకుండా ఇండస్ట్రీస్ వున్నాయి॥ ఒకటి, రెండు కాదు ఎలక్షన్స్ పేరుతో కొన్ని కోట్ల రూపాయలు వసూలు

చేశారు. అది కూడా మామూలు వాళ్ళు చేస్తే ఫరవాలేదు. అధికారులను ఉపయోగించి చరిత్రలో మొట్టమొదటిసారిగా ఈ ముఖ్యమంత్రిగారు డబ్బులు వసూలు చేశారు.

(అంతరాయం)

శ్రీమతి ఎన్. రాజకుమారి:- ఈ ముఖ్యమంత్రి డబ్బులు వసూలు చేశారని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు ఇంబరస్ చేస్తే ఇంకా ఎక్కువ అవుతుంది. నేను క్లైమ్ చూస్తూ వున్నాను. మీరు అది అబద్ధం అని చెప్పవచ్చుగదా అమ్మా. సరికాదని చెప్పడానికి అవకాశం వున్నది గదా. దయచేసి ఇంబరస్ చేయవద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు రు. 1000 కోట్ల ప్రభుత్వ ధనం నష్టమయ్యే విధంగా ఈ ప్రభుత్వం డెసిషన్స్ తీసుకోవడం జరిగింది. ఈ రోజు నా దగ్గర డాక్యుమెంట్స్ అన్నీ వున్నాయి. జి.ఓ.లు వున్నాయి. ముఖ్యమంత్రిగారికి ఎలాంటి సంబంధం లేకుంటే ఇన్ని డబ్బులు ఎందుకు తీసుకున్నారు? మే 2వ తారీఖున ముఖ్యమంత్రిగారు నాలుగు జి.ఓ.లను ఇష్యూ చేశారు. అది ఎలక్షన్లకు మునుపు నాలుగు జి.ఓ.లను ఇష్యూ చేశారంటే ఆ నాలుగు జి.ఓ.ల వల్ల రు. 1000 కోట్ల ప్రభుత్వ ధనానికి నష్టం జరిగింది. క్లియర్‌గా ముడుపులు ముట్టాయి కాబట్టి ఇవన్నీ డెసిషన్స్ తీసుకోవడం జరిగింది. ఇవన్నీ కూడా ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు నీతిగా, నిజాయితీగా వుంటే - నేను చెప్పడం కాదు, ఆ పార్టీ ఎం.ఎల్.ఏ. చెప్పారు. మా ముఖ్యమంత్రిగారు రు. 150 కోట్లు కలెక్ట్ చేశారు, ఆధారాలు నా దగ్గర వున్నాయి, నేను ఏ కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీ వేసినా ప్రూవ్ చేస్తానని ఆ పార్టీ శాసన సభ్యుడే చెప్పారు. రికార్డులో కూడా వున్నారు. దీనికి వారు సిద్ధంగా వున్నారా అని నేను అడుగుతున్నాను. నా దగ్గర డాక్యుమెంట్స్ వున్నాయి. ముఖ్యమంత్రి సిద్ధంగా వుంటే నేను ప్రూవ్ చేస్తాను. దానికి సిద్ధంగా వుంటే నిరూపింపుకోవాలి. ఆయన నిర్దోషిత్వాన్ని నిరూపింపుకోవాలి. ఆ విధంగా ముందుకు రావలసిందని నేను డిమాండ్ చేస్తున్నాను. అదే మాదిరిగా ఈ రోజు మన క్యాబినేట్ చూస్తున్నాము.

)అంతరాయం)

ముఖ్యమంత్రిగారు కరప్షన్ చేస్తున్నారనే ఉద్దేశ్యంతో, మంత్రులు, మిగిలిన వాళ్ళు కూడా కరప్షన్‌చేస్తున్నారు. కరప్షన్ అంతాకూడా సంస్థాగతంగా తయారు అయిపోయింది. వేరేమీ అనలేరు కాబట్టి ఆఫీసర్లు పిపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రాష్ట్రం మొత్తం అవినీతి మయమయిపోయిందని నేను మనవిచేస్తున్నాను. లా అండ్ ఆర్డర్ కూడా ఈ పరిస్థితిలోనే వున్నది. ఇది రాజకీయ అస్థిరత్వం అధ్యక్షా. ప్రతి రోజు నేను చెప్పడం కాదు. ఎస్.సి., ఎస్.టి.బి.సి. లకు ఏమి పోర్ట్‌ఫోలియోలు ఇచ్చారండీ? ఫారెస్ట్, స్పోర్ట్స్, చేపలు, షుగరు, ఉమెన్ వెల్‌ఫేర్, అడవులు లేకపోతే పుట్టలు ఈ పోర్ట్‌ఫోలియోస్ వీరికి ఇచ్చారు. ఈ రోజు నేను చెప్పడమే కాదు. కాంగ్రెస్ మెంబర్ అగిశం వీరప్పగారే అయ్యా, మాకు పోర్ట్‌ఫోలియోస్ ఇవ్వడంలో అన్యాయం జరిగిందని, పి.సి.సి. మీటింగ్‌లో చెప్పారు. అదే విధంగా మాణిక్యరావు డయాస్ పైకి రాకుండా

వ్యాఖ్యానిస్తూ చేశారు. ఇంతకంటే ఏమికావాలి. అదే విధంగా పి.సి.సి. ప్రెసిడెంటు కూడా రావుగారు అయ్యా మాకు మంచి పోర్టుఫోలియోస్ ఇవ్వలేదు. క్యాబినెట్ హోదా ఇస్తూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

(అంతరాయం)

ఒకగౌరవ సభ్యుడు:- ఇది మా సమస్య, మీకెందుకు బాధ.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఆయన సమస్య కాదు నా సమస్య కాదు. ప్రజల సమస్య, రాష్ట్ర సమస్య. ఈ విషయం గురించి ప్రస్తావించవలసిందిగా కోరుతున్నాను. అయన నన్ను అడగివచ్చుకానీ వాళ్ల మెంబర్స్‌ను కన్‌విన్స్ చేయడం కాదా. ఆగుడి ఉండే ఎస్.సి.లు., ఎస్.టి.లు., బి.సి.లు వడ్డించే సేవు కూడా సంతోషిస్తాము. కనీసం మేము అసెంబ్లీలో చెబితేనన్నా వాళ్లకు మంచి పోర్ట్‌ఫోలియోస్ ఇస్తాయని నేను ఆశిస్తున్నాను. లేకపోతే అవికూడా పడే పరిస్థితి లేదు. వాళ్ళ ఎం ఎల్.ఏ. గోపీనాథ్‌గారే ఈ ముఖ్యమంత్రి అసమర్థుడనీ, అడ్మినిస్ట్రేషన్ కుంభకోణంలో లేదని, రక్షణగా రాజీనామా చేయాలని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ ముఖ్యమంత్రి ఎందుకు పనికిరాడని, రాజీనామా చేయాలని చలపతిరావుగారు డిమాండ్ చేశారు. అంతేగాకుండా ఆ ముఖ్యమంత్రిగారు నైతిక బాధ్యత కలిగి రాజీనామా చేయాలని, కాంగ్రెస్ మొత్తం తాకట్టు పెడుతున్నారని రాజశేఖర రెడ్డిగారు అన్నారు. శ్రీనివాసులురెడ్డిగారు ఈ విషయమే చెబుతున్నారు. మేము చెప్పడమే గాకుండా ఈ రోజు రాష్ట్రంలో అసెంబ్లీ పరిస్థితి వున్నది. సెక్యూరిటీ లేదు. అందువలన ఇవన్నీ జరుగుతున్నాయి. ఈ రోజు ఏమీ జరుగుతుందో తెలియని పరిస్థితిలో ప్రజలు వున్నారు. ముఖ్యమంత్రిగారి విషయం ఒక్కసారి ఆలోచిస్తే ఈరోజు షాజహాన్ కంటే ఎక్కువగా వుంటున్నారు. ఇంతవరకు ఒక పోర్ట్‌ఫోలియోలు దగ్గర పెట్టుకున్నారు. కొన్ని 25 పోర్ట్‌ఫోలియోలు పగ్గాని మంత్రిగారికి ఎంగిలికానని పెట్టుకున్నారని నేను అంటున్నాను.

(అంతరాయం)

అంతేగాకుండా ఇక్కడ ఆర్థిక మంత్రి గారు మెంబర్లలో ఎలాగ ప్రవర్తిస్తున్నారంటే ఒక్కరే వుంటున్నారు. మిగిలిన వాళ్లందరూ ఎక్కడికో ఇవ్వడం, ముగ్గురే వుంటారు అంతేగాకుండా ఆ ... ఎక్సటెన్షన్ ఇచ్చి మొత్తం ... నాలుగు ఇండ్లు కొడుకుల ... మోడలింగ్ కొన్ని లక్షల రూపాయలు ... ఉంటే హౌస్ కమిటీని వేయమని ... వస్తాయి. అంతేగాకుండా ముఖ్యమంత్రిగారు ఇంతో పక్కనే ఆయన కొడుకు ఒక బార్ పెట్టాడు. అక్కడ విద్యాసంస్థలు, వెండర్స్‌యొక్క కాంట్రాక్టు ... రూల్స్‌ను అన్నిటిని వయలేట్ చేసి అక్కడ బార్ పెట్టారంటే ముఖ్యమంత్రిగారు ఎలా ప్రవర్తిస్తున్నారో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఇవే గాకుండా ఆయన బార్‌లు వెళుతున్నారు మాకయితే అబ్జక్షన్ లేదు కానీ కావలిలో 10 కిలో మీటర్ల దూరములో

మూడు హెలికాప్టర్లు పెట్టి ప్రతిరోజు రెండు కిలోమీటర్లు హెలికాప్టర్‌లో తిరిగారంటే ఏ విధంగా ఎంజాయ్ చేశారనేది ఒక్కసారి ఆలోచించాలి॥ అక్కడ ప్రజలంతా అనుకున్నారు॥ టౌన్ బస్సులో తిరిగినట్లు హెలికాప్టర్‌లో తిరిగారని, ఆవిషయం గొప్పగా పేపర్లో వ్రాసుకోవడంకూడా జరిగింది॥ ఏ విధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారో ఒక్కసారి ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను॥

(అంతరాయం)

ఈరోజు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది లేదు॥ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదు॥ అడ్మినిస్ట్రేషన్ పైన ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు కంట్రోల్ లేదు॥ కరప్షన్‌కూడా సంస్థాగతంగా తయారుగావడమే గాకుండా చేతికి దొరికినట్లు అందరు (అందరు అని నేను అనను కానీ కొందరు వుండవచ్చు కానీ, ముఖ్యమంత్రిగారు ఆయనకు సంబంధించిన మిగిలిన వాళ్లు అందరు) కూడా డబ్బులు వసూలు చేయడమే ఏక్మెక కార్యక్రమంగా పెట్టుకోవడం జరిగింది॥ ఈ రోజు రాష్ట్రంలో పొలిటికల్ స్టెబిలిటీ లేదు॥ డిసిడెంట్ యాక్టివిటీ మీద ప్రతి రోజు పత్రికలలో చూస్తూవుంటే రేపు ఏమి అవుతుందో, ఈ ముఖ్యమంత్రి వుంటారో, లేదో అనే అనుమానం వున్నది॥ మొత్తం పోలీసు ఫోర్సునంతా కూడా పొలిటికల్మెడ్ చేశారు॥ దీని పర్యవసానం లా అండ్ ఆర్డర్‌ను కంట్రోల్ చేసే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను॥ మండలాల్లోని ఇన్సిటిట్యూషన్స్‌ను కానీ, కోఆపరేటివ్ ఇన్సిటిట్యూషన్స్‌కు కానీ మొత్తాన్ని మార్చే వుద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది॥ ఈ విధంగా ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయాలనుకుంటున్నారు॥ ఎందుకంటే, నేను ఈ బడ్జెట్‌లో ముందే చెప్పాను॥ ఇది చెత్త బడ్జెట్॥ అంతకంటే హీనమయిన బడ్జెట్॥ యాంటి ఫార్మర్ బడ్జెట్॥ యాంటి వీకర్ సెక్షన్స్ బడ్జెట్॥ యాంటి కామన్‌మ్యాన్ బడ్జెట్॥ ఇది ఏ పరిస్థితిలోనూ మా పార్టీ సమర్థించదు॥ అటువంటి పరిస్థితే లేదు॥ నైతికబాధ్యత వుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కోరుతూ, ఈ గవర్నమెంటును డిస్‌మిస్ చేయాలని కోరుతున్నాను॥ డిస్‌మిస్ చేయకపోతే, రాబోయేరోజుల్లో ఎటువంటి పరిణామాలు జరుగుతాయో దాని బాధ్యత ఈ గవర్నమెంటే భరిస్తుంది అని చెబుతున్నాను॥

శ్రీ డి॥కె॥ సమరసింహారెడ్డి:- బడ్జెట్‌మీద డిస్కషన్ ఇనీషియేట్ చేస్తారంటే వాళ్లు గవర్నమెంట్‌ను క్రిటిసైజ్ చేయవచ్చు॥ ఫిగర్స్ కోట్ చేయవచ్చు॥ ఈ విధంగా బడ్జెట్ వుంది॥

(ఇంటరప్షన్స్)

They nave got every right to criticize the Government and its policies. There is no objection. It is all right. That wll be well within the purview of the rules. If the Member goes on making personal charges against another Member....

(Interruptions)

They do not have the patience to hear me even. Personally against a Member - added to that using defamaroty words

against a Member - are clearly prohibited under the rules. Most of his statement that has been made today is clearly in conflict with Rule 280. అందుకు మనవి చేస్తున్నాను॥ ఎక్స్‌పాన్స్‌ రికార్డు నుండి తొలగించాలని కోరుతున్నాను॥ All those things must be expunged from the record. They should not be allowed to go on record. Anything personal should not be allowed. Let him make hundred and odd comments against the Government. Does not matter. But not against a particular person. That should not go on record. That is my submission. It is upto you to give the ruling.

Mr. Dy. Speaker:- Which rule you are quoting?

Sri D.K. Samarasimha Reddy:- Please read rule 280.

Mr. Deputy Speaker:- Mr. Samarasimha Reddy, it does not require ruling. But one thing. Allegations against Government can be made. But, it is rather bad in taste to go on attributing motives to persons and also using undignified words. I advise all the Members, hereafter, not to use such undignified language and not to go to the extent of attributing to persons. So far as Government is concerned they are at liberty.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I totally abide by what the Hon'ble Deputy Speaker has said. I agree with that. But the point is here, he said a particular thing. I will just illustrate. ముఖ్యమంత్రిగారు అధికారులకు వాడుకొని వందల కోలది రూపాయలు వసూలు చేశారు॥ It should not go on record. He can say that this Government is corrupt. Let him say like that. We are prepared to take it. But he cannot make allegations against individuals. Should it go into record? It is my submission.

(Interruptions)

You can talk whatever you like. That is not the question. But, we are governed by certain Parliamentary practices and procedures. Sir, should I take it from the Chair that such a type of expression should be allowed?

Mr. Deputy Speaker:- Now and then, we may exceed limit. It does not mean..

Sri D.K. Samarasimha Reddy:- I want such a thing should be deleted. Let him make allegations against the Government in general. I am not going to object him. He sahd 'this Government is corrupt' and this Government deserves to be dismissed.' He said so many such things. He went on with whatever he wanted to say. At random he went on saying. All right.

Mr. Deputy Speaker:- In a manner of expression there may be some defects or excesses. We cannot strictly measure them. All right. I request Mr. P. Nageswara Rao to commence his speech on budget.

Sri D.K. Samarasimha Reddy:- It is not only defamatory. It is a charge against a Member.

Mr. Deputy Speaker:- It is against the Government. The Government is at liberty to refute it. The Government has got every opportunity to refute it.

(Interruptions from Treasury Benches)

Mr. Deputy Speaker:- The Finance Minister is there to refute all his allegations. The Finance Minister is there to refute his charges.

శ్రీ పి. నాగేశ్వరరావు.- ఇప్పుడు అయినా మంచిరోజులు వచ్చి ఈ శాసనసభలో ఏమి జరుగుతుంది వారి ప్రవర్తన ఎలా వుంది అని ప్రజలందరికీ చెప్పే రోజు వస్తే నేను మీతోపాటు సంతోషించాలని కోరికగా ఉంది. దురదృష్టవశాత్తూ, బడ్జెట్ పెట్టిన 4వ రోజున కూడా మనం ఏ పరిస్థితిలో పున్నామో గమనించాలని కోరుతున్నాను. ఎక్స్‌ట్రా గంటలు పనిచేస్తే తప్ప మాట్లాడడానికి అవకాశం లేని దురదృష్టకర పరిస్థితికి తీసుకువస్తున్నారు. చర్చకొనసాగిన తరువాత మంత్రులు సమాధానాలు చెప్పే పరిస్థితి....

(ఇంటరప్షన్స్)

ఇవన్నీ ఎలా చేస్తే రేపే రెండో ఆఖరి రోజు వాళ్లకు వుంది. వైండప్ చేసే అధికారం వాళ్లకు ఉంది. ఏదైనా మాట్లాడడం తప్పులేదు. అది ఎప్పుడయినా సరే ప్రజలకు తెలుసు. మన ఆర్థికమంత్రిగారు సంతోషరెడ్డిగారు ప్రవేశపెట్టిన అసంతోషకరమయిన బడ్జెట్‌ను మనం అందరం చూస్తున్నాము బహుశా అయనకూడా బాధతోనే ప్రవేశపెట్టారు. డిస్టర్బ్ చేసినా కూడా ఉన్న పరిస్థితిని, ఆ పరిస్థితిలో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారో ఎక్స్‌ప్లెయిన్ చేయడానికి చాలా ప్రయత్నం చేశారు ఇది పేరుకు మాత్రం వార్షిక బడ్జెట్. ఇప్పుడు మనం ఆగస్టు నెల, చివరిరోజుల్లో వున్నాము. సెప్టెంబరు నెలాఖరుకు ఈ బడ్జెట్ పాస్ అవుతుంది. మిగిలింది 6 నెలలు. ఈ 6 నెలలకాలంలో 2, 3 నెలలు ఎలక్షన్‌తో గడిచిపోయింది. మిగిలిన పుష్కరాలకు గడిచిపోయింది. పేరుకు వార్షిక ప్రణాళిక 1724 కోట్ల రూపాయలకు ప్రవేశపెట్టినా ఇక మిగిలిన అర్ధ సమయంలో ఈ ప్రణాళిక ఖర్చులు ఏ ఏ

రంగాలలో ఇప్పటివరకు ఖర్చు పెట్టిన దాఖలాలు లేవు॰ 6 నెలలకు ఒకసారి సమావేశం జరుగుతుంది॰ కానిస్టిట్యూషన్ స్పిప్యులేషన్ వరకే సమావేశాలు జరుగుతాయి॰ ఒకసారి సమావేశం పెట్టి 10 రోజులలో వోట్ ఆన్ అకౌంట్, ఒకసారి సమావేశమై ఫుల్ బడ్జెట్ పెట్టి దురదృష్టకర పరిస్థితికి మనం దిగజారిపోయాము॰

అధ్యక్షా, ఈ ప్రభుత్వం, ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది॰ ఏ విధంగా కోల్పోయింది అని మీరు అడుగవచ్చు॰ రాజీవ్‌గాంధీ ఆత్మ బలిదానంతో ఈ రోజు పర్యవు దక్కించుకున్నారు॰ లేకపోతే, ప్రజలతీర్పు చాలా స్పష్టంగా ఉండేది॰ మొదటిసారిగా జరిగిన ఎన్నికల్లో ఈ విషయం రుజువయింది॰ అందుకని ప్రజల యొక్క విశ్వాసాన్ని కోల్పోయిన పార్టీగా 1:40 లేకపోతే అధికారములోవున్న ప్రభుత్వముగా యీ బడ్జెటును ప్రవేశపెట్టారని చెప్పవలసి వస్తున్నది॰ ప్లెగా యిక్కడ జరిగే తీరుతెన్నులు చూస్తూవుంటే, లాబీలో వినేవి చూస్తూవుంటే, యీ బడ్జెట్‌కు అధికార పార్టీ సభ్యుల మద్ధత్తు ఏ మేరకు వుంటుందో ఏ మేరకు వుండదో అనే అంశం చర్చనీయాంశంగా వుంది॰ దానిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి॰ ఏది ఏమైనా వారికి పట్టినట్టు లేదు – యీ రాష్ట్రం ఏమైపోయినా సరే – ఒక సామెత గుర్తుకు వస్తున్నది – నిండా మునిగిన వారికి చలి వుండదని – పీకల దాకా మునిగి పోయాము, యీ రాష్ట్రం యొక్క పరిస్థితికి సంబంధించి – కారణం ఎవరైనా గాని – 44 యియర్స్ ఆఫ్ రూల్ యింక్రూడింగ్ దేర్ రూల్ – ఇవాళ మనకున్న పరిస్థితిని గమనములోకి తీసుకుంటే రాష్ట్రములో ఆర్థిక రాజకీయ, సాంఘిక పరిస్థితులు ఎట్లా వున్నవి? వివిధ వర్గాల ప్రజల జీవన పరిస్థితులు ఎట్లా వున్నవి, వాటిని మెరుగుపరచడానికి ఏమి చేయాలనే అంశాలు చర్చించడానికి బదులు వేరే రకమైనటువంటి పరిస్థితిలో మనము వున్నాము॰ ఇది ఎవరిని అగౌరవపరచడానికి అనడం లేదు॰ రోశయ్య గారి లాంటి వారు హ్యామర్‌గా తీసుకుంటారని భావిస్తున్నాను॰ పుష్కరాలు కూడ జరిగినవి, ఎక్కువ మంది పుష్కరాలలో మునిగి వచ్చిన తరువాత అసలు చలి లేదేమోననే అభిప్రాయం నాకు కలుగుతున్నది॰ పోతే యీ బడ్జెటును ఏ బ్యాక్‌గ్రౌండ్‌లో ప్రవేశపెట్టారనేది రెండు నిమిషాలు మనవి చేయాలి॰ సెంట్రల్ బడ్జెటును అధికారములోకి వచ్చినటువంటి పి॰వి॰ నరసింహారావు గారి మైనార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది॰ ఎనిమిదవ ప్లానీకు గోచ్ అన్నారు, వచ్చే సంవత్సరం మాస్టారేమో – దానిని వార్షిక ప్రణాళికగా చూడమన్నారు॰ ఈ సంవత్సరానికి పంచవర్ష ప్రణాళికకు సెలవిచ్చారు॰ ఆ బ్యాగ్‌గ్రౌండ్‌లో ప్రవేశపెట్టిన దానిని రాజీవ్ గాంధీ గారికి అంకితం యిచ్చారు॰ రాజీవ్ గాంధీ గారు అంటే, వారికే కాదు – ఆయన ఒక దేశ నాయకుడు, ఆయన చనిపోయిన తీరుకు, ఆయన హత్య గావించబడినందుకు, వారే గాదు మేము కూడ బాధ పడ్డాము – ఎవరికైనా కష్టాలు, నష్టాలు వస్తాయి భవిష్యత్తులో అనే వుద్దేశముతో – ఆయన గారికి అంకితం యిచ్చారు॰ ఆ బడ్జెటు బ్యాగ్‌గ్రౌండ్‌లో మన బడ్జెటును ప్రవేశపెట్టారు॰ ఆ కన్‌సేషన్స్ మన మీద ప్రయోగించబడుతున్నాయి॰ రాజీవ్ గాంధీ గారు బ్రతికి వున్న రోజుల్లో ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారు? మేము అధికారములోకి వస్తే 1990 జూలైలో వున్న ధరలకు దేశాన్ని తీసుకువస్తాము, ధరలు తగ్గిస్తాము, జీవనవ్యయ సూచికలో అటువంటి మార్పులు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు॰ వారు పెట్టిన బడ్జెటులో గాని వీరు పెట్టిన బడ్జెటులో గాని 1990

మూలే నాటి ధరలను – దృష్యోల్బణం దృష్టిలో పెట్టుకొని – తీసుకువచ్చే ప్రయత్నం చేశారా? అక్కడ జరుగలేదు, దాని కన్సేప్షన్స్ యిక్కడ వుంటాయనే దానిలో అనుమానం లేదు॰ అట్లాగే కోటి వుద్యోగాలు యిస్తామన్నారు॰ కోటిలో పదియవవంతు మన రాష్ట్రానికి రావాలి॰ దేశములో 70 కోట్ల జనాభా వుంటే మనము ఏడున్నర కోట్ల జనాభాకు వచ్చాము॰ అంటే పది లక్షల వుద్యోగాలు యివ్వాలి॰ ఆరు నెలలు గడిచిపోయినవి, అంటే 5 లక్షలు వచ్చి వుండాలి॰ ఇంకొక ఆరు నెలల్లో 5 లక్షలు రావాలి॰ ఇంతకు పూర్వం యివ్వకపోతే మొత్తం పది లక్షల వుద్యోగాలు రావాలి॰ అందుకని చెప్పే మాటలకు ఆచరణలో చేతలకు యీ బడ్జెటు మాస్కే సంబంధం లేదనే విషయం అర్థం అవుతుందని మనవి చేస్తున్నాను॰ రాజీవ్ గాంధీగారికి అంకితం చేసిన బడ్జెటును దృష్టిలో పెట్టుకోకుండా ధరలు పెరగడం కొరకు రూపాయ విలువను 20 పర్సంటు తగ్గించారు॰ మనది మరింత బక్కచిక్కిన రుపాయ అయిపోయింది॰ వారు అనవమ్చు ముఖ్యమంత్రిగా – ఆర్థిక మంత్రిగా వున్ననాటి కంటే యిప్పుడు యింకా 8 కోట్ల ఎక్కువగా ప్రణాళికలో చేర్చామని – సంతోష రెడ్డిగార్నైనా ముఖ్యమంత్రిగార్నైనా అట్లా సమాధానం యివ్వవచ్చు॰ కాని ఆరు నెలల క్రితము వున్న రూపాయ విలువ యివాళ వున్న రూపాయ విలువ ఒకటి కాదు, అది అందరికి తెలుసు॰ మన హౌస్‌లో వున్న కేంటీన్‌లో కాఫీ ధర మూడు రూపాయలు వుంది॰ మనం ఎక్కడికి పోతున్నాము? ఇంత బక్కచిక్కిపోయిన రూపాయల బడ్జెటును యీ రోజు సంతోషరెడ్డిగారు ప్రవేశపెట్టారు॰ బ్యాగ్రౌండ్ పేపర్. మరొక అంశం మనవి చేయాలి॰ మన దేశము చాలా కష్టాల్లో వుంది॰ దాదాపు 60 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టాము వేస్ అండ్ మీన్స్ కొరకు తాకట్టు పెట్టి వుండవమ్చు కాని ఆ బ్యాగ్రౌండ్‌లో వారి కనుసన్నలలో నడువాలి గాబట్టి, 8వ ప్రణాళిక రూపురేఖలు దిద్దుకోలేదు గాబట్టి ఫైనాన్స్ కమీషను యిచ్చిన దారులలో నడువాలి గాబట్టి యీ బడ్జెటు ఏ రకంగా వుంటుందనే అంశాన్ని ఒకసారి పరిశీలిస్తే స్పష్టంగా అర్థం అవుతుంది॰ సరే ఆ బ్యాగ్రౌండ్ వదిలి పెట్టండి॰ జనార్థనరెడ్డిగారు అధికారములోకి వచ్చిన తరువాత, నాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని చెప్పారు॰ ఆ చేతలు ఏమిటో ఆ మాటలు ఏమిటో అనేది ఒకసారి మనవి చేయాలి॰ వీరు ఆనాడు ఆర్థిక మంత్రిగా ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెటును ప్రవేశపెట్టారు॰ మార్చి నాటికి 5,028 మె॰వి॰ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని యీ రాష్ట్రములో సాధిస్తామన్నారు॰ ఇరిగేషన్‌లో కూడ చాలా ప్రాజెక్టులు తడిమి ఇందిరాగాంధీగారిని తలచుకొని – చాలా కాలం క్రితం ఆమె చనిపోయింది – నల్లగొండ, వరంగల్, కరీంనగరం జిల్లాలో అనావృష్టికి గురి అవుతున్న ప్రజల యొక్క ఆశలు నెరవేర్చడానికి శ్రీరాంసాగర్ హై లెవల్ ఫ్లడ్ కెనాల్‌ను – ఆమె అధికారములో వున్నప్పుడు ప్రామిస్ చేసారని – ఆయన ఆనాడు తన బడ్జెటు ప్రసంగములో, స్వర్గీయ ఇందిరా గాంధీ గారి ఆశేస్సులు అందుకున్న యీ ప్రాజక్టును సత్వరమే అమలుజరపడానికి ప్రభుత్వము కృషి చేస్తుందని చెప్పారు॰ ఈ బడ్జెటులో దీని గురించి ఏమైనా కన్సీస్తుందేమోనని చూశాను– ఎందుకంటే నిన్న మొన్న సదస్సులు చేస్తున్నారు॰ యీ మూడు జిల్లాల శాసన సభ్యులు అన్ని పార్టీల వారు కలిసి॰ ఈ మూడు జిల్లాల సభ్యులు సదస్సులు చేసి శ్రీరాంసాగర్ హైలెవల్ ఛానల్ ద్వారా గోదావరి నీరు ఏమైనా ఉపయోగించుకోడానికి అవకాశం వుంటుందా లేదా అనే అంశం మీద అందోళన చెంది ప్రసంగాలు చేసుకుంటున్నారు॰ దాని గురించి దీనిలో ఒక్కమాట లేదు, ఒక్క రూపాయ కూడ కేటాయింప లేదు యీ బడ్జెటులో॰ అట్లాగే

అనాడు వారు చెప్పినటువంటి మాటలు – రాష్ట్రములో సాగు భూమిలో [illegible] ప్రాంతములో వుంది, వాటర్ షెడ్ ఏరియాలో వుంది, మేము అధికారములోకి వచ్చాము. భూముల ఉత్పాదన శక్తిని పెంచడానికి యీ ప్రభుత్వం ప్రాధాన్యత యిస్తుందని ఇవాళ ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు నేను అడుగుతున్నాను. కరువు కాటకాలకు, అనావృష్టికి గురి అవుతున్న రాయలసీమ, తెలంగాణ ప్రాంతములోని మెట్ట ప్రాంతాలకు, ఆంధ్ర ప్రాంతములోని వెనుకబడిన ప్రాంతాలకు, వాటర్ షెడ్ ప్రోగ్రాములకు యీ బడ్జెటులో ఏమి ప్రాధాన్యం యిచ్చారు, ఎన్ని కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రాధాన్యం యిచ్చారు, దయచేసి సెలవు యివ్వండి. 60 పర్సంటు వున్న మెట్ట ప్రాంతానికి సేద్యం కొరకు ఏ రకంగా సేద్యపు సప్లయి చేసి ఉత్పత్తి పెంచడానికి మీరు ప్రయత్నం చేస్తున్నారనే అంశం గురించి ఆలోచిస్తే, మీది మాటల ప్రభుత్వం, చేతల ప్రభుత్వం కాదనే అందరికీ అర్థం అవుతుంది అట్లాగే గ్రామీణ మంచి నీటి సరఫరా గురించి పెద్ద మాట చెప్పారు – అడ్డిక్ట్ మినిస్టర్ ముఖ్యమంత్రిగారు – అనాడు 91-92 బడ్జెటులో 58 కోట్లు, కేటాయించి మరో 30 గ్రామాలకు రక్షిత మంచినీటి పథకాలను ఎక్స్‌టెండ్ చేస్తామని చెప్పారు ఇరవై నాలుగు అయిపోయింది. ఎన్ని గ్రామాలకు యిచ్చారు? నారు తెలియదు. [illegible] రాబోయే ఆరు నెలల్లో 800 గ్రామాలకు రక్షిత మంచినీటి [illegible] లేదా? ఇది మాటల ప్రభుత్వమో చేతల ప్రభుత్వమో ఒకసారే [illegible]

పోతే విద్య గురించి ఒక పెద్ద మాట చెప్పారు రాష్ట్రములో వున్న నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా చేయడానికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు ఇదాని తరువాత అదే పనిమీద ముఖ్యమంత్రిగారు డిల్లీకి వెళ్ళారు – విద్యా కమీషన్‌కు అయిన ఛైర్మన్ – మాతో చెప్పి వెళ్ళారు. ముఖ్యమంత్రిగారు అనాడు చెప్పిన మాట 91-92 నాటికి 11 జిల్లాలలో నూటికి నూరు పాళ్ళు అక్షరాస్యతను సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారముతో ఒక నిధానం రూపొందించి అమలు జరుపుతుందని చెప్పారు. ఈ [illegible] 91-92 వరకు అంటే మూర్ఖ నాటికి నూటికి నూరు పాళ్ళు అక్షరాస్యత గావాలని కొరకు బడ్జెటులో ఖర్చు పెడుతున్నారా కేంద్ర ప్రభుత్వ సహాయంతో – నాకు తెలుసు [illegible] వరకు యిప్పటి వరకు ప్రచారం చేశారు డబ్బు కర్చుపెట్టినారు. శిక్షణ చేయడం వల్ల కష్టపడే కార్యకర్తలను, జిల్లా కలక్టర్లను అక్షరాస్యులుగా చేసి వారిని వెనుకబడిన ప్రాంతపరిచి మాట్లాడండి లేదు అరు నెలలు [illegible] [illegible] నూటికి నూరు పాళ్ళు అక్షరాస్యత వచ్చే రకంలో ఎన్నాళ్ళు [illegible] [illegible] నాకు తెలిసినంతవరకు ఇప్పుడు [illegible] – కరీంనగర్‌లో పిలిచారు సెగోషియేషన్స్ కొరకు – [illegible] మరొకసారి గుర్తు చేయవలసిన అవసరం [illegible] మాట చెప్పారు. లోన వున్న అభిప్రాయాలు వేరు బయట [illegible] వర్ణించిన అంశం వేరు, రేపు చెప్పే అంశం వేరు. [illegible] వున్నవి వదిలి పెట్టండి ఎప్పటి అనాడు చెప్పినట్లే ముగిస్తాను. [illegible] గ్రామ సభల ద్వారా బహిరంగ విచారణ ద్వారా 11 లక్షల 22 వేల కుటుంబాలకు దొంగ ఆకుపచ్చ కార్డులు పొందే అర్హత వుందని తేలింది అని [illegible] బడ్జెటులో చెప్పినటువంటి అంశం అది 11 లక్షల 22 వేల ఆకుపచ్చ కార్డులు ఇవ్వడానికి అర్హతమ

ందనీ లేదండి. ఎక్కువలే ఏమీ లేదు, ఇదే ప్లెనాలిటీ. వీరందరికీ ఆకుపచ్చ కార్డులు ఇచ్చారు అదాయం పరిమితి కూడా పెంచి ఆకుపచ్చ కార్డులు మార్చినవారికి మళ్ళీ ఆకుపచ్చ కార్డులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. శ్రీ పాలడుగు వెంకట్రావుగారు ఎప్పుడు చక్కడి ఉంటారని ఊహించాను. వారు ఎక్కడైనా ఉండి వింటున్నారేమో. అయన కూడా స్పీకరుకు ఆయన ఢిల్లీవెళ్ళి 4 వేల షాపులు ఎక్కువ పెడతామని చెప్పారు ఆకుపచ్చ కార్డులు ఇచ్చేబదులుపంటి కార్యక్రమం కొనసాగుతున్నదా? ఇవ్వలేమని చెప్పారని మేము అనుకున్నాము. మేమే చాలాచోట్ల కలెక్టర్లను, ఎమ్.ఆర్.ఓలను అడుగుతున్నాము. ఇప్పుడు ఆ పిలుపు లేదని అంటున్నారు, కార్డులు ప్రింటు చేయలేదని అన్నారు. ఎటు పోతున్నది? మీ మాట ఏమిటి, మీ చేతలు ఏమిటి, మీ ఆచరణ ఏమిటని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. మాటలకు, చేతలకు ఉన్నటువంటి పొంతన చూడండి. మాది మాటల ప్రభుత్వం కాదు, పని చేసే ప్రభుత్వం అని చెప్పారు. పని చేసే ప్రభుత్వం 6 మాసాల కాలంలో ఏమి పని చెసిందనే అంశం ఈవేళ చర్చించడానికి ప్రయత్నం చేస్తున్నాము. అట్లాగే తెలుగు దేశం ప్రభుత్వం ఇళ్ల స్థలాల నేకరణమీద బ్యాన్ పెట్టింది. మీరు వచ్చి లిఫ్ట్ చేసారు, డాక్టరు చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు లిఫ్ట్ చేసారు. మేము ధన్యవాదాలు చెప్పాము. కనీసం ఒక దశాబ్దం తరువాత – ఇప్పుడైతే ఒక పుష్కరం తరువాత అయినాసరే పేద ప్రజలకు లేనిపోట్ల ఇళ్ల వస్తాయి, ఇళ్ల స్థలాలు వస్తాయని ఆశించాము. ఈ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత 1991-92కు ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటులో 35 కోట్లు పెట్టారు. ఇళ్ల స్థలాలు లేనిపోట్ల ఇళ్ల స్థలాలు ఇస్తామని చాలా పెద్దపెద్ద మాటలు చెప్పారు. మీ ప్రభుత్వం వచ్చి నవంబరుకు 2 సంవత్సరాలు గడిచిపోతున్నది. మీతోబాటు ఈ శాసనసభ వయసు 2 సంవత్సరాలు గడిచి పోతున్నది. నా నియోజకవర్గంలో ఒక్క ఇళ్ల స్థలం కూడా ఇవ్వలేదు. గడచిన రెండు సంవత్సరాల నుంచి నేను అడుగుతున్నాను. బ్యాన్ లిఫ్ట్ చేసారు, అది మంచిదే. 35 కోట్లు ఇచ్చారు. అదీ మంచిదే. కాని ఈడబ్బు ఎక్కడికి పోతున్నది?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అప్పులు కట్టవద్దా?

శ్రీ పి. నాగేశ్వరరావు:– మీరు అది చెప్పలేదు. మేము బ్యాన్ ఎత్తివేసామని అన్నారు. అటువంటప్పుడు బ్యాన్ ఎందుకు ఎత్తాలి? What is the meaning of lifting the ban? మేము పాత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తున్నామని ప్రజల ముందుకు వెళ్ళి చెబితే మీ ముఖాలు ఏమైనా బాగుంటాయేమో. ప్రజలు ఎప్రిషిచేట్ చేస్తారు. The people will appreciate if you lift the ban. ఇది ఎలాట్ చేస్తున్నామని బడ్జెటు ప్రసంగంలో ఆనాటి ముఖ్యమంత్రిగారు చెప్పారు. నేను అడుగుతున్నాను. అపోజిషన్ లీడరుగా అర్థిస్తున్నాను. ఆనాడు పాండవులు 5 ఊళ్ళు అడిగారు, నేను 5 గ్రామాలను అడుగుతున్నాను. ఒక్కొక్క శాసనసభ్యునికి 5 గ్రామాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారా? మీరు సమాధానం చెప్పండి. మాటలకు చేతలకు పొంతన లేనటువంటి ప్రభుత్వం ఈ బడ్జెటును ప్రవేశ పెట్టిన అంశాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. మీరు పబ్లిక్ మీటింగ్సులో, మీటి చాలా పెద్దపెద్ద మాటలు చెబుతున్నారు. మేము పేద ప్రజలకోసం పుట్టాము, అణగారిన ప్రజలకోసం అనేక పథకాలు అమలు జరుపుతున్నాము

అని ముఖ్యమంత్రిగారి దగ్గరనుంచి శ్రీమతి లక్ష్మీదేవిగారి వరకు చెబుతున్నారు. మీ
అగౌరవంగా చెప్పడం లేదు॰ ఛీఫ్ మినిస్టరుగారి దగ్గరనుంచి సోషల్ వెల్ఫేరు మినిస్టరు
వరకు మేము బడుగు ప్రజల ఉద్ధరణకోసం ఉన్నాము అని ఉపన్యాసాలు చెబుతున్నారు॰
నేను అడుగుతున్నాను॰ ప్రధానమంత్రిగారి ఉరిలో – వంగరలో లాండు బ్లెటకు వచ్చింది
కదా॰ పాపం, ప్రధానమంత్రి శ్రీ పి॰వి॰ నరసింహారావుగారి దొరపాటు ఏమీ లేదు॰ 925
ఎకరాలు ఆనాడు సీలింగులో ఎక్స్‌ట్రా ఉంటే అయన సరండరు చేసామని చెప్పారు॰ అది
1973వ సంవత్సరం॰ ఈవేళ 1991 సంవత్సరం॰ 18 సంవత్సరాలు అయిపోయింది॰
దానిని బడుగువర్గాలకు పంచడానికి మీకు ఏమి అభ్యంతరం వచ్చింది? సరండరు చేసిన
భూమిని పంచడానికి మీకు ఏమి అభ్యంతరం వచ్చింది॰ మొన్న ముఖ్యమంత్రిగారు
చెప్పారు॰ అది తెలిసిన తరువాత మేము ఆగమేఘాలమీద ఆ భూములన్నీ పేద ప్రజలకు పంచి
పెడతాము, అగే సమస్య లేదని చెప్పారు॰ Are you committed to this బడ్జెటులో
ఖర్చు చేయడానికి ఏమ్మైనా ఒక్క రుపాయి అయినా ఉందా? ఏమ్మైనా ఒక్క మాట అయినా
ఉందా? అధ్యక్షా, మీద్వారా మేము పదేపదే అడుగుతున్నాము॰ అది మా కంఠశోషగా
ఉంటున్నది అంతే॰ సుప్రీం కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది లేటెస్టుగా, ఒక ఇస్యూలో
సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది॰ దాని ప్రకారంగా అయినా సరే కోర్టు లిటిగేషనులో
ఉన్నటువంటి కేసులను – చట్టానికి సరవణచేసి 6 లక్షల ఎకరాలు పంచడానికి ఏమైనా
ప్రయత్నం చేస్తారా? మీకు ఆ చిత్తశుద్ధి లేదు॰ మేము చాలా బాధతో ఈ విషయాన్ని
మనవిచేయవలసిన అవసరం ఉంది॰ అట్లాగే వివిధ వర్గాల ప్రజలు ఉన్నారు॰ బడుగు
వర్గాల ప్రజలు ఉన్నారు; వీవర్సు ఉన్నారు॰ వీవర్సు మొన్న సభను పెట్టుకుంటే ఈ
హౌసునుంచి అన్ని పార్టీలవారు వెళ్లారు॰ వారికి ఏమి సహకారం చేస్తారు? శ్రీ రోశయ్య
గారి నియోజకవర్గంలో వీవర్సు ఎక్కువమంది ఉన్నారు॰ వారి పరిస్థితులు ఏమిటి?
లక్షలాదిమంది ఫిషర్‌మెన్ ఉన్నారు, వారి పరిస్థితులు ఏమిటి? టూడీటాపర్సు ఉన్నారు, వారి
పరిస్థితులు ఏమిటి? 6 వేల మంది క్యాల్‌ఫ్లెడ్ టీచర్సు కోసం దెబ్బలాడినట్లు కాదు॰ ఈ
వర్గం మాసినా లక్షలలక్షలు ఉన్న ప్రజలకోసం మీరు ఈ బడ్జెటులో పొందుపరచిన
వంటి అంశాలు ఏమిటి? వారి జీవన పరిస్థితులు ఎట్లాగ మెరుగవుతాయి? ఎట్లాగ ఈ
దారిద్ర్య రేఖ నుంచి వారిని ఒడ్డున పడవేయడానికి ప్రయత్నం చేస్తారు? నాకు తెలిసి
మేరకు అటువంటి ప్రయత్నం లేదు॰ బడుగు వర్గాలకు, బలహీన వర్గాలకు చేతివృత్తుల
వారికి ఈ బడ్జెటులో మీ కేటాయింపులు నామమాత్రమని మనవిచేస్తున్నాను॰ అభినవ
జీవులు, కార్మలో తిరగడానికి సరిపోతాయి తప్ప క్రిందకు వెళ్లినప్పటికి ఆ ఒడిపోతల
రూపాయి కూడా పోని అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలి॰ ఈ పరిస్థితిలలో బడ్జెటుయొక్క
సారాంశం ఏమిటంటే గతంలో శ్రీ రోశయ్యగారు ఫ్లెనాన్సు మినిస్టరుగా ఆదాయం
చెందుతూ మనకు ఈ రెవిన్యూ లోటు పెరిగిపోతున్నది, అదే ప్రమాదకరమని చెప్పారు
మేము కూడా చెప్పాము – ఇది డేంజరస్ ట్రెండ్ అని॰ ఇది రాష్ట్రానికి మంచిది కాదు,
దేశానికి కూడా మంచిది కాదు॰ రెవిన్యూ లోటు ఉండడానికి వీలులేదని మేము ప్రయత్నం
చేస్తామని చెప్పారు॰ కాని 2 సంవత్సరాల తరువాత ఏ పరిస్థితికి వచ్చాము మనం॰ ఆ
రెవిన్యూ లోటు ఇంకా పెరుగుతున్నది॰ 562 కోట్ల రెవిన్యూ లోటుకు ఈ రాష్ట్రాన్ని మీరు
తీసుకొని వచ్చారు మీ అధికారంలో॰ మీరు అనవమ్మ – వారు 7 సంవత్సరాలు పరిపాలించా
రని॰ అది పాతపడి పోయింది॰ ప్రతిసారీ అనుకుంటే ఫలితం లేదు కదా॰ ఈ మధ్యలో

ప్రజలు కూడా అనేక సందర్భాలలో తీర్పు ఇస్తున్నారు. 2 సంవత్సరాలు అయిన తరువాత ఈ రెవిన్యూ లోటు తగ్గించడానికి మీరు చేసినటువంటి స్కూలమ్మైన ప్రయత్నం ఏమిటి? ఏ మేరకు తగ్గించారు? నాకు తెలిసినంతవరకు ఆ రెవిన్యూ లోటు పెరుగుతున్నది. ఏ మేరకు తగ్గిస్తారు? రెవిన్యూ లోటు పెరుగుతున్నది. బడ్జెట్ లోటు చూసినట్లయితే, అనాడు ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూసినట్లయితే 247 కోట్ల రూపాయలు లోటుతో ప్రవేశపెట్టారు. యిది పాత మాటే. సామెతలు చెప్పి మిమిగించవలసిన అవసరం లేదు. రోశయ్య గారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు చెప్పారు. భీఫ్ మినిస్టరు గారూ చెప్పారు. పన్నులు వేయము, వొడుపు చేస్తాము, రావలసిన బకాయిలు వసూలు చేస్తామని ఈ మాటలు ఎప్పుడూ చెబుతూనే ఉన్నారు. అధికారులు మీకు వ్రాసి యిస్తూ ఉంటారు. మీరు అవే మాటలు చెబుతూ ఉంటారు. సంతోషరెడ్డి గారూ అవే మాటలు చెబుతారు. ఏ విధముగా లోటును పూర్తి చేస్తారు? 44 ఏండ్ల తరువాత కూడా యివే మాటలు చెబుతున్నారు. మీరు గాని, వారు గాని ఈ లోటును పూడ్చారా? పూడ్చలేదు. పైగా పన్నులు భారము పెంచారు. పాలధర పెంచారు. పిల్లలు చదువుకునే పుస్తకాల ధరలు పెంచారు. అధ్యక్షా, తమరు కూడా కొంటున్నారు. మేము కూడా కొంటున్నాము. పన్నులు భారము వేయకుండా మీరు ఏవిధముగా పూడ్చుతారు? మీ దగ్గర ఉన్న స్కెంటిఫిక్ పద్ధతులు ఏమిటో చెప్పండి. Come out with facts. You are shying and fearing to present the real Budget. దమ్ములేదని అర్థము అవుతున్నది. దమ్ము అనే మాట అన్‌పార్ల మెంటరీ అయితే ధైర్యము లేదని అంటున్నాను. మీరు పన్నులు ఆర్డినెన్సులు ఇస్యూ చేసి పెంచుతారు. మీరు బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాలు కూడా ఖర్చు పెట్టని పరిస్థితులు ఉన్నాయి. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్ గురించి 50 కోట్ల రూపాయలు కేటాయించారు. కాని అందులో 7 కోట్ల రూపాయలే ఖర్చు పెట్టారు. యిక్కడ అప్పటి ప్రభుత్వము ఎవరిది అనేది కాదు అంశము. బడ్జెట్‌లో కేటాయించిన దానికి శాంక్షిటిటీ పోతున్నది. ఓటు చేస్తారా లేదా – చేస్తారు, లేదు అది వదలిపెట్టండి. బడ్జెట్‌లో కేటాయింపులకు శాంక్షిటిటీ లేకుండాపోతే అభివృద్ధి పథకాలు ఏ విధముగా జరుగుతాయి? మీరు ఏ పద్ధతిలో ప్రయాణము చేస్తున్నారు? దానిని బట్టి ప్రజల రీయాక్షను ఉంటుంది. యిక్కడ కాంగ్రెసు ప్రభుత్వము అధికారములోనికి వచ్చింది. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వము అధికారములోనికి వచ్చింది. విద్య, పరిశ్రమలు ప్రయివేటీకరణ అని అంటున్నారు. మీరు ఏ సూత్రము మీద చేస్తున్నారు. ఆ విషయం చెప్పడం లేదు. మాలో డిబేట్ పెట్టారా? భారీ పరిశ్రమల మంత్రిగారికి నాకు ఈ సభలో వర్బ జరుగుతూ ఉంటుంది. ప్రతి దానికి ప్రయివేటీకరణ, నేషనలైజేషను అని అంటూ ఉంటారు. ఏ మేరకు చేస్తున్నారు? మీకు ఏదైనా లాలూచీ ఉందా? మీరు ఈ విషయంలో యితర పార్టీల నాయకులను పిలిచి ఈ విషయాల మీద ఎప్పుడైనా చర్చించారా? మీరు హయ్యరు ఎడ్యుకేషను యివ్వలేమని అంటున్నారు. ఎటిమెంటరీ ఎడ్యుకేషనే యివ్వగలుగుతుంది అని చెబుతున్నారు. ఇంజనీరింగు కాలేజీలు, మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణ చేస్తామని అంటున్నారు. దీని వెనుక ఉన్నటువంటి నిజమైన వాస్తవ పరిస్థితులు ప్రజలకు చెప్పాలి. లేకపోతే మీకు అపవాదు వస్తుంది. విద్య, పరిశ్రమల విషయంలో ప్రయివేటీకరణ ఎక్కడికి దారి తీస్తుంది. లీవ్స్ అండ్ బౌండ్సు అని అంటున్నారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి షరతులు క్రింద కేంద్ర ప్రభుత్వము పని చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ పరిస్థితులే రావచ్చు. లాభసాటిగా ఉన్నటువంటి

పరిశ్రమలను మాత్రము ప్రయివేటు వ్యక్తుల పరము చేయవద్దు॥ పాల్వంచలో ఏ॥పి॥స్టీల్ ఫ్యాక్టరీ పయివేటుపరము చస్తామంటే ఏడు సంవత్సరాల క్రితము నేను, అప్పుడు రోశయ్యగారు తీర్మానము పెట్టి ఆపుచేశాము॥ ఈనాడు మీ ప్రభుత్వము వచ్చింది॥ మరల ఆలోచనచేస్తున్నది మరల ఈనాడు దానిని ప్రయివేటీకరణ చేస్తామని అంటున్నారు॥ ఎ॥పి॥యస్॥ఇ॥బి॥కి రెండున్నర కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నవి॥ బకాయిలు యిప్పించి నడిపించే దానికి ప్రయత్నం చేస్తారా లేదా? మూత పడిన మిల్స్ విషయములో ఏమి చేస్తున్నారు॥ అరమరికలు లేకుండా చెప్పండి॥ చిత్తశుద్ధి ఉంటే ఉన్న విషయాలు బయటపెట్టి మేము పని చేయించకలేకపోతున్నామని చెప్పండి॥ షేర్స్ దామాషా పద్ధతిలో అమ్మించడానికి సిద్ధముగా ఉన్నామని చెప్పండి॥ మేము ఏడ్చినా అడిగితే డిస్ఇన్వెస్ట్మెంట్, ఇన్వెస్ట్మెంటు అని అంటారు॥ అనంతపురం జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతములో స్టీల్ ప్లాంటు పెట్టడానికి వాటరుషెడ్ ఏరియాలో పెడదామని, అయ్యా మాకు సహాయం చేయండి అని అడుగుతూ ఉంటే మా దగ్గర డబ్బు లేదు, డిస్ఇన్వెస్ట్ చేయిస్తాము, ఎక్కడ్నైనా తరువాత ఇన్వెస్ట్ చేయించుతామని చెప్పారు॥ డిస్ఇన్వెస్ట్ ఎక్కడ చేస్తారు? ఇన్వెస్ట్ ఎక్కడ చేస్తారు? ఏమిటి ప్రయివేటీకరణ యొక్క ఉద్దేశ్యము? లేప్స్ అండ్ బౌండ్స్ లేకుండా గేట్స్ ఎత్తి వేస్తారా? లేకపోతే మీకు రేషనల్ థింకింగ్, సైంటిఫిక్ అవుట్లుక్ ఉందా? ఉంటే దానిని బయటపెట్టవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను॥ నేను ఒక్కొకపద్దు క్రింద రెండు నిముషాలు మాట్లాడడానికి ప్రయత్నం చేస్తాను॥ ఇరిగేషను గురించి 304 కోట్ల రూపాయలు కేటాయించారు॥ లాస్ట్ ఇయరు కంటె ఎక్కువ కేటాయించారు॥ నేను కూడా ఏక్సెప్ట్ చేస్తున్నాను॥ కాని తెలుగు గంగ, శ్రీరాంసాగరు, శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, శ్రీశైలం రైట్ కెనాల్, గాలేరి॥ –నగరి, హంద్రి – నగరి యివి కూడా పగులబడి పోస్తామని చెప్పినారు, యిదివరలో చీఫ్ మినిస్టరుగా ఉన్నవారు జూరాల ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు॥ పెన్నా – అహోబిలం రిజర్వాయరు పూర్తి చేస్తామన్నారు॥ నేను కూడా అక్కడకు పోయి చూసి వచ్చాను॥ కాలువలే లేవు, నీళ్లు ఎక్కడ ప్రవహిస్తాయి॥ కాని యివన్నీ పూర్తి చేయడానికి మీరు కేటాయించిన కేటాయింపులు ఏ మేరకు సరిపోతాయి॥ ఇందిరాగాంధీ కరీంనగరు, వరంగల్, నల్గొండ జిల్లాలకు నీరు అందిస్తాము అని చెప్పారు॥ ప్లడ్ లెవల్ ఛానల్ దీని కోసము ఆలోచిస్తామన్నారు? ఎది ఎక్కడ॥ 80 టి॥యం॥సి వాటర్ డ్రెవరు, అయితే కదా కృష్ణా వాటరు వచ్చేది॥ అంజయ్య గారు రాయి వేశారు॥ రామారావుగారు రాయివేశారేమో నాకు తెలియదు ఎవరు రాళ్లువేసినా పరిస్థితి అదే॥॥॥॥ వంశధార, వెలుగోడు గురించి చెప్పలేదు॥ దిండి ప్రాజెక్టు సంగతి ఏమిటి? జి॥ఓ॥ యిచ్చారు॥ జి॥ఒ॥ కాపీ మీకు పంపుతాను అధ్యక్షా॥ జి॥ఒ॥ యిచ్చిన తరువాత 1991-92 ప్లానులో పెడతామన్నారు॥ జి॥ఒ॥కు దీనికి సంబంధము లేదు॥ రెండు కోట్ల రూపాయలు కావచ్చు॥ మీరు కేటాయించినటువంటి బడ్జెట్ రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు॥ శ్రీరాం సాగరులో సిల్ట్ బాగా పెరిగింది॥ సిల్ట్ 20 అడుగుల వరకు పెరిగింది॥ టెయిల్ ఎండ్ లాండ్స్ విషయంలో ప్రాబ్లెమ్స్ అట్లాగే ఉన్నాయి॥ అధ్యక్షా, నీటి సమస్య గురించి ప్రజలు, రైతులు కూడా చెబుతూ ఉంటారు॥ ఈ ప్రాబ్లెమ్స్ సాల్వ్ చేయడానికి డబ్బులు కేటాయించలేదు॥ నాగార్జునసాగరు కెనాల్స్ బ్రీచెస్ పడుతున్నాయి॥ కోట్ల కొలది రూపాయలు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది॥ బడ్జెట్లో కేటాయింపులు వీటి గురించి లేవు॥ ఏ ప్రభుత్వమైనా 20 కోట్లు, 30 కోట్లు రూపాయలు ఎక్కువ పెట్టామని చెప్పడము

వలన లాభం లేదు॥ ఈ ప్రభుత్వము ఇరిగేషను పొటెన్షియల్ పెంచడానికి ప్రత్యేకంగా ఏమీ చేయలేదని నేను అభియోగం చేస్తున్నాను॥

పవర్ 5028 మెగావాట్స్ మార్చి నెలాఖరుకు ఉత్పత్తి సాధిస్తామని అన్నారు॥ మే నెల ఏమి చేశారో మనకు తెలుసు॥ 419 కోట్ల రూపాయలు ఇందుకు బడ్జెటులో కేటాయించారు॥ 250 గ్రామాలను విద్యుదీకరణ చేస్తామని అన్నారు॥ అట్లాగే పవర్ ట్రాన్స్ మిటర్ లైన్స్ గురించి మీరు చెప్పారు॥ 149 సబ్‌స్టేషన్స్ కొత్తవి మీరు పెడతామని అన్నారు॥ ఆరు నెలలు అయిపోయింది॥ ముఖ్యమంత్రిగారు ఆర్థిక మంత్రిగా వున్న సమయంలో చెప్పిన మాటలను సభ దృష్టికి తెస్తున్నాను॥ మీరు ఆర్థిక మంత్రిగా వచ్చిన తరువాత, ఈ 6 నెలల్లో ఎన్నింటిని పెట్టారు? నా నియోజక వర్గమునకు సంబంధించి ఒక 33 కె॥వి॥ సబ్‌స్టేషన్‌ను అడిగాను॥ పెద్దవి ఏమీ అడుగలేదు॥ 149లో ఈ ఆరు నెలల్లో ఎన్ని కడతారు? ఎన్ని ట్రాన్స్‌మిషన్ లైన్స్ కడతారో ఆలోచన చేయండి॥

ఎప్పుడూ లోడు ట్రబుల్ వుండనే వుంది॥ లక్ష పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్స్ ఇస్తామని అన్నారు॥ ఇచ్చారా? చెన్నారెడ్డిగారు వున్నప్పుడు, వారు మమ్ములను పిలిచి, ఇర్రెగ్యులర్ హార్స్ పవర్‌ను రెగ్యులరైజ్ చేస్తామని అన్నారు॥ ఒక మంచి నిర్ణయం చేశారు॥ మేము కూడా మంచి ప్రచారము చేశాము కూడా॥ ఎన్నింటిని రెగ్యులరైజ్ చేయడానికి ప్రయత్నము చేశారని అడుగుతున్నాను? ఈ బడ్జెటు కేటాయింపులద్వారా నల్గొండ, వరంగల్, చిత్తూరులలో ఎక్కడయినా సరే ఎన్ని రెగ్యులరైజ్ చేశారో చెప్పండి? నాకొకటి భయం వేస్తున్నది॥ వీరుచెప్పే మాటలకు చేసే చేతలకు సంబంధమే లేకుండా పోతున్నది॥ ముద్దనూరు థర్మల్ స్టేషన్‌కు ఎంత కేటాయించారు? విజయవాడ నాలుగవ స్టేజీకి ఎంత కేటాయింపు? విద్యుచ్ఛక్తిని పెంచాలికదా? ఉత్పత్తిని పెంచుతామని ప్రామీస్ చేసారు॥ Our Chief Minister has promised as Finance Minister. ఆరు నెలలయిపోయింది॥ నాకు తెలిసినంతవరకు, మణుగూరు, ఎన్॥టి॥పి॥సి॥ కావాలని ఆందోళన చేస్తున్నాము॥ Nobody is there to listen. లేకపోతే రేపు కంటిన్యూ చేస్తాను వారికి ఇబ్బందిగా వుంటే॥

Mr. Deputy Speaker:- Please finish early. పది నిముషాలు టైం తీసుకోండి॥

శ్రీ పి॥ నాగేశ్వరరావు:- నిన్న 3 గంటల వరకు మమ్ములను కూర్చుబట్టారు॥ మీరు చెప్పే టైం చాలదు॥ విప్ వీరారెడ్డి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను॥ ఇపుడు నాలుగో రోజు వచ్చింది॥ నా మాటలు ఎంతవరకు వింటున్నారోతెలియదు॥ ఇంకా చాలా మంది పెద్దలు మాట్లాడే వారు వున్నారు॥ ఎక్స్‌ట్రా టైంలోనే నాకే అవకాశమిచ్చారు॥ యింకో అర్ధగంటయినా కావాలి నాకు॥

అగ్రికల్చరు మీద చంద్రబాబు నాయుడు గారు చాలా విషయాలు చెప్పారు॥ ఎక్కువ మంది ఆధారమైనది వ్యవసాయము॥ 70 శాతం మంది వ్యవసాయం మీదనే జీవించే వారున్నారు॥ వారి స్థితిగతులను బాగుపరచడానికి, వ్యవసాయాన్ని ఇంప్రూవ్ చేయడానికి

మీ బడ్జెట్‌లో అదనపు కేటాయింపులు ఏమీ వున్నాయి? ముఖ్యమంత్రిగారు అగ్రికల్చర్ అంటే నాకు చాలా సరదాయని అన్నారు. అగ్రికల్చర్ మినిష్టరుగా కూడా వున్నారు. ఇపుడు వ్యవసాయదారులకు అప్పులు ఇవ్వడం లేదు. రిజర్వ్ బ్యాంకు స్పెసిఫికేషన్స్‌ను బట్టి, నాలుగు నెలల వరకు అప్పులు లేవని అన్నారు. చాలా మంది ఎం.ఎల్.ఎ.లు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చారు. నా నియోజకవర్గములో బ్యాంకులు డబ్బులు ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్స్ లేవు. నేషనలైజుడు బ్యాంకులు కూడా ఇవ్వడం లేదు. కారణం న్యూ బడ్జెటు యొక్క బ్యాక్‌గ్రౌండ్. నిన్న ఎరువుల గురించి చర్చించాము. ఉత్పత్తి అధికం చేయడం కోసము – క్రిమి సంహారక మందుల ధరలు పెరగడంవల్ల రైతులు అందోలన చెందుతున్నారు. క్యూలలో నిలబడి లాఠీ దెబ్బలు తింటున్నారు. గుంటూరు జిల్లాలో ఫైరింగ్ కూడా జరిగి, ఇద్దరు రైతు సోదరులు బలిదానమయ్యారు. పరిస్థితి ఎటువైపు పయనిస్తున్నదో తెలియకుండా ఉంది. వ్యవసాయదారుల నడ్డి విరగగొట్టుతున్నారు. రైతే దేశానికి వెన్నెముకన్నారు. లాల్ బహదూర్ శాస్త్రిగారు 'జై జవాన్, జై కిసాన్' అని అన్నారు. రైతులో వెన్నెముక లేదు. రైతు మీద అదనపు భారాలు మోపుతున్నారు. రైతుకు గిట్టుబాటు ధరలు లేవు. మార్కెటింగ్ సౌకర్యాలు – ఆ ప్రక్కన వున్న రామిరెడ్డి గారు మేమిద్దరము కొలీగ్సుమే. నాకన్నా జూనియర్. వారికి మార్కెటు శాఖ వచ్చింది. సంతోషం. వారి పద్దులు ఎంత వరకు? అదనంగా మార్కెట్ సౌకర్యాలు లేవు ఆ రైతుల బావులకు విద్యుద్బంధిక్ కనెక్షన్ ఇచ్చే నాధుడే లేడు. దిక్కుమొక్కు లేదు రైతు దివాలా తీస్తున్నాడు. వారి స్థితిగతులను బాగుచేయడం కోసము [illegible] కేటాయింపులు చాలా తక్కువ చేసింది.

పరిశ్రమలకు గతములో రక్షణ ఇస్తున్నారో ఏమో కానీ, మాకు మాత్రం కొత్త పరిశ్రమలు రాలేదు. లైసెన్స్ విషయంలో డబ్బులతో పని అవుతుందని అంటున్నారు. నేను రాష్ట్రమంతటా తిరుగుతూ వుంటాను. ఎక్కడా కొత్త పరిశ్రమలను తెప్పించిన పరిస్థితి లేదు. పారిశ్రామిక ఉత్పత్తి పడిపోతున్నది. పరిశ్రమలు మూతపడుతున్నాయి.

ఎడ్యుకేషన్ [illegible] అంశాన్ని చెప్పాను. మొత్తం భారత దేశంలో ఎడ్యుకేటెడ్ 36 శాతం, ఇంకా వ్రేలి ముద్రలు వేసేవారు 64 శాతం [illegible] ఎక్కువగా వున్నారు. 2వేల సంవత్సరం నాటికి, ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం వ్రేలి ముద్రలు వేసేవారి సంఖ్య ప్రపంచములో ఎంత వుందో, దానిలో సగం భారత దేశంలో వుంటుందని అన్నారు. ఎడ్యుకేషన్‌లో మీ కేటాయింపులు ఎంత? రంగారావుగారు ఇపుడు ఇక్కడ లేరు. మంత్రిగా అయ్యారు. సంతోషం. 58 మంది మంత్రులకు ఇక్కడ పది మంది మాత్రమే కనిపిస్తున్నారు. వారి శాఖలకు సంబంధించి మేము కేటాయింపులను గూర్చి అడుగుతున్నాము. చాలా మంది బయట వున్నారు. వారికి నా స్పీచ్ మీద సానుభూతి వుందోలేదో తెలియదు. ఎవరి ఖర్మమో కాని, హయ్యర్ ఎడ్యుకేషన్ యూనివర్శిటీస్ ఏ దశలో వున్నాయి? ఆరు యూనివర్శిటీస్‌కు వైస్–ఛాన్సలర్స్ లేరు. కొన్ని యూనివర్శిటీల వైస్–ఛాన్సలర్స్ మీద తీవ్రమైన కరప్షన్ ఛార్జెస్ వున్నాయి. వారి పేర్లను తెలపను. ఎందుకుంటే మా సమరసింహారెడ్డిగారు మరల హయింటూఫ్ అర్డరు రెయిజ్ చేస్తారు. ఎక్కువగా వైస్–ఛాన్సలర్స్ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి. చివరి నిముషములో

వందలాది ఉద్యోగులను వేసుకొన్నాను. ఈ మధ్య ఏర్పడిన ఖాళీలు అలాగే వున్నాయి. వాటిని ఎందుకు భర్తీ చేయలేదు? బేరము కుదరక చేయలేదా?

కృష్ణదేవరాయ యూనివర్శిటీలో చాలా ఎలిగేషన్స్ వున్నాయి. కులాల పేరుతో రెచ్చగొడుతున్నారు. యాక్సింగ్ వైస్-ఛాన్సెలర్ రెచ్చగొట్టే స్థితికి దిగజారాడు. దేశం ఎక్కడికి పోతున్నదో బాధ కలుగుతున్నది. డ్రాపవుట్స్ పెరుగుతున్నాయి. ఎడ్యుకేషన్ మినిస్టరు గారు చెప్పాలి. పిల్లలు పాఠశాలలకు పోయే సంఖ్య పెరుగుతున్నది. మొదట్లో ఎక్కువ మంది చేరుతారు. తరువాత మధ్యలో వేదవారు, వెనుకబడిన తరగతులకు చెందిన వారు, వారి కుటుంబము గడవక పశువుల కాపరిగా పంపడమో, కూలిపని చేయడానికి పంపడమో జరుగుతూ వుండడంవల్ల, డ్రాపవుట్స్ ఎక్కువ అవుతున్నాయి. ఇది మన రాష్ట్రములోనే కాదు, భారత దేశములోనే వుంది. డ్రాపవుట్స్ జరుగుతున్నాయి. పోనీ ఏదో వదువులేనటువంటి వెనుకబడిన జాతులు, హరిజనులు, గిరిజనులు ఉంటే వారికి స్కాలర్‌షిప్ ఎంత ఇస్తున్నారు - రు॥ 30 పెంచారు. రు॥ 120 నుంచి రు॥ 150 చేసి మేము ఘనకార్యం చేశామని అంటున్నారు. రూపాయి విలువ బక్కచిక్క కొట్టారు, 20 శాతం తగ్గిపోయింది. ఎంత పెంచారో ఆలోచించాలి; ఎస్॥సి॥, ఎస్॥టి॥, బి॥సి॥, హాస్టల్స్‌లో. అందుకని మీకు ఏమి క్రెడిట్‌తీసుకొనే అవకాశంలేదు, రక్షణలేదని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అట్లాగే చర్చిస్తున్నాము, ఈవేళ కూడా వచ్చింది. అనేక హాస్టల్స్‌లో ఇన్‌ఫ్లమ్మింగ్ గరల్స్ హాస్టల్స్‌కు రక్షణ లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. ఎటు పోతున్నాం ఈ రాష్ట్రం మంచి వైపు ప్రయాణం చేస్తోందా, ఎటు పోతోంది? చదువుకొనేటటువంటి బాలికల మీద, మైనర్ బాలికల మీద అత్యాచారాలు జరుపుతూ, గోడలు దూకుతూ ఉంటే ఏమిటి మన సంస్కృతి, ఎటు పోతోంది? ప్రభుత్వంలో ఎవరు ఉండినా బాధ్యత వహించవలసి ఉంటుంది. The Government is continuing. Unfortunately this is the situation. మనము ఈవేళ చర్చించాము. ఏటూరు నాగారంలో జరిగింది. ఈ వేళ అదిలాబాదులో జరిగిందని చెపుతున్నారు. ఈ పరిస్థితి ఏమీ బాగాలేదు. You will learn a lesson in a short period అనే అభిప్రాయముతో ఉన్నాను.

పోతే వెల్ఫ్ అండ్ మెడికల్ మినిస్టర్‌గా రోశయ్యగారు వచ్చారు. ఆయన ఆరోగ్యం గానే ఉన్నారు. సంతోషం, వారు సోఫర్వివ్‌గానే తీసుకుంటారనే అభిప్రాయముతో చెపుతున్నాను. ఎందుకంటే లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మేము కొలీగ్స్‌గా ఉన్నాము. వారిని నేను ఏదన్నా అన్నా, వారు నన్ను ఏదన్నా అన్నా సోఫర్వమెన్ స్పిరిట్‌గా తీసుకుంటాము కాబట్టి చెపుతున్నాను. వారికి ఇచ్చిన కేటాయింపులు చూస్తే మరీ బాధ అనిపిస్తోంది. వారు ఈ మధ్యనే ఈ శాఖను తీసుకున్నారు. ఈ అతిసారవ్యాధి వల్ల వెయ్యిమంది చచ్చిపోయారు. మన రాష్ట్రములో ఉండే వైద్య సౌకర్యాలు ఏమైపోయాయి. హాస్పిటల్స్‌లో మందులు ఉన్నాయా? వొక్కొంట డాక్టర్స్ గురించి మీ ద్వారా అడగవలసి వచ్చింది. డాక్టర్స్ హాస్పిటల్స్‌లో ఉంటున్నారా? ఖాళీలను భర్తీ చేశారా? ఎన్ని వేల పోస్టులు భర్తీల కోసం ఖాళీగా ఉన్నాయి. మీరు వాటిని భర్తీ చేసే పరిస్థితి లేదు. హాస్పిటల్స్‌లో మందులు లేవు. ఎక్కడికైనా రిఫరల్ హాస్పిటల్స్‌కి పోవాలి అంటే డబ్బు ఉన్నవాడికే వైద్యం తప్ప పేదవారు

హాస్పిటల్స్‌కి పోయే పరిస్థితి లేదు॥ మీ కానిస్టిట్యుయన్సీలో మీకు అదే అనుభవం ఉంటుంది॥ ప్రభుత్వ హాస్పిటల్స్‌కి పోతే మందులు లేనటువంటి పరిస్థితి, డాక్టర్స్ లేనటువంటి పరిస్థితి ఉంది॥ ఖమ్మం హెడ్‌క్వార్టర్స్ హాస్పిటల్‌లో 9 మంది స్పెషలిస్టులు లేరు॥ మీరు ఎటు ప్రయాణం చేస్తున్నారు? మీరు గత ప్రభుత్వాన్ని తిట్టవచ్చు తిట్టారు ఒక సంవత్సరం॥ రెండేళ్లు అయింది ఏమైనా సమాధానం చెప్పాలి కదా! ఎటు ప్రయాణం చేస్తున్నారు? ఈ హెల్త్ కండిషన్స్ ఇంప్రూవ్ చేయడం కోసం, మెడికల్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయడం కోసం ఏమైనా బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఉందా? ఇంతకు ముందు అంటే అతిసార వ్యాధి వచ్చిన ఏడెనిమిది నెలల ముందు విష జ్వరాలు వచ్చి ఖమ్మం జిల్లాలో 350 మంది చచ్చిపోయారు॥ బ్లీచింగ్ పౌడరు కూడా లేదు॥ రాజమండ్రిలో చల్లించారు, సంతోషం॥ రోశయ్యగారు, నేను కూడా పుష్కరాలకు వెళ్ళాము॥ I am very happy that Pushkaralu ended in a good way. నెను ఏమీ అనడం లేదు॥ ఏదో చిన్న చిన్న ఘటనలు జరిగినా కూడా॥ బ్లీచింగు పౌడరు కూడా లేనటువంటి పరిస్థితి వచ్చింది॥ అనేక జిల్లాలలో బ్లీచింగ్ పౌడరు స్టాక్స్ లేవు॥ గోదావరి అదృష్టవశాత్తు రాలేదు, వెనక్కు పోయాయి ఫ్లడ్స్॥ లేకపోతే ప్రమాదకరమైన పరిస్థితి – ఎటు ఎన్ని ప్రయాణం అయ్యే వారమో॥ ఈ మందులు మాకులు ఉండేటటువంటి పరిస్థితి హాస్పిటల్స్‌లో లేదు॥ ఈ పరిస్థితి కనిపిస్తూ ఉంది॥ అందుకే బడ్జెట్ ఎలాట్‌మెంట్ కూడా అంత బాగా లేదు॥

ఇకపోతే రోడ్స్॥ ముఖ్యమంత్రిగారు అధికారంలోకి వచ్చిన తరువాత 100 కోట్ల రూపాయలు గ్రామీణ రహదారులకు ప్రకటించాము అన్నారు॥ ఇప్పుడు ఆ మాట సంతోష రెడ్డిగారి నోట విన్నందుకు నేను సంతోషిస్తున్నాను॥ కాని ఆరు నెలలు గడిచిపోయింది॥ అందులో నా నియోజకవర్గంలో చూస్తున్నాను॥ నాకు అప్లయి చేసుకోవాలి కదా! ఒక్క రూపాయికూడా ఇంతవరకు చూడలేదు॥ ఈ రు॥ 100 కోట్లలో ఒక్క రూపాయి కూడా నా నియోజకవర్గములో ఖర్చు పెట్టడం చూడలేదు॥ రు॥ 100 కోట్లలో మీకు వాటా వస్తుంది మీకు ఏమి ప్రిఫరెన్స్ అని అడిగారు॥ ఇంకా రోడ్స్ ప్రిఫరెన్స్‌లోనే ఉంది ఆరు నెలలు గడిచిపోయింది॥ నుళ్ళా ఫిబ్రవరిలో బడ్జట్ కోసం కూర్చుంటాము॥

(ఇంటరప్షన్స్)

టెండర్స్ అయిపోయాయి అంటున్నాడు జీవనీరెడ్డిగారు॥ వారి రోడ్లు ప్రత్యేకంగా వేస్తున్నారేమో మాకు చేయడం లేదు॥ ప్రజలు అంతా ఉన్నారు॥ ఎమ్ ఎల్ ఏస్ కానిస్టిట్యుయన్సీలలో రోడ్లు బాగయినవా? మినిస్టర్స్ కానిస్టిట్యుయన్సీస్‌లోనే రోడ్లన్నీ బాగయినవా? ఫండ్స్ కర్టెయిల్ అయ్యాయి, నాకు తెలిసినంతవరకు॥ ఈ రోడ్ల పరిస్థితి బాగాలేదు॥ మేము ఒకసారి ఒక కమిటీలో సర్వే చేస్తే రు॥ 1000 కోట్లు కావాలి గ్రామీణ రహదారులు బాగు చేయడానికి – జిల్లా ప్రజా పరిషత్తు రోడ్లు కాని, ఆర్॥అండ్ బి॥రోడ్లు కాని అని తేలింది॥ మేము రెపోర్టు కూడా సబ్మిట్ చేశాము॥ ఇందులో ఈ మేగడ్ ఎమౌంట్స్‌తో రోడ్లు ఎట్లాగ బాగు చేస్తారు? ట్రాఫిక్ ఏర్పడ్ ఎట్లా చేస్తారన్నది నాకు తెలియదు॥ బహుశా ఎక్కువ భాగం ఇందులో ఇతర ఖర్చులకే సరిపోయేటటువంటిదిగా కనిపిస్తూ ఉంది॥ నా అనుభవంతో మీకు చెప్పవలసి వచ్చింది॥

రైతులకు లోన్ వెయివింగ్‌కి రు॰ 55 కోట్లు కేటాయిస్తామని చెప్పారు॰ చాలా చోట్ల రైతాంగము మేము ఇంకా రుణవిముక్తులం కాలేదంటున్నారు॰ మొన్న మూడు రోజుల క్రితం శెలవు వస్తే ఖమ్మం వెళ్ళాను॰ ఒకాయనిది కోర్టులో దావా వేశారు॰ ఒక బ్యాంకులో రెండు వేల రూపాయలు అప్పు తీసుకున్నాడు, ఇప్పుడు అయిదు వేలు అయింది॰ మీ చట్టం ఏమైపోయింది, ఏదయినా అమలు జరపాలి కదా! రుణవిముక్తుడిని చేయాలి కదా! రు॰ 10 వేలలోపు రుణమే॰ అయిన 15 ఏళ్ళ నుండి కట్టలేకపోతున్నాడు॰ 1989లో డ్యూ అయింది॰ అందుకని ఆచరణలో అమలుజరపడం కోసం ఏమైనా ప్రయత్నం చేస్తున్నారా? రైతాంగము చాలా కీలకమైన ఆందోళనలో ఉన్నారు॰ మిత్రులు చంద్రబాబు నాయుడుగారు చెప్పారు॰ వరల్డ్ బ్యాంకు స్కీములు నత్తనడక నడుస్తున్నాయి॰ చాలా కాలం టెండర్స్ ఇవ్వాలా, వద్దా అని॰ ఇస్తే ఏ టెండర్ ఇవ్వాలి? మమ్ములను పిలిస్తే మేము కూడా సలహా ఇచ్చాము॰ నాకయితే టెలిగ్రామ్స్ వచ్చాయి॰ కుడుపూడి ప్రభాకరరావుగారి నియోజకవర్గం నుంచి, ఇంకా ఇతర మిత్రుల నియోజకవర్గాల నుంచి వచ్చాయి॰ అయ్యా, ఆలస్యం అయిపోతోంది ఈ మేరకు అయినా అమలుజరగకుండా మా కాలవలు, ఈ సంవత్సరం పంట పోతూ ఉంది, సెక్స్టు ఇయర్ కూడా పోతుంది త్వరగా చేయమని చెప్పారు॰ ఇప్పుడు 70, 80 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు॰ ఈ వరల్డ్ బ్యాంకు టెండర్స్‌లో జరిగినటువంటి జాప్యం అట్లాగే అదనపు వాటికి ఇచ్చినటువంటి పరిస్థితి చూస్తూ ఉంటే నాకు అర్థమవుతున్నది ఏమిటంటే ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని – అల్‌రెడీ ఒక పంట పోయింది॰ మళ్ళీ పంట పోగొట్టుకునే వైపు ప్రయాణం చేస్తున్నాము॰ ఈ వరల్డ్ బ్యాంకు టెండర్స్‌లో వరల్డ్ బ్యాంకు ఇచ్చే అప్పులలో వన్ థర్డ్ షేర్ మనము ఎవ్విరీ ఇయర్ కట్టాలి॰ ఈ బడ్జెట్‌లో వన్ థర్డ్ షేర్ కట్టేదానికి ప్రొవిజన్ పెట్టారా? ఎంత పెట్టారు? రు॰ 700 కోట్లు చన్నారెడ్డిగారు మాట్లాడి తీసుకువచ్చినందుకు వారిని అభినందించాము॰ అందులో ఎటా రు॰ 210 కోట్లు అందులో వన్ షేర్ రు॰ 70 కోట్లు మీరు ఎక్కడి నుంచి తీసుకువచ్చి కడతారు? ఏ ప్రొవిజన్ నుంచి? ఈ బడ్జెట్‌లో ఎంత ప్రొవైడ్ చేశారు వరల్డ్ బ్యాంకుకి మూడు ఏళ్ళల్లో పూర్తి చేయడం కోసం? అందుకని You can't take that credit.

ఇందాక నేను మనవి చేస్తూ ఆగిపోయాను॰ రైస్ స్కీమ్‌కి 1 లక్షల కార్డులు ఇస్తారో, ఇవ్వరో నాకు తెలియదు॰ రు॰ 415 కోట్లు ఖర్చు పెడుతున్నారు పెడతామని ఇందులో బడ్జెట్ ప్రొవిజన్ పెట్టారు॰ 11.22 లక్షల కొత్త కార్డులు ఇస్తామన్నారు॰ ఇచ్చిన తరువాత ఇదే సరిపోతుందా? అబద్దం అంటే తప్పు కాని సత్యదూరమైన విషయం చెపుతున్నారు॰ నిజముగా ఇంకా 11 22 లక్షలు మీరు పంచిపెడితే ఈ బడ్జెట్ రు॰ 410 కోట్లు కాదు రు॰ 700 కోట్లు, రు॰ 800 కోట్లు పడుతుంది॰ Are you committed for it or something else? ఇవ్వరా కార్డులు? కొత్తగా కుటుంబాలు పెరుగుతూ ఉన్నాయి॰ భార్యాభర్తలు వేరే కాపరాలు పెడుతున్నారు॰ వారికి కార్డులు ఇచ్చే దశలేదు॰ అందుకని మీరు మాటకు కట్టుబడే పరిస్థితి లేదు॰ నాకు తెలిసిన మేరకు ఈ రు॰ 415 కోట్లలో రు॰ 178 కోట్ల వరకు వేర్ హౌసింగ్, ట్రాన్స్‌పోర్టు – షండికొక్కులు తింటాయి॰ ఏమంటారు – దానిలో తరుగు వచ్చే దానికి దాదాపు ఖర్చవుతుందని అర్థమవుతోంది॰ ఒకవేళ మీరు ఈ స్కీమ్‌ని ఆ రకంగా కొనసాగించాలని ప్రయత్నం చేస్తూ ఉంటే

నేను అడుగుతూ ఉన్నాను॥ ఎక్కడికి ఎన్ని బ్యియం కావాలో లెక్క వేయండి, అక్కడ ఎగ్ హౌసింగ్ పెట్టండి॥ మీరు అక్కడి నుంచి అటు, ఇటు మారుస్తూ ఉంటే లారీల వారిని బాగు చేయడం, వ్యాపారస్థులను బాగు చేయడం కాకుండా మరొక రకంగా ప్రయత్నం చేయండి॥ అంటే హేండ్‌లింగ్ ఛార్జెస్, ఓవర్‌హెడ్ ఛార్జెస్ దీనిలో రు॥ 178 ఉంటే ఆ పేద ప్రజలకు ఎంత పోతుంది? ఇందులో డీలర్స్ లంచగొండితనం ఏమిటి ఇది అందరికి తెలుసు॥ ఎమ్॥ఆర్॥ ఓ॥ దగ్గర నుంచి డీలర్ వరకు కార్డ్‌ని వారి దగ్గరే పెట్టుకున్నారు॥ ఈ స్కీమ్ కోసం, ఈ పథకాలు ఎటువైపు ప్రయాణం చేస్తున్నాయో ఒకసారి ఆలోచించండి॥ అధ్యక్షా, అందరం అవేదన చెందే అంశం, వారు కూడా ఘనకార్యంగా చెప్పే అంశం, మేము కూడా అడిగే అంశం, బహుశా మీ నియోజకవర్గంలో కూడా అటువంటి బాధలు ఉంటాయి ఈ బడ్జెట్‌లో రు॥ 125 కోట్లు గృహవసతి కోసం, గ్రామీణ ప్రాంతాలలో బలహీన వర్గాల గృహ నిర్మాణం కోసం కేటాయించామని చెప్పారు॥ 199-91 అని చెప్పారు, 2॥30 మొన్న గందరగోళానికి గురయ్యారు గృహ నిర్మాణ మంత్రి జనార్ధన్‌రెడ్డిగారు॥ నిజమే, ఎ 1990-91లో కొన్ని పూర్తిచేసారు, మాకు వచ్చాయి, అసలు ఏమీ లేదని అనడంలేదు॥ కాని 1991-92 బడ్జెట్‌లో ఏడ్చెతే 125 కోట్లు రూపాయలు మీరు కేటాయించామని చెప్పారో అందులో ఒక్క రూపాయి అయినాకొందికి వెళ్లిందా అని అడుగుతున్నాను॥ 225 ఇళ్లు మీకు రావచ్చునని మొన్న మేము ఇక్కడకి వస్తుంటే మా జిల్లా కలక్టరుగారు చెప్పారు, బోడెపూడి వెంకటేశ్వరరావుగారికి కూడా ఒక కాగితం వచ్చింది, నాకు ఒక కాగితం వచ్చింది॥ ఎందుకుంటె బడ్జెట్ సమావేశాలలో మేము మాట్లాడతాం కాబట్టి కలక్టరుగారు మాకు ఒక కాగితం పంపారు, మీకు 200 ఇళ్లు రావచ్చు, అందుకు ప్రపోజల్ పంపించండి అని అందులో పేర్కొన్నారు॥ ఆరు నెలలు అయిపోయిన తరువాత మీరు 125 కోట్లు ఖర్చు పెడతాము, 80 వేల ఇళ్లు కట్టిస్తామంటున్నారు॥ రామారావుగారు కట్టించినట్టుగా 1 లక్ష 40 వేల ఇళ్లు కాకపోయినా అందులో సగమైనా కట్టిపెడతామన్నారు॥ చెన్నారెడ్డిగారు వుండగా లక్ష గృహాలైన నిర్మించండని మేము అడిగాం॥ ఇప్పుడు మీరు 70 వేల గృహాలైనా నిర్మిస్తారా? మన బడ్జెట్ కేటాయింపు ఎటుపోతున్నది॥ లెజిస్లేటర్‌గా నాకు కూడా వాటా వుంటుంది కదా, అదేవిధంగా డిప్యూటీ స్పీకర్‌గావున్న మీకు మీ నియోజక వర్గంలో కూడా కేటాయిస్తారు కదా, అలాగే మంత్రులకు కూడా కోటా వుంటుంది కదా మీకు ఎన్ని ఇళ్లు వచ్చాయో నాకు తెలియదు, దామోదర్‌రెడ్డిగారు నవ్వుతున్నారు, వారికి ఎన్ని వచ్చాయో నాకు తెలియదు, నాకు అయితే రాలేదు॥ 1991-92 బడ్జెట్‌లో ఒక్క ఇల్లుకూడా కేటాయించబడలేదు, దీనిని ఏమనాలి? మోటుసామెత మాదిరిగా - 'మింగ మెతుకు లేదు, మీసాలకు సంపెంగ నూనె' అన్నట్టు ఉంది॥ 'ఆకులు నాకేవాడికి మూతులు నాకేవాడు జత అయినట్టు' ఉంది॥ అసలు మాకు ఇచ్చేవే తక్కువ, అందులో 50 పర్సెంట్ గృహ నిర్మాణ మంత్రిగారికి లేక ముఖ్యమంత్రిగారికట॥ నేను అడుగుతున్నాను, సి॥ఎల్॥పి॥ మీటింగ్‌లో మీరు చాలా సౌకర్యాలు కావాలని గొడవచేశారు కదా, మీ కోటా క్రింద వచ్చిన ఇళ్లు మీకు ఉన్నాయా? ఇందులో 50 పర్సెంటు వాళ్లకువోతుందట॥ ఇదేమిటి? ఇళ్లు కట్టించకపోతే మేము ఇళ్లు కట్టించమని చెప్పండి, We will be very happy - people will understand you properly. శాసన సభ్యులకు వున్న ప్రాథమిక హక్కుల్నికూడా హరించే దిశవైపు ఈ ప్రభుత్వం పయనిస్తున్నది॥ బలహీన వర్గాలవారికి ఇళ్లు నిర్మిస్తాం, మాసివ్ స్కీమ్ టేకప్ చేస్తామన్నారు॥ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా

ఉన్నప్పుడు మాసివ్ లేదు, ఇప్పుడు తట్టల్లోని కాపురం బుట్టలోకి వచ్చినట్టుగా ఉంది. ఇకపోతే రిమోట్ ఏరియాలో సబ్-ప్లాన్ చేపడతామని ప్రొద్దస్తమానం చెపుతున్నారు. గిజన శాఖ మంత్రి భీంరావుగారు ఇక్కడలేరు, వారు ఇక్కడ వుంటే సంతోషించేవాడిని. సబ్-ప్లాన్ వల్ల ఎంతమంది గిరిజనుల ఆర్థిక స్థితి బాగుపడిందని అడుగుతున్నాను. ఎంతమంది పావర్టీలైన్‌పైకి వచ్చారు. నేను ఆ ప్రాంతానికి చెందినవాడినే, ఆ ప్రాంతంలో తిరిగినవాడినే, ఏ స్కీమూ సరిగా అమలుకావడంలేదు. వారుతెచ్చే మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్‌కూడా సరైన ధరకు కొనే దిక్కులేదు. వారు చింతపండు, వేపురు కట్టలు మొదలైనవి సంతలోకి తీసుకువచ్చి అమ్ముకుంటారు. మనం చింతపండు కొనాలంటే కె.జి. ధర 18, 20 రూ.లు ఉంది. కాని గిరిజనులకు కిలోకు కేవలం 4 రూ.ల చొప్పున ఇచ్చి వారినుంచి సంతలలో చింతపండు కొంటున్నారు మన గిరిజన కార్పొరేషన్‌వారు. ఇలా ఒకవైపు వారి పొట్టకొడుతూ మరోవైపు సబ్-ప్లాన్ కార్యక్రమాలు చేపట్టి వారిని పైకి తెస్తామని చెప్పడంలో ఎంత నిజం ఉందని అడుగుతున్నాను. రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్ చేపడతామని చెన్నారెడ్డిగారు చెప్పారు, మేము సంతోషించాం కాని ఏమేరకు కార్యక్రమాలు జరిగాయి? అప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు మా జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా వుండేవారు. పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉంది. రిమోట్ ఏరియా డెవలప్‌మెంట్ ప్లాన్ ఎక్కడికీ పోలేదు, అదీ పరిస్థితి. ఇక ఎక్సయిజ్ విషయానికివస్తే అదొక పెద్ద రాకెట్. ఎన్నికల సమయంలో రెంటల్స్ మినహాయింపు ఇచ్చారు. కొన్ని చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొన్ని చోట్ల రీపోలింగ్ జరిగింది. నాకు తెలిసినమేరకు ఒక నియోజకవర్గంలో ఎన్నికలు వాయిదా పడిన సందర్భంలో మూడు రోజులు రీపోలింగ్ జరిగింది, కొన్ని పోలింగ్ కేంద్రాలలో రీరీ పోలింగ్ కూడా జరిగింది గొడవల మూలంగా. మీరు ఎన్ని రోజులు రెంటల్స్ మినహాయింపు ఇచ్చారు, అందులో మీ వాటా ఎంత? నాకు తెలిసినంతవరకు ఒక రోజు వాళ్లకు, రెండు రోజులు మీకు, ఇది నిజమా, అబద్ధమా? ఎక్కడ పోతున్నాం? నేను గతసారి అన్‌రికార్డ్ పోయాను, ఈసారి కూడా అన్ రికార్డ్ పోవడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారే ఎక్సయిజ్ శాఖను చూస్తున్నారు. రేపు ఎక్సయిజ్ పాట పెడుతున్నారు, మీకు 100 కోట్ల రూపాయల మేరకు రెవిన్యూ తక్కువ వస్తుంది. నేను లాస్ట్ టైం కూడా వార్న్ చేశాను. ప్రభుత్వానికి నష్టం వచ్చే పరిస్థితి తెస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఎం.జి.క్యు పెట్టిన చోట ఎం.జి.క్యు. ఇవ్వరు. ఆంధ్ర ప్రాంతంనుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తారు, అండర్‌హ్యాండ్ డీలింగ్స్ వుండక పోతే ఇది ఎలా చేస్తారు. వైజాగ్‌నుంచి ఖమ్మం జిల్లాకు సారావస్తుందా? ఎలా వస్తుంది? ఈస్ట్‌గోదావరి నుంచి మరోచోటికి ఎట్లా పోతుంది? కాని పంపిస్తున్నారు. అక్కడ పాటదారు వుంటే ఆయన అమ్ముకొనడానికి అవకాశం ఉంది తప్ప ఇలా ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి పంపే అవకాశం లేదు. ఇక పాటదారుకు కావలసిన అవసరాలకు తీర్చాలి. గతసారి మేము ఓపెన్‌గానే చెప్పాం. ఎలాచేస్తే అధనంగా రెవిన్యూ వస్తుందో చెప్పాం. మీరు అదనపు రెవిన్యూ రావాలని కోరుకోవడంలేదు, వాళ్లు డబ్బులు ఇస్తే మీకోతుందని అనుకొంటున్నారు. అందువల్లే ఎక్సయిజ్ పాలసీ సరిగాలేకుండా పోయింది. నాకు తెలిసిన మేరకు ఇ.ఎం.ఎఫ్.ఎల్. మీద ఎక్సయిజ్ డ్యూటీ పెంచినప్పుడు మూడు రోజులు ఆగారు. మూడు రోజులు ఆగిన తరువాత పెంచారు. కాంట్రాక్టరు కోసం అలా చేశారు. దానివల్ల నాకు తెలిసినమేరకు 20 కోట్ల రూపాయలవరకు వారికి లాభం

వచ్చింది॥ ఎక్సయిజ్ డ్యూటీ పెంచడానికి ముందు స్టాక్ పెట్టుకొనడానికి వారికి అవకాశం ఇచ్చారు॥ ఇలాంటి కేసులు 2 లక్షల 60 వేలు ఉన్నాయంటున్నారు॥ మనం ఎటువైపు ప్రయాణంచేస్తున్నాం? ఇప్పుడు వారు పెద్దవారు అయ్యారని కూడా వింటున్నాం॥ ఇప్పుడు మళ్ళీ తగ్గిస్తున్నారు॥ ఎక్సయిజ్ డ్యూటీ పెంచి ఆరు నెలల్లోనే తిరిగి తగ్గించే ప్రయత్నం చేయడం ఎవరికి లాభం? ఆర్థిక మంత్రిగారికి దీనివల్ల ఏమైనా ఆదనపు రాబడి ఉంటుందా? ఎందుకోసం ఇంత తపన అని ప్రశ్నిస్తున్నాను॥ ఇక అందులోని ఎంప్లాయిస్ గురించి మనం చర్చించాం, 2,500 మందిని రిట్రెంచ్ చేస్తారని భయపడుతున్నారు॥ టూపర్స్‌గురించి కూడా మనం ఆలోచించాలి॥ టాడీ టూపర్స్‌ను ఏంచేయబోతున్నారు? కొన్ని భయంకరమైన వార్తలు వింటున్నాం॥ కల్లుగీత కార్మికులకు వ్యతిరేకమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోబోతున్నదని వింటున్నాం॥

(అంతరాయం)

నేను వాల్యుయబుల్ సజెషన్స్ ఇస్తున్నాను॥ మిమ్మల్ని హేమర్ చేయడంలేదు॥ మీరు బాగుపడాలనే సలహాలు ఇస్తున్నాను॥ ఇక లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే ఇక్కడ చుండూరు సంఘటనపై చర్చించాం॥ హరిజన, గిరిజన, బలహీన వర్గాలమీద దాడులు జరుగుతున్నాయి॥ దివాకర్‌రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు, వారి నియోజకవర్గంలో, తాడిపత్రిలో, నందికొట్కూరులో జరిగిన ఘటనలు రేపో, మాపో చర్చకు వస్తాయి॥ నేను వ్యక్తిగతంగా ఎవరినీ ఉద్దేశించి చెప్పడంలేదు॥ మనం ఎక్కడికి పోతున్నాం? నందికొట్కూరులో 2.40 ఇద్దరిని ముక్కచెక్కలు చేసి మురుగుకాలువలో పడవేస్తే కేసు లేదు॥ పెద్ద మ॥ వారిపైన కేసులు పెట్టారు॥ మా మీద అయితే కేసులు పెడతారు॥ ప్రతిపక్షాల మీద కేసులు పెడతారు॥ ప్రతిపక్షాల మీద కేసులు మూడుకాళ్ల మీద పెడతారు॥ ఇద్దరిని చంపి కాలువలో వేసినా కేసు రిజిష్టరు చేయలేదు॥ కడపలో జరిగిన విషయం తెలుసు॥ ఎన్నికలు ఆగిపోయాయి॥ ఎన్నికల్లో రాజశేఖరరెడ్డిగారు గెలుస్తారని, 42లో అది కూడా ఒకటి అనుకున్నాము॥ ఎవరు కారకులు, ఎవరు చంపారో వెరిఫికేషన్‌లో తెలుసుకోండి, శిక్షించండి? ఏదిశకు మనం పోతున్నాము? ఐడెంటిఫికేషన్ - ముఖము ఎవరు చెక్కించారు? అర్ధరాత్రి పూట శవపరీక్ష చేయించారు॥ సమాధానం కావాలి॥ పీపుల్ ఆర్ అస్కింగ్ - నా పార్టీ తరపున కావాలని బ్లేమ్ చేయడం లేదు॥ ప్రస్తుతం ఎక్కడికి పోతున్నాం మనం॥ తెల్లవారుజామున నాలుగు గంటలకు ఎక్కడ అయితే కౌంటర్‌మాండ్ జరిగిందో - the votes were inside the ballot boxes. అసలు ఎలక్షన్స్‌కు అర్థం ఉందా అంధ్రరాష్ట్రంలో? చాలా బాధాకరంగాఉంది॥ రిగ్గింగు గురించి విన్నాం॥ డబ్బులు, సారాలు ఉపయోగించారు॥ ఇప్పుడు న్యూ టెంప్ ఆఫ్ పోలింగ్ యీజ్ టేకింగు ప్లేస్॥ చాలా బాధాకరమైన పరిస్థితివైపు ప్రయాణం చేస్తున్నాం॥ లా అండ్ ఆర్డర్ ఉందా? ఎవరిచేతుల్లో ఉంది? ఎందుకు ఇట్లా అవుతోంది? బిగ్‌గన్స్ ఏది చేసి అయినా సరే బుక్ కాకుండావోవచ్చు రాజీవ్ గాంధీ హత్య తర్వాత జరిగిన ధారుణమారణకాండలో అనేకమంది పెద్దపెద్దవారి హస్తం ఉన్నది॥ ఎఫ్॥ఐ॥ఆర్॥లో ఉన్నా అరెస్టు చేయలేదు ఎందుకు, అరెస్టు చేస్తే కొంపమునిగిపోతుందా? ప్రభుత్వం అటూ, ఇటూ అవుతుందా? మీకు ధైర్యం లేదు॥ నాకు తెలిసిన మేరకు యీ లా అండ్ ఆర్డర్ ఇవాళ పోలీసు చేతుల్లో ఉన్నది అని అనుకోవడం లేదు॥ కొంతమంది చేతుల్లో ఉన్నది॥ లా అండ్ ఆర్డర్‌ను బాగు

చేయడానికి బడ్జెట్ పెట్టారా? లెక్కలు తరువాత – రేట్స్ పెరిగాయి॰ మర్డర్స్ పెరుగుతున్నాయి॰ కిడ్నాప్‌లు పెరుగుతున్నాయి అన్నీ పెరుగుతున్నాయి॰ ప్రతిపక్షాల మీద దాడులు చేసి, ఎంకరేజ్ చేస్తున్నారని మీ మీద అభియోగం చెప్పుతున్నాను॰ కరప్షన్ గురించి చంద్రబాబునాయుడు మాట్లాడారు॰ కొన్ని విషయాలలో చాలా బాధగా ఉన్నది॰ వరల్డ్ బ్యాంకు టెండర్స్‌లో, సింగరేణి కోల్ విషయంలో బాధగా ఉంది॰ సింగరేణిలో ఏదో డీల్స్‌కు సంబంధించింది కనుక అర్థమవుతుంది॰ ఓపెన్ కాస్ట్ టెండర్స్ ఇస్తే మన టెక్నాలజీ వున్నా, ఫారిన్ టెక్నాలజీ కోసం వోవడం జరిగింది మన ఫారెన్ ఎక్స్చేంజి పోతున్నది॰ రు॰ 70–80 కోట్లు పోతున్నది॰ డౌట్‌డేటెడ్ టెక్నాలజీ॰ ఎందుకు ప్రయత్నం చేశారు? ఇప్పుడు అబయెన్సులో పెట్టారు॰ What made you to keep it in abayance – it is only due to re-elections. అందుకని అధ్యక్షా, ఏమి పరిస్థితి ఉన్నది? కోల్ ఎలాట్‌మెంటులో, సిమెంటు ఫ్యాక్టరీలలో, విద్యుచ్ఛక్తి, బొగ్గు లేదు॰ కొరత ఏర్పడింది॰ తాల్చేరు రెక్తులకు లేదు; సిమ్హాచలం ఫ్యాక్టరీలు సెవరల్ డీలింగ్సు ఉంటాయి॰ ప్రైవేటు ఫ్యాక్టరీ అగిపోదు॰ కొంప ఏమి మునుగుతుంది, ఎందుకు ఇచ్చారు? పొసిబ్లింగ్సు, ట్రాన్సఫర్స్‌కు, అన్నిటికి రేట్సు ఉన్నాయని వింటున్నాం॰ బాధతో చెప్పుతున్నాను॰ నాకు ఎవరిమీదా ఎలిగేషన్స్ లేవు॰

(ఇంటరప్షన్స్)

సేల్స్ టాక్సు కన్‌సెషన్‌లో కనిపిస్తా ఉంది॰ తెలుగుదేశం వారు ఓపెన్ ఛాలెంజికి కూడా సిద్ధపడ్డారు॰ హౌసు కమిటీ ద్వారా మీరూ, వారూ తేల్చుకోండి॰ ధరలు పెరుగుతున్నాయి॰ 30 పర్సెంటు యూ సంవత్సరం ఇన్‌ఫ్లేషన్ పెరుగుతున్నది॰ రూలు ఆఫ్ రిజర్వేషన్ సరిగా ఇంప్లిమెంటు చేయడం లేదు॰ వుమన్ అండ్ చెల్డ్ వెల్‌ఫేర్‌కు సరిగా ఖర్చుపెట్టడం లేదు॰ ఇవాళ సర్వీసు మేటర్స్ గురించి అల్లరి చేస్తున్నాము॰ క్వాలిఫైడ్ టీచర్స్, ఇంకెవరో, ఎన్‌జీవోస్ ఆందోళన చేస్తున్నారు మీరు ఏమి బాగుచేయరు॰ డేలీవేజెస్‌పై–50 రూపాయలకు డాక్టర్సు చేస్తున్నారు, ఇందాక చర్చించాము॰ ఎస్యూరెన్సెస్ ఏవి అయితే ఇక్కడ ఇచ్చారో కనీసం వాటిని అయినా అమలు జరుపుతారా? లాండు రెవిన్యూ ఏక్సుకు అయన దూరం పోడు, ఇక్కడే ఉన్నాడు; రెవిన్యూ మినిష్టరుగా డి॰కె॰ సమరసింహారెడ్డిగారు ఉన్నప్పుడు పివిల్ బ్రింగ్ లెజిస్లేషన్ – ఎమెండుమెంటు తెస్తామన్నారు స్టాండుబై ఇట్ అన్నారు; ఏమి అయివోయింది॰ ఎవరు అడుగుతారు? మేము కూడా ఓట్సు వేస్తామని చెప్పాము॰ సుప్రీంకోర్టు జడ్జిమెంటుకు అనుగుణంగా మేము ఓటు వేస్తాము॰ అధ్యక్షా, ఎస్యూరెన్సును కూడా అమలు జరిపే పరిస్థితి లేదు॰ మీరు ఎటు ప్రయాణం అవుతున్నారు? పాసు బుక్‌లు ఇస్తాం, ఇస్తాం అన్నారు, ఎప్పుడు ఇస్తారు? ఇచ్చారా అండి మాకందరికి రాలేదు; మీకు ఇచ్చారా ఏమో నాకు తెలియదు – పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పటివరకు ఇవ్వలేదు॰ హౌసు స్టేట్స్ గురించి ఇందాక చెప్పాను – నాకు ఒక్క ఐదు ఊర్లు చెప్పండి అడుక్కుంటాను॰ డిస్యాడ్వాంటేజ్డ్ పోడిషన్ కోల్ రెక్తులకు ఇస్తామన్నారు॰ మీరు కూడా గుంటూరు జిల్లాకు, టొబాకోకు కావలసి ఉంటె, రెండు లోడ్‌ల కోల్‌ను ఒక ట్యారన్‌కు ఇవ్వాలని రెక్విసిషన్ గోల్డ్ పెడితే ఇస్తామన్నారు॰ రాబోయే సంవత్సరానికి అయినా ఇవి రాకపోయినా పర్వాలేదు గుంటూరులో ఇబ్బంది పడ్డారు, బ్లాకుమార్కెట్‌లో

ఎక్కడ దుర్వినియోగం జరుగుతోందో చూడమనండి. దుబారా ఎక్కడుందో చూడమనండి. అవసరమైన చోట పన్నులు వేయమనండి కానీ వారే కల్పిట్స్. మరొకరిని అడిగే హక్కు వారికి లేదు ఫలానా చోట పన్నులు చేస్తామని చెప్పమనండి. ఎక్కడ వేయాలో, ఎక్కడ వేయరాదో చెబుతాము ఫలానా దానిలో తగ్గిస్తామని చెప్పమనండి ఏ మేరకు ఎక్కడ తగ్గించాలో చెబుతాము. సెంట్రల్ గవర్నమెంట్ ఏం చేసిన సరే, ఆ భారాన్ని తాము మోస్తాం అని అంటే మాకేమిటి? భారం మోసేది వారు. మోయమనండి పేద ప్రజల కోసం, నోరు లేని వారి కోసం, వారి సంక్షేమం కోసం అందరమూ కట్టుబడి ఉందాము. అట్లా కట్టుబడి ఉంటే, నేను చాలా సంతోషిస్తాను. వారికి ధన్యవాదాలు చెబుతాను కానీ వారి పరిపాలనా రికార్డు ఈ 8 నెలల కాలంగా చూస్తే, ఏ కేటగిరీ బడ్జెటు పద్దు క్రింద చూసినా, మందుకు పోయే పరిస్థితి లేదు. నాగేశ్వరరావుగారు శాపనార్థాలు పెడుతున్నారు అనవద్దు. ఇప్పటికయినా సరైన అవగాహన ఈ ప్రభుత్వానికి ఉంటే, అజ్ఞానంలో పడి పోయే పరిస్థితిలో ప్రయాణం చేయరాదు. మేము చెప్పే మంచిమాటలు పిని, పేద ప్రజలు, వ్యవసాయదారుల విషయంలో, లా అండ్ ఆర్డర్ ఇంప్రూవ్‌మెంట్ విషయంలో, కరప్షన్ తగ్గించే విషయంలో ప్రయాణం చేస్తే మంచిది. ఏదేమయినా పెట్టిన బడ్జెటును యథాతథంగా ఆమోదించడానికి మా పార్టీ సిద్ధంగా లేదు. ఈ బడ్జెటుపై వోటు చేసే వారిలో నేను ఒకడిని కాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమావేశం రేపు అనగా 28.8.91 ఉదయం గం. 8.30 ల వరకూ వాయిదా వేస్తున్నాను

(సభ తిరిగి బుధవారం, 28 ఆగష్టు 91 తేదీ ఉదయం 8-30 గం.లకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 2-53 గం.లకు వాయిదాపడినది)

కోల్ కొంటున్నారు. అందరికి తెలిసిన విషయమే. ఇంకెవరికో కాదు, రైతులకు సప్లయి చేస్తామని ఎస్యూరెన్సు ఇచ్చారు సిఎంగారు. విలేజ్ ఎసిస్టెంట్ పోస్టులను ఇస్తామన్నారు ఇన్‌ది లైట్ ఆఫ్ సుప్రింకోర్టు జడ్జిమెంటు ఆర్ యు గోయింగు టు డు యిట్? అంబేద్కర్ శతజయంతి సందర్భంగా, 45 ఏళ్లు దాటిన వారికి, 10 ఏళ్లు శిక్ష అనుభవించిన ముసలోళ్లకు, జైలుకు వెళ్లిన వారిని, నేమరల్ కాల్‌కు పోవడానికి పోలీసుల సహాయం కావలసినవారిని వదిలేస్తే బాగుంటుంది. అది జేలర్ చెప్పిన మాట – అంబేద్కర్, నెహ్రూగారి శతజయంతి సందర్భంగా, వారి మీద గౌరవం ఉంటే, వారిని వదలండి? అండ్‌యు హావ్ ప్రామిస్డ్ టు లుక్ ఇన్‌టు ఇట్ డి.కె. సమరసింహారెడ్డిగారు అన్నారు. ఆ ఎస్యూరెన్సును ఇప్పుడు అయినా అమలు జరుపుతారా? సిఎం పీజీట్ సందర్భంగా మా వెనుకబడిన జిల్లాలో ఇచ్చిన వరాలు ఉన్నాయి. ఇంతవరకు జీవోలు రాలేదు. మీకు ట్రిడ్జి ఇచ్చాము, కొత్త రోడ్లు ఇచ్చాము, ఇది, అది ఇచ్చాము అని ఇంతవరకు జీవోలు రాలేదు. ఎక్కడ ప్రయాణం అవుతున్నాం. ఎస్యూరెన్సు మీద నిలబడతారా? నాకు సిగ్గు వస్తుంది. ఈ కోపరేటివ్, పంచాయతీరాజ్, మండల, జిల్లాప్రజాపరిషత్తు ఎన్నికలు పెట్టడానికి చట్టం సవరణ చేస్తామని చెప్పారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఈ శాసన సభ సమావేశాల – తరువాత కో ఆపరేటివ్ ఎలక్షన్స్ జరగాలి మార్చిలో 2.50 మ మండలాధ్యక్షుల ఎన్నికలు జరగాలి. ఈ సమావేశాలలో చట్టం తెస్తే తప్ప ఎన్నికలు జరగవు. అర్థం అవుతోంది. అంటే ఎన్నికలను వాయిదా వేయాలని ఈ ప్రభుత్వం కోరిక డెమాక్రసీ ఎటు పోతోంది? ఒకరు బయటకు పోతుంటే, మరొకరు సెల్ఫ్‌ఇన్ కావాలి. డెమాక్రటిక్ సిట్యూఏషన్‌ని నష్టపరచరాదు. వారి డిమాండ్స్ ఏమిటి? డిస్కస్ చెయ్యమనండి. సజెషన్స్ ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాము. దీనిపై తీసుకునే విధానం లేదు. క్రెడిట్ ఈ ప్రభుత్వం ఏం తీసుకుంటోంది? పుష్కరాలు బాగా చేశామంటున్నారు. రు.10.50 కోట్లు ఖర్చు చేసి చేశారు. వీ్ర ఓలంపిక్ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ రు.4.50 కోట్లతో నిర్వహించారు. వీటిలో సక్సెస్ అయినారు. నేను అంగీకరిస్తాను. ఇదే వారి క్రెడిట్. వేరే వ్యవహారాలలో క్రెడిట్ లేదు. కేవలం పుష్కరాల నిర్వహణ, వీ్ర ఓలంపిక్ ఫుట్ బాల్ టోర్నమెంట్స్ నిర్వహణలో మాత్రమే క్రెడిట్.

(ఇంటరప్షన్స్)

ప్రధానమంత్రిగారు రామగుండం వచ్చి రోడ్డు శంకుస్థాపన చేస్తే వారి పేరుతో క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఆరు నెలల కాలంలో ఫలానా పని చేశామని చెప్పమనండి. ఈ రు. 178 కోట్ల బడ్జెటులో ఇప్పటికి రు. 800 కోట్లు ఖర్చు చేసి, ఈ పనులు చేశాము, రాబోయే కాలంలో మిగతాది ఖర్చు చేసి అభివృద్ధి చేస్తాము అని ప్లానింగ్ మినిస్టర్ సంతోషరెడ్డిగారు చెపితే సంతోషించేవాడిని. ఆ క్రెడిట్ ఆయన తీసుకోడానికి సిద్ధంగా లేరు అని అర్థాలు అవుతోంది. వీళ్లను ఎవరూ రక్షించలేరు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– డబ్బు రావడానికి మార్గం చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:– పారీ బయటకు వస్తే, మేమూ బయటకు వస్తాము. రోశయ్యగారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడే చెప్పాము. నాకేమీ అభ్యంతరం లేదు. మా పార్టీకేం భయం లేదు. పార్టీ లీడర్‌గా, అన్ని అధికారాలతో అధారిటీగా చెబుతున్నాను.

పేజీ.నెం.

7. రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:

(1) ఆబ్కారీ శాఖలో ఉద్యోగులను తొలగించుటను గూర్చి. .. 627

(2) వైూదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో త్రాగునీటి కాలుష్యం గురించి. .. 639

8. ప్రకటన. .. 655

9. సభా సమక్షములో వుంచిన పత్రములు. .. 655

10. అంచనాల సమితి రిపోర్టు సమర్పణ. .. 655

11. 1991–92 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ– .. 655

(నాల్గవరోజు)